జగద్గురు శ్రీమద్విరాట్

పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి

కాలజ్ఞానము

(మఠము నందున్న తాళపత్ర గ్రంథమునకు సరియైన ప్రతి)

మఠాధిపతులు :-

శ్రీశ్రీశ్రీ వీరభోగవసంత వెంకటేశ్వరస్వాములవారు

ముద్రణ కర్తలు :

శ్రీ అమరా కృష్ణమూర్తి, తూమాటి
రంగయ్య & కంపెనీవారు
ఉప్పుగుండూరు

వెల రు : 10 పోస్టేజి రు : 1-50

ప్రతులకు :
మేనేజరు,
శ్రీ బ్రహ్మంగారి మఠము,
కందిమల్లయ పల్లె (పోష్టు)
(కడప జిల్లా), ఆం. ప్ర.

మొదటి కూర్పు
1000 ప్రతులు
1974

హెచ్చరిక

ఈకాల జ్ఞాన గ్రంథమును ఇంకెవ్వరు మా అనుమతి లేనిదే అచ్చు వేయించరాదు అలా అచ్చు వేసినచో మాచే తీసికొనబడు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు
మఠాధిపతి.

శ్రీ లక్ష్మి ప్రెస్. గుంటూరు-2.
అరండల్ పేట - 14 వ లైను
ఫోన్ 20948.



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారు

కందిమల్లయపల్లె, (కడప జిల్లా)



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారు

కందిమల్లయపల్లె, (కడప జిల్లా)

ఈగ్రంథ ముద్రణము

శ్రీమద్ విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి సమాధివద్ద కొయ్యపెట్టెలో జాగ్రత్తచేయబడి నిత్యనైవేద్య దీపారాధనలు జరుపబడుచున్న తాళపత్ర కాలజ్ఞాన గ్రంథమును ముద్రించు విషయములో విభిన్నాభిప్రాయములు కలవు. ఇది మహా పవిత్ర గ్రంథము గనుక పూజనీయమైనది. అందువలన అచ్చు వేయించరాదని కొందరు, ఇది ప్రజలయొక్క ఉపయోగము కొరకు ఉద్దేశించ బడినది గనుక దీనిని నిగూఢముగ నుంచక అచ్చువేయించి కావలెనన్న ప్రతి ఒక్క రికి పూజించుకొనుటకు గాని, పఠించుటకుగాని, అందుబాటులో నుండునట్లు జేయుట ధర్మమని మరికొందరును, సూచించు చుండిరి. ప్రస్తుత మఠాధిపతుల తండ్రిగారు శ్రీశ్రీశ్రీ శ్రీనివాస స్వాములవారు ఈ తాళపత్ర గ్రంథమును యథాతథముగా ఒక పుస్తకమునందు వ్రాసుకొని దానిని తమ పూజామందిరములో ఉంచుకొని నిత్యమూ పఠించుకొను చుండెడివారు. వారిశిష్యులుగా నున్న కొందరు పెద్దలు తాము కూడా తమ తమ పూజామందిరములలో నుంచుకొని భక్తి శ్రద్ధలతో పూజించుకొందుము అని చెప్పి వారి వద్దనుండు గ్రంథమునుండి ప్రతులను తయారుజేసుకొని తీసికొని వెళ్ళి తరువాత వారి వారి స్వప్రయోజనముల కొరకు ఇతరులకు ప్రతులను తయారు చేసి యిచ్చియో, లేక తామే తమవద్దనున్న ప్రతిలోని కొన్ని భాగములకు కొంత కలిపియో, కొంత తగ్గించియో, మార్చి రకరకములుగా అచ్చువేయించి ధనార్జన చేసుకొనుచున్నారు.

ఈ విధముగా బ్రహ్మంగారి కాలజ్ఞానము అను పేరుతో రకరకముల అచ్చు గ్రంథములు ఇదివరకే ప్రచారములో నున్నందున మఠములోని తాళపత్ర గ్రంథమును యథాతథముగా అచ్చువేయించి ప్రజానీకమునకు అందించుట దోషము కాకపోగా సముచితము అని కొందరి పెద్దల నిర్ణయముతో ప్రస్తుత మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరభోగవసంత వెంకటేశ్వరస్వాములవారు ఏకీభవించిరి.

ఈ గ్రంథముద్రణకు వలయు ధనము మఠమునందు లేనికారణమున ప్రభుత్వము వారిని అర్థించగా ఇట్టి గ్రంథముద్రణలకు ధనసహాయము చేయుటవీలు పడదని లిఖితపూర్వకముగా తెల్పియుండిరి. అందుమీదట ఎవరినైన ఒకదాతను ఈ గ్రంథము ముద్రించుమని కోరుటకు నిశ్చయించబడినది. పమ్మవరం గ్రామ కాపురస్థులు బ్రహ్మంగారి భక్తులైన శ్రీ పెళ్ళూరు సీతారామాంజనేయులు అను 36 సం॥లు వయస్సుగల ఒక బ్రాహ్మణ బ్రహ్మచారి ఒకరోజు అనుష్ఠానసమయములో వుండగా స్వామివారు కనిపించి ఉప్పుగుండూరు వాస్తవ్యులు శ్రీ అమరా కృష్ణమూర్తి, తూమాటి రంగయ్య అండ్ కంపెనీవారు కాలజ్ఞానమును అచ్చు వేయించునట్లు చెప్పుమని ఆదేశించినారట. తదాదేనుసారము శ్రీ అమరా కృష్ణమూర్తిగారు సకుటుంబముగా వెంటనే మఠమునకువచ్చి తాము కాలజ్ఞానమును అచ్చు వేయించెదమని శ్రీ సీతారామాంజనేయులుగారి సమక్షమున, మఠాధిపతులతో చెప్పి తిరిగి వెళ్ళిపోయిరి. ఈ గ్రంథమును ముద్రింపించి 800 ప్రతులను మఠమునకు

సమర్పించిరి. ఈ కంపెనీ భాగస్తులందరకు ఇహపర సౌఖ్యసంపదల నొసంగి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బ్రోచుగాక!

ఈ దిగువ నుదహరించిన మరికొందరు దాతలు మరి 200 ప్రతులకేకాక స్వామివారి బ్లాకులు నాల్గింటిన్ని, మఠాధిపతుల బ్లాకు ఒకటిన్ని గూడ తయారు చేయించి మఠమునకు సమర్పించిరి. నిస్స్వార్థ అవిరామకృషిచేత శ్రీ స్వామివారి సమాధిపై దేవాలయమును, సింహద్వారమున్నూ, కొన్ని సత్రములున్నూ, నిర్మాణ కారణభూతులున్ను ఈ పవిత్ర కాలజ్ఞానమును, సదా పఠించుచూ అందులోని భావగర్భిత వాక్యములను స్వయంకృషితో చక్కగా అర్థము చేసికొని స్నేహితులకు బోధించకలిగిన శక్తిమంతుడును అయిన కీర్తిశేషులు శ్రీచాటుకొండు సుబ్బయ్య శ్రేష్ఠిగారి యొక్కయు, మఠమునందు ఈనాటివరకు పూర్ణాభిమానము కలిగి చేదోడు వాదోడుగా యుంటున్న సోదరులు శ్రీ మునగా సుబ్బారావు, రత్నంగార్ల తండ్రి గారున్నూ, మఠములో అలంకారమంటపముకట్టించి, ప్రస్తుతము ప్రభుత్వ అనుమతి పెట్టబడిన సత్రమునూ కొంత భూమినిన్ని, మఠమునకు అర్పించిన దాతయునగు కీర్తిశేషుల శ్రీ మునగా సింగరయ్య శ్రేష్ఠిగారి యొక్కయు, ఛాయాపటములను గూడ సమర్పించిరి. ఈ రెండునూ 21-2-1974 మహాశివరాత్రి ఉత్సవ ములలో మఠమునందు ఆవిష్కరింపబడినవి.

దాతలు

శ్రీ కొండూరు ఓంకారము, రిటైర్డు డిప్యూటి కలెక్టరు గుంటూరు, శ్రీ రాచకుళ్ళ సోమసుందరరావు, జాయింటు డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్, హైదరాబాదు, శ్రీరాచకుళ్ళ వెంకటేశ్వరరావు, రాచకుళ్ళవారి వీధి, గుడివాడ, శ్రీ కాశరవర్తి సుబ్బారావు డిప్యూటి కలెక్టరు రాజంపేట, శ్రీ టి నారాయణమూర్తి, డిప్యూటి కలెక్టరు కందుకూరు, శ్రీ కొండూరు విశ్వజ్ఞాచార్యులు, డిప్యూటి కలెక్టరు మార్కాపురము, శ్రీ యన్. భాస్కరాచార్యులు, చీఫ్ పర్సనల్ ఆఫీసరు, సింగరేణి కొలిరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెము, శ్రీ అంగలకుదిటి సుందరాచార్యులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర రైస్ & ఫ్లోర్ మిల్స్, ఇంకొల్లు, శ్రీ కె. నారాయణప్ప, కరణం. కాగతి గ్రామము, శ్రీ కె. సత్యనారాయణ, ఇంజనీరు హైద్రాబాద్, శ్రీమతి వేద మూర్తి సీతామహాలక్ష్మి, టీచరు ఇల్లెందు, శ్రీమతి నిప్పర్ల వెంకటసుబ్బమ్మ ఒంగోలు, శ్రీ యమ్. వి. శాస్త్రి, ఇంజనీరు చీరాల వగైరా.

ఈ దాతలందరకు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు ఇహపర సుఖసంపదల నిచ్చి బ్రోచుగాక!

ఇట్లు

కొమ్మూర్ధరు గురులింగాచార్యులు, ఆనరరీ రిసెప్షన్ ఆఫీసరు.

బండికట్ల కోటేశ్వర శాస్త్రి, మేనేజరు.

శ్రీ బ్రహ్మంగారి మఠము

కందిమల్లయపల్లె (పోష్టు) (కడప జిల్లా) ఆం. ప్ర.

27-4-1974.



మ ఠా ధి ప తు లు :

శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వరస్వాములవారు

బ్రహ్మంగారి మఠం, కందిమల్లయపల్లె,

(కడప జిల్లా, ఆం. ప్ర.).

విషయసూచిక

కాలజ్ఞానము

ప్రథమాశ్వాసము

శ్రీవీరప్పయ్యగారు అన్నాజయ్యతో భూతభవిష్యద్వర్తమానములు చెప్పినక్రమము.

ముందు తాను బ్రహ్మలోకమునందు 72 బ్రహ్మకల్పములు. రాజ్యపరిపాలనము చేసితి ననిచెప్పెను. అందుండి రజతాద్రికి బోయి 58 బ్రహ్మకల్పము లుంటిమి. పిదప వైకుంఠమునకుచని 3000 ఆయోజనముల పొడవున కూర్మసింహాసనము నిర్మించి అచ్చటి 38 బ్రహ్మకల్పములు, రాజ్యపరిపాలనముచేసి, వైకుంఠమున మరల మాధవానంతస్వామిసేవ 297 బ్రహ్మకల్పంబులుసేయు, నాస్వామి చతుర్విధముక్తి ఇచ్చెను. తర్వాత స్వామి వైకుంఠమున 10 దివ్యవర్షములుండి బనగానిపల్లెచేరి, ఆదికాలమందు భూప్రదిక్షిణము 150 మార్లుచేసి, సిద్ధాంతశిరోమణియగు ఆనందాశ్రమములవద్ద సకలవిద్యలు అభ్యసించి, 1300 వత్సరములు సోథ్యం సోథ్యం అను యోగశాస్త్రమును, 19 వేలగ్రంథమును అభ్యసించి, కాలమృత్యువు కడజేసి, ఆయోగముచే దివ్యశరీరినై 3,333 బ్రహ్మకల్పము లుంటిమి. అది మొదలవతారమూర్తినై.

ప్రథమావతారమున ఆనందాశ్రమమునకు శిష్యుండనై 999 కోట్లు 7665 బ్రహ్మకల్పము లుంటిమి 2వ అవతారమున ఆనందాశ్రమములకు శిష్యుండనై 765 బ్రహ్మకల్పము లుంటిమి. 3వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 18 వేల యేండ్లుంటిమి. 4వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 1170 బ్రహ్మకల్పము లుంటిమి. 5వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 4 ఖర్వాలు 350 బ్రహ్మకల్పము లుంటిమి. 6వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 77 కోట్లు 237 బ్రహ్మకల్పము లుంటిమి. అటుతర్వాత. 7వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై

735 బ్రహ్మకల్పము లుంటిమి. పునః 8వ అవతారమెత్తి ఆనందా శ్రమములకు శిష్యుండనై 2 లక్షలు, 260 బ్రహ్మకల్పము లుంటిమి. 9వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై యజ్ఞేంద్రునకు కుమారుడనై 73 కోట్లు 360 లక్షలు 3360 బ్రహ్మకల్పము లుంటిమి, 10వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 73 కోట్ల 36 లక్షలు కనకగిరినివాసుండనై 70,665 ఏండ్లు వుంటిమి. 11వ అవతారం మనుష్యావతారమెత్తి బనగానిపల్లెలో 25 ఏండ్లు తపస్సుచేసిన వెనుక, అంతట మనుష్యావతారం, వికారినామసంవత్సర ఆషాఢశుద్ధ త్రయో దశిలునాడు విడిచి. అంతట ఆరభ్యం 32 ఏండ్లుఅయిన వెనుక, తిరుగా వీరభోగవసంతరాయులదే సింహాసనమన్నారు గనుక నందిమండల క్షేత్రమున పరబ్రహ్మవంశమందు ప్రఖ్యాతమయ్యేము. అందుకు.

రాయపట్నాలవివరం

శాలివాహనశకవర్షంబులు 1258 అగు నేటికి ధాతనామసంవ త్సర వైశాఖశుద్ధంలు హరిహరరాయులు ఆనగొంది 7 ఏండ్లు యేలెను. వ్యభానునామసంవత్సరవైశాఖమాసమున విజయనగరము నిర్మాణము జేసిరి. అక్కడ పాలించినవత్సరములు 7. ఉభయం 14 అతని తమ్ముడు. బుక్కరాయిలు పట్టము గట్టుకొని యేలినయేండ్లు 29 నెలలు 8. రెండవ హరిహరరాయులు పట్టముగట్టుకొని యేలినయేండ్లు 22. విజయబుక్కరాయలు యేలినయేండ్లు 17. పల్లెబుక్కరాయలు యేలినయేండ్లు 16 గండదేవరాయలు యేలినయేండ్లు 21. రాజశేఖర రాయలు యేలినయేండ్లు 6. విజయబుక్కరాయలు యేలినయేండ్లు నెలలు 10. ప్రౌఢదేవరాయలు యేలినయేండ్లు 31. విరూపాక్ష రాయలు యేలినయేండ్లు 4. మల్లికార్జునరాయలు యేలినయేండ్లు 6. రామచంద్రరాయలు యేలినది 1 సంవత్సరం. రెండోహరిహర రాయలు యేలినయేండ్లు 12. అంతట కురుపట్నాలు 13 కి యేలిన యేండ్లు 155. స్వాతంత్రముగా సాళువనరసింహరాయలు యేలిన

యేండ్లు 5. అతని కుమారుని ముందరబెట్టుకొని నరసరాయలు యేలిన యేండ్లు 13. అతనికుమారుడు. వీరనరసింహులు తమ్మురాయలను చంపించి. రక్తాక్షినామసంవత్సరంఆరభ్యం. యేలినయేండ్లు 5. నరసారాయని రెండవకుమారుడు కృష్ణరాయలు. శుక్లనామ సంవత్సర వైశాఖమాసం. అరభ్యంగాను యేలినయేండ్లు 21. అచ్యుతరాయలు కుమారుని చంపించి యేలిన నెలలు 8. శోభకృతునామసంవత్సర జ్యేష్ఠమాసం ఆరభ్యంగాను యేలినయేండ్లు 22. సదాశివరాయలను ముందరబెట్టుకొని రామరాయలు యేలినది. రామరాజుతో విజయనగరపాలనము కడఆయిపోయెనుగనుక, అవాంతరము యేండ్లు 7. అటుతర్వాత ప్రమోదూతనామసంవత్సరమున తిరుమలరాయడు. పెనుగొండ పట్టణము కట్టుకొని యేలిననెలలు 10. అతనికుమారుడు శ్రీరంగరాయలు యేలిన యేండ్లు ఆంగీరసనామసంవత్సర ఆషాఢశుద్ధ లుఆరభ్యంగాను యేలినయేండ్లు 14. పార్థివనామసంవత్సర మాఘ మాసంఆరభంగాను. వెంకటపతిరాయలు యేలినయేండ్లు 28 నెలలు 7 దినములు 15. ఆమీదట సోమవంశమువారికి పట్నాలులేవుగనుక బహుధాన్యసంవత్సర నందనసంవత్సర మధ్యమందు పుట్టువుత్పాతాలు చెప్పెదము. పర్వతమున మల్లికార్జునునిగుడిలో పొగమంటలు వెడలీని గుళ్ళలో దేవళ్ళకు మూర్తివంతములువచ్చి, ఊరఊర నాట్యమాడీని, దోమకాయలకు చింతలుబుట్టీని. శ్రీశైలమల్లికార్జునుడు సాక్షాత్కారముగా ప్రజలతోమాట్లాడిపొయ్యీని. వీరవసంతరాయలు వచ్చీని అని చెప్పీని, అంపవర్షం కురిసీని, కంచికామాక్షమ్మ ఉగ్రము వల్ల. దక్షిణదేశమందొరలు, శిసువులు ప్రజలు, నష్టమాదురు. దేశదేశములకు దేవతాపంపుల వివరము. కర్నాటదేశమునకు కాళిపంపు. తురకాణ్య దేశమునకు దుర్గిపంపు. ఆరవరాజ్యమునకు అర్కసోముల పంపు. మొరసరాజ్యమునకు భద్రకాళిపంపు. సందుగొందులదేశములకు భైరవునిపంపు. ఆమీదట అష్టదిక్కులను బాలురు మొదలు, నల్లగాలి

బోసి నడిచె త్రివక్కలై గండమాలపుండ్లు, రాచపుండ్లు, అబ్బలు, బొబ్బలు, అసనమున పుండ్లుపుట్టి చత్తురు. సందేహములేదు. విచిత్ర వ్యాధులచేత ఉట్టిపడ్డట్లుగానే కూర్చున్నవారు. అట్లే మడియుదురు. ఆకాశమున నాలుగుచుక్కలు బుట్టును. అమ్మరో తమకు ప్రాణాలు లేవని వెతపడి చచ్చేరు. అష్టకుష్టువులు, నోటిలో ముఖములో పుట్టి చచ్చేరు. ఆకాశమున ధ్వనిబుట్టేని. అందువలన కొందరు నొచ్చేరు. పశువులు, మేకలు, గొఱ్ఱెలు ఆకాశముజూచి అహోయని అరచును. భోభోయని భూదేవి పలుకును అందువలన కొందరు నొచ్చేరు. జలములోనున్న జీవజంతువులు తాము చచ్చితిమని పలుకుతూవచ్చును. భూమిమీదనున్న దుష్టులెల్లా నిర్వంశమై పొయ్యేరు. పర్వతమునకు వక మొసలివచ్చి 8 దినములుండి. భ్రమరాంబగుడిలో మేకపోతువలె అరచి మాయమయ్యీని. శ్రీశైలశిఖరమున నిప్పులు రాలీని. తేజమే తేజమే అనే వాక్యములు పుట్టేని. పూరపూరప్రజలు రచ్చకొట్టముల వద్దమొత్తుకునేరు. దేవిదేవి అనేశక్తి బెబ్బులివలె వాచరచీని. నానా తోయాలవాక్యములు. పర్వతము మీదనే బుట్టేని. బసవేశ్వరునికంట నీళ్ళు గారీని. మహాదేవునికంట నీళ్ళుగారీని. కటకటా యని రంకె వేసీని. ధణంధణం యని కాలు దువ్వీని. సూర్యమండలమందు వాక్కు వాక్కు మనే ధ్వని బుట్టేని. ఆకాశమున ధర్మదేవత వాచరచీని మహాదేవునికంట నిప్పులురాలీని, బసవేశ్వరుని కన్నుల నీళ్ళు గారీని. జడలు యెగసి యెగసి ఆడీని. త్రిశూలడమరుకములు కదలీని. పర్వతముమీద పుట్లకంబముమీద ప్రతిమ మాట్లాడీని. భ్రమరముందట బసవేశ్వరుడు తోకవిదలించుకున్నదే గుర్తు. గుగ్గిళ్ళరాయడు యేలూరు [illegible]యేనుగుచేత చచ్చీని తిరుపతివెంకటేశ్వరుని గుడిలో మ్లేచ్ఛులు ఆడిపాడేరు. కపిధ్వజం కదలీని, ఘుం అనే శబ్దము పుట్టేని, నానాదిక్కులకు పంపులు యెగసియెగసి ఆడీని. తిరువళ్ళూరు వీర రాఘవస్వామికి తిరుమేన చమట బుట్టేని. లక్ష్మీదేవికన్నుల నీళ్లుగారీని. వినాయకుడు పూరపూర వేదమంత్రములు చదవీని. వదులలో స్త్రీలు

జోలలు బాడేరు. స్త్రీలకన్నుల నెత్తురు కురిచీని. వూరవూర బెబ్బులులు మనుష్యుల కరచి చంపీని. దుర్గస్థలాలకు తురకలు బాటి గొత్తులై యుండేరు.

వీరవసంతరాయలు వచ్చేటప్పుడు పుట్టే కార్యాలు

సామవేదఘోషణాలచేత బాల్య, యౌవన, ప్రౌఢలు వీర భోజవసంతరాయుల చారితాలు పాడేరు. పువ్వులవాన గురిసీని. ఆ మీదట అమావాస్యనాడు చంద్రోదయు మయ్యాని. సూర్యనందివనే మాపిట వెంతల భూమి కదలాడీని. ఆకాశము యెర్ర నయ్యాని. ఆకాశమున భుగుల్భుభుగుల్భుమనే ధ్వనిబుట్టీని. గ్రామాంతరాల పట్నాల లక్ష్మీదేవి యేడ్చీని. నెత్తురువాన గురిసీని. పట్నాల లక్ష్మీదేవి ఉద్భవ మయ్యాని. సూర్యనందిని ప్రకాశమయ్యాని వీరయోగి వస్తూయున్నాడని భూమి పలికీని. చతుర్వేదాలు తనలో తానే చదివీని ఆమీదట ఆకాశానుండి అంతర గంగోదకం కురిసీని. సముద్రాలు వుప్పొంగీని. వాయిద్యాల చప్పుళ్ళు వినబడీని. మహానందిలో పదిహేనుదినాలు వుండి భూమిమీద ప్రకాశ మయ్యేరు. ఆమీదట తత్పూర్వమందు ధర్మం యెట్లానడుచునో. ఆతీరుగానే ధర్మముముందర నడిపిస్తూవున్నాము నానావర్ణాదులయందు సజ్జనులైన వారెవరున్నారో వారిని రక్షింతుము. ఇది తప్పరాదు. ధర్మం నిజమైతే యిది నిజమయ్యాని.

భూత భవిష్యద్వర్తమానకాలానకు నానాదేశాలకున్నూ వ్రాయించిపడి మూడులక్షలు ముప్పైరెండు వేల 3 32 000 ల గ్రంథములు. వీరభోగవసంతరాయులు రాజ్యంచేసేది. ౧౦వ యేడ్లు వారి వారి సాంప్రదాయకం వారుచేసేది వెయ్యియేడ్లు. ఈతీరున యీ పత్రిక లిఖియించి. ఆచంద్రార్కమములకు వినిపించెను. సంతోషచిత్తుండాయెను.

ద్వితీయాశ్వాసము

శ్రీమద్రాజాధిరాజ. రాజ. పరమరాజేశ్వర. రాజచూడామణి, పంచరాజ. బహురాజ, పరమరాజ. రాజోత్తమ. చరాచరజగత్తు. సంతానసముచ్చారణ. సంకల్ప నిర్గుణ నిర్వికల్ప బహుగుణప్రకల్పిత. ప్రకృతిరూప, సహస్రరూప, స్వరూప, సదానందస్వరూపులైన అంతర్యోగ, బహిర్యోగ, ప్రకృతియోగ, పరమయోగ, భావయోగ, భక్తియోగ, ప్రకటయోగ, పాలనయోగ, ప్రపంచకయోగ, వియోగులైన, విద్యాత్మ, వేదాత్మ, వివిధాత్మ, విచిత్రాత్మ, జీవాత్మ, నిర్జీవాత్మ, పూర్ణాత్మ, శతాత్మ. అనంతాది. సర్వాత్మనాయకులైన, కుటిలసాగర, గుణసాగర, అగ్నిసాగర, సోమసాగర, సూర్యసాగర, సర్వసాగర, మహాసాగర, ఆర్థివంతులైన, ప్రణవాక్షర పాలనశీల. విశాలకులగోత్రమిత, అమిత, చిత్రవిచిత. వీరపురుషాదిఖ్యాత నానామకులైన, త్రైలోకాండయోగ, అనంతయోగ, సర్వాండయోగ, వీరశక్తుండ. వియోగపురుష. కుపురుష, సత్పురుష, నిరుపమ, పరమపురుష నిర్వికార, నిరంజన, నిగమవేద్య. నిఖిలాంతరవాస. నిష్కళంక, నిర్వాణ, నిర్వికల్పవినోద నాదమోదితులైన, మహితహార, దురితహార, తామసహారం, దైత్యహార, గుణహార, అజహార, అండజహార, హారణమేకోనారాయణ నామక. సోమవంశోత్తమతేజ, వీరభోజరాజ. మహారాజ రాజముఖాంతరాంతాది. దశావతార విహార ప్రకాశ, అనంతావతార ప్రకాశ, అత్యంతవిహార, వీరనారసింహనామ ఖండాగ్రశేఖర. భీమపత్ని, అఖండనాయకులైన, దివ్యగణ, మునిగణ, శక్తిగణ, సౌమ్యగణ, అవతారగణ. అఖిలగణ, అఖిలశక్తిగణ, పరమగణ సుగుణసంపన్నులైన, అనంతవేదరహస్యజ్ఞాత, విఖ్యాత చరిత్ర, పవిత్రాంగ, సత్యస్వరూపులైన, నిత్యానంద కృతిమూవతార, విహార, అత్యంతగోప్య గూఢజన్మ ప్రకాశ, కారణజన్మ, కార్యాంగధార్య, ఆర్యసేవాధురీణులైన, అంతరంగ, ఆత్మసంగ, బహిఃప్రకాశ,

ప్రపంచకసంగ నిస్సంగ, సంగమధ్వంసక, హంసావతార వీరపురుష, సేవాంతరంగ, శ్రీగురవేనమః॥

ఆనందకందళిత హృదయారవిందులైన, అలజాపురి పతినామక దురితహారపురనివాసులైన, భూసురోత్తమ, మర్త్యప్రవర్తక, మహారాజనోత్తములకు, మమసమాగమ మహాత్తు, మనోలయ, జననలయ, స్థానసంప్రాప్తఫలం సఫలమయ్యే ఫలమానట్లుగాను, ఆశీర్వదించి అంపించిన ఆర్యాగ్రజ విగ్రహానుగ్రహ సమగ్రవర్ణణీతమైన ముఖ్యమైన ముఖ్యలేఖ.

మీకు ఏకాదశేంద్రియవ్యాపార పారంపరివాసమైన దివసం గల్గిని. విలయకాలానకు గుణ్యమైన కార్యాలు గలిగీని, గజిబిజి అయ్యాని. ఘనసమూహాములు కలకబారీని. కంఠగత వాత ఘాతకమైన కాక బుట్టీని. కల్మషంబులు కాయంబుతోనే కరిగీని. గ్రహాతులు సుగతులు దప్పితింగీని కాలమాన కల్పంబులకు వికల్పంబులు పుట్టీని ఆధ్యాత్మ యోగపురుషుని మహాప్రకాశ మయ్యాని. మహామన్నీలు కాలుమడచేరు. ముకాండమల్లయ్యకు మొక్కులు చెల్లీని. లంకమల రామేశునిరాక నిజమయ్యాని. సోమశిలగండి కనుమమార్గానసే దుర్గాధిపతి దురితభంజనుడై ధూర్జటిపర్యాయనామసంవత్సర, ద్విగుణకాలాంతర త్రయీమాసాన, భాసురభానువారాన పంచాక్షర పకాశ ప్రళయ నక్షత్ర, దక్షిణకాలానకు, పతిద్వయాన, ప్రవేశమయ్యాని. బంగారు జంగమయ్య లింగాగ్ని ప్రజ్వలీని, లీలావతారంబులు లీనమయ్యాని. అంగాంగాలు హరించీని, అర్తజనానంద మయ్యాని. అంబుజసంభవుని వ్రాత అంతమయ్యాని. అధిక తేజో పరమేష్ఠిప్రకాశ పరమపదిప్రాంత పట్టణ ప్రవేశమయ్యాని. పరమయోగీశ్వరుల కాలానకు పదులుమూడు. పంచక మొకటి పై మాసాలు పదింటిమీదట మమకుమార మహాత్ప్రకాశ మయ్యాని. మలినంబులు మాసీని. మార్గశిరమాసానకు మంది

రము జేరీని. మహానందిమార్గమున మరుగుకొండలు మూడు దాటి పోగా, ఆడగాను నెవ్వారుందురో, వారేవచ్చే వీరయోగియని వర్ణాణించినాము. ఇది మీకు ఆనవాలు. ఇదిగాక మీకు మాకు మాలిమియైన మధ్యమసుఖ జన్మస్థానమందిరం. అడయాళం ఆదిసప్తసందరిశనం సఫలమాట గురుతు. మరిన్ని సపరివారసమేతముగా, శంకరసన్నిధానం, సాక్షి. సర్వసాధారణమైన గురి, సంతతమున్న, సర్వఋషిసమాగమ, సపరివారసమేతముతో నేనున్న నిజభక్తహృదయాంతరాళమందు నిలిచి, సకలవేద రహస్యతత్త్వ, మహాతత్త్వ, ఆదికాలాన కథాసందర్భమున్నూ, అఖిలయోగజ్ఞాన, భక్తిజ్ఞాన, గతిహేమ్యజ్ఞానంబులున్న, గ్రంథరీత్యా, బంధుమైన, బోధకముగా, బోధిస్తూవున్నాము, గాన, ఇన్నిటికిన్ని హెచ్చైన ఆనవాలు, గాన, మానసంబున నిస్సంశయులై, నిజముగా వుండేది. నిర్ఘాతవాతి జాత ఘూరాతక మయ్యాని. అగ్నిప్రకాశమయ్యాని. సకలచరాచరంబులకు, సంతానంబులకు సంతాపంబులు బుట్టీని. మహోత్పాతంబులు, నలువంకల వినబడీని. సర్వజీవంబులు సంక్షోభించీని సుజనులకు జనోపకారమైన పనిగనుక స్వామిద్రోహులకు సుగతిమార్గంబులు కలిగీని. ఆదిప్రేరితమైనశక్తి భీకరాకారియై కదాచిత్తుగా కనబడీని. దాని అర్పులచేత. అఖిలభూతంబులకు మనోవికల్పంబు లయ్యాని. ఆసమయాన మీరున్ను మీసహచరులున్న, సమానులున్నూ, సద్భక్తులున్న, సపరివారజనబున్న, సకలజన సంయుక్త సగణధ్యాన అస్మద్దివ్యనామ పరనాపరులై ఆనందాన వుండేది

తృతీయాశ్వాసము

శ్రీలక్ష్మీసమేతుండై నారాయణుం డోంకారుండు, శంకర బ్రహ్మలను దలంచిన వారువచ్చి సాష్టాంగ నమస్కారంబులుగావించి లేచి, ముకుళిత హస్తులై నిలుచున్న వారినిచూచి ఓయిశంకరా! ఓయిబ్రహ్మా! మనము ముప్పురమున్ను యుగయుగంబుల జగంబుల నవతరించి దుష్టజననిగ్రహమున్ను శిష్టజనపరిపాలనమున్ను జేయించి నియమించుట మనకు కర్తవ్యముగదా! అటుగనుక, కృత, త్రేత, ద్వాపరయుగంబులు చనినవిమ్మట, కలియుగంబుగదా! అది మహాపాప యుగంబు. మనముదేవరూపంబులు దాల్చక. నరరూపంబులు ధరించి, పుణ్యస్థలముల నిలిచి, మనము తలంచినవాక్యములు రెండు నిర్వర్తింప వలయు. అటుగావున, ఓయిశంకరా! నీవుకలియుగంబున నవతరించి ఆనంద భైరవయోగియను నామంబుధరియించి, నీవుగృహప్రవేశమున కాశీపురంబున నుండుము. ఓయిబ్రహ్మా! నీవు బ్రహ్మానందులనే నామధేయంబు వహించి, సన్యాసివేషంబున దివ్యస్థలంబుల నుండుము. మేమున్నూ వీరంభట్లయ్యవారనే నామధేయంబు వహించి, హరిహర పురంబున సూర్యోపాస్తి పరుడనై యుండి, ఓయిశంకరా! అష్టైశ్వ ర్యపదంబునునై చతుర్విధమోక్ష ప్రదంబునైన నొకదివ్య మంత్రము నీకుఉపదేశమిచ్చెద. అది మనము రెండవ అవతారమున కలియుగం బున మనకున్ను పరమభక్తులైనవారికిని నారు వకరివలన కారణగురు విశ్వాసంబుతో నుపదేశంబైన, ఇహపరుడు పరబ్రహ్మ స్వరూపమైన ఆదినారాయణ మూర్తి, వీరంభట్లయ్య దేవుడై జన్మించి, హరిహర పురమున నున్నాడని తెలిసి, సంతోషచిత్తుడై నేడు పరబ్రహ్మమైన స్వామిని గంటిని, కాశీస్థలము తరలిపోయి, వాయువేగ మనోవేగంబుల దర్శి హరిహరబ్రహ్మపురముజేరి, అందు సూర్యోపాసనాపరుడై యున్న వీరంభట్లయ్య దివ్యపాదారవిందములకు, సాష్టాంగనమస్కారములు

గావించి, లేచి, అంజలిజేసి, పరమపురుషా ! పరమాత్మా ! పరతత్వ స్వరూపా. పరంజ్యోతి స్వరూపా, పరాపరేఖ్యా ! పరమపావనా ! ఆశ్రితపారిజాతా ! అనంతావతారా ! ఆదిగోచరా ! ఆనందమయా! అంబుజనాభా ! అంబుధిశయనా ! ఆది మధ్యాంతరహితా ! అఖిలాండకోటి బ్రహ్మాండనాయక, అభేద్యా ! అండజవాహన ! వేదాంత వేద్యా ! వేదగోచరా ! వేదస్వరూపా ! పరమగురవే ! నీమహాత్యంబు, నుతింప, నేనెంత వాడను. చరచరా జంతు, పరిపూర్ణంబైన బ్రహ్మాండంబులు, పుట్టింపను, రక్షింపను, సంహారింపను, నీవే కర్తవై యుండి నన్ను వినోదంబుగా కల్పించి నియమించుట, అది మీదయా విశేషంబు. పరమగురువా ! నన్ను రక్షింపుమా ! అని భక్తిపూర్వకంబుగా నుతింప, పరమానందభరితుడై. ఓహోశంకరా ! నేను, నీవు, బ్రహ్మ, మన మువ్వురము, భైరవానందులు, బ్రహ్మానందులు, వీరాచార్యులనామంబులు వహించి, నవతరించి, కలియుగంబున, దుష్టజన నిగ్రహము, శిష్టజనపరిపాలనము చేయుటకొరకేకదా ! నీయభీష్టము. నెరవేర్ప సంకల్పించుచున్నాను. అప్పుడు పరబ్రహ్మ స్వరూపమైన, వీరంభట్లయ్యగారు, సకలలోకోపకారముగా, పరమరహస్యమైన తమ దివ్యమంత్రము, ఆనతిచ్చుచున్నారు.

శ్రీవీరనారాయణమహామంత్రము

ఓం అస్య శ్రీవీరనారాయణమహామంత్రస్య, పరబ్రహ్మాఋషిః, దైవీగాయత్రి చంధః, శ్రీవీరనారాయణో దేవతా, శం, బీజం, హాం, శక్తిం, శ్రీవీరనారాయణ ప్రసాదసిద్ధ్యర్థే చతుర్విధ మోక్షఫలసిద్ధ్యర్థే జపేవి నియోగః. ప్రాణాయామమంత్రం కృత్వా, తదనంతరం, శాం, అంగుష్ఠాభ్యానమః శీంతర్జనీభ్యానమః శూం మధ్యమాభ్యాం నమ, శైం. అనామికాభ్యానమః, శాం కనిష్ఠకాభ్యానమః, శం కరతలకరపుష్ఠాభ్యానమః శాం హృదయాయ నమః, శీం శిరసే స్వాహా శూం శిఖాయై వషట్, శైం కవచాయ హుం,

నేత్రత్రయా వషట్, శం అస్త్రాయఫట్ భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

ధ్యానము

శ్లో॥ వీరం, వీరవిభుం, సుతత్వభరితం, వీరాననస్థం సదా
వీరశ్రేష్ఠనుతం విరించివినుతం వీరాధివీరం హరిమ్
వీరేంద్రం ఘనయోగివీర వినుతంవీరాధివీరం హరిం
వీరాచార్య మహం భజామి సతతం శ్రీవీరనారాయణమ్.

ఓం నమో పరబ్రహ్మణే శ్రీవీరనారాయణాయస్వాహా. ఇతిమంత్రజపం, ఇంకా పూజాప్రకారంబు దెల్పెద.

ఆదివారనియమంబున నుపవాసముండి, మధ్యాహ్నకాలమున స్నానసంధ్యాధికృత్యములుదీర్చి, రక్తచందనమున సూర్యమండలము లిఖించి, ఆజాడ మూడు వలయంబులుదీర్చి, నడిమివలయంబున నానామధేయంబులలో ముప్పది రెండింటిలోను, వీరాచార్య, వీరగురవే, వీరబ్రహ్మణే అని నామంబులు వ్రాసి, ఆ నామంబులనడుమ నున్న రత్నసింహాసనస్థునిగా భావించి, రక్తాక్షతలు రక్తపుష్పములతో మా ముప్పదిరెండు నామంబులు పూజింపుమా. అవి యేవియంటేను.

1. ఓం అభేద్యాయ నమః
2. ,, అనంతాయ ,,
3. ,, ఆదిమధ్యాంతరహితాయ ,,
4. ,, అనందాశ్రమాశ్రయాయ ,,
5. ,, ఆశ్రితపారిజాతయ ,,
6. ,, ఉత్పత్తిస్థితిలయహేతవే ,,
7. ,, చతుర్విధపురుషార్థఫలప్రదాయ ,,
8. ,, జ్యోతిర్మయాయ ,,
9. ,, త్రయీమయాయ ,,

10. ,, పద్మనాభయ ,,
11. ,, పరతత్త్వాయ ,,
12. ,, పరమపురుషాయ ,,
13. ,, మహాలక్ష్మీప్రదాయ ,,
14. ,, లక్ష్మీవల్లభాయ ,,
15. ,, వరదాయ ,,
16. ,, విదితకాలజ్ఞానాయ ,,
17. ,, వీరగురవే ,,
18. ,, వీరనారాయణాయ ,,
19. ,, వీరబ్రాహ్మణే ,,
20. ,, వీరాయ ,,
21. ,, వీరాగ్రగణ్యాయ నమః
22. ,, వీరాధివీరాయ ,,
23. ,, వీరాసనస్థాయ
24. ,, వీరేంద్రాయ ,,
25 ,, వేదగోచరాయ ,,
26. ,, వేదవేద్యాయ ,,
27. ,, వేదాంతవేద్యాయ ,,
28 ,, సర్వతీర్థగోచరాయ ,,
29. ,, సర్వవ్యాపినే ,,
30. ,, సవిత్రే ,,
31. ,, సూర్యనారాయణాయ ,,
32. ,, సూర్యమండల మధ్యవర్తినే ,,

అని పూజించి, బ్రాహ్మణపూజ చేసి, బ్రాహ్మణోత్తముని నామర్యాదగా భావించి, మద్రసోపేతంబుగా అన్నము బెట్టి తృప్తి చేసినవారు. నాకు ప్రీతిజేసినవారు, వారు నాయంతవారు, వారేపరమపుణ్యులు,

వారేవరమభాగవతోత్తములు. వారు, ఇహపరసౌఖ్యంబులు కొల్లలాడుదురు. వారికి నేను వశవర్తినై యుందును. ఓయీ భైరవానంద యోగి, యీమంత్రంబు, ఋగ్వేద యజుర్వేద, సామ, అధర్వణంబులతో సమానము. యీ మంత్రమును దూషణతిరస్కారంబులుచేసిన వారు నరకమునందుండి, క్రిమిభక్షణంబు చేతురు. అందు అనంతబ్రహ్మకల్పంబు లుందురు. యీమంత్రమును, యెవ్వరైననేమి, భక్తిపూర్వకముగా, పూజచేసినవారు, దండ నమస్కారములు చేసినవారు అనేక శివకల్పాలు, నాతో జోడుగూడి. సంచరింతురు ఇది పరమరహస్యము. గురూపదేశమునగాని సిద్ధింపదు. అటుగనుక నీకు ఉపదేశమిచ్చితిని అంతట యోగి సంతోషంబున, మరిన్ని దండనమస్కారములు గావించిలేచి, వీరగురవే, నీ దివ్యమంత్రోపదేశమున కృతార్థుండనైతిని. యీ మంత్రమునకు దండనమస్కారములు, భక్తిపూర్వకముగా, ఎవరుచేయుచున్నారో, వారు, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృద్ధియు, పుత్ర, పౌత్రాభివృద్ధియు. నిరంతర సకలశుభములు గలిగి వర్ధిల్లుదురు.

సంకర్షణ మార్కండేయ సంవాదము

శ్రీమద్రాజాధిరాజ రాజపరమరాజేశ్వర రాజచూడామణి పంచరాజ, బహురాజ, పరమరాజ, రాజోత్తమ, చరాచర, నారాయణ, నామక, ఆత్రేయగోత్రపవిత్ర సోమవంశోద్భవ కేతనానామకులైన వెంకటనామపుత్ర జగన్నాధ. గర్భరత్నాకర కనక గిరినివాసులైన అంగీరససంవత్సర చైత్రర్థులు గురి గురి నాగురి ముద్దుగురి బాలగురి యీభూదేవి ఆకాశవాణి అమరసోమ యీజగన్నాధు యీజగత్రయమెల్లా యీతుమూరునికీర్తి ఋస్తి మనస్సులో శంకలరంగా వర్ణబ్రహ్మమువిూద జగదేకనాధాసర్వేశాచ కధరాత్మా సర్వేశా రాజేంద్రురంగని మహిమ. లక్ష్మీకళత్ర కారుణ్యమువిూద దినదినము కనుపిస్తిమి. మహిమాత్మను శ్రీరంగజయకుమారా ! శ్రీవీరాత్మా! జయజయ ధర్మజపుత్ర జయజయ కస్తూరిరంగా మానవ

నాథా వెంకటేశా జయజయ ఆచంద్రసూర్యకాంతులుగా రంగ రాజసేవార్త పట్టాభిషేకంబు పదమువున్నమువిూద రంగని మహిమ తెలియంగలేరు. ధర్మజుని పుట్టుజడి మెరుగలేరు, తెలియరాదు. కారణ మెవ్వరు కానంగలేరు. తూర్పున గురు మకరమందు శ్రీఘుశీఘు సంభ్రమోస్తు ఐశ్వర్య మస్తు ఆరోగ్య మస్తు బ్రహ్మాండ మేకో అనంత మస్తు కావేటిరంగప్ప కట్టడిచేసును. ఆమీదట వార్తలు దిక్కు దిక్కున వచ్చును. కుమారవీరధర్మజు హస్తమహిమ. జీర్ణ దేహంబు హేమవర్ణంబు దివ్యదేహము నిచ్చి సర్వసంభ మిచ్చువాకుదాకులతో వన్నె యిచ్చి చామరాందోళికా చక్రాంకితముమిూద యేలెదము. ఏవేదమునైన ఎత్తిచదువ నాకుమా రుడు వీరధర్మజు డనే వరము పాపాలన్ని పరిహారము వకవకనిర్వీని. పాలుట్లరంగనాయకులు పసిబాలురతో మాట్లాడి పోయ్యాని. శ్రీ రామా నిన్ను నేను రంగనివద్దకు రావుగా రమ్మంటిని. అయ్యాయో రావద్దంటినా నీకు అది భావ్యము కాదని అంటిని. రంగేశురంగని మహిమ రాజ్యములవారు నన్నే కొలిచేరు. అన్ని నామాలు నాకుమారునికే యిస్తిమి. నేను ఉత్తరమునుండి ఉద్భవమై పండ్రెండు యేండ్లుఅజ్ఞాత వాసముచేసి అటుమిూదట సదోవవాసమున చాలాస్ఫూర్తి. జీర్ణ దేహము మీద మరుగుకొండలు మూడుదాటి సూర్యమండలావకువచ్చి సూర్య మండల వృషభనందీశ్వరునిమిూద శ్రీరాములు వస్తూవున్నాడు నేను భాగవతము వెంటనే తెస్తూవున్నాను. నేను కావేటిరంగప్పమహిమచే సకుటుంబము, పదకొండోనాటి అవతారముమిూద, ఓకావేటిలో ఓంరంగజయదేవా, ఓంబీజదేవా, ఓంబ్రహ్మచరితా, ఓరాజరాజాత్మా, ఓరంగనాథాత్మా, ఓ రాజధర్మాత్మా, ఆదివెంకటపుత్ర, ఆదిసూర్యసమ న్వితా, లోకానకెల్లా సూర్యుండు వక్కడే. మాకుమారుండు, లోక మెల్లా యేలేవాడు వక్కడే, అనే అర్థము. కావేటిరంగనిమహిమ, కైలాసానుంచి 24యేండ్లు వుండెను 25వ యేట మావద్దకి వచ్చును. సన్యాసివేషంబు, సంతోషములమిూద, సాక్షాత్తు రామధర్మజమూర్తి

ఉద్భవము, సర్వాత్మ పర్వేసర్వ నాటకధారి, సదోపవాసంబువిడిపించి, భోంచేయు కట్టడిచేస్తిమి తెల్లశ్లోకలు, తిరుమణి, తిరుచూర్ణముతో చాలా కట్టడి చేస్తిమి. అప్పుడు నామహిమ కనిపిస్తూవున్నారము. ఆలో జన్మ ప్రకృతి. మణ్మాతంబులకు భేదములేని పల్కుతో పల్కే విరాట్టు, అతడే నేను, నేనే తాను, తానే నేను. వేంకటనాథున్ని ఆడి పాడేరు. మాయవేష వరసాంగత్యములు పదులు రెండు, పంచశాలు రెండుమీద ప్రకాశార్థం. గీతా నాథ క్షుత్రే శ్రేష్ఠం. బ్రహ్మచారి ఆశ్రమమే శాశ్వితం యిది అప్రమేయం చేసిన వారు. దురితాకు డుల్లినట్లు డుల్లుదురు. నామహిమ దెలియని ద్రోహి ముందలెల్ల, చీమలుపుట్టలు మడిచినట్లు మడుతురు. శా, యా, రా, నా వచన శాపంబున బోదురు. నా స్మరణజేసినమానవులు, నా భక్తులే శ్రేష్ఠ మని వినాయకుడు, శివుడు మెచ్చేని. కౌశికులంలో పుట్టేని, ఆతీరు మునువెల్లా వారికి అరచేతి కంకణము, అమరగట్టితిమి. నళ, పింగళ, ఇది నాతో యిష్టముజేసి వుండెగనుక. అంగీరససంవత్సరమే గురిగురిన గురి, ముద్దుగురి, బాలగురి, ప్రజోత్పత్తినామసంవత్సర బ్రహ్మబ్రహ్మము మీద, సోమసూర్యాగ్నులు, రాజాత్మ రంగేశుపాదమాన, త్రిభువ నంబునెల్లా జయజయధ్వనిచేత సిద్ధాంతమెల్లా కానబడ దెల్పితిమి. అచ్యుత అనంతరంగా, ధూర్తులమీద శ్రీరంగరాజాన్నృపత్వము, శ్రీరంగజయదేవా, శ్రీరంగనాథేశా. రంగనిపాదమే సాక్షి, వ్రాసిన దంతా తథ్యం. బాపువెంకటనాథు, వెంకృతార్థు పూజవేడ్కతోను, ఆమీద నాపేరు, ఆదికేశవు డంటేని, దేవదేవోత్తమరంగా, పంచశక్తు లతో భూమండలం సాధ్యం కరిష్యే.

తూర్పునాటికి బోయిరా అంటి. గూడూరు గురిజాలసందు సింధునది దాటిరాగా దాసంగులు వచ్చి వరుస మాటలాడినందువలన అయ్యోవారు కానూగారు కానివారు పోనూబోయు అదిమెరిగి శిరసా వహించి గురిజూచిన దారభ్యం గుమ్మటమెగసిన దారభ్యం. కాశే

కాయలు కాయవు. అదిమెరిగి అది అంటినపనిగాదని తెలియుండా, మేమైతే సూత్రచ్ఛేదన సేయు, వస్తూవున్నాము మీరు అందుకు సంశయపడవద్దు. అపకారముచేసినవారిని నిర్వంశముచేస్తాము. పూజా హారము కొంత పుక్కిలించి అమీాదట ఉద్భవమని చెప్పితిమి. అది నిశ్చయమో అబద్ధమో యని నేనే యనుకుంటిని. ఫలసౌంజ్ఞ కాబోలు లేకుంటే యీకాయలేటివి. యిది ఉద్భవగిరి లేకుంటే యీా సౌంజ్ఞలేటివి అని అంటిని కాబోలు. శ్రీవేదవేద్య విష్ణు నిరంజన పూజమీాద విరాట్టు అనగానే వటపత్రశయనుడు వటము మఱ్ఱివృక్షము. పత్రము అనగానే ఆకు. శయనుడు అనగానే శ్రీమహావిష్ణువు ఆయనే ఆదినారాయణమూర్తి. అనగానే శ్రీమహావిష్ణువు, శ్రీవీరబ్రహ్మ యోగీంద్రుడు, వీర వీరత్వముచేతను, బ్రహ్మ. బ్రహ్మత్వముచేతను, దశావతారములు ఎత్తి. ఆనందాశ్రమములకుశిష్యుండై, అంతర్భవిద్య మంత్రా, సాంద్ర, సింధువేదముచదివి. బనగానిపల్లెచేరి. కార్తిక బ 3 లు దినదినములమీాద, దివ్యదేహము, చేసినాము. పౌర్ణమివరకు శుభముహూర్తము. విచిత్రవీర్యుని పుత్రునిబట్టిస్తిమి. ఆత్మగర్భమున అర్ధిమీాద పిండము. నోటిలోరంగా, కవికి రూపము మహిమ కానంగ లేరు. కటకటా యీకాలమెల్లా. కాణయాచిగానే నమ్మిపోయిరి. జనులు మహిని ఆదిత్యమే మహం మయుం వేదాలకెల్లా సాంద్రసింధువేదము ఆదివేదము. అంధాతు పరంధాతు అనే అదివాక్యమే కారణము పక్షం పక్షం మయుంమయుం. పక్షమనగాశుక్లపక్షము, మయుంఅంటేను మంజి మ్ఠయునే మాధవభట్లు. యు అంటే యజ్ఞశాలలో యాగంచేసే దివసం సర్వానకు పంచమే కారణము. పూర్వానకు పంచమే కారణము. అని అనతిచ్చినాము. రామ ధర్మజులకు పంచమే కారణము. సర్వము నారా యణుని మాసము. చైత్రమాస మనే మరుగు, నారాయణమాసమంటే చైత్రమాసము. కేశవమాసమంటే వైశాఖమాసము. మాధవమాస మంటే జ్యేష్ఠమాసము. చైత్రమేషము నారాయణుని మేనల్లునిది.

ఇంద్రుని వాయిద్యాలు డోలు, నాగస్వరాలు, ఆదివిష్ణువాయిద్యాలు, సన్నవీణలు, రామధర్మజుల బిరుదు. మూడుయోజనాల నిడువున్ను, యోజనము వెడల్పున్ను, భేరి, దేవతామృగాలు, గండభేరుండచర్మాలు, సోకితే మున్నూటయాభై యోజనములు వినవచ్చును. ధవళాలు, అష్టకాలు పాడేవాండ్లు కోటానకోట్లు స్త్రీలు, పురుషులు, సార్వకాలం సామ్రాజ్య అర్పుదాలు, కాల్బలాలు, గుఱ్ఱములు, ఏనుగులు. ఆనంతాలు. కామధేనువు, కల్పవృక్షములు, చింతామణులు, వెంటనే వస్తూవున్నవి. ఇంద్రునిఏనుగు, ఉచ్చైశ్శ్రవము, రంభ మొదలైన నాట్యస్త్రీలు వెంటనే వస్తూవున్నారు. యీస్త్రీలు వక్కముహూర్తమునకే కట్టేరు. ముహూర్తమనగా రెండుఘడియలన్నర. ఉత్తరానకు మూడువేల మూడునూర్ల ఆమడ వుండె నా. చంగల్వకోట చంద్రలోకమట, తూర్పున మూడువేలా మున్నూరు ఆమడ వుండెనా వెలయపురి, దక్షిణం మూడువేలా మున్నూరు ఆమడ వుండెనా, అన్నియి స్తిమి, నానోదక, నగాయిత్రి, ఆనందాశ్రమములచేత, బ్రహ్మబీజాక్షరాలు, మంత్రోపదేశము యిస్తిమి. యిస్తిమి. శాంతికరోమి శాంతిః॥

ఈతీరున మార్కండేయునితో సంకర్షణమూర్తి అనెను. ఇంకా శంకరుడు ఆనతిచ్చిన వాక్యము. మార్కండేయునితో అన్నమాట. వీరప్పయ్యా వేదాద్రి గరుడాద్రియందు తపస్సుచేయగా నేనుపోయి వుంటిని. నాకు అనేకపూజలుచేసి ఉపచరించెను. అందుచేత యీయనే నాకన్నా ఘనుడని అంటిని. యీయన వేదానుద్ధరతనే, వేదపురుషు డంటివి. ఏనుగు, ఎనుములు, ఎద్దులు, మేకలు, గొఱ్ఱెలు, ఇవి అన్ని ఊర్జితమై యుండీని. లొటిపిటలు, గాదసపాలు, సూకరములు, కుక్కలు, నక్కలు, పులి, ఎలుగు, చీమ, దోమ, నల్లి, పేలు, పాము, తేలు, ఇవి మొదలైనవి. నాశనమై పొయ్యాని. వ్యాధులు, కట్టుబోతులు, బాదీకాండ్లు, కొండేడు, పిల్లి, ఎలుక, కొక్కుముంగిస నాశనమైపొయ్యేరు. జూదగాండ్లు నాశనమై పొయ్యేరు.

ఇది ధర్మరాజు. రాఘవుల యేలుబడి, సామర్థ్యము, సద్యోఘృతం పాయసమే యంతి॥ సకలమైనవారు మూడువేళల పాయసమే, భోంచే యుబడుచు వుండేరు. శాంతాకారమైన స్వామిరాజ్యంయేలే వివరము. ఇది ఇంకా దినవార్తలు రేపు ఆనితిచ్చేము. రామే రమే రమే యంతి, రమ్యమనోన్మాశయం, కేవలం ధన్యమే యంతి ఆదివంశసముద్భవం, పంచాంగంపఠతే నిత్యం ॥టీక॥ పంచమికేపోతూ వున్నది॥

సాంద్రపింధుసమంవందే, కల్పకోటిశతైరపి,
సద్యుక్తమధ్యమాత్మానో, బ్రహ్మమేకోమహోమయః॥
కోటిజన్మకృతంపాపం, బ్రాహ్మణోదివసాంత్యజేత్॥
ఆదిభార్గవమేరాజ్యం. భాద్రవీమాసపూర్ణిమా॥-
సదుక్తమెల్లతీరెను
ఇందుఇందుకులంవందే, ఈరేడుభువనత్రయం
నందిగ్రామేతువిఖ్యాతో, నందీనాంసూర్యవందినాం॥
సోమాంసోవశా, మహాపాలో, కేశవోపరితోజయం॥
కాస్యపగోత్రమేమయంతు, రౌద్రసప్తక మత్సరం॥
కులపాదంచ కూర్మంచ, కులమేకమహోమయః,
కులగోత్రవిశాలాక్షో, కూర్మసింహాసనాత్మకః.

శ్రీ గురువే నమః

చతుర్థాశ్వాసము

చీలంపాటి గుండాభట్లుకాలజ్ఞానము

సకలగుణ నిర్గుణ సమరస సకలలోక, సర్వప్రకాశ, సంభేదన, నిరర్థక, అష్టాంగయోగ ఆనందబ్రహ్మతేజోవిరాజమాన రాజశేఖర గుణాలంకారులైన పరసశేఖరులయ్యవారి పాదారవిందములకు గురు నిత్యకులవిస్తారముచేత కాలపత్రిక - మీరైతే దాసీభూతములోటి దాడివెడలవలె గాక. దాచనియ్యకుండా అంటే అందుకు భూగోళం గోపాలయ్య కయ్యరాని కూతలు కూస్తూవున్నాడు. గనుక అది మీరు విన్నారోలేదో తెలియకుండా, తెలియగానే తెల్లవార వచ్చును. తూర్పునాటికి బోయి రా అంటి. గూడూరు గురజాలసందు సింధునదిదాటిరాగా దాససంగులు వచ్చి వరుసమాటలాడినందువలన అయ్యవారు కానూగారు. కానివారు పోనూబోరు. అదిమెరిగి శిరసా వహించి గురిజూచిన దారభ్యం, గుమ్మట మెగసిన దారభ్యం, కాసే కాయలు కాయవు, అదిమెరిగి అంటినవనిగాదని తెలియాడ. మేమైతే సూత్రచ్ఛేదన సేయపస్తూవున్నారము. మీరు అందుకు సంశయపడక స్వేచ్ఛావిహారంబుచేత, చింతకాయలు, కొయ్యలు కొయ్యవలె గాని చొచ్చిపోవచ్చునా అంటే అందుకు కోసూరుఓబులయ్యగారు, అన్న మాట, కంచితెరువు కొర్రు బట్టిపోయినవారు, పుట్టినవారిని కొలిచిన దనుకా తెలిసికూసేమేక గురుతెరిగి కొమ్మవుచ్చినకోడి గురుతెరిగి వుండేది. అదిమెరిగిన దనుకా ఎండన వుండినవారిని, నీడకు దీయ నిదే సాక్షి. ఆసాక్షికర్తలు మెవ్వరంటేను, అయిదుఆరు దినాల నాటికి పుణ్యపురుషుడు వేంచేయగలవాడై యున్నాడు. వేంచేసిన దారభ్యం వెంటవచ్చిగాని ప్రాపుచూవ బోదు. అదిమెరిగి కాని కాయలు, కూర్చ పనిలేదు. కూర్చగానే కోవెల సందేహపడెనీ, అది మెరిగి వచ్చినదనుకా చొచ్చి పుళ్ళావచ్చినదనుకా తెలిసి నాలుగింట

నష్టముజేసి ఐదింట అంబుధిదాటి యేడింట వట్టివుండజూచి వుండేది. యీగుణాలు గలవానిగా ఆదివారముదినమే మొదలుజేసి, వచ్చేవారి వెంట అంపించేది. అంపకుంటే నీవునేర్చినవిద్య నెరయీడేరదు. అది యెరిగి అందున్నవాణ్ణిగా యిందుబోయినవాణ్ణిగా జూచివుండేది - ఇది గాక పార్లపల్లెపాపారాజు అయ్యావన్నమయ్యగారున్ను తమలోతాము పంచుకొనవలెనని. పసురుపాటిరామిరెడ్డితావుకు వచ్చిరి. రాగానేరాతి వుప్పు రంకుముండలపాలై పోయెను. అదిఅయినదీ కానిది తెలిసి అంపించేది. అమావాస్యనాటికి ॥శ్లో॥ అఘోరస్యనఘోవాంఛాఅనృతస సర్వనాశనం। గృహ్యాతాం వరదానిత్యం. గణదేవో నమోస్తుతే॥ అనే న్యాయము కద్దు। గనుక దుర్లభంబులు దోషంబులయ్యాని। దోషమై నవి విసత్యాకర్మచక్షుల జూచేది. చూడంగానే చీలంపాటిగుండాభట్లు దిగులుపడీని, అదియెరిగి వుండేది.

॥ప్రత్యామ్నాయమహాఘోరసరసేవితంతథా।
॥అన్యాయమదగర్వేణాన్యాయమాత్మమనర్థకం॥

అన్నట్లు పొడిచి పొయ్యేవారేగాని వల్లచేరే వారులేరు.ఓస్వామీ యీ మరుగువాక్యంబులు మావంటి నరపశువుల కేమి తెలియగద్దు.మీవాక్యం బులు మీకే తెలివిడి. నరనాథముప కాపతియ్యవలెనని అడిగిన సుజన రక్షకుం డిట్లనియె. మరియు నాలుగైదింటిలోపుల ప్రజాక్షయం చేసే కొరకు, వక నరహరిక్షేత్రము మొదలుచేసుకొని ఉపద్రవము పుట్టవల సియున్నది.అందుకు ఐదుఅంగాలుగల భస్మారకుడుగలడు.ఆభస్మారకుడు కొంతచర్య వస్తూవున్నాడు రెండువిడిచి నీలముతో వున్నాడు. ఒకడు మాయతో మాటగలిసి వున్నాడు ఈలో వకముహూర్తము వున్నది. ఆముహూర్తము మర్నాటికి పెండ్లికుమారునికి సగంపెండ్లి సగందుఃఖం గల్గిని. కంకణంచేత కోటికి పొయ్యాని, అది సగంలేని దినందినములేని వారమునాడు అందరకు తెలిసిన అవివేకుడు గలడు - ఆయవివేకుడు దృశ్యమైనప్పటికి సాదృశ్యమయ్యాని, ముండమోసిన ముత్తైదువరాలు

మురుస్తూవున్నది గనుక భక్తులకు తెలియబడిని యేమంటివాయన మూడునామాలుగల దాసరిప్రబలగలడు. ఆయనే అనంతావతారుడై ఆద్యంతపుణ్యరహితుండాయెను.

శ్లో॥ అంగారవీరణోవాస్తుపరహంసపరంతథా

పారెగఃపారెగప్పారా, సువ్యక్తం, సురపూజితం॥

మరియూ నిక నిర్ణయము నివృత్తి క్షణం అరక్షణం నిముషం కాల ఘడియ, అద్దమువిూద పెసరగింజ పడినంతచాలదు నాధక్తులైనవారెవరున్నారో రెండు గలిగినటువంటి ఆయుధంబులు విడిచి, పకటి విడిచిన మూండమిూదికి పయనమై యుండేది. నిరాయుధస్తులై యుండ వద్దు. పకలసామ్రాజ్యసంస్థితి లయకాల ప్రణీతంబైన మహాయోగీశ్వర దివ్యచరణారవిందములు. చిత్రవిచిత్రులైన చీలంపాటికుండాభట్లు పమకృత పముచిత సంభావంబై విన్నవించిన విన్నపపత్రం, ఇహ కాలవిళంబానకు కంబళిగ్రామమునందు, కృష్ణార్జునులు వున్నారు. వారు వుండేస్థలం, ఓరుగంటి ఓరెంపాటి తెరువునడుమ. వస్తూ వుండగా, వైరాగ్యులైన వాలఖిల్యాదులు పస్తూవుండిరి. అందుకు సంసేవితం నమ్కరించి సద్దుచేసే, దేహాలు గావు గనుక సద్దు చేయక వస్తూవుండిరి. అంటే అందుకు పాణెములో ఉన్న పాణెము లింగము భగ్నమైపోయినదే సాదృశ్యం. అది యాలఅంటి రాయన పరమాణువులైన భక్తులు ప్రబలుచున్నారు గనుక పలువిరోధులెల్లా పారిపొయ్యేరు - అంటే అందుకు కడమల్లకాలువ కాచిభట్లు, అన్న మాట కంభంచెఱువుకు తూర్పుదిక్కున కట్టకింద రెండుగొడుగులు చెయ్యొత్తినవి మొదలు చేసి కాలసంఖ్య దెలిసినదనుకా కాదనబట్టదు. అందుకు కురుబలం అణచిన పుణ్యుడెవ్వడో పెట్టేది తెలిసినదనుకా పండుగది నాలుకోవెళ్లై పోయెను. గనుక అదిమొదలెరిగి అండబాయక అంకురార్పణవేళకు వచ్చే వారెల్లా వచ్చేది. అందుకు చెన్నంపల్లె చెన్నారెడ్డి, అన్నమాట. కొరకరాని కొరవిదెచ్చి, కొత్తచీర మాట

గట్టి, కాళ్ళుముడిచేవేళ యిప్పుడుగాని, మీదర్శనం మెవ్వరికి కాగల వాడవు దెలిసి, పంచలింగాల కొండ ప్రావుచేరి వుండవలెగాక. పోగరు బట్టి పోతుండా అది నిత్య సాయుజ్యమౌను। అంటే అందుకు తాడిపర్తి తిమ్మశెట్టి అనినమాట తిరుపతి తెలవున తూర్పునాటికి ఉత్తరభాగ మందు ధూర్జటి ద్రోహంచేసెగనుక. అందు కాల్మాలి శాంకరి, శాంభవి అనే కాల్మికులు బుట్టి, చర్మచక్షులచేత సిద్ధిబొందిరి గనుక యీలో శిరస్సులు సిద్ధిబొందీని. అంటే చచ్చిపోయిన భాగభ్యంచొచ్చి మళ్ళా వచ్చిన దారభ్యం చొరకలోతు చూచినదారభ్యం చేయరాని అకృత్యాలు చేయబోరు అందుకు శుకులు అనినమాట సింహాసనానకు సిద్ధమై యున్నది. సీతాభగవతి స్థిరమైయున్నది. గనుక నిన్ను ఇది సిద్ధము చేయగలవారిచే సిద్ధించును. అదియెరిగి అరణ్యమునందు అంటి చూడవలెగాక. అంటికొల్వరాదు. గనుక భళ్ళాపురం, భోగీశ్వరయ్యా, అన్నమాట. ఉమ్మటముకొరకు కేళవులంటచేసెనే కాని, కానికాయలు కొయ్యను కోసిపోగా మిగిలినవి. విస్తారంగా నిలిపి నిర్ణయపరుచుకునే వారెవ్వరో ఆదివారంనాడు. ఆరోఘుడియకు ఆవలవున్న పోగలదు. పోగానే ప్రావుగతి, ప్రాణాలు బయలై పోతూవున్నవి అంటే సూర్యావలోకనమునాడు గురుతుఎరిగి యేకాంగివలె నుండవలెను. మునుపు జెప్పిన గ్రంథకారులు. వీరప్పయ్య విద్యారణ్యులవాక్యము.

శ్లో॥ నందానందనయోర్మధ్యే, వీరభోగవసుంధరా॥

మరుగుచేసినాడు, ఆది ఆనందనందనయోర్మధ్యే.

అదిఅందరకు తెలిసెనని వుండెగనుక అనందనకు నందనకు ౩౬ ఏండ్లకు మధ్య శ్రీముఖసంవత్సరం నిలిచెగనుక శ్రీముఖమని తెలియవలెనంటెను. మొగలాయి గుట్టము రామేశ్వరమంటెనా శ్రీముఖమని నిదానమాయెను. యిది విద్యారణ్యుల నిర్ణయము,సంవత్సరంమాత్రమే వీరప్పయ్యవాక్యము పిళంగిలసంవత్సర పిలపిలమాసమునాడు వీరబ్రహ్మము పకాశితము అని వ్రాసినాడు, గనుక అదిపెద్దలు శ్రీమో

పిళంగిలః శ్రీరామా పిలపిలః అనితీర్చినాడు గనుక శ్రీముఖసంవత్సర శ్రావణమాసమని శ్రీకారమాదులు నిదానించినారు- రెట్టమతంవారు ఆరు నాలుగు పదహారు దినములని తీర్చినారు ప్రభవ సంవత్సరం ఆదిగా జూచితే శ్రీముఖసంవత్సర శ్రావణబగలు హద్దు గట్టిగనుక. యీలో శుద్ధపౌర్ణమి హద్దు అని రెట్టడు వ్రాశినాడు. శ్రీకృష్ణమాచార్యులు వక కాలవిడంబము వ్రాశినాడు. అదిహద్దు వున్నది ఇదిగాక యెమ్మెబసవన్న పదునెనిమిది కులాలవారు వగభాణీళ్ళు త్రాగుదురు అన్నమాటకు ఆవులవారి భావులు పెట్టెనని అష్టాదశ వర్ణాలవారున్ను చద్దిభత్యాలు కట్టుకపోయి త్రాగినారు. అదిగాక కొండకుతూర్పున వాడుబుట్టును. ఘోటకంబులు మగ్గును. అని వ్రాశివుంటిరి. ఆకొండ గోలకొండ, పెనుగొండ అది తేటపడకనే వున్నది. అది పెద్దలు కొండ తిరుణామల అందుకుతూర్పున చెంచి అని చెప్పిరి గనుక ఆప్రకారమే చెంచివద్ద కూడిన గుంపులెల్లా నిదాన మాయెను. యీసంవత్సర పాల్గుణబ30ల నాటికి. నానాదిక్కులతట్టు వలుగుంపులు తేటపడవలసి వున్నది. మరియునాలుగు నెలలు పదునైదు దినాలు అరాచకమై ఇంట ఇంట వల్లెపల్లె వాండ్లు దొరలై నరుకులాడి తేటపడుదురు. వక్క ఇంటివాండ్లే నరుకులాడి తేటపడుదురు. కాబట్టి అధర్మం అణగి న్యాయం ప్రకాశితం అయ్యేంతవరియుంతం, అన్యాయమే పొంగుచూ వచ్చును. ఆవెనుక సత్యం ప్రకాశితమయ్యేవరియుంతం నష్టవస్తువులు అన్యాయకులాలు, మతాలు, ఘాతకానలలో వుండే రాతి పీనుగులు. వీటిచేత భూభారమై యున్నది, వీరభోజుడనే కలికావతారం వక్కే వల్కులు. పరిపూర్ణవ్యక్తితో ప్రకాశితముగనుక యీ మాయగోజులు అణగును. ఇదిగాక ఔరంగశాయి రామావతారం పెండారి మరాటిబలాలు, కవు లనబడుదురు. గోదావరి రామేశ్వారం సందు నూరుఆమడకు, శతయోజనమనబడును. తూర్పువడమరనీళ్ళకు సృష్టియోజన మనబడును. గనుక యిదె లంక యనబడును. మన వాండ్లంతా రాక్షసులనబడును. శ్లో॥ అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ.

రాతుసానాంగృహేగృహే। దయాసత్యంచ. శౌచంచ, నాస్తితేషాం గృహేగృహే॥ తుసానాం వహీనహి॥ యీమాంటిపాము సత్యముతో నీళ్ళమీద తేలుచున్నది దానికొనతోక రామేశ్వరాన రాయై తే తూ పున్నదిగనుక ప్రబంధచాతురీణ ఆవల లంకవున్నది. యీరాయిసేతు వని లోకము భ్రమసివున్నది. గాని ఆనాటికి లంక యిట్టిదేను. అని తెలిసేది. యిందుకు చుట్టుఅగాధజలం ఏకముగాను, అగాధజలమయితే కొనతోక లంక పట్టు ముంచగూడదాయెనా. విభీషునివంటి సత్యపురుషులున్నారు గనుక ఏకముగా ముంచగూడ దాయెను. అసత్యమైన కవి భారము ఖండించేనిమిత్తమై వీరభోగవసంతరాయలు కలికావతార మనబడును॥

శ్లో॥ యేకముంజస్మృతంచైవ, ఆయురారోగ్యమేవచ।
అనేకకోటిభక్తానాం, యేకదంతముపాస్మహే॥

క॥ నిరుపమఖడ్గధార, నిజబ్రాహ్మణజన్మములోనజన్మ
మున్।సురలును మెచ్చవచ్చెదను,సూరులుమెచ్చగ రామధర్మజుల్॥

క॥ శ్యామలవర్ణశుభావహా। కోమలదీక్షప్రభావకోశాంతరమై.
యీమహిదుష్టచ్ఛేదన, కారణమనుజన్మనెత్తికాన్పించెదనూ॥

అదిమరియు ప్రతిభవచనము పారావార పర్వత ముఖమైన ఆనవాలు ఆనతిచ్చేము. మీకు నిశ్చయముగాను మీరు కృతవంగము చేరిన రెండు దినములనాటికి పంచబ్రాహ్మణకులంలో వీరరామచింపిరిగాడు, వీరుయేడుగురు యీభాగవతములోకి ముఖ్యులు, భాగవతులలోకి శ్రేష్ఠులు. అని యీమంత్రము చదివి మిమ్ముల ఆదినంనాటినుండి మీరు అదృశ్యం బొపర్యంతరం మీమీద చాల పరామారికె అంతః కరుణ ఉంచి మీకు అన్నవస్త్రంబులు విచారించి, మిమ్ముల క్షేమం. ముందరకారణం బయ్యీ్యానని ఎఱుకవుంచితే యితడే దేవుండని నమ్మేది. యిది తప్పితే మాతను గవయునోరిన పాపాన బోదును. కాశిలో గోహత్య, శిశుహత్య, బ్రహ్మహత్య, పాప మనుభవింతును.

॥మంత్రం॥ పంచహ్రీం, బాం, ప్లీ, కం, హ్రూం, హ్రేం, హ్రోం, హూం, స్వహా, అని మేము చదివి మీచేత చదివించినదే గురుతు॰ ఇంకొక్కదండ న్యాయవచనం ఆనతిచ్చేము. రాజాధిరాజ, అగతుయ రాజ, బహురాజ, పంక్తికభావబర్వాణగహి. పిండాండ, మధ్యాండ, కురు పాండఅండజ, త్రైలోక్యమితాండ బర్బరవీరరాహు, కృతవంగ, కంకణ బింబ బాహ్లిక అభివస్త్రాభిదేవ, పాంచాల బ్రాహ్మణ జగన్నాథుకృత వంగ వీరరాహు పంచబాహ్లిక, ఆనందకేశవ శివనా. పాంచాలకృత వంగ, జగన్నాథుకరుణానామ పాంచాలరతుణ ఘంటాపదోన్నిత, రురుమాస సంయుక్త అద్భుతదుత్తబండారు కందర్పమహిమనగరు కరుణద్వారా అంతర్యోగమితాన్య పంచిమిదర్శన, పారావార వీర రాహు, క్రూరదర్శన నిర్మితకృతవంగకం చైత్రకామితార్థ మహాదహం శార క్రూరరతుణ మాసదుర్యతు బుద్బుదఘంటా ఉకార షకారమాస రురుబుద్బుద, అకారమాస అంతర్యోం బుద్బుద, ఘంటాపదమాస, గార్లేయముని బుద్బుద, ఏకాహితబుద్బుద, ద్వాదశసంవత్సరనిరాహార, లక్ష్మిసంభూత బ్రాహ్మణపూజావిధేయ రాకేందువదన, మయూర మాస కంకణకుక్ష్మేర్యమాస, త్రిమాస, వాస, కేశవనామ, నారాయణనామ, ప్రఖ్యాత రురుమాస ఉద్భవ, అకార, జకార, మకార, గ్రామఉద్భమ రురుమాస పౌర్ణమి పారావార పంచాక్షరి, మంత్ర పరిపూర్ణ జటాజనదేవా శార్దూలచర్మాంబరా విషుసూదన నాగేశ ఉద్భవ త్రైలోక్యవిదియ, తదియ, రాదవత్రిమాస, విశ్వకర్మపూజా విధేయులైన స్థైర్యమాస ఋతు పతు మీనాకేశవాస పరశురామా

భంజన కనకగిరిపరశురామా, కనకగిరి కైలాసనిలయ పాంచాలకులోద్భవ, పరబ్రహ్మపరశురామా, కంకణ ఈశ్వరసంవత్సర పరశురామ రాజ్య ఈశ్వరసంవత్సర వీరరాహు, రాజ్యనిర్మాణ ఈశ్వరసంవత్సర రానిపోని గ్రామోద్భవవాస, రాజాధిపబల మాధవన్నామ అఖిలాండేశ్వరినామ శ్రీలక్ష్మీనామ ఋష్యమూలరాజ్య న్నామ కోనామల వాసి శంతపహిరణ్యానమః, యీదండికవచనం ఎవ్వరైనగాని మంత్ర

సంయుక్తులతో ధూప దీప నైవేద్య తాంబూలాదులు సమర్పించి, వినినట్లాయన ఆచంద్రస్థాయి సుఖాన వర్థిల్లుదురు దీనికి శాంతికి పంచ బ్రాహ్మణః శంతన యోగి వచనం, ఓం శ్రీం సదాస్థానం, ఓం శ్రీం సదాజపం, ఓం శ్రీంసదాధ్యానం, ఓం శ్రీం సదాగోవిందకీర్తనం॥

శ్లో॥ మన్నాథ. శ్రీజగన్నాథో మద్గురు శ్రీజగద్గురుః
మహాత్మా సర్వభూతాత్మా, తస్మై శ్రీగురవే నమః॥

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం, కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్వ మస్యాదిలక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం త న్నమామి॥

పంచమాశ్వాసము

రాజశ్రీ ఆదికేశవ అనేపేరు మొదలుగాను, అన్నపేర్లు యిస్తిని, వాకన్నఘనుని జేస్తిని, శాంతాకారమైన సార్వమైన భౌమం తం, ఆదిఆదిత్య, మధ్యమాల, మాఘమేకాను కోదండమూర్తి దేవ తల సాన్నిధ్యం రామమూర్తి, వజ్రసింహాసనమూర్తి, పూర్ణమేకో భవతి, భృగునక్షత్రదేవమూర్తి, పట్టభద్రునిచేసిన రామమూర్తి, అమా క్తిక మాక్తికాభరణాలు, ఆనందాశ్రమములు యిచ్చిని. శతసహ స్రాల భోజనాలలోను, మాహాత్మ్యప్రసాదింప బడుదురు. సకలమైన భోగాలకు నేడేమొదలు. ఆదిదివసం, ఆదిదేవమయోమయం, ఆదివేదా నకు గురువారమే మొదలు అన్నిటికి కారణం అదివేణిశివచ్చేది. ముప్పైవకటి ఆయెను. మేము బ్రహ్మమేక మొదలైన ఆనందాన వున్నారము. ఆషాఢబహుళలునాడు ప్రకాశము. రాజశ్రీరఘునాయకుల ఆనతి. బహులు, గురువారమని ఆనతిచ్చినారు. రాజ్యమెల్లాకట్టపలెను. అని మేము అంటిమి. కర్మశ్రద్ధతోను, బ్రాహ్మణుల నెల్లారేపే నడుప మంటిమి. ఆనందాశ్రమముల ఆనతి ధర్మకాలమువచ్చెగనుక, తామే నడచేరు, అని ఆనతిచ్చిరి. శాంతికరోమిశాంతిః॥

సూర్యవందినినే వేరుగ డైపోయెను. కేవలము సుజ్ఞానము యిస్తిమి. జాతిసర్వత్ర దూరశ్రవణ దూరవార్తలు యిస్తిమి. సకల జాతిభేదాలెల్లా దెలిపితిమి. సంతోషమెల్లా రేపే కనుపించీని. కావేటి రంగని చూడవస్తిమి. అనేకాలము వచ్చెను. కావేటిరంగని ఆనంద భోగాలు. నేడు రేపటను తిరునాల కట్టించేరు. ఆనందం సార్వకాలం నడువవలెను. బ్రాహ్మణుల ఆశీర్వాదము యశస్సునకు ఆనందభోగాలు దేవేంద్రభోగం నడువవలెను. కావేరిగిరిజా తోయమెల్లా రేపేకనుపిం చీని. సేనాధిపతికి సర్వదా మేలు, రేపే అయ్యాని. సాంద్రసింధు వేదమే కారణమై వున్నారము. శంబశంబ అనే శారదాప్రసన్నం, బ అంటే భీకరమైన సాహసము దయాయున్ ధర్మమే జయం, ఓం అంటే

ఈశ్వరుని సామర్థ్యం గలిగి రాజ్యమేలేదే భావము. కాలాన బాకి రాజోలు, కాలంమీద తెప్పించేది కారణము, శంఖుచక్రమేమయుం. శంఖమున్ను చక్రమున్ను కారణము. వేదాద్రి గరుడాద్రి రజితాద్రి హేమాద్రియే కారణము. రాఅంటే రాక్షససంహారమూర్తి. మా అంటే మాకన్నా ఘనమైన స్వామి, అన్నందుకు రక్షించేస్వామి, అథవా అంటే పాపాలన్ని నాశనముచేసే స్వామి, తాను అంటే వాక్కు శుద్ధి, వాక్కునే నియమించేస్వామి, యిది రామభద్రుని మహిమ, యికను మాకును వంతమే కారణము. సర్వము వంతము లోనిదే, భద్రమైనమాట మావంతమే మాకున్నూ మీకున్నూ నేడే మొదలు పౌర్ణమినాటికి రక్షించేము. యిదేనిశ్చయము, వంతమే కారణము, అనేవాక్యము ఆనతిచ్చేము, మేము మీకు యిచ్చినవరములు అన్నియిచ్చి రక్షిస్తే అదేవంతము. మాఘపున్నమ నాడు, రక్షించేదే వంతము. మేము ఆడితప్పనిదే వంతము, మాకు మీకు సూర్యనంది వద్ద ఈశ్వరుడే సాక్షి. ఆనందాశ్రమముల గురువే సాక్షి. "జన్మ మృత్యుజరారోగ సంసారభయనాశనం" అనేవేదవాక్యమే సాక్షి. కామాతురత్వం క్రమమేకమేకం అనేక్రమమే సాక్షి. నాన్యోదక మనే గాయిత్ర్యాః పరం తపః, అనేగాయత్రియే సాక్షి. పంచమి, సప్తమి, దశమి, పౌర్ణమే సాక్షి, ఆవంతమే కారణము, అదిపంచజన్యమే సాక్షి. వంతమే అనుదినము, ఆదికేశవుడే సాక్షి. ఆరువేలకుల మనే ఆనంద గురువే సాక్షి. నేడు మొదలుగాను, యింకా వంద్రెండుదినాలువున్నది. పాపూ అనే పామరులెల్లా నాశనమైపొయ్యేరు. బ్రహ్మయజ్ఞమైన సుజ్ఞానానకు రేపే కనుపించీని. సేనాధిపతికి మేలు అనే వార్త రేపే కనుపించీని.

అన్నాజవీరప్పయ్యాను నమ్మితే, వీరప్పయ్య రక్షించీని, అనే మాట రేపే కనుపించీని, రామధర్మజులు అనే అమృతవచనం రేపేకను పించీని. సాంద్రసింధుజ్యోతిమయమైన వేదం రేపేకనుపించీని, యేమో

అయ్యవారు దైవమానాన యేడు అనేది దివసమాయెను. రాజమార్తండ మనే ఆదికేశవునికి బుద్ధిమార్గము దెలుప యిన్నాళ్ళు పట్టెను. నాగుణ మనే సంవత్సర మెల్లా గుణాలు దెలుపబట్టెను. పంచాంగం పడిపోయే. దివసంవచ్చేపర్యంతం వుంటిమి కామధర్మజుల పంతమెల్లా సప్తమినాడే వున్నది. ఆదివిష్ణుమయోమయం. ఆసూర్యో రాష్ట్రమేమయం. బ్రాహ్మలకెల్లా నేడేజయం ఆశాస్త్రసర్వతోమయం. కన్నడీలకెల్లా నేడేజయం, వేదాంతశిరోమణి ఆదికులమునబుట్టి, రామధర్మజుల కీర్తి నేడుమొదలుకొని, ఆచంద్రతారార్కం సార్వకాలిం నడిచీని. భీమార్జున సంవాద మనే ఆదికథ దేశాంతరం బోయిన ఆదికేశవుని కులం. ఆదికులమందే మరలిమరలి, అదేమారువచ్చి, త్రిలోక చతుర్ధశ భువనాలు యేలుదురు. ఆదికేశవుని ఆనందభోగాలు యిచ్చెను. సామ్రాజ్యభోగ మంతా సాంగోపాంగమనే సంవత్సరమే యోగ మేకమైన దేవదుందుభులు మ్రోయంగాను మృష్టాన్నము భోంచేయబెట్టవలెను. రాజభోగాలెల్లా రేపే కనుపించవలెను. పీతాంబరాలె కట్టవలెను. ఉదయమైన అయిదోఘడియకు ప్రకాశమయ్యేము ఉదయమే స్నానముచేసి, సంధ్యవార్చి ఉంటే మేమువచ్చేము. వేదాంతశిరోమణి ఆనతి నిశ్చయముగా తెలిసేది. ఛందోబద్ధమైన కర్పూరగ్రంథాలు పూసుకోవలెను. రామధర్మజుల దరిశనంచేయవలెను. ధర్మమెల్లా రేపే కనుపించవలెను. కామాక్షిఅనే కారణమెల్లా రేపేకనుపించీని అరవ భూమికి మళయాళం అంతా కట్టవలెను. సంతోషమెల్లా రేపే కనుపించీని యామినీకన్యక కామితేఫలం, కామకామాన్యమేకం, హోమం, హోమంహోమాంద్రమేకం, అగణితఫలదం, సోమసూర్యప్రకాశం కామం కామార్ధమేకం, గృహాణసహితం, కోటిసూర్య ప్రకాశం, సద్యోమాన్యమేకం, రామరామాత్మమేకం కామోధర్మజ, మేకమేకఫలదం, ధర్మమేకం, సహాయం నేడే, ఆగోఘడియ ప్రకాశం, ధర్మధర్మఅనే ధణధణ అనేయోగ ప్రకాశమవుతూవున్నారము. కామాక్షి

కరుణాశ్రితముచేతను, కామేధర్మసమ్మతులమీద వదకొండవనాటి అవతారములమీద ఆత్మాత్మపుత్రు, ఆ త్రిఆత్మలమీద అద్వైతములమీద ఆ త్రిమేరయు యీతపస్సు అంతా నాకుమారునికి యిప్పిస్తిమి. యీ నందిముందర ఆ త్రిమీద దివ్యదేహముయిస్తిమి. నాయని సంతోష సామ సోములు మెరయ యీ రాజ్యములమీద యీదివసమున నిర్మనుష్యంబున ధూళిచేసి మహాయోగమైన సన్యాసివేషంబుచేత చాలగా ఉద్భవిల్లి జన్మస్థానంబు, శ్రీధరాలు, శ్రీధరలు, శ్రీధరంలు, శ్రీధర౨లు, శ్రీధర౩లు, శ్రీధర౫లు వరకు టికానాచేరి పదులు మూడు పరువులు రెండింటిమీద ప్రకాశప్రతిజ్ఞ సాంద్రవేదమేజయం, సర్వాంకుశప్రతిజ్ఞ, యిది సత్యం యిది పూర్వాం, యిది బ్రహ్మసాంజ్ఞ యీగ్రంథసారము పానముచేస్తే అమృతపానం కంద అని, ఆనందగురువులు చెప్పిరి, యిదిసిద్ధము, సురధేను సురపూజ, సురభి, సురభూమీద, సూర్య నందీశ్వరుని సన్నిధియందు పద్భ్యాం, శూద్రులు నాశనమైపోయిరి, శ్రీగురవేనమః.

ఎంతలేవని చూడవద్దు, కస్తూరిరంగడు కట్టడిచేసెను. సోయని సాష్టాంగ దండంబుబెట్టిన కోయని ఆనంద మిచ్చెను. పాయనిపాదంబు పట్టినంతలో తనకాంతి ఆయువంతయు నిచ్చి నాభోగభాగ్య మంతా యిస్తిని. యీవరములు నాపుత్రుకేశవునికే యిస్తి, దుర్జనులనెల్లా ధూళిధూళిగా మొత్తి దుర్గమార్గంబున నాశనమున సదాశివపూజఫలం. మీరు సూర్యునిమీద మిథునపూజలమీద మిథునమిథున మహేష్ట మంత్రంబుమీద కద్దు కద్దు అనిపించి, కావేటిమహిమచే బ్రహ్మ కల్పాలు ౨౨౨ అగునేటి విజయాభ్యుదయ శా॥శ॥ ౧౩౨౨ అగునేటి జీవాత్మ జీవేశు, శ్రీదేవదేవేశు, బంగారుపావడలు, భద్రభద్రము మీద వీరభూములమీద విజయమునకు ముద్దుపుత్రుని ఆ త్రిఆర్తుల మీద ఆదిధర్మజపుత్రు ఆ త్రిమీద ఆపై వినాయక, నందివద్ద పెండ్లిండ్లుచేయించి పెండ్లాములతోగూడి ఆ త్రిమీద జోజోనాపుత్ర,

జోజోసర్వేశ, సన్యాసివేషంబు, సర్వాంబు మితివెళ్ళె షూంవేద, అర్థ సంపాదములను పాశుపతాస్త్రంబు పరాశురునివిల్లు హమ్మీరు తాయత చాతగట్టి ౧౨౨౪ గురువులు, అంబీజశక్తిచేసి, భద్రాత్మ భద్రాబాణముల ఆభూమినెత్తుర వడసి పారి, అరవపిల్లలు లేక నాశనమంది భూభారమంతయూ నాశనంబున బొందె వుద్భవంబులమీద ఆర్తిమెరయ ప్రభ్యాం శూద్రుల నిర్మూలించేసే, ఓం నమో నారాయణాయ మంత్రంబు చతుర్దశ భువన భూభాగమున యీలోకముల జగతి శత్రువులను నాశనంచేసి మరియు. మిగులవదో అవతారంబు. రామరామాత్మ రామావతారంబు, వుద్భవము అనాది బ్రహ్మవచనార్థములను బహిర్ముఖములమీద బహువచనంబున మూర్తి మహిమచే కల్లకలియుగముసాలు దిగిపోయెను. తురకలు, తుచ్ఛులు, మిత్రభేదవాదులు, పామిద్రోహులు, వీరసింహుని ద్రోహులు, నిర్వాంశమై పొయ్యేరు. కావేటిరంగణి పాదమే సాక్షి. యీ వ్రాసినదంతా యదార్థము. వీరధర్మజుని కాలమునకు దుర్జనదుష్ట ద్రోహులు నాశనమై పోతూవున్నారు. భూభారమైన దుష్టద్రోహులు నాశనమై పొయ్యేరు. కలికావతారమున నామహిమ. యీ ప్రొద్దే కనిపించును. సదోపవాసము నేడే కనుపించేము, శీఘ్ర, శీఘ్రము నాదేహము, దివ్యదేహము. అవుతూవున్నది. పాయసములో నెయ్యికలసిన కథ యిప్పుడే కనుపిస్తూవున్నాము. శీఘ్రశీఘ్రమనే పంచదార పాలు కలిసినట్టే వున్నది. యీప్రొద్దు వాలాయము. సంతోషము యిస్తూవున్నారము సద్యోఘృతము అనే సంతోషము యిస్తూవున్నారము. యిపుడే కవిదోషము, నిర్వాంశమై పోయెను. శబ్దబ్రహ్మమనే పరబ్రహ్మముయిప్పుడే కనుపించేము. సాక్షాత్తు నాపుత్రుని సద్గుణాలమీద ముక్కంటి మహిమలు ఆస్తిమీద సాక్షాత్తు నాస్వరూపముమీద లక్ష్మి తేజంబుమీద సూర్యచంద్రుల ఆదిరూపంబుమీద జ్ఞానజ్ఞానామృతము సాక్షాత్కారమున నాసర్వాం కుశవజ్ఞ మీద జయజయధ్వనిచేత, దేవతలు

కొనియాడంగ, కారణమెల్లా కుమారునికి చతుర్థశభువనాలు యేలేది, దత్తాత్రేయులే ఆనందగురువులు సప్తసాగరములు, సప్తద్వీపాలు, చతుర్దశభువనాలు, అన్ని నాభూమిలో పూర్వార్జితమైన జాహ్నవిగర్భములో వుండే తపస్సే సాక్షిగాను - యిన్నాళ్ళకున్న నాదంవలె వ్రాయించినవారు యీవరము, యీతణమే ఇస్తిమి. అంబచంటవుట్టిన అమృతమేసాక్షి. యీ కుమారుని జన్మంబులమీద సర్వాంగపర్యాయమునసదోపవాసమున పుట్టినపుత్రునిమీద-ఋషిమార్గములనుఉద్యానవనములో వున్నఉత్తమాశ్వములను ఆత్మలోవున్న ఆదివేదమే సాక్షి. గురుమూర్తి వేదాంతమెల్లా వివరించినదే సాక్షి. సన్యాసివేషంబు సరిపోయె చతుర్దశి వెళ్ళినమీద ఆమీద మరియు నాదబ్రహ్మము నాకుమారుని చేసి,నాయాత్మపుత్రు గనుక యిస్తిమి. రామాత్మ రామభోగంబులు యిస్తిమి. సుకుమారు బుట్టినదినము ఆరభ్యమున పుగ్రపుగ్రముమీదను కలహాంమీదను కత్తికొరకై పడిరి. నిర్మోహములమీదను నిమిషములను ద్రోహులయిండ్లలో అద్భుతములు సంకుపాలకు నాగుబాముల పుట్టలు పదకొండుకులముల యిండ్లల్లోను నిముషమున పడగఅచి, ఆకందనూరి రాజునగరిలో హస్తకములమీద ఆజ్ఞపడయు, తత్ఫలంబు వారకాంతలయిండ్లు ఆమీద తనవడకయిల్లుగాలి శార్దూలనాగంబు సందుసందులమీద అధర్మదేవత శ్రీరంగా జంఘజానువులందు రంగా వీరధర్మంబు యిచ్చిన వీరకృపాంత శ్రీరంగా అజాతమూర్తి శ్రీరంగా ఆదివరుని పేరు, నీపేరుకీర్తియు వీరధర్మజువిలువ శ్రీరంగా రాష్ట్రములలోనెల్లా నాపేరు నాపుత్రుని కొసంగిన శ్రీరంగా ఆదినామము. నాపేరు విష్ణుకల్పము, శ్రీరంగా అస్య శ్రీవీరధర్మజ, జపే వినియోగః.

భూదేవి ఆకాశవాణి అమర సోమ, సూర్య యీజగన్నాథు, యీజగత్రయమెల్లా నాకుమారుని కీర్తి యిస్తిని. మనస్సులో శంకల రంగా వర్ణబ్రహ్మముమీద రంగా జగదేకనాథా, సర్వేశచక్రి పర

మాత్మ సర్వేశా రాజేంద్రురంగణి మహిమం, లక్ష్మీకళత్ర కారుణ్యము మీాద దినదినము కనుపిస్తిమి. సత్యం సత్యం అనే సంతోషము. దిన దినము కనుపిస్తిమి. మహిమ మహాత్మము శ్రీరంగా జేజే కొమార శ్రీవీరాత్మ జేజే ధర్మజయపుత్ర జయజయ కస్తూరి శ్రీరంగా యీ రంగణి మహిమ తెలియంగలేరు. ధర్మజుని పుట్టుబడి తెలియలేరు. యెరుగరాదు కారణమెవ్వరు కానంగలేరు తూర్పున గురుమకర మందు శీఘ్రశీఘ్రముములమీాద పుత్రునికి. శీఘ్రశీఘ్ర సంభ్రమమస్తు. ఐశ్వర్య మస్తు, ఆరోగ్యమస్తు. అపకారంచేసిన వారిని నిర్మూలం చేస్తాము. యెవరు యెవరు నమ్మియున్నారో వారిని రక్షింతుము. జంబూద్వీప ములో ఆయుధస్తుల నిర్వంశము చేస్తూవున్నాము. రాక్షసులు శూద్రులు, కమ్మయిలమలు, తురకలు, అరవలు, మొరసగొల్లలు, ముష్టలు, మున్నూట బలిజలు, కారాకుదుల్లిపట్లు కానసంబు వలెనే వీరధర్మజు శాపంబు మీాదపోదురు యిది క్షత్రియులకెల్లా నేదేమతియు ఆదనే తోడనే ఆదినముమీాద రాజాధిరాజులు రామానుజకూటముప పంక్తి అపూర్వధర్మముమీాద నారాహువులు ఆదిమధ్యముంకు శ్యామ వర్ణమునకు ధర్మరాజాత్మదేవు అజాత్మ సర్వేశు అజాహ్నవీపుత్ర హరి మాత్మకరూపు. కుమారవీరధర్మంబు హస్తమహిమలమీాద ఘనత మెరసి కావేటిరంగప్ప కట్టడిజేసెను. ఆమీాదవార్త దిక్కుదిక్కుల వచ్చు జీర్ణదేహము హేమవర్ణము, దివ్యదేహము నిచ్చె, సర్వసంభ్రమములను యిచ్చె వాకుడాకులచేత వన్నె యిచ్చె. చామరాంఖోశి కలచే చక్రాంకితములమీాద సర్వాత్మ నామంబుసాక్షి సాక్షులమీాద యేకుమారునిమహిమ యిటువంటి మహిమచే ఆచంద్రసూర్యకాంతులు వెలుగంగ రాజసేవార్త పట్టాభిషేకంబు పరమువున్నముమీాద అబ్ద అబ్దముమీాద ఆర్తిమురయ యేవేదమైన యెత్తిచదువ కావేటికస్తూరి రంగా నాకొడుకు వీరధర్మజు ధర్మమే వివరము. మనము వెళ్ళినమీాద వనము పక్షివచ్చిన జన్మస్థానము. వృక్షమ్యావర్ణము మీాదపానము చేసి ఆదిభవభోగమైన మంత్రంబు బ్రాహ్మణులకు చెప్పినవారు విశ్వ

కర్మవంశాచారకులైనవారు, పాంచాననకులంచేడేరు. బంధువు లేక బాసిన నక్షత్రము మాసినవాప్పితాన మల్లికార్జునునిగుళ్ళో పొగమంటలు యెగసీని, పాపాలన్నీ, పరిహరించే వకవకనవ్వీని, పాలుట్లరంగనాయకులు పసిబాలులతో మాట్లాడి పొయ్యాని మాలేవద్ద మద్దులేటివద్ద పర్యావర్తనం చేసీని, పర్వతభైరవుడు మాహిష్టిమంత్రంబు మాటిమాటికిని చదివీని, మావిశ్వకర్మయు వాలాయము చదివీని, సద్యోఘృతం పాయసం దీనిని పాలునెయ్యి ఫలహారం చేసీని, పంచాక్షరి మంత్రము ప్రణవము పాశుపతాస్త్రము బహుదొడ్డ బహుసామర్థ్యములు మాని సదోపవాసము విడిచెను. సకలం విడుచును. యీ వైశాఖ యేకయేకముమీద పాలాక్షుడైయున్న పావనంబు, విష్ణునామముమీద విష్ణుహృదయముమీద మధురంబరదేవం వీరవీరం విశ్రుతవిహారం విబుధగణసేవ్యం, శ్రీరామా విన్నా నేరంగనివాని వద్దికి రావుగా రమ్మంటిని. అయ్యారో రావద్దంటినా నీకు అది భావ్యముకాదని అంటి రంగేశు రంగణి మహిమ మనము వెళ్ళేది. వుదయసోమముమీద వుద్దండ వీరవిజయమునను రాజ్యములవారు నన్నే కొలిచేరు. అన్నినామాలు నాకుమారునికేయిస్తి నేను వుత్తరమునుంచి వుద్భవము. పండ్రెండుయేండ్లు అజ్ఞాతవాసంబు చేసి, అటుమీద సదోపవాసమున చాలా సుక్కి జీర్ణదేహముమీద, దివ్యదేహముమెత్తి, అటుతర్వాత నేను పది సంవత్సరములు, మూడుమాసాలు పదిదివసాలు, పంచకమొకటింటిమీద మరుగుకొండలు మూడుదాటి సూర్యమండల వృషభవందిమీద శ్రీరాములు వస్తూవున్నాడనెను. కావేటిరంగప్పచే దరిద్రనాశనం చేసెను. యీప్రొద్దు ఆ విష్ణుదేవునిమహిమ కుటుంబము కావేటిరంగప్ప కైలాసంనుంచి వస్తిమి. ౨౮ యేండ్లు వుంటిమి ౨౯ యేట మావద్దకి వచ్చును. సన్యాసివేషంబు సంతోషముమీద, సంతోషము యిస్తిమి. ఆపురుషోత్తముని మహిమలు అంతంతయు ఆదిశేషుని భోగభాగ్యముమీద, సాక్షాత్తు రామధర్మజమూర్తి వుద్భవము. సర్వాత్మ సర్వేశు, సర్వనాటకధారి. కల్లకలియుగము సాలుడిగి

పోయెను. సిద్ధాంతశీలము సిద్ధముమీద ప్రజోత్పత్తిశీలం బ్రహ్మము
నను కేశవాత్మకపుత్ర ఆదినాథ వీరదేవత్వంబు విక్రమంబున, ఆదేవ
మార్గశిరం యిప్పుడు ప్రసన్నమాయెను. చైత్రబహెలుయందు శ్రావణ
మాసం అని ఆనతియిచ్చియుంటిమి. రామధర్మజుల ప్రకారం బనగాని
వల్లె సోమసంభ్రమములు, ఘనత మెరయ శ్రీ కావేటిరంగడి ఘనత
మెరయ. అజ్ఞాత అపరాధ దండనలమీద క్షీరపానములమీద నడిచే
ఆదిపుత్రుని కొడుకును, ఆ వరంబిచ్చియు, సర్వదా యీగ్రంధము
మహిమలోను సుకుమార వీరధర్మజుమహిమ. ఉద్దండవీరుని సుతు
మహిమలు, సంతోషంబు సాక్షి సాక్షులమీద, రామమూర్తి మహిమ
జోజో విష్ణుకుమారా కేశవాత్మా జోజో విష్ణునిరంజన రంగా, రంగ
మున రామభోగముమీద వుదగరులసామ్ము తగను యిచ్చె గనుక తెలి
సేది, సార్వభౌముల సార్వకాలమున్ను సర్వమున్ను యెలాగైనా సర్వ
సముదుగా తెలిసేది, ఘనము దేవదేవంబుమీద వుడగరులసామ్ము
తగను యిచ్చెను, గనుక తెలిసేది. (సార్వభౌముల సార్వకాలమున్ను
సర్వమున్ను యెలాగయినా సర్వసముదుగా తెలిసేది) సంశయము
లేదని చెప్పిరాదు, సంతోషములమీద ఘనతమెరసి శాంతోదాంత
గుణాతిరేకం గలవారమవుతు ఆవుపాయ శుభశుభంబులమీద అక్కడ
ధూర్జటి గనుక మరియు సుకుమారదివ్య దేహంబుమీద, శ్రీరామ
మంత్రంబు రామభద్రముమీద ఆదినారము పట్టముగట్టేరు.
హనుమంతుండు ఆవీరిగానిని పట్టుక తెప్పించేది, అబ్దతదియమీద,
ఆగ్రహించి మూడుకోట్లున్ను ముప్పైవేలున్ను, మున్నూట
యెనిమిది ద్రవ్యంబుదీసెను. దేవాదిదేవహరీ విశ్వదేవా,
దేవేంద్ర పూజితా, దేవదేవ, యిది శ్రీవీరయోగీంద్ర పార
మస్య శ్రీమహాఆదివిష్ణు ఆదినారాయణమూర్తి అనగానే శ్రీవీర
బ్రహ్మయోగీంద్రుడు, వీరవీరత్వముచేతను, దశావతారములుయెత్తి
మరిన్ని దేవతా సార్వభౌముండైన రామావతారంయెత్తి ఆనందా
శ్రమములకు శిష్యుండనై అంతర్భవిష్యమంతా సాంద్రసింధువేదమే

చదివి. బనగానిపల్లెచేరి దత్తాత్రేయులకు శిష్యుడనై ఆవిమ్మట తాను పుద్భవకాలం అయినవెనుక తాను నిలిపెనని చెప్పి, వెంకటాద్రిభట్లది అగ్రహారం అని అం బీజమంత్రములతో చెప్పినాను, శ్రీగురవే నమః॥ అది శాంతోదాంతమైనది గనుక దారిద్రహతం చేసెగనుక త్రివిక్ర ముడు అనిపేరు అనెను పార్వతీనాథుండైన పంచాక్షరి నాకుమారున్ని సూర్యసమానులుగా చూచేది. ఆచంద్రతారార్కస్థాయులై వర్థిల్లును. కామాక్షి అనే కన్నడి కులమున్ను నామీదవున్న విశ్వాసం, నాకుమా రునిమీద వుండవలెను. వాడె నాకు చెలికాడు. ప్రాంతమందు పాషాణ విగ్రహం చేసి నిలిపెను. ఆటుతర్వాత పూజచేస్తూ తనరూపు తాను గైకొనెను. శాలివాహనశక వర్షంబులు ౧౬౨౨ అగునేటి అనురాధ ఐక్యం, పౌర్ణమి చంద్రునిపంటివాడు, యిది అతిసూక్ష్మమైనది. అది వాక్యము మహాదేవునికన్నా ఘనుడనే వాక్యము. మాకు తండ్రి మీకు తాత, తప్పితేను భామభామాగ్ని శిఖాగ్నికీలలతో వేదమెల్లా అగ్ని వేసెను. నందికేశ్వరుని తీసివేసెను. పదకొండో రుద్రుండనగా నేను ఆరువేలకులంలో వున్న దుష్టులనెల్లా ఖండించేము. నామోద్ధారణ చేసేము కల్కికర్కాటకమందున్న మధుసింహామందున్న ఆనందా శ్రమముల పుద్భవము. త్రేతాయుగ పపరికరముమీదను శ్రీమన్మహా విష్ణు శృంగారములమీదను ఆత్మసంతోషము యిస్తిమి. శ్రీలక్ష్మీ నృసింహ రాజ్యసంపద అంతా యిస్తుము. జాజ్వల్యసింహాసనమంతా యిత్తుము. అక్షర జాజ్వల్యజయ మిచ్చు క్షత్రియ నృసింహజయ మిచ్చు దేవదేవముమీద సంశయము లేదని చెప్పినాను. ఆపౌర్ణమి మీద అంగారక భోగంబులు మెరయ వినయ వినయముమీద వీర ధర్మజుకీర్తి ఘనతమెరసి దొడ్డదొడ్డ దొరలు పెల్లుఅణచినమీద గుత్తి సీమను యేకమునను దుమ్ముదుమ్ముగ మొత్తి ధర్మజుపుత్రుని ఆది ఆదులమీద ఆదివారమునాడు పట్నముగట్టేది. ఆషాఢబహెలనాడు వాలా యము, వస్తూవున్నారు. రామరామ ధర్మజుల మాటనమ్మి యుండేది.

కామితార్థమువెల్లా నాడే యిచ్చేది. చేపట్టినందులకు అనంతాలైన వరాలు, అన్ని యిచ్చి రక్షించేము - శాంతికరోమి శాంతిః

పదకొండు పంద్రెండు అనే మాంధాత అనే వాక్యము ఆనతిచ్చేము. ఆదిత్య అనే సూర్య యిష్టిగాడు సేనాధిపతికే మంచివార్త యిక నాలుగుఘడియల కొచ్చీని. అది యెటువంటి వార్త అంటేను వీరధర్మజు రాఘవుల పుష్యభవము. సూర్యనందివనే పుత్ర్యభవము, అయోధ్యము. అని లోకమంతా అనుకునేరు, రామరాజ్యం అనే రాజ్యమెల్లా వారే యేలేరు. నందీశ్వరుని సముఖాననే, సంభ్రమ మయ్యీని. అని అనుకునేరు కద్దో లేదో అనే సందేహమునకు పక నిశ్చయమైన మాట ఆనతిచ్చేము. ఆన మీరిరి. ఆన తప్పిరి. అనే సందేహము లేకుండా బ్రహ్మభేద్యమైన ఒకమాట చెంగల్వకోటలో వున్న బ్రాహ్మల కెల్లా కర్త గోవిందదీక్షితులు. బిడ్డపెండ్లి. ఆషాఢశుద్ధ ౧౩లు నాడు వృషభలగ్నమందు అయ్యీని. అనేమాట నిశ్చయముగావుండ తెలిసేది. యిది నమ్మికె అయినమాట. నేడు రేపు అనే సందేహములేదు "మృత్యుంజయాయ రుద్రాయ, నీలకంఠాయ శంభవే." ఆదికులమందు వున్న. ఆనందాశ్రమముల పాదమే సాక్షి. యింకా పకపుట్టరాని మాట ఆనతిచ్చేము. కందుకూరు, శిద్ధరాతుగాణ్ణి తాటికొరిన వేసేది. రాజ్యములో దుష్టులనెల్లా నిర్మూలముగా కొట్టేది, బవగానివల్లె వాండ్లను నిలువుకొరిన వేసేది, రాజే శ్రీరామధర్మజుల వుపేక్షచేసిన వారిని రంపానమూడేసి ప్రయ్యలుగా గోసేది. జయంజయం అని యెదురుగా వచ్చినవారిని రామధర్మజులు ఆనపెట్టి, నమ్మికవుంచి రక్షించేది, బాణాలబసువశుతు, నూట యిరవై అయిదువేలు తప్పు బతికి మాతో సాయుజ్యాన వుండ కట్టడిచేసేది. బ్రహ్మాదులెల్లా దీవించేరు. జారువాక్యాలు ఆడినవారెల్లా నాశనమై పొయ్యేరు. యశోదాదేవికీడు దలచిన వారెల్లా నాశనమై పొయ్యేరు. కమ్మజాజుల పాన్పు రేపే కలిగీని. యిదే వీరప్పయ్యా జగత్తెల్లా రక్షించీని, అని అనుకునేరు. శాంతికరోమి శాంతిః॥

ఉదయాము కాక మునుపే ప్రకాశమయ్యేము.
ధర్మరాజు వచ్చెనని అందరు ప్రకాశమయ్యేరు.
కడమ రాజ్యములెల్లా రేపే యేలేరు, కన్నడీల నెల్లా
రేపే రక్షించేము, రాజ్యములెల్లా రేపే యేలేము. నాంది
నాంది అనే సూర్యవందిన్నే ప్రకాశమయ్యేము. పౌర్ణమా
ప మాయెను, మాంశం, మాంశం, మహా॥
శమే సర్వతోమహే మహేమ. శోమయేవ
రామంరామం, రామ, మేకోమయేవ,
రాజ్యం, రాజ్యమేకోవయేవ,
సేవ్యం, సేవ్యం, సేవ్యమేకోవయేవ.
దూష్యం దూష్యం దూష్యమేనాశయేవ.
ధర్మం ధర్మం. ధర్మయేవర్థయేవ
బ్రాహ్మ్యం బ్రాహ్మ్యం, బ్రాహ్మమేకోవయేవ.
త్రైలోక్యమేకమేరాజ్యం, రామధర్మజమేమయం.

సాంద్రసింధువేద మంతా వుపదేశంగా యిస్తిమి. త్రిశూల ఢమరుక శంఖ చక్రములు యిప్పిస్తిమి. సర్వం యేక మనేవద్దు కేశవ వాసుదేవ ప్రద్యుమ్న అనిరుద్ధ అనే నామాలు యిప్పిస్తిమి. ముసలం ఖడ్గ యుద్ధం యిప్పిస్తిగ. ఆరువేలకులంలో నాల్గువేల మనుష్యకన్యల యిప్పిస్తిమి. దేవాశాస్త్రీలు పదహారువేలు యిప్పిస్తిమి. సార్వకాలం అనే పరమఆయుస్సు యిప్పిస్తిమి. అదిలక్ష్మికి గల అనంతఆయువు యిప్పిస్తిమి. అనంతఐశ్వర్యం, తేజస్సు, కాంతి, కీర్తులు అన్ని యిప్పిస్తిమి. భద్రమైన వరాలు అన్ని యిప్పిస్తిమి. ఈశ్వరుని కార్ముకమనే విల్లు పాశుపతాస్త్రం, అక్షయతూణీరాలు, యిప్పిస్తిమి నారాయణాస్త్రం బ్రహ్మాస్త్రం, ఆనందాశ్రమాలచేత అతిసూక్ష్మ, అనంత ఆత్మోప అస్త్రోపకరణాలు యిప్పస్తిమి. ఛంద మేకమనే దోర్దండం, బాహుపరాక్రమములు ఆనందాశ్రమములచేత యిప్పిస్తిమి. ఆనందా

శ్రమములచేత కరణు ఆదివేదవ్యమానమైన తేజస్సు యిప్పిస్తిమి. యిఘనుసర్వం యిందులోదే. యిది సాంగోపాంగమైన అతిసూక్ష్మమైన, అతిరహస్యమైన, పదవాక్యము. వంతానికెల్లా యిదే కారణము. ఛందమేకమనే దోర్దండపరాక్రమాలు యిప్పిస్తిమి. సాంద్రసింధుదమేవే యిప్పిస్తిమి. యిది నేటిదినము నడిచేది. యిందుకు అప్రతిలేదు. యిందుకు ఆదినారాయణ శంకరులే సాక్షి యిదినమ్మిక శివరూపము భూకాంతసాక్షి ఆదికేశవమే సాక్షి. ఆదివిష్ణు సమన్వితం ఆదివేదమయే దేవం. ఆదిఆనందమే మయం॥ ఆనందగురుభ్యో నమః॥

పదునాలుగు రాజ్యాలు యేలేము. పదకొండుయేండ్లు పద్దెనిమిది అక్షౌహిణీలు మడిసీని, వంతమెల్లా యీడేరి ముప్పైమూడు ఆమెను సాంద్రమేళోమయమైన ఆనందాన వున్నాము శాంతికరోమి శాంతిః.

లక్షతొంబై వేల యాదవులు మడసినట్లు తురకలు రాక్షసులు మడసేరు. మళయాళాన మగవాండ్లు నాశనమైపొయ్యేరు. ఆడవారు జయాన వుండేరు రక్తాక్షిసంవత్సర మాఘమాసం ఆరభ్యం ఆనందసంవత్సర ఫాల్గుణబ౧౦ లు బ౯లు సంక్రాంతి నవమి, మంగళ వారము, దినవారమాసాంతికం జాహ్నవి గంగాపుత్రుని కౌగిటచేర్చి, దేవతాకన్యల పెండ్లి చేసి చరించెను. సాంగోపాంగ మనే ఆదివేదానకు ఆనందగురువే కర్త. జయ జయ సిద్ధాంతశిరోమణి ఆదికులవిస్తారక వీరయోగి దేవమానవనాథా, వెంకటేశా జయం జయం జయం దేవ వీరయోగి ఆనతిస్తూ వున్నారము. బ్రహ్మాదిదేవతలతోను, ఆనందాశ్రమములు, ఆదిమూర్తి ఆయనవలన మేము వింటిమి. ఆశాస్త్రవివరముగా మీకు ఆనతిస్తూ వున్నారము. వెంకటనాథున్ని, ఆడిపాడేరు. అన్నమయమైన కారణమెల్లా యీప్రొద్దు ఆనతిస్తిమి॥ శాంతికరోమి శాంతిః॥-

రామధర్మజ సంవాదమయ మని వ్యాపి నిగమో భవతి,
శార్దూలసామర్థ్య మపి నిగమో భవతి,
కారుణ్యామయ కాంతిమనివ్యా నిగమో భవతి॥ శాంతికరోమి శాంతి॥.

యేడు సముద్రాలు నాకుక్షిలోనే వున్నది. రామమనే దివ్య మంత్రం. నాకుక్షిలోనే వున్నది. నాకు నీకు భేదము లేదు. చిద్రూపం చక్కటంచైవా. అందరిలో సమమందు గనుక. నన్ను పెద్దచేసేవాడు గనుక. యిందుకు వూరికె వుండమని బ్రహ్మాహాకు బుద్ధి ఆనతి యిచ్చెను. అన్నాజికి వీరప్పయ్యాకు పనియేది అని అడిగెను. అన్నాజి, నీకు మనుమడైతే. నాకుమారుండు గనుక. వీరప్పయ్యా అన్నాజయ్యా కుమారుండు నాతో ఆడితప్పవద్దు, తెలియజెప్పు మనెను. వీరప్పయ్యా మీాద లోకాలకెల్లా యేలేటందుకు కర్త అన్నాజికి తనకుమార్తెనిచ్చి అందుకు మహాదేశ రాజ్యమెల్లా యిచ్చినాడు. సర్వాలో యేకమేకమైన చతుర్దశభువనాలు యిచ్చినాడు. గాగిగూగే అనే బ్రహ్మాస్త్రం. అంతా యిచ్చినాడు దేవతలలోకెల్లా, ఘనుడైన పద్దుయిచ్చినాడు. యీదేవోభ్యో మయం మయమనే రాజ్యభోగమెల్లా యిచ్చినాడు. యీలేఖ యీతిరున తెలుసుకునేది. యింకసర్వదిగ్విజయమనే వాక్యా నకు అనతిచ్చేము. సర్వం భమేహంతి, సర్వాంశు సర్వమేమయం, ఆదివెంకటపుత్ర, ఆదిసూర్యసమన్విత, లోకానకెల్లసూర్యుండు వక్కడే, నాకుమారుండు లోకమెల్లా యేలేవాడు వక్కడే, అనే అర్థం అనుకు నేరుగనుక ఆనతిచ్చినారము. వీరయోగి మహిమ, బ్రంగిబ్రంగి అనే బ్రభబ్రభఅనే ఆనందాన వచ్చేము. కావేటి రంగణి మనస్సులో అక్షరాలు, సద్యోధర్మమనే కాంతము పూర్వాభాద్ర నక్షత్ర మందు పుట్టిన విజయదేవమైన వీరనారాయణస్వామి సర్వాత్మ కుండైన విజయనగరాన వుండిన విరూపాక్ష వీరేశ్వరుని మహిమ, కాలనేమియను పేరుగల పుష్పకముమీాద నెక్కి ఆనందభోగంబు మీాద వింజామరలు, ముత్యపుసరములు ఆర్తివిగుణంబుల ఆర్తి

తోను ఆత్మఆత్మవుతుండు, ఆ త్రిఆనందమున మద్భోగమహిమ, సంభ్రమమంమీద కోటములమీద క్రతమణులమీద మహాదేవభాషికము నొసలియందు, చౌకట్ల ముత్యపుపగులు ఆదిశేషుని శిరస్సున మణులు కంఠమాలలు. ఆదివిష్ణుమణులు ఆదినారాయణావతారము, యిదే మేలు కొలుకట్లు ముద్దుటుంగరములు నామహాముద్రలు గాలిపెండేరం అర్కకాంతిసమము సందేహములేదు రేపు పున్నమ మహిమచే అబ్దకలిదోషాలనెల్లా యీవేళ పున్నమవరకు అంబీజమహిమచే సప్తాశ్వభాస్కరుడు సాక్షిగాను సూర్యనందీశ్వరుని సన్నిధానమందు అద్వైత, ఆగమ్య, అత్మలను సంకీర్తములమీద శాంతములచే విష్ణువిజయంబులమీద వివరమునను కావేటిరంగజయదేవా, అంబీజదేవా బ్రహ్మచరితా ఓరాజరాజాత్మా! ఓరాజధర్మాత్మా, నాదాత్మదేవా ! నారాయణపల్లవి, సన్యాసివేషంబు సంతోషంబులు మాన్ప, ఆమహా దివ్యదేహము యిచ్చి గుత్తిపెనుగొండలను బెబ్బులులు చొచ్చును. ఆమార్గములమీద నడిచే మరియు సర్వదేవత్వంబు సర్వంబు యిచ్చె. ఉద్దండ వీరవిజయము యిచ్చె, జ్యేష్ఠమూలమీద జయజయంబులు యిచ్చె మీనములో వేళవిజయంబులు మీరసి ఆదియేండ్లు 3 నెలలు 3 బ్రహ్మకల్పాలు, 3 ఆరుతొమ్మిది అంటే ఒకవిష్ణుకల్పము. ఆయువు అంతా యిస్తిమి. యింద్రున్నేమయ మనేవీరయోగి ఆయువు సురేశుండనే యింద్రపట్నము యిస్తిమి. సేనాధిపతిమహిమ ఫాల్గుణ బ౧3 లనాడు. వుదయాననే దివ్యదేహము ధరియించె. శ్వేతాశ్వవాహనంబెక్కి అజాత ఆదిగురువు యేవేళ నాలుగువేలయేండ్లు, అరవై. మారాత్మవారేశు వాక్కువాక్కులమీద భూభారమంతయు నాశనము. యీపొద్దు మర్మంబుమీద అపదోద్ధారకము, ఆ త్రిమీద, జయదాత్మ జయదంబు. అబ్దఅబ్దముమీద వుదాత్మ వుదరంబుమీద వుత్సాహ భోగంబు ఘనతమీద సర్వదాయీమంత్రంబు ఆత్మ ఆత్మముమీద ఆబుధవారంబు వుదయంబుమీద పదికోట్ల అశ్వములతో పదికోట్ల గజములతో ఆక్షణమే వస్తుము. ఆ రిత్రిమీద సన్యాసివేషంబు

మాని నాపుత్రుడు జీర్ణదేహంబులు, దివ్యదేహములు, విజయము లను శుభభోగంబెలు, ఆముహూర్తమువిూద ఆర్తిమెరసి యిది యిష్టంబునైనది మతినిల్పిన, వేదవేదాత్మముల్ అన్నియు విడిచి, మాలవాని ముఖమున వసించుటయే గురుతుగా, కనుపిస్తిమి. తెల్లకో కలు తిరుమణి, తిరుచూర్ణం కట్టడిచేస్తిమి. అప్పుడే నామహిమ చూపుతూ వున్నాము. సర్వభోగ భాగ్యాలున్ను వున్నంత యిస్తిమి. వుద్దండవిజయ మెల్లా యిస్తిమి. నాబుద్ధి మనో జయము వేదసారస్వ తము, యతిజ్ఞాన దివము. అమృతోపమానము, జయజయాయ. జాజ్వల్యమాన తేజోపాయ. ఆముక్తపూజాఫలం,అమానుష ఆత్మపుత అయోనిరంజన. అద్యతమా, అజ్ఞాత, ఆనందమూర్తి, యిది నిశ్చయ పద్ధతి. యిది సాంద్రసింధువేదము॥

శ్రీ గురవేనమః

వీరధర్మజ వుద్భవ సంవత్సర మాస, వార దివస, నిర్ణయజ్ఞాన ప్రతిజ్ఞావచనము, బీజాక్షర, సంక్రమణ గ్రంథవికృతార్థం కఠిన అనా దరణ లేకుండ చెప్పిన వేదము, ధూర్జటినామ సంవత్సరార్థం. శ్రీతీర్థ నామమాస శుద్ధగుళ్లలు వుద్భవం, గురి. మాయావేష, సరస సాంగత్యం పదులు౨, పంచకాలు౨మీద ప్రకాశార్థం, గీతం, మాఘశుద్ధాలు గురు త్రిదశేంద్రుని రాకకు చూస్తూవుండీని, జన్మసేవ్యం,భక్తిప్రదం, ప్రదోష తీర్థం, ప్రయోగమాధవం, ఆనగొందివుత్తరాది ఉభయరాజ్యం, కల్యాణమంటపం, కర్నాటక రాజ్యం శేషభూషం పవటాకారం దక్షి ణాంకం అభయం అక్షరం పంచాక్షరం పర్వతం సేనాముఖం మధ్యమ సుఖజన్మమందిరస్థానం. గురి అధోజన్మప్రకృతి. మణ్మతంబులకు భేదము లేని పల్కులో పల్కేవిరాట్టు. అతడేనేను, నేనేతాను, తానేనేను, కృతాంగిరసం అక్షరంప్రోక్తం. బ్రహ్మ సాంప్రదాయకం, బ్రహ్మాపతిం శాంతోదాంత గుణాతిరేకాంతగీతం, సాంద్రసింధువేదమే గురి. ఏకవిం శతి నామాక్షరమే గురి. తిరుమణి తిరుచూర్ణం, ధరియించినారం.

మామిమామూమేమఖ ప్రళయ, నక్షత్ర పుత్రావతాలు, పుధ్భవిల్లిని, రామ ధర్మజుల ప్రతిజ్ఞ పాలన, ఆరువేలకులమే కులము॥ నాభక్తులే క్షేమము, బ్రహ్మచారి ఆశ్రమమే శాశ్వితము॥ పంచాక్షరి ప్రణవమే గురి సత్యమే జయము, సాంద్రసింధు వేదమే నిశ్చయము, బీజాక్షరక్రమము యిదితప్పదు, యిది ఘంటామల్కం. న గాయత్ర్యా పరం మంత్రం న మాతుః. పరదేవతా అనేశ్లోకం. నిబద్ధి శాశ్వితం, యిది అనాదరణ చేసిన గురుడే గురుడు. యిది అప్రమేయం చేసినవారు దురితాకు దుల్లి నట్లు దుల్లుదురు. యిది గ్రంధసారము, అని విమర్శచేసిన వారే ముక్తి ప్రదం యిత్తురు. శ్రీగురవే నమః॥

అంతరంగా అనుక్రమణ వాక్యము. నేడు దొడ్డరాజులెల్లా చచ్చి పోయ్యేరు. నేడే నాపంతమెల్లా యీడేరి నేడే నాకు జయం జయంవార్త గలిగెను. మేము అనేగొంది విడిచి నాలుగు దినాలు ఆయెను. మేము సకలదుష్టులను వాతం చేస్తిమి. నేడు మేము పాంచజన్యము మీద కూర్చుంటిమి. నేటికి మాకు అన్నీ చేకూడెను. నేడు మేము ఆనె గొందిలో ఆదికేశవుడే దేవుడని సాటిస్తిమి. మేము శాంతగుణముల మీద సాటిస్తిమి. జాంకారాలలో నుండి మాకుమారుండు అని సాటి స్తిమి మాకు మీకు సాంద్రసింధు వేదమే మయమైన పంచమవేదమే చదువుచుండవలెనని చాటిస్తిమి. మేమే రాజ్యమెల్లా మాకుమారుని వశము చేస్తిమి. మాకు దేవాదిదేవతలు యీడుగాదని చాటిస్తిమి. మేము తాము గుత్తికి పోతూ వున్నాము॥ అక్కడ గౌతమ మహా స్థలం, మాకు మీకు గౌతముడు, ఆదిఋషి. గనుక అయునచేత మిమ్ము యిప్పించుకుంటిమి. ఆయునకు చాలా ప్రియము చెప్పితిమి. మీకుమా రుని వెంకటాద్రిని ఆయునకు యిస్తిమి. జితేంద్రియుని మాకులంలోకి తెస్తిమి, గౌతమ మహాఋషి, ఆదిఋషి, ఆయునను తలిస్తే, సకల వస్తువులు, వద్దనే వుండును, ఆయున మహాదేవఋషి. ఆయునగోత్రం, మహాదొడ్డది. ఆయున మహాఋషులలోకెల్లా ఘనుండు. అక్కడ రేపు యెల్లుండి వుండేము. అక్కడ జయం జయం అనే జయప్రదం, నానో్ర

దకగాయత్రి సకలమైన అక్షరాలకు వేరు, యీ బర్భగమనే వాక్యము, సకలమైనందుమీద వర్తిస్తూ వున్నది. గనుక మేమున్నూ యీలాగే వచ్చి లోకమెల్లా రక్షించేము. నాకున్నూ మీకున్నూ బంగారుకవికమే కారణము. నానీనూనే అనూరాధను మీకు పుట్టుతూ వున్నారు. నాకున్నూ మీకున్నూ ఈశ్వరనారాయణస్వామి అభిషేకం చేసేది. మమ్ము మిమ్ము దేవతలు ఆడిపాడేరు. నాన్యోదకగాయత్రి కారణం బులమీద సరిగా భావిమరొప్పి, భూమిభూములమీద భుగులుమెరయు. అంతట నన్ను వల్లనివారు వత్తురు. కాలమెల్లా కడపి కొవ్వుమీరి నామహిమ దెలియని ద్రోహులు చీమలపుట్టలు మడిచినట్లు మడచె దరు. నావచనాశాపంబులమీద తంగెడుకానుగవ ప్రగతి విశ్వాసఘాతు కులు, మెరమెచ్చుకు తిరుగు ద్రోహిముండలు, నీచగుణాలు, ఆడేటి వారెల్లా అమృతపు వలుకులు. ప్రాణము రోమ్మువ విషమంతరా వద్మాతు పుట్టుబడి నాకు తెలుసును. వేదవేదాంగములు పుట్టుక నాకు మూండే వుండు సర్వోత్తముడు ఎరుగును మరిమీన ఆనందగుణపు తెలియువశము సప్తసముద్రాల పుట్టుబడి నాకు తెలుసును. నాపుట్టు బడి నాకు తెలుసును. . పద్మనాభుని పుట్టుక తెలుసుకోరాదు మిగుల సర్వోత్తముడు వన్నెరుగడు. అంభోరుహాహులు నేనెరుగుదును. సంకీర్ణ నాగంబులు సాక్షులు నేనెరుగుదును అర్థావ ఆదివిష్ణువు నన్నెరుగు-ఆ విష్ణువుచేత సత్యం తేలును-ఆదేవదేవుని అంత్యం తేలును. యేబ్రహ్మ ఋషి పుట్టిబడి నామహిమ యేదేవు డెరుగడు. అది అంత్యం తెలియ వశము. ఆగురుగోప్యంబును నెరుగరు. హస్తాక్షిత్రాలు అంత్యంబు తెలియ, యీ బ్రహ్మమునంతెల్లా యిట్టి భాగ్యముమీద ఘనతమెరియు నిర్మితంబులు, యేకమునను. ఆకురుపట్నంబులు అడవిలో కలిసిపోయెను. నిజాముల కనిద్వేదూరాయా, యేడుల భానుడు యేటగలసె, కొందరు నరులు తుత్తుమురు లాయెను. కర్నాటకరాజులు కారడవిలో బడిరి. తమభేదవాదులు నిందకు వాళనమున మార్గశిరశుద్ధలు దివసమున

యుగసంధి. అద్భుతము. విదియాచంద్రుని కాంతి కానరాదురు, సూర్యకాంతి తీక్షి అణగిపోవును. నక్షత్రములు కానరాపోవును ఆకాశ మెల్లా అణగిపోవు శాస్త్రోర్థసమ్మత అత్యంతధూమములు, శంఖుచక్రముల మీద వేగమునను నాలుగుసముద్రాల నడుమన సముద్రమెల్లా యెండి పోవును జలములేక జయాజయంబులమీద కేశవునినమ్మిన వారిని నిలిపి మరి యుగసంధి సకల నవమిదివసమందు లోకములోని ముఖాముఖుని మీద నాస్మరణతలచిన మానవులసె కులములెల్లను కులము యేక మాయె కులాభిమానము నష్టమొండె. మార్గశిరమాసంబుమీద. మాఘపంచమివరకు బ్రహ్మాత్యాతించేత నిలిచినవారెల్లా కాలమహిమ చేత యిరవైనాల్గు అక్షోణీలు మడచును. నిలిచిన పదిఅక్షోహిణీలు. నైమిశారణ్యమున. నాడు పరాశక్తిచేత ఆర్తిమీద శ్రీగురవేనమః॥.

కాను వీరధర్మజులప్రకాశ జయసంవత్సర ఆషాఢశుద్ధలు౨మి లమి. కంబళ గామునందు శుకజన్మస్థానప్రకాశ రాజ్యాభిషేక విశ్వత వీరకీర్తిప్రతాప, నాగేంద్రభూషణ, నాగేంద్రవాహన, వ్యాఘ్రాసన, వ్యాఘ్రచర్మధర గరుడవాహన నాగాంతకో విష్ణురథ, అశ్వావారిమార్గ విధువానుచోపుదారు వశాలు వబుసారు దిగారు కుందుదారునారద సనత్సుజాత, ఏకముంజకీర్తి,విశ్వవిహార-మతాచారులు మమరాజ్యానికి ప్రవేశమయేటప్పుడు. వారిని చోపుదారులచేత, కొరడాలపాలు చేయిం చేము, అశుభమతములెల్లా శుద్ధపాలుగాజేసి శుద్ధమువారిని నిలి పేము. చిల్లరమతముల శీఘ్రముగానే మింగీని నాథ క్షుత్రక్షేత్రములని, వినాయకుడు, శివుడు, మెచ్చియిచ్చిన కులభేదముపట్టి కురంగానకుంభిణి పాతకముపట్టేని. శాలివాహనశక వర్షంబులు, ౧౬౯3, అగునేటి పిప్ప లాయసంవత్సర ఆషాఢశుద్ధ ౯ లు, ౮, 3 మీద నిశ్చయము. నిశ్చయ మని చూస్తూ వుండేది. ఇదే జీవసుందర ఔషధక్రియు. యిదే ఐశ్వర్యం. యిది మీతిదప్పిన, కాశిలో గోహత్యజేసిన పాపానబోదును. యిదే మృతసంజీవని హ్రీంకారశబ్దము నేను కలియుగంబున

బ్రహ్మక్షత్రియకుమార రాజ్యాధికులంబున బుట్టి, నాముచ్చటలు నాకే తెలుసును. నేనే తెల్లకోకలు గట్టితిని. గంధకస్తూరిపరిమళాద్యలంకార పూజార్హుండ నైతిని. కుమారా అటుమీదట బాలత్వంబువిడచి, పదులు మూడుపంచకాలు వకటి మాసాలుపదింటిమీదట సన్యాసి వేషంబుచేత చాలగా వుండేది. మతాచార్య వ్యతిరిక్తము. మాస్వరూపాలకు శ్రేష్ఠము. ద్వైతనాట్యము యిది అతిరహస్యము. యిది పూజాఫలసంజ్ఞ. యిది కూంతరాళము. యిది తమిస్రబోధ. గంగోత్తుంగ ఫాలాక్షసేవ్యం, యిది ఛందోబద్ధమైన సాంద్రసింధువేదములో మొదట రంకు నాగపాశాంకుశం (శ్రీగురవేనమః॥)

సర్వ మంత్రయంత్రతంత్ర భేదనాభేదన వీరప్రతిజ్ఞ పాశాంకుశం శ్రీగురవేనమః॥ ఆజాత గురుపాదపంకజం. అజాత వీరక్రమకున వేద విజయ శ్రీరంగా వీరసింహాసనమునను. నన్నునమ్మిన పుత్రుని సర్వాంగములమీద చంద్రకిరణంబులు, రోమకూపంబుమీద ఆబుధ ఆదిత్య శ్రీరంగా శీఘ్రం శీఘ్రంమీనను నాఆత్మపుత్రుని శ్రీరంగ వేదాంగ వేదమెల్లా వీరాంగం కిందె, ఆదిదేవ మహావిష్ణువు ఆదిభాస్కరుని, చంద్రుని బీజాక్షరములు. ఛన్నోదేవి. ఆనందగురు, ఆద్యంత వారాధిపతులు నాదేగనుక పంచభూతాలు శేవుగనుక శ్రీలెల్లా అతనిదే స్వరూపము. పురుషులెల్లా నాస్వరూపముగ, వరజన్మము యిస్తుము. పూర్ణాయువు ఐశ్వర్యం యిస్తుము. అబ్దపున్నమమీద ఆనందగురువు రక్షించును. జనులకెల్లా బీజాల బీజమూసము పంతాలకెల్లా పట్టు అయినది. కేశవుని వ్యాసులు చుట్టపెట్టిపట్లును వైశాఖం తప్పదు. తవ స్వీకులమైన వరులు జాహ్నవి వెనుక కృతార్థుణ్ణి చేస్తిమి. నాపేరు ఆద్యంతము మీద మొరగ జెప్పితిమి. శుద్ధ ౭ లు నాడు, ముడియం. వారి యిట్లో పూజ. శుద్ధ ౬ లు నాడు యమ్మనూరులో పూజ. శుద్ధ ౮ లు నాడు యింజేటిలో పూజ. శుద్ధ ౨ లు కైలాసంపూజ. సమ్మతంబు సాంగమనే పేరు గలుగును. యేబుధవారమున త్రయోదశి

యందు యిచ్చిన నమ్మిన భక్తులమీద యీమాసంలోనే అన్నపూర్ణ మహిమ, ఆదిత్యకులమున బుట్టిన అమోఘంబు, ఆపదోద్ధారక ఆనంద మునను కిలికిరూపంబు గావంగవలెను. శంకప్రతిష్ఠశాస్త్రంబు భృగు వారనామములు భూమి భారముచేసె యిందుకు యిప్పుడే యిస్తిమి. ఆత్మసుజ్ఞానశ్రీరంగా రామధర్మజులు వచ్చి దృష్టాంతము చూపి, పూర్వార్జితమనే పుణ్యమువల్లను దుష్టులనెల్లా ధ్వంసముచేస్తూ వున్నాము. యీప్రొద్దంతా వీరభద్ర భద్రకాళిమొదలైన దేవతలు మాకు పంపు ఆదిత్యదేహంబుమీదను శ్రీవెలయు వేదాంతసిద్ధియగు. కాకను శ్రీవెలయు శ్రీరంగా సిద్ధియా శ్రీరంగాకాయి యిస్తిమి. కంఠామలకంబు యిస్తిమి. యిప్పుడే యిస్తిమి. పచ్చలగుత్తాన్ని యిస్తిమి వల్లకి యిస్తిమి. పర్వతమల్లికార్జునుని పాదము యిస్తిమి. పంచకోణం యిస్తిమి. నేటినుండి సర్వము దిగ్విజయము. మామహి మలు తెలియదరము. ఆజోనిరంజన, ఆధర్మంగా మార్తాండ జనార్ధన శ్రీరంగా యిది నాతో యిష్టముచేసెను. గనుక అంగీరసపసంవత్సర, మేగురిన్ని ముద్దుగురి, బాలగురి, ఆషాడమాసమున బాలగురి ఆషాఢ మాసమున ఆర్తిఆర్తుమీద సర్వదా యీమహిమ ఆషాఢమాసము వనే జయం, ఆషాఢముమీద దానివల్లపుట్టిన కార్యాలు ఆశతిచ్చేము. ఆధ్యానమైన ఆనందగురువులే గురువులు. ఆబుధవేదంబులు అంతయు నిశ్చయము. ఆమీద రామమాసమున గంగాగౌరి స్వతంత్రం కన బడేది. నిజము గలుగును, ఆబురము పుపనిషదము, శాంతికరోమ శాంతిః॥ మలయమారుత సోమసూర్యాగ్నులను వాగ్మతు గంగేశు పాదమాన త్రిభువనంబు లెల్లా జయజయధ్వనులమీద దేవదేవము యిస్తిమి. మార్పులితరంబుమీద యీవైశాఖ బ ల లు మొదలు యిదే వీరధర్మంబని ఆదిధర్మకాలము, ఆదిఆదికేశవునికి ఆర్తిమీద సుకుమారహాస్యంబు శుభముశుభములమీద, యేరంగకాయివై ఆర్తిమీద బంగారుదేహంబులు బ్రాహ్మ బ్రాహ్మ్యముమీద అశ్వ పూర్వంబులు, ఆర్తిమీద వీరజమతంబు, విజయ విజయంబుమీద,

నారాయణాత్మకవచము, చతుర్ధశ భువనంబులమీద దివిభువన మర్త్యలోకంబులు మఃజగత్రయంబులమీద వేదాంతములో రహస్యము. అజాత గురుమంత్రముమీద వేదవేద్య విక్రమశ్రీరంగా, రామా విరసముమీద విష్ణురజరసముమీద రుద్రుడు ఆశోత్తమ రసములను నాభుజములశక్తి, సాహసము కపిలపాదాంగుష్ఠముల నాశక్తి సాహసధైర్యములు. విశాంతులుమహిమ విక్రమమున విజయ విక్రమ దేవవిష్ణు శాంతాత్మ ఉభయకోటకు, యిమ్మదిరాయని తోత్తు నన్ను నమ్మిన భక్తులను వీరికి పారుపత్యము యిస్తిమి. లింగయ్యాకు బసుగానుపల్లె పారుపత్యము యిస్తిమి. అద్వైత వీరవిజయ బుల మీద విజయమునను సందేహములు లేవు. పున్నమమహిమ, కవిదోష కాలమెల్లా యీవేళ పున్నమవరకు కాణయాచి, అంబీజమహిమచే సప్తాశ్వభాస్కరు సాక్షిగాను సూర్యనందీశ్వరుని సన్నిధానమందు పున్నమదినం, విజయవీరంబుల వీరవిజయములను, అవ్యక్త అగమ్య ఆత్మములను. సయోనములమీద, సార్వకాంతములచే విష్ణువీరంబున విజయమునను భూర్భువ స్సువ రో మితి దిగ్బంధః। వీరధర్మ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః। ప్రాదక్షిణపతిమాః ఉత్తమాః భూర్భువ స్సురు రో మితి - శాంతికరోమి శాంతి॥-.

విష్ణుకేతనములు, వీరవివరములమీద, అబ్దసప్తమినాడు ఆర్తి మొరయ ఉదకం కద్దని, వుబ్బి భూజగమెల్లా సాక్షి. భూతములమీద, సూర్యనందీశ్వరుని త్రిభువనంబులు, వీరభద్రముమీద పామీద నెన్ను చూపినాము. పక్షీంద్రుని కేతనములమీద. వున్నవరకు భద్రముగా జాతిజాతముల మీద జగజగములమీద, ఆపదోద్ధార బ్రహ్మముమీద సందేహములేదు. సార్వదాపున్నమ, సద్యోపవాసమనే నాదము యిస్తిమి. శ్రీమన్ మహామహత్వము, యీలోపలనే యిస్తిమి. సిద్ధాంతమెల్లా కానబడ దెల్పితిమి. నాభుజబలశక్తి యిస్తిమి సామ వేదమున చదివిన రాగారాగాలు సన్యాసులు పాడీని. ఈశాన్యము

నుండి వడమట, సూర్యమందు వుద్భవమవుతూ వున్నాము. ఆశంబర శక్తి ఆయుస్సున్ను, ముందు కార్య వివరము జితామిత్రుని వివరము, అసమసాహసవివరము అచ్యుత అనంత రంగా దుర్గాధ్యక్ష శ్రీరంగా, దూరవార్తలశ్రీరంగా, సుజ్ఞాన సుబుద్ధి శ్రీరంగా, జాత స్వరత్నము శ్రీరంగా, దేవద్రిరంగా, నాథేశ, ఆదవేశిలో. మహోత్సవము: అంబుజన యనుమహిమను, ఆమార్గశిర పున్నమును, బీజాక్షరమంత్రంబుల సర్వ దేవత్వము సర్వసర్వము యిచ్చె. ఉద్దండవీర విజయంబులు మెరసె. సన్యాసివేషంబు సంతోషములు మాన్ప ఆమహాదివ్య దేహంబు యిచ్చె. గుత్తిపెనుగొండ బెబ్బులి జొచ్చును. ఆమార్గముమీద నడచి మరియు, అమరదేవత్వము రంగా. అర్క-సన్నాహ సంరంభంబు అదే కేంద్రార్తి మహిమలు, పద్మాక్షు నామసాహసము. వీరధర్మజు పేరుయిచ్చికించి త్తుతప్పులేనట్టి, అంబీజములను ఆంగసంగములనుఅర్పిత భోగంబులను యిచ్చి యేలిన దేవదేవోత్తమురంగా, పదహారువేల పుణ్య ములమీద గుడిగోపురంబులు దేవదేవునిమీద, యేపారసాత్విక మే మెరయుంగా, భోగములమీద, విజయాత్మక వీరధర్మములమీద, బావు వెంకటనాథు, వెంకృతాత్మకు, పూజవేడ్క-తోడ, అమీద నాపేరు ఆదికేశవంటిని. రామధర్మజుల యేలుబడి మహిమ సిద్ధాంతశిరోమణి నిర్ణయము. వేదాంతము ఆదివిష్ణునిధి అచ్యుతుం డనేపేరు రెండవది అనతుం డనేపేరు మూడవది, సర్వవేదమంత్రాలు యీప్రొద్దు ముగి సెను. దృష్టాంత మనెడు దృష్టము యీప్రొద్దే కన బడీని, తిరుమణి తిరుచూర్ణం తెల్లకోకలు, భోజనము, యిప్పుడే కనుపించేము. విష్ణు మార్తాండమహిమలను మించి యీజగత్రయములను మాకుమారుని మహిమ అజాత్రబహ్మాంబు యిచ్చినవారికే యీచామరాకారము యీపద్మమణిమయము. అర్ధాసనంబు పూజ్య మిచ్చెసమస్తభోగంబు లను యిచ్చె. ఉద్దండవిజయ విజయంబులపేరు యిచ్చె. అజాతగురువు భోగంబులు యిచ్చె. వీరవర్మజపుత్ర మార్గణమూర్తి, ఆదికేశవుమాడ్కి- ఆదిదేవతలకు నాపూర్వపూజలు వున్నతముమీద మద్గుణవిశేషంబులు

మాన్యమాన్యములచే మిధునమిధునములమీద వీరనారాయణ విక్ర మమున గుణగుణాత్మకములు, కార్యకార్యముమీద వీరవీరముమీద వీరశాంతంబుల వివరమునను అబ్దకలివేగము ఆవరకును కర్పూరహార తులు కరుణకరుణలమీద, హేరామా యింటికివదా రాజాత్మా ! హే సర్వదేవాత్మా । హేరాఘవా, గరుడవాహనుకన్న ఘనతతోను శంఖు చక్రములనే త్రిశూలధమరుకము, సమ్మోహనాస్త్రంబు నారాయణా స్త్రంబు, హయమూర్తి మిగుల ఆనందమూర్తి గురుపాదాల కృప చేత, ఆర్తిమిగుల ఆదిలక్ష్మికృపను, మాధర్మకాలమెల్లా యేకాతు రముమీద నడిపించుమని తెలిపి అందుండి రామధర్మజుల మహిమ పశ్చాద్భాభిమి మధోపురః. యత్పురుషేణ హావిషా అనే వాక్యముచేత ఆదివీరధర్మజుని పాదాలకు మ్రొక్కి పద్మాతునే పద్మ సంభవమనే మంత్రముచేత. సూర్య సామర్థ్య సంతోషసంభ్రమము మీద ఓంకారుదేక మేకమయం దసమక్షీరము వక్కిదేహంబులమీద కరుణాకరణములమీద కామారుదేహములో ఉన్న పిండము నోటిలో రంగా అంతయు వూహించేరంగా, మలమూత్రము లన్నియు. ఆపదో ద్ధారకము , అర్థముమీద ఆజుదాత్మ అబుదంబు అబ్దఅబ్దముమీద వుదాత్మోదయంబు వుదరవుదరముమీద, ఉత్సాహాభోగంబు ఘనత మీద, సర్వదా యీమంత్రఆత్మముమీద అపూర్వవచనంబు ఆత్మ ఆత్మలమీద అబుధవార వుదయంబుమీద, ఆక్షణమే వత్తుము ఆర్తి మీద సన్యాసివేషంబుమాని, వుతుండై. అజాహ్నవీపుత్రంబు ఆది మధ్యముమీద, ఆజాహ్నదీవుబ్బు ఆదిజాహ్నదీ వద్దునైశ్వర్య భోగంబు మీద, పంచప్రాణంబులు పరాశరాత్మకము, పద్దుమెరసి. భోభో భోగ భువవ, ఆత్మదేవదేవ భోభో ఆబ్దకలియాత్మ, బ్రహ్మాండములమీద, భద్రభద్రములచే సర్వేశు అనుమతిగనుక మెరసి, ఆర్తిమీద తేఖల మహిమ. భూమిలో వున్న ప్రజలందు, వరప్రతిమగోను అదే నారూవు అంతయు జూపితి. అందుకెదురుగా నాదివ్యమూర్తి అందుకు పూర్వ పశ్చిమోత్తర దక్షిణాలమీద హనుమంతుండువుండె. అంబీద

వృక్షము, జాహ్నవీపుత్రి, అత్రవతిమ దీపాలమహిమ నేను అందుకెదు రుగా శ్రీగురుమూర్తి, శీతలోకమందార, దేవాదిదేవా సర్వేశ్వరా గంగోత్తమాంగ, యాగంటికిదాన గంగేచ సర్వేశా, భృంగీశ, నాట్యభూషితా, జనలోకరంగ తుంగభుధజనలోల శ్రీరంగ, భూషి తాంచితలోల, దేవాదిదేవ, సర్వేశ, సరస సరస రజలోల, సాష్టాంగ దండధారణ, గతపాణసేవ్య, శరణంటి, అంబమా ఆంబశేపాహి శంకర పూజితా, ఓ అంబా సురసేతు, ద్వివశుంబి న్నివికారి గురుతు. సేనాధి పతి గురుతు శ్రీరామా గురుతు ఘంఘణధర ఘనతివీరయోగి, నీఘన తచే ఘోషించు గంగా, శ్రీయిది వీరబ్రహ్మయోగీంద్రుడు చెప్పిన పతిక, సాక్షాత్తు శాంతోదాంతము, పన్నీరుపావడ మెరసి, ప్రమాణ మహిమలు పాదాంగుళముమీద విజితవేదాంగ వేదంబుమీద అశాంత, ఆగమ, ఆనందముమీద శాగాశాస్త్రంబున, భద్రభద్రముమీద, అశ్వని, భరణి, వృషభరాసి జేసి రుక్మిణికళ్యాణపత్రిమీద, బసువాత్మ, బస వేశు, అన్నపూర్ణముచేసి, ఆత్మభోగంబున ఆత్మమెరసి, పువ్రపాణ ములు పుష్పాలు యిచ్చేవేగవేగముమీద పుద్భవము మొదలు ఆత్రిఆత్రి మీద రంగసమూహంబు రామభోగంబుమీద యీదివ మార ధ్యాం, ఆత్రిమీదరాజోత్తమాంగంబు రామభోగంబుమీద ఆదినారా యణమహిమ,ఆత్రితో యీమహిమ శ్రీరామాత్మజమహిమ వైశాఖ మాసంబువిదియు భూవలయంబుమీద రాత్రిఉదయము అయినమీదట భూర్భుద స్వవరుల ఆడిపాడేరు వేదోక్తముమీద వేదవేదములమీద, తెలియు సీమ మమమీద మహాదేవభాషికము నొసల్లియందు జీవ కట్లు ముత్యములు, శేషుని శిరస్సుమణులు, కంఠమాలలు, ఆదివిష్ణుమ ణులు, ఆదినారాయణ వక్షస్థలముల ఆదిమోకట్లు, మొలకట్లు, మహాదేవ రత్నమణులు ముద్దుటుంగరములు, నామహాముద్రలు కాలిపెండెరము, అర్కకాంతిసమము, కాలనేమియు పేరుగల పుష్పకముమీద మొక్క ఆనందభోగములమీద వింజామరలు ముత్యపుసరులు, గుణతంబులు, ఆత్రితోను ఆత్మపుత్రుండు ఆత్రి ఆనందమున మద్భోగమహిమ సంభ

మయమిీద అజాతమహిమచే ఆవీరధర్మజు ఆనందమునను ఆపూర్ణవం చమి, అబ్దగురువారమున కాంభోజ కరహాట భూములందు వైశాఖ మాసమున అబ్దపంచమిమీద కుమారకేశవుని జాహ్నవిమీద కేరటముల మీద మిత్రవిజయంబులమీద ఓంనమో వేదాంత ఓంనమో సర్వేశ, ఓంవీరధర్మ, ఓంరక్షక, ఓంసర్వలోకేశ, ఓంసర్వదేవేశ, ఓంవేద నాధాయ వీరాధివీరాత్మచెంత ఆమోఘవాక్యమునను ఆరునెలలు మెల్లించి, ఆమీద దేవభోగంబులమీద రామధర్మజ, రాజ్య పూజ్యముమీద శుభ్రదివ్యాంబరంబులు ఘనతమీద, రాగాత్మ పూజలు, రాజభోగములమీద శోభనంబులమీద ఘనతమీద గుడి గోపురంబులు, ఘుమఘుమంబులమీద అజాతగురుమూర్తి అను మంతుండు, ఆదికేశవుపుత్తు నిమిషనిమిషముమీద దివ్యసంతోషంబులు పరాక్రమము విజయవిక్రృతంబు నిముషనిముషము మీద మహాదేవ రాజ్యవైరులనెల్లా నిముషనిముషమున ధూళిధూళిగా మొత్తెను. క్రోధాక్రోధములచే క్రోధము అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులైన వారిని పిలిపించేము. అనుతపంబుచేతనే వర్తించేము అఖిలకార్జసం అప్రతివాణ్ణి పట్లం శ్రీగురవేనమః

కాలజ్ఞాన మహిమ, వీరబ్రహ్మము, పుత్రాలు, పుద్భవమైన నాటికి పుట్టిని అనెను. వివరము నిముషము వైశాఖమాసము. విదియ భూమలయంబుమీద, రాత్రిచంద్రోదయంబు అయినమీదట, భూ ర్భువ స్సువరులమీద ఆడిపాడి, వేదోక్తవరులమీద వేదవేదములమీద ఎవ్వ రికి తెలియక, మునులమీద, అపుకువవము వెళ్ళినమీద, అంభోజ భోగంబు ఆర్తిమీద, మతిమాత్రములమీద, మతిబహుళంబు, భూలో కాన గ్రామాలు, పట్నాలు, పల్లెలు, వసంతరాలలో నెత్తురువాన కురిసీని, పొగ మొగసీని, మేకపోతు వృషణాల చన్నులు బుట్టి, పాలు పితికీని, నక్కలు జాముజాముకు కూసీని, కుక్కకూనలకు నక్కలు బుట్టీని పట్నాలలో లక్ష్మీదేవి యేడ్చీని, యేనుగు గుఱ్ఱాలకు అపయ వాన నెత్తురు గురిసీని. అంపవర్షం గురిసీని, సకల జాతిదొరలు నాశన

మద్యోరు నాశక్తి సాహస ధైర్యముల నిశ్చయము. ఆయుధానికి బద్ధిమీరి, యిదేశాంభవి, అంగాంగములమీద హారంచేసి పూర్ణాహుతి నాపేరు, సూర్యనంది, అదే గురుసాక్షాత్కారము శ్రీగురువే నమః॥

పర్వతంమీద ఆరామభోగభాగ్యములమీద సన్యాసివేషంబు సర్వంబు ముగిసెను. శంఖుచక్రంబు ఘనత యిచ్చె, పంద్రెండ్రేడవతారముల చక్రము తిరుగుతూ వున్నది కదా. అద్వయదళమియు మీద. పుత్రాపుత్రములమీద, పుత్రపురాంజములమీద, ఆకారముపదోదగు మూడోయేటను, రొమ్ము కుక్షియు, నాల్గోయేటను, జంఘము బుట్టి పూర్ణమాయెను. వనరులమహిమచే ప్రభవించెను. కుమారవీరధర్మజు అజాత వీరధర్మజాన్వామూ మీకు సంపాతు, అని సంధ్యజపే వినియోగః॥ వీరధర్మజమేశోమయం వినియోగః. పంచశక్తులతోటి భూమండలం సాధ్యం కరిష్యే. అజాతగురుప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగః సాక్షాత్తు రామధర్మజమూర్తి మహిమచే ఆర్తిని సంతోషంబు, ఆదినంబులమీద, పద్మకంఠంబునందు బుట్టిన పుత్రుని విదియచంద్రుని బోలు, మద్భక్తి మహిమచే, వీరధర్మజుని సేవజేసిన వారిని. అంభోరుహాంబులు ఆర్తిమెరయ. పంచాత్మకంగేశు, రాజ్యమంతయుయిచ్చె. శ్రీ ౧ లు వుదయమునను, యాభై ఆరు రాజ్యంబులన్నియు, గట్టి నిమిషమున దుష్టుల మొత్తివేసీని. కాశీ రామేశ్వర కారణంబులమీద దుర్జనులరూపు నాశనంబు చేసి, రాజ్యంబులన్నియు రాజాధిరాజుల నిముషమున భస్మీకృతంబు జేసి, కావేటి ఘనమహిమ జయముజయములమీద అరణ్యవనవాసమంతయు వెళ్ళెను. సాక్షాత్తు నామహిమ, ఆర్తిమెరసి, జితేంద్రియుని తల్లివచ్చెను. ఆదిత్యమే మహోమయం. వేదాలకెల్లా సాంద్రసింధువేదం అంధాతు పరంధాతు అని ఆదివాక్యమే కారణము. పక్షం పక్షం మయం మయః. పక్షమనగా శుక్లపక్షము. మయం అంటేను మాబవ్వ అనే మాధవ భొట్లు, యాఅంటే యజ్ఞశాలలో యాగంచేసీని యాగంచేసే దివసం

సర్వానకు పంచమే కారణము, అని ఆనతిచ్చినారము. రామధర్మజులకు పంచమే కారణము. మీకు మాకు ఆనందాశ్రమముల వట్టువనమే కారణం ఆనందాశ్రమములు పంచమవేదమునకు ఆదిదేవత. సర్వపుండరీకాక్షుండైన పురుషోత్తమునకు పంచమే కారణము. సర్వం నారాయణానుమాసం అనే మరుగు, నారాయణ మాస మంటే చైత్రమాసం. కేశవమాస మంటే వైశాఖమాసం మాధవమాసమంటే జ్యేష్ఠమాసం. చైత్రమాసం, మేషం నారాయణుని మేనల్లునిది. ఇంద్రుని వాయిద్యం డోలు, నాగస్వరాలు ఆదివిష్ణువాయిద్యాలు రామధర్మజుల బిరుదు భేరి, మూడుయోజనాల నిడుపున్ను, యోజనం వెడల్పున్ను భేరి దేవతామృగాలైన గండభేరుండాల చర్మం సోకితే మున్నూటయాభై యోజనాలు వినవచ్చును. ధవళాలు అష్టకాలు పాడేవారు కోటానకోట్ల స్త్రీలు పురుషులు సార్వకాల సామ్రాజ్యం అర్బుదాలు కాల్బలాలు, గుఱ్ఱాలు, యేనుగులు. అనంతాలు, కామధేనువులు కల్పవృక్షము, చింతామణులు వెంటనే వస్తూ వున్నవి. ఇంద్రుని వాహనం యేనుగ ఉచ్చైశ్రవం, రంభా మొదలైన నాట్యస్త్రీలు వెంటనే వస్తూవున్నారు. యీస్త్రీలు పక్క ముహూర్తమునసే కట్టేము. ముహూర్తమనగా రెండుఘడియలన్నర, ఉత్తరానకు మూడువేల మున్నూరు ఆమడ వుండేనా. నా చెంగల్వకోట చంద్రలోకమట తూర్పున మున్నూరుఆమడవుండే వెలయాపురి దక్షిణాన మూడువేల మున్నూరు ఆమడవుండేనా. అన్ని యిస్తిమి. నానోన్నదరక నగాయత్రి ఆనందాశ్రమములచేత బ్రహ్మబీజాక్షరాలచేత మంత్రోపదేశము యిస్తిమి. శాంతికరోమి శాంతిః.

ఆదినారాయణమూర్తి ఆనతిచ్చిన వాక్యాం. శంకరుడు మార్కండేయునితో అన్నమాట వీరప్పయ్యా, వేదాద్రి, గరుడాద్రియందు తపస్సు కాయగా నేను పోయివుంటిమి. నాకు అనేకపూజలు చేసి వుపచరించెను. అందుచేత యీయనే నాకన్నా ఘనుండు. నానోన్నదరక, నగాయితికి యీయన్ అర్హుండు అంటిని. యీయన వేదానుద్ధరతే అనే వేదపురుషుడు, అప్పుడు నాలోను యేనుగులు,

యెనుములు, మేకలు గొఱ్ఱెలు యివి అన్నిపూర్జితమై వుండీని. లొట్టి పిటలు గార్ధభసూకరాలు కుక్కనక్కలు, పులియెలుంగులు, చీమదోమలు, తేళ్ళు యివి మొదలైనవి, నాశనమై పొయ్యాని. వ్యాధులు కట్టుబోతులు, చాడీకాండ్లు, కొండెగాడు జూదగాడు, నాశన మయ్యేరు. యిది ధర్మరాజు రాఘవుల యేలుబడి, సామార్థ్యమున సద్యోఘృతం, పాయసం మేమయుంతి, సకలమైనవారు మూడు వేళలను సద్యోఘృతం, పాయసం భోజనము చేసుక వుందురు. పిల్లి యెలుక, కొక్క ముంగిస, నాశనమై పొయ్యేరు. శాంతాకారమైన స్వామి రాజ్యం యేలే వివరము. యిది దినవార్తలు, రేపు ఆనతిచ్చేము. నారసింహాస్వామూ నాకు, నానాదేవతలకెల్లా కారణకర్త కాంగాను, గాయిత్రిపరం తప, అనే గాయిత్రికి దేవత కాంగాను, సర్వలోక ఆదిమూర్తి కాంగాను, బ్రహ్మాదులకు కానివాడు కాంగాను, దేవేంద్రదేవతలతో నిగ్రహించిన, రాక్షసుల కొట్టివేయుగా, సింహామనే పేరువచ్చెను. కోపమై ఆరూపమైన స్వామి కాంగాను, నృసింహాం ఆయెను.

అచ్యుతుడనే నామానకు వివరం, అడితప్పక, పలికి బొలకని స్వామిగనుక, యెన్నటికి శరణులేని వాడుగనుక, కడలేని ఆయుస్సు కలవాడు గనుక, చలనంబులేని స్వామిగనుక అచ్యుతుండు ఆయెను.

జనార్దను డని పేరు వచ్చిన వివరం, జన్మాపుల పాలు ద్రావెను గనుక, జగన్నాధుండనే బ్రాహ్మణుని బిడ్డను, పెండ్లాడెను గనుక. "రామే రామే రమే యుంతి. రమ్యా మనో నవ్రశేయః. కేవలం ధన్యమేయుంతి ఆదివంశ సముద్భవం" పంచాంగం. వకతే నిత్యం పంచమికె పోతూ వున్నది. సాంద్రసింధు సమం వందే, కల్పకోటీశమైరవి. సద్యుక్తమద్య మాత్మానో బ్రహ్మమేక, మయో మయః॥ కోటి జన్మకృతం పాపం, బ్రాహ్మణో దివసాం త్యజేత్, ఆదిభార్గవమే రాజ్యం. భాద్రాది మాసవున్నమః। సద్యుక్త మెల్లా తీరెను. ఇందు ఇందుకులం వందే యీరేడు భువనత్రయం। నందిగ్రామే తు. విఖ్యాతు, నందినాం, సూర్యనందినాం, యిందు, అర్థము. రాద్దస ప్తకమందు, రామరాజు అనేవాడు శ్రీం, శ్రీం, శ్రీం, శ్రీం, శ్రీం జయం॥

షష్ఠాశ్వాసము

శ్రీమద్బ్రహ్మాండభాండ సూక్ష్మాండ లక్ష్యసూత్ర సమరస మహావాక్య లక్ష్యసారాచార గ్రహణ చాతుర్య చతుర్విధలక్ష్య. పర మార్గసంచార నిష్ఠాగరిష్ఠ షద్వితయుక్తిసాధన సూచిత సర్వశ్రుతి తాత్పర్యవిరాజమాన సర్వాధిష్టానైకస్వరూప శ్రీగురుసార్వభౌమ, శ్రీగురుచరణ కమలామృతపానానంద కందళితహృదయారులైన యాదవగిరికి దక్షిణభాగమందు రాజకూపం నివాసం చేసుక గృహస్థాశ్రమమందు నారాయణగిరికి ఉత్తరమందు మేనులేని కొడుకు, తల్లి, మగని మరది. అన్నతండ్రి వుదయించినాడు. ఒకమీనుఘ దొరసాని గల అగ్నిబీజంబులు నాల్గింటిలోను మొదలుతుద సాలగ్రామ స్వరూపులైన నాభక్తులైనవారి సముఖానకు అగ్నిబీజంబులు నాల్గింటిలోను తుదలు పర్ణశాలనామం గలవారు. సముఖానకు వ్రాసిపంపిన లిఖితము. యిక్కడ మేము సకలమైనవారున్ను యీసంవత్సర తిథిన్ని, సూర్యసంభానువారంవరకు శ్రీగురుస్వాముల కటాక్షం వల్లను. బ్రహ్మానంద సుఖస్వరూపులమై వున్నారము. తమ ఆనంద సుఖసామ్రాజ్య వైభవములున్ను, వేళవేళ వ్రాయించి మావరామరికె తీసుక మమ్మ తిరిగి సదా చూస్తూ రావలెను. మేము త్రికోణమార్గమున వడిరాగా వక విచిత్రమాంసల జూచి కంచికుంభకోణంమధ్య వక స్త్రీలేదు. వక పురుషుడు లేడు. పుట్లుగొండ్రాలు తల్లిచచ్చిన మూడుదినాలకు కుమారుండు పుట్టెను. వాడుపుట్టినపుడు పట్టపగలు చుక్కలు వడిరేయి సూర్యుడు వుత్పత్తి ఆయెను. మేము యీవార్త విని ఆనెగొందిమీద వెళ్ళి వూటుకూరు దాటి మొలకసీమ జొచ్చి ఈశ్వరము భేదించి, శూన్యాంతమందు నిలిచి వుండగా వుత్తరమందు వురిమి వురిమి దక్షిణంధగ పొగలై ఆకాశమందు మేఘంబట్టి మించిమించి, వురిమివురిమి పిడుగుబడెను. అప్పుడు అష్టదిక్పాలకులు తల్లడించి అల్లకల్లోలమై దేశాలు తల్లడించి, ప్రజలు పరాభవమై, రాజ్యాలు రాష్ట్రం విడిచి,

తల్లి బిడ్డనుగానక బిడ్డ తల్లినిగానక. యీలాగున నష్టమై నప్పుడు నేను వక్కడనే నిలిచినాను. దిక్కులేని వాడను, నేను పాపాత్ముడను నీవు ధర్మాత్ముడవు, నాకు యిక యెవ్వరు లేరు. నీకు జీవత్వమున్నది లేదు, నాకు నామంబు లేదు. నీకు రూపంబు లేదు. నాకు కులంలేదు. నీవు నేను యిద్దరమున్ను, ఒక్క అమవాస్యపున్నమ కూడినదివస మందున్ను, ఉదయాస్తమానాలు, లేని కాలమందున్ను తల్లిబిడ్డలకు అన్నచెల్లెండ్లకున్ను అత్తఅల్లుండ్లకున్ను స్మశానమందు లగ్నం నిశ్చయము చేసినారు. తురువుగా యీముహూర్తం కన్నుల చూడవలసి వుంటే శ్రీరంగమునుంచి కాశీపట్నము చేరి, సుబ్రహ్మణ్యమునకు బోయి పర్వతానకువచ్చి అహోబిలమందు నిలిచి నన్ను యేమరక నిరంతర సుఖస్వరూపుండవై వుండవలెను. నిన్ను జూడు నీముఖంబు జూడు నీభవిష్యంబు చూడు. నీవు అడిగేది చూడు. నీవంటి పాపాత్ముని నీవంటి అప్రమాణునికి యీవిచారం వ్రాయగలది యేమి వున్నది. నీవు సర్వజ్ఞుడవు. నేను అనంతుడను, అయిన యీ ప్రకారం వ్రాయవలయును. చీమ, మర్కట, విహంగ. కుక్కుట, శ్వాన గజ ఈ ఉన్న గుణధర్మాలు, గురుతెరిగి నన్ను యేమరక నైన బ్రహ్మ మందు గలిసి బ్రహ్మానంద సుఖస్వరూపుండవై వుండవలెనని ఆశీర్వాదములు చేసి, వంపించిన ఆశీర్వాద లిఖితము-

కురుపట్నంబులును, తుళువపట్నంబులును భూమి సకల సమృద్ధి బొంది వుండును. ఆరాయపట్నాలవారు మాఘమందె నష్టమందిరి. అటుమీద రామరాజు సింహాసనం బవలంబించి యేమాఘమందే పోయెను. తర్వాత రాయపట్నాలు తీసివేసిరా అని పలుకబడెనుగనుక ఆవర్ణసాంజ్ఞగలవారు కడకాగా రాయ పట్నంబులు తీసివేస్తిమి. అటుభవిష్యద్వర్తమానంబున, కంద వోలు తురకలకు యిచ్చి శతతారాగ్రధర్మచరణం రాజుమూలచేరి మాఘమందె పోవును, అతనినుంచి ఆవంశాభివృద్ధికి అనూరాధ

మొదలు బలికితిమి. పాతెం ధ్వజారోహణపరి యంతరము నిలిపితిమి. చిన్నసాని తిమ్మన నుంచి వాణివంశ మణగును. మట్లవాడు గుండుబడి చచ్చును. చలమచలమలరెడ్డివారి వంశమను నష్టము బొందగలదు. ఆనె గొందినుండు రాజులు అనుక్రమాన దురాచారం గలిగి దుర్జనులగూడి బ్రహ్మహత్యా ఘాతకులై స్వజనహింసాపరులై పరస్త్రీ పరద్రవ్య చింతనులై యితరపరి మొగల్ వారిని అనువర్తించి బహులేమి జెంది సామభేదదండోపాయంబు వహించి నర్థసత్యం బొంది, సన్యాసులై నిలుతురు. చంద్రతారాచతుర్థవర్ణమందు యథా రాజా తథా దిపాద మందలి వానిచేత, నందేల పోవును. వారియందు హంశ, వొకటి రెండు వొకటి బహుళమై నడచును జీవనక్షత్రంబు లకనిసంచరింపగా పూర్వీకులైననందేల యేలే అపురరాజు అపరాధనులై ౨ యేండ్లు ౧౧ నెలలు అస్థలం యేలుదురు. యీమధ్య వర్ణతాత్పర్యం బొందిపోదురు. కిరాతకులు ప్రబలం రాజులు యేలినరాజు ఆదవేణి కందనవోలు యేలిన అయిదో వర్గయందలితృతీయ వర్గత్రయం పేరట తురకనాశనం అయి రాజ్యభ్రష్టుత్వం బొందిపోవును. భూకంపం దోచును. సూర్యసోమమండలంబులు ధూమాకారం బొంది వుదయమవును మరిన్ని మఘనక్షత్రమందు విజాతి పురము గోలుకొండ అశ్వపతివారు కట్టుకొని ఆనగరాలలో చెల్లు దేశములకు హానిన్ని, చరాచూరులు చేరి చెఱుతురు. విభవమందు రాచూరు కందనవోలు ఆదవేణి దుర్గత్రయం బోవును. కందనవోలు యేలినవాడు, కుటుంబము సహాగాను శ్రీశైలప్రాంతము జేరి క్రమాన నష్టము బొందుదురు. ఆదవేణికి వచ్చిన అఘావరుతరుగదు ఆకాశము అరచును అడవులకు ప్రజలై చెడిపోవుదురు ఆనంతశయనులు. పయను తర్లుదురు, వరదరాజులు పీడి తరాలు సామాన్యం అహూబిళము, మహానంది శ్రీశైలమందు కభిమానం దేవతాల మహోత్సవాల క్రమము తప్పును. మొదలు యాగంటియందు

రెండోపర్యాయం శ్రీశైలమందు గోవధలు నడచును. జింకాపురం శ్రీశైలమును మొగలివారు ఏలుతురు. హస్తచిత్తస్వాతులందు శని సంచరింపగా భీమరథిలంకామలయాచలంబు ఉత్తర దక్షిణాద్యంతంబులుగా శ్రీశైలము విరూపాక్షంబులు పూర్వపశ్చిమాయుతంబులుగాను, భూమండలంబులు ధూమడాంబరంబులు బొంది, ప్రజలు శాకపాకంబులు గొని బహురోగంబులు సమయుదురు. అతివృష్టిచేతను, అనావృష్టిచేతను మూషికంబులచేతను, మిడతలచేతను స్వచక్రపరచక్రంబులచేతను, భూమి ధరించగా, ఆరణ్యాభారం బొందును. సప్తవస్థల సస్యాదులు ఫలించక నష్టమౌను. వర్ణాశ్రమధర్మంబులు నష్టం బొందును. గండికోటయందు, అత్యంత వర్ణాలవారు, వక్క తావున పానాలు చేయుదురు. స్వాతియందు సంచరించిన పదమూడు నెలలు పదిదివసాలు పోగాను, అశ్వపతి శరీరం నష్టం బొందగలదు. బ్రాహ్మణులకు మతివిభ్రమం గలిగీని. తమరాగల రాజులెల్లా వృద్ధిబొందుదురు. రాచశూన్యమైన దేశమందున్న దేవ బ్రాహ్మణులు వృత్తిశూన్యులై మొగలివారలచేత, దండహింసల బాధలబొంది, విదేశీయగతు లగుదురు. దుర్దశల బొందగల ప్రభువునున్ను, దుఃఖము బొందిన ప్రజలున్ను, దుస్థితి జెందిన దుర్గములున్ను, పరిపాలించ శక్తులుగాక, అశ్వపతివారు. రామేశ్వరపరియంతం, రాజ్యంబెఏలిచి, రామేశ్వరంచేరి అందురు తమలోతాము కలహించి నటికులాడుదురు. ఆనెగొందిజేరి, బహుద్రవ్య నిక్షేప వినాశార్థముల కొరకు మదమత్సరంబులబెంచి, అద్భుతంబులు గావించి రణరంగం బొనరించి, ఆముని భోజనమధ్యంబున నిలువక నష్టం బొందుదురు. హతశేషులైనవారు ఆనగరం చేరుదురు యీప్రవయోజనంబులు, లక్ష్మీముఖ పరియంతరం నడచును. శ్రీవీరధర్మజ మునిపుంగవాయనమః॥—.

ఐశ్వర్య ప్రభావంబు సన్యసించెదను. యాగంటి శ్రీశైలమందు తురకలు గోవధ జేసి, నిర్మూలం కాగలరు. శ్రీశైలభ్రమరాంబిక

యందు చెమటలు బుట్టును. కట్టినవుట్టంబులు, చెదలు పట్టును, దేవళ ద్వారంబులు గట్టుదురు. బనగానిపల్లెలో జుట్టిగడ్డ వెంకటేశ్వర్లకు అత్యంత రథోత్సవాలు నడిచీని, ఆపేటలో పులి జొచ్చును. ఆకోటలో వున్న భువనేశ్వరముమీదను, ఆలువరిరాజవీధులయందును, హనుమంతుని బలములు సంచరించిపోవును. ఆదేవుని తూర్పున వేరుమండిచెట్టు పుట్టును తాటిపర్తి చింతలరాయని దేవళమందు, బూరుగమాను మొలచును. ఆపరమేశ్వరుని మూర్తి బింబమునకు వికలం వచ్చును. భాను ముక్కలలోయున్న భైతము చెర్లయందున్న కురుకుందయందున్న, శిరువెళ్ళ యందున్న ఆంజనేయులు యేడుమనుషుల ప్రమాణం కనబడును. పగలుచుక్కలు కానబడును. ఈశాన్యభాగాన రెండు ధూమకేతువులుబుట్టును. వినుగొండ, బెల్లంకొండ, కొండవీడు, గుత్తి, గుత్తంకొండ, పెనుకొండ, గండికోట, చంద్రగిరి, యేలూరు, అరణి, చెంచుదుర్గంబులు మారుతోకణం కాగలవు. పక భాగమందు రక్త వర్షం గలిగి పోవును. తనభక్తునకు ద్రోహం చేసిన కత్తితిమ్మడనే పాపచిత్తునకు కుంభిణీ పాపం కట్టడి చేస్తిమి. దుష్టాత్ముండైన, ఆకత్తి తిమ్మని మాటలకు పరమాప్తుండై విని రాజ్య భ్రష్టుండైన శతతారా. ప్రథమ చరణం రాజు తమకులంపేరిట ప్రణవం గలిగి, శరీరత్యాగం చేసుక పోవునని నిర్ణయిస్తిమి. అశ్వపతివారి చేతిబాధలచే ౧౦వేలున్న చోట ధ్వజబిందు సూర్యసంఖ్యలు నిలుచును, శార్దూల కవారాది జంతువులు, ప్రజల బాధలు పెట్టును. తరిమి తరిమి కరచును. అబ్బలు బొబ్బలు, శతవాదిరోగంబులు ప్రజల బాధపెట్టును. పుత్ర మిత్ర కళత్ర వస్తు వాహనాదులు విక్రయించి ఉదరపూర్తి చేయనేరక పాపకర్ములు క్షీణింతురు. స్వామిద్రోహులయిన భృత్యులు గురుజన ద్రవ్యాపహారులైన శిష్యులున్ను, మిత్రఘ్నులైన బంధువర్గమున్ను గలిగి గోభూసుర సాధు రాజ బృందంబులు నిర్వాహించి రథోత్సవాది సంపూర్ణులై విభవములు కుదురుపరతుము. యజ్ఞాది సకలధర్మంబులు బ్రాహ్మల ప్రసి

పొంది రక్షింతుము. కమ్మ యులము వారల చరణ జననత్వంబు ప్రసాదించి తొలుత రెడ్డివారిని నాశనం పొందించినవీరు బ్రాహ్మణ్యద్రోహులైన, మునుపటి శూద్రకులంబునకు నాలుగోవర్గు సంహరించమున, సందియ్యా గలవారము బేరివారలకు మహాఐశ్వర్య మిత్తుము. పూర్వార్థ వర్తమానులగు కోమటివారికి అపజయంబు గలుగును. జారులు చోరులు క్రూరులు అపకారులు, మూర్ఖులకు మేము మిత్రులమై మెలగుదుము వినుకొండ కొండవీడు, వేలూరు, చంద్రగిరి, గుత్తి, గండికోట, గుఱ్ఱంకొండ, పెనుగొండ దుర్గంబులు గుప్తమై యున్న, బహునిక్షేపంబులు సంగ్రహించుకొని, పెనుగొండను పట్టాభిషక్తులమై అందులకు మెచ్చి కదలి బ్రహ్మపురసంవత్సరమున సంవత్సరాలగల నగరం ప్రవేశింతుము. తన్నగరాదిగ్భాగంబుల కల్యాణంనిర్మితంబులైన గురుసంరక్షకులు గావించుచు, మూర్తివంతులైన మంత్రలక్ష్మీమయంబైన చౌషష్ఠిప్రతిమలయందు శీతంబులయిన యంత్రంబులు ధరియించి తత్వగుణాంతర భాగంబున కుదురుపరచి సకలవైభవంబులు, ఘటిల్ల తత్పట్టణ దివ్యసింహాసనాశీనులమై అందు కదలి బంగారుపురంబు మొదలైన స్థలంబులు చూచుచు ఆదవేణి కందవోలు మొదలైన దుర్గమంబులు సంపూర్ణవిభవాలంకార లక్ష్మీ సమృద్ధిగావించిన బనగానిపల్లె విజయంచేసి, జుర్రిగడ్డవెంకటేశ్వర్లుకు రథోత్సవంబులును సదాశివత్వంబు ప్రజలకు నొసంగి భావనారాయణ పురంబు భూస్వర్గంబుగా నిర్మించి యాగండికొండయందు దివ్యంబులైన వెలలేని వజ్రంబులు గలుగజేతుము. మరియు నప్పురంబునకు యింద్రాది సురుల భాగంబునుండి యేకవర్ణాదులయిన నగరకటాకంబుల మరియాదలుగా చిత్రశాలన్నివహింతుము, తడవులేదు. మఘయందు సంచరింపగా వచ్చిన కల్పంబు మొదలుకొని నిండినమీదట నేను ప్రసిద్ధంగా విజయం సేయగలవారము. కనకగిరివారికి లంపటవస్తే నగరం యేలేటి రాజువచ్చి, వారిసంకటం పరిహరించి తొమ్మిదితునకలైన అగునొక

భాగంబు సేయబడిన శ్రీని సంరక్షించినగతి నాలుగుపాదములుధర్మము
తప్పకుండా రాజ్యము యేలుదుము.

నాదబ్రహ్మ నిర్గుణాకారం వీరబ్రహ్మసార్క తేజసమ్,
నాదబ్రహ్మ మితి ప్రోక్తమ్ నానాదేశానిలక్షణం.
కవాటసంధిమహావాక్యం భావజ్ఞేన పండితః.
క్రయేనసాక్ష్యం వ దృఢం సత్య ప్రాప్నోతి పురుషాం
గతిః గూఢార్థభావాజ్ఞసర్వాత్మ సర్వనామకం.
నిత్యాత్మ నిర్మలం బ్రహ్మం గురువార్త గురుకేశవా॥

సప్తమాశ్వాసము

భగవంతుడు మహాకారణనిర్ణయము చేసి ఆనతిస్తూవున్నాడు. అభిప్రాయాన వినవలెను. శుకవాక్యము, విమలతేజో విజయనగర ప్రాంతపట్టణ బ్రాహ్మణోత్తములారా! భక్తజనంబులారా! మేము పక్క రహస్యము చెప్పుచున్నాము, దీనిభావము తెలుసుకునేది. యీ దేవరహస్యము హాస్యముచేసిన వారికి వారి రోమకూపాలు యెన్నో అన్ని అర్బుదసంఖ్యలు నరకకూపాన వేయించగలము. తెలిసేది యిందుకు ఆనందించిన పుణ్యపురుషులను అంగహారమైన ఆత్మలో అనుకూలపరతుము. కాగా గ్రంథముఖంగా వచ్చినవార్తలు పరకు రామావతారం పక్కే పల్కులు విని భయముచేత వుండేది. మొదట ముప్పురము మునిశాపబద్ధులమై ముఖ్యతేజో విలాసానికి మోసం వచ్చి. యీలోకానకు చేరినాము. ముప్పురము వరుసతో తేలితే దేవ సాంప్రదాయికమైన పురుషులు వారిమీద మాకు వాత్సల్యము గద్దు వారికొరకు మేము రావలసినపని వున్నది. మేము వచ్చేవారి నిమిత్తమైన వారికే వచ్చేము. లేనివరరూపాలు జూపినాము. యిది ప్రహ్లాద కారణమైన పని కాగలదు. ఆపని గలిగిన సగతులు భక్తులువున్నారు. పదిఅవతారమూర్తులు మొదసే వున్నారు. యిదిగాక మాయొక్క మర్మవేదాంత రహస్యమున్ను విజ్ఞానసంపద యిప్పుడు యోగ గ్రంథ రూపకముగాను వాక్యసరణిగాను గద్యపద్యప్రభావముగాను విశేషము గాను వేదాంతవాక్యాలుగాను అనంత వేదాంతరహస్యమున్ను వెద చల్లినాము. యిదిరాజు సవారిచేసే టప్పుడు భట్వాంగము చేసే బిరుదు గద్యపద్యావపద్ధతి ప్రకాశమైశనది. యిదిగాక తెలియని రహస్యము చూపి చెప్పినాము. యిది ఆరాజు రాజవీధి తర్లి వచ్చేటప్పుడు పుర స్త్రీలు సౌధాగ్రములనుంచి ముత్యాలసేసలు చల్లినరీతుల చిత్కళంబులైన జ్యోతులు ఆసంబంధులకు కానబడీని. యిదిగాక యీకారణార్థముకొఱకు మేమున్ను అవతరించినాము. యిందరమున్ను యీభూలో

కానవే వున్నాము. వారివారి స్వరూపాలు వారికి తెలియకుండా మాయగల్పించి మర్మముచేసినాము. బహుళశబ్దాలు వక్కాణించి వారిని తపస్సున వేసినాము. వారు కారణజన్ములు. అవును అయితే యీ కారణము గోప్యమైనదిగనుక దినదినమున్నూ గ్రంథసరణికాలాను సారముగా వినవలెను. వారిని దూషింపవనిలేదు. వారిని దూషించుట మమ్ము ముఖాముఖిని దూషించినట్టుగా తెలిసీని. మమ్ముల దూషించి వందులకైన సహించుకునేము. అందుకు సంవత్సరమాసనిర్ణయమైనది. తేట కాయరాదు. మీరు అనుమాన పడవద్దు. అవశ్యం వచ్చేము. హెచ్చరికతో వుండేది. మహాప్రకాశమైన కాలానకు వుత్పాతమైన ధ్వని గలిగీని. దానివెంబడిగానే అత్యంతవేడిమియైన దుష్టదేహాలు. భూమిమీద పడి భస్మమయ్యాని. సుజనకాయంబులు పడి నిర్జీవంతులుగా నుండగలవు. ఆ పిమ్మట ప్రపంచ రభసం మళ్ళా అయ్యాని. అనేక బ్రహ్మ కల్పాంత బాధలు అనుభవించి, అఖలప్రపంచము జీవకోట్లకున్ను, వుత్కృష్టనరకాలు లేవు. వారివారికి తగినలోకాలు యిత్తుము. కాగా కాలతిరిగాడు ప్రకాశమైతే, నిర్దయులైనవారు చెడేరు. కాగా వంచరాత్రిళ్ళు స్మరణచేస్తే సేవించేరు. భక్తదేహాలు వరితాపాలు మాని మాయొక్క దరిశనమాచూనే, నిద్రలేచిన పురుషులవలె లేచి, పరమానందాన బొందుదురు. మాకొరకు వచ్చిన మునులు భాగవతులు, భక్తులు వీరలందరిసీన్ని, ఆమాయదేహాలు చెలచి మాసమానాంగము లొసంగి, మాసమానుల జేసుకొని, జగత్తు పాలించి, ధర్మము నాలుగుపాదాలు నడిపి దయయు, సత్యము,దానము, వ్రతము, తపస్స్వాధ్యాయ యజ్ఞకర్మాలు, ద్విజులు ఆచరింతురు. తక్కిన వైశ్యశూద్ర జాతులు తమతమ స్వధర్మాలు. విప్రసేవా మానామకథా సల్లాపంబు ప్రొద్దుపుచ్చుకుందురు సంకరజాతులుసహా సత్యవంతులై సత్వగుణ ప్రతిపాకంగానే వుందురు. మీదట మేము మీతోగూడ మేటివారున్న చోటికి వచ్చెదము. యిక్కడ వున్నవారికి యిక్కడ గ్రంథమంతా కాలసరణి కాగలదు. ఘట్టిగా తెలిసేది యిది మహారహస్యమైన హెచ్చ

మైన వివరము యిది నిర్మాణం తప్పరాదు. దైవము వాదించే కార్యాలు వేదములు గనుక అటువంటిది యిది అంతఃకరుణతో వుండేది. మీరు ధీరవిచారులై దేవరహస్యము దెలిసి, మీలోమీరు ఆలోచించుకుంటూ, మేలిమితో వుండేది, యీవాక్యార్థం గీతార్థం బ్రహ్మ వాక్య పూజాహారం భూషించవలెను.

శ్రీమత్సకలచరాచర హృదయసదన నివేశఘన స్వరూపులైన నిఖిలబ్రహ్మాండోత్పత్తి, కారణప్రకారఘనతేజోమయ మహాధృవసం కాశులైన గుణావర్తక కాలకాలానువర్తక వేదవేదానువర్తక వీరణ బేదవిక్రమలక్ష్మణ చక్రవర్తి, ఆరంభవాద పరిహారణ పరమపురుషులైన భాగవతకథాసల్లాప ఆనంద కందళిత హృదయారవిందులైన ఆత్మ క్రియానుకూలులైన అజపయోగాది అఖలయోగాంగధారణ నిపుణు లైన కామాదిగజవర్గ సింహాదికిశోరంబులైన నిష్కల్మష నిధినిధాన మూర్తులైన నిర్నిద్రపరులైన నిగమాంత రహస్యజ్ఞాన బ్రాహ్మణ్య మూర్తులైన పరమయోగీంద్రస్వాము లయ్యేవారు తమ దివ్యలీలావ తార వినోదజన్మచారణ మున్నదై ఆవరణవివరణ విహారణ భూమి స్నినై, అమితభక్త పరమేష్ఠి పావితమైన సర్వఋషిసాంప్రదాయుకు లైన పరమనగరవాసులైన శేషాంశజాతులయిన భూసురబాలులకు పుత్తెంచిన ప్రయోజనము మీకు చిదానంద సిద్ధియోగశీలత గలిగీని. ఆవిద్యాహారణ ఆత్మక్రియానక్రమ్య ఆవరణవిచ్ఛేద అవిద్యోత సంయోగానందము సంభవించునట్లుగా సంకల్పించిన జాబుల వివ రము. మేము మీకు చెల్లవలసి చెల్లించె. కాణయాచి గ్రామాలలోనే కదలకుండ అటువంటివారి కోరిక గురిచేసి చెప్పుతూ వున్నాము, తెలి సేది అనందించుకునేది. అది యేమిఅంటిరా బైలాది పంచకతత్వ మున్న కాలిమిజన్యాది తలములున్న అయిదుఆరింటను మునుపు జెప్పిన వారితోటివారు ముగ్గురుగూడి గొప్పపూర కూర్చుండి ఉద్యో గాలు సల్పుచుందురు. అదిగాక అశరీరపంచకమున్న గొప్ప జ్ఞాన

వంచకమున్ను అంగారక విపర్యాదిపంచకమున్ను గూడిన కొంచెపు గ్రామాన నుండి కాలక్రమణ సేయుదురుగాక పెక్కువగలవానితో గూడి విదియవు చొక్కు చేత వుందురు. యీతీరున మీవూళ్ళలోనే వుండగా వారు వారైరని మమ్ము దూరేటందుకు పని యేమి వున్నది. తామసచిత్తులై పోయినకాలానకు కట్టలుకట్టుతూ వున్నారు. పూర్ణ వాహినియైన పుణ్యనదీ తీరాన వుండి దాహముగొని వచ్చి పాడు భావిలో చెలమ తీసికొని ఉదకపానము చేయబోయినటువలెనే వున్నది. అది యేమంటిరా. మేము మీలోనివారమై అనువర్తించి కూడి కొన్ని దినంబులువుంటిమిగా ఆనాడే కోరిచేరి కూర్చినేర్చి కాచిచూచి చెనుగు మార్గాలు చిడుముడికోతలు దుడుగు దగులు వుసికితె అడిగితె వున్న అర్థము. మేము చిత్తగించక పోతే పై వివరము వివరముగా కనుపించి వేరై కనుపించినప్పుడు వినిపించరాదా యమ్మేలు విడువరాదా. కమ్మ చేరరాదా కళల నోలలాడ రాదా మిమ్ము నందుంచరాదో మేలు కృశింపరాదా. సామ్ము హెచ్చింపరాదా చూచి వలపించరాదా మీకథలు చెప్పరాదా. మేలు జయు మందరాదా. అయితే ఆనాడే మోసముచేత చెరుచుకుంటిరి, వేరింప వేరిమి క్రూరదోషమూమిత్యవరా ధమా మేలుగాక పోయెనా. మావెర్రికి యేమనవచ్చును. అయిన ఆకారదరికన ప్రత్యుత్తర భావానకు పరిచరింపక పోతిరి. ఆనందముచేత అనుమానముచేత అన్నఆపేక్షచేత యీవగలచేతనే యేమి తెలియక పోతిరి. అప్పుడేచేరి కోరి దూరిపల్కితే మీ దివ్యకోమలశుభాంగం బులు జొచ్చి మచ్చిక నుండగలుగును. వరియాన పక్షమోక్షము పర పక్షము ప్రాప్యమోక్షము పరమమోక్షము కలుగును-

పరమమోక్షము నాలుగువ గలకలకలవంటి మానవసందిస్థానాలు వున్న మహాత్ములంతాను మాటఅనువర్తించివుండెగనుక ఆమూడు జాగా లుచేరి తూరిపారి నూరి వచ్చి చొచ్చి కొంచిమించితేమంచిమోక్షము గలుగును, మీప్రయోజనాలు యీలాగునవున్నవి. యిఘను కావాలంటే కాకపోదు, లేదా అంటే లేకపోదు, రాదాఅంటే రాకపోదు వచ్చినా

అంటే అన్నవుడే రాదు. మీరు మహాతామసులు ఘనులా మెరుగరు. గ్రంథవివరమూ తెలిసిన్ని పరవచేయరు. దేవమాయ శక్తివివరాలు మీకు తెలియవు. దివిజులప్రభావము తేటచేసికో నేరరు. చెప్పినవివరము చెవులబెట్టక మనసు నిలువక మదముతోగూడి మరవు చేసుకొని పోతూ వున్నారు. మరియాదలు తప్పినవి. మతతంత్రాలు మనోవికారాలు డంబాచారాలు దత్తురవగలు తామసకృత్యాలు ధర్మహీన ప్రయోజనాలు దయారహితగుణాలు దండన పాలన విధానాలు టక్కుబిక్కు భావణలై భూమికిమోపై పోగాలము వచ్చియున్నది. వారువచ్చేవారుగా వున్నారు. మీకు నిదానంగా చెప్పేటందుకు మాకు మన మనస్సుకురాదు చెప్పినవివరము సిద్ధాంతముగా వప్పుకోరు గనుక ఆవివరము వెళ్ళనాడినాము. యిఘను గ్రంథములు నానాముఖములుగాను అంగసుత్స ఆదియాలాలతో వుండీని. ఉగ్రశక్తి పేరిటాన కల్మషాలు ముంచుకొని యింతా మీకు అవుగాములకు సంశయాలు దోచీని. మేము మునుపు వకటిరెంట మూడు చెప్పిన వివరము. యిప్పుడే తెలువుతూ వున్నాము. తెలిసి వలసి మెలసి కలగక నిలిచి మెలసి తలచి కుల నామగురు శ్రేష్టంబులు చాలించి గ్రంథసంచారమునకు భక్తిగలిగి యుక్తిచేత శక్తిప్రయోజనాలు బెగదక చంద్రసూర్యాగ్నిమయమైన జన్మదేశమందు చిత్తము నిలిపి. జగన్నాథురాకకు యెదురు చూస్తూ వుంటే తత్సంవత్సర చైత్రశుద్ధాలు ఆదివారంనాడు దేవఘడియలతో వీరపురుషప్రవేశం విజయుం సేయగలరు. యీ వివరము తెలియజెప్పినాము. యిఘనైన మనస్సులో నిలువుకొని మావంశంవారు మీలో అణగి అల్పులవలెనే వున్నారు. వారియెడల వాత్సల్యముగలిగియుండేది. అదియేది అంటిరా వారిహృదయాల మేము వున్నాము. వారిని సంతోష పెట్టితే మాకుసంతోష మయ్యీని. అనుమానము లేదు.యిది తెలుసుకొని నడచుకునేది బేరుబారి చెవ్వలేదని పెద్దతనాలు బుట్టించుకోబోక మనస్సులోవారిని వచ్చేవారుగాచూచేది యింతే ఆశీర్వాదము రెండో ఆశీర్వాదము మూడో ఆశీర్వాదమునకు మొనసి వచ్చినది.

శ్రీగురవేనమః

శ్లో॥ కావేరిగిరిజాతోయం వైకుంఠంరంగ మందిరం
బాదామీమేకమే రాజ్యం రామధర్మజమే మయం
శ్రీరంగే గౌతమం చైవ, వారణాస్యాం తు మేమయం
ఆరామధర్మజం వందే ఆత్మరక్షణమేమయం
ఆత్మాత్మా కాంతిమేకాంతు ఆనందగురు మవ్యధా
త్రైలోక్య మేకమే రాజ్యం రామధర్మజమే మయం।
రమ్యామేకో రమాదేవో రామధర్మజమే మయం।
చంద్రమేక సమం విష్ణుం చంద్రమేక సముద్భవం।
చంద్రసూర్యసమం వందే చంద్రజ్యోతిమహో మయః।
ఆంగీరసే మధూమాసే నవమ్యాం శుక్లపక్షరే
భానువారే చ యామ్యార్థం వీరభోజాసముద్భవం
ఆనందనందనం మధ్యే శ్రీమత్రైవల్య మందిరం
శ్రీముఖం విళంగిలంః పిలపిల వీరధర్మాత్మకేశవం
విరూపాక్షమందు భూతాళలిఖితం

శ్లో॥ ఈశ్వరాబ్దే మాఘమాసే దశిమ్యాం రోహిణీ యధా
ఇందువాసరయుక్తాయాం వీరభోజవసుంధరా
పార్థివో పార్థివో భూపా వ్యయో భూపా క్షయం గతః
పునః పంచమవర్షే చ వీరభూపా భవిష్యతి
ఖరే వర్షే ధనుర్మాసే తృతీయాం శుక్లపక్షరే
సోమశ్రవణమధ్యాహ్నం వీరభోజోవసుంధరా
నందమాశ్వీజ మాసే చ దశిమ్యాం శుక్లపక్షరే
భానువారే చ యామ్యార్థం వీరభూపాలకో పతిః॥
నందిముఖాపరమానందం నందితానందమందిరాం
నందనా నందధర్మజ్ఞా బ్రహ్మ మానంద కేశవం
పాతః వరద్విజాతీనాం వేదశాస్త్రసమద్వయం
యస్య సైరణమాత్రేణ సత్యం సత్యం న సంశయః.

అస్మాపి లిఖితం యాత్రా విరూపాక్షీశ్వరసన్నిధౌ
తుంగభద్రనదీతీరే సత్యం సత్యం న సంశయః
రామబ్రహ్మనిర్గుణాకారం వీరబ్రహ్మేర్క తేజసం
నాదబ్రహ్మవతీ ప్రోక్తా నానాదేశాని లక్షణం
వినాకీ సుత్తరీవమ్యే తపస్వాంతుమహామితం
అవనిలోన సంతుష్టం కరుణాపాంగయీక్షణీ
ప్రాణనాథాయ గంగాంబా స్వజటాజూటసంభవం
యస్యోపరి ప్రోక్షా. దివ్యపురుషసమయోః॥
మామేకమేకం మహామే మేకో మామే మే సర్వమమేకమేవా
మామేకమేకం మహామేరుమధ్యే మామేకమే సర్వతో మయః॥
మామేకమే రాజ్యం మామేకమే సర్వసంపదా
ధర్మమేకమహాత్మానాం ధర్మమే పుత్రసంపదా
ధర్మమే మహామేరురాజ్యం ధర్మమే ధర్మదేవతా
యామ్యాచలగోవిందాయ యామ్యాచలమాధవా
యామ్యాయ వాసుదేవాయ యామ్య యామ్య జనార్దనాః
యామ్యాయ యశ్చ మద్భక్తా యామ్యాయా శ్చ ముక్తయే
యామ్యాయా శ్చ మత్కుల్యం యామ్యా ధ్యావరాయణా

యీశ్లోకాలు అక్షరపరతత్త్వశ్లోకాలు సాంద్రసింధువేదము లోనివి. యీ శ్లోకాలు చూచి యీపత్రిక లిఖించి మీా సమీాపానకు పంపించినాము. అక్షరపరతత్త్వలక్షణం యెరుగక యెవరు దూషింతురో వారు కులక్షయమై పోదురు. యీశ్లోకాలు అక్షరపరతత్త్వంబు యెరిగి యెవరు వీరధర్మజులను భజనజేతురో వారు ఆచంద్రస్థాయిగాను సుఖాన వుందురు.

అష్టమాశ్వాసము

భూలా కాలు మర్త్యలోకాలు మాయధీనం కేదారరామేశ్వర పరియంతం యేకరాజ్యముగా యేలుతూవున్నాము. ఆశ్వీజ దీపావళి అమావాస్య పున్నమ అవుతూవున్నది. కార్తీక శుద్ధాలు నాటికి రామధర్మజులు వుద్భవ మవుతూవున్నారు. శుద్ధసువర్ణమైన మాసేవ చేసుకోని వుండేది. మురహారుం డనే మాకిరీటి మహిమలు ముజ్జగత్తులకున్ను తెలియదు. యీమనుష్యలోకం యీలాగున నిర్వంశమై పోతూ వున్నది. కార్తీకశుద్ధంలకే పోతూ వున్నది. అందరు నిర్మమ్మలై పొయ్యేరు. శ్రీమన్నారాయణుని మహిమ అప్పుడుగాని తెలియదు. దేశాలమీద చోరజనులెల్లా నెల్లికాయపీచు వలెనే అనావృష్టిదోషం తగుల వలెను. ఆసనగందమాలవుండ్లు, పీపున రాచవుండ్లు రొమ్మున గందమాలవుండ్లు నెత్తిన పెడలటివుండ్లు. యీ ఆరువ్యాధిరూపాలచేత, పేరామిదెవుగింజ చిట్టివట్లుగా, అమావాస్య పున్నమజూది నాశనమై పొయ్యేరు. యిది ఆదిగురు వచన మహిమ, కార్తికమే నిశ్చయమని నామహిమ తెలుసుకోని వుండేది. నామీద భక్తిలేనివారు అవస్యం నష్టమై పొయ్యేరు.

శ్లో॥ మాసకార్తీకమేకం తు సర్వం మాసాత్మమే మయం
వేదాంత సూక్ష్మగీతానాం వుపదేశమీద తెలియదు.
శ్రీమామాయామ్యం భవ
మాస మాశ్వీజమేకం తు సర్వమేకమే మయం
అమావాస్య చంద్రమేకం తు ఆదివీరకాలమే మయం।
అష్టపున్నమవిశ్రాంతు ఆదిత్యమండలం మయం
విష్ణువీరదరిశనం చైవ వీరధర్మజకాలమయం.

మా శాల్మికులైన వారికి మా మహిమ తెలియదు. కార్తీకశుద్ధాల నాటి వుద్భవ మయ్యేము. ముందరపుట్టే కార్యాలు వేద

ఘోషణలో కాలకెల్లా వినబడీని. పువ్వులవాన గురిసీని ఆమీదట అమావాస్య నాడు చంద్రోదయ మయ్యీని సూర్యనందిన పుద్భవ మయ్యేము. తూర్పుశిరస్సుగాను పడమటతోక శిరస్సు బండికల్లంత వెడల్పు తోక యిరవై బారల పొడవు యీలీరున నల్ల దూమకేతువు బుట్టి ముప్పైమూడు దినాలు లోకానకెల్లా కానబడీని. ఆమీదట పుణ్యాత్ములైనవారికి సూర్యమండలమందు మనుష్యరూపంబులు కాన వచ్చీని. ఆకాశము యెఱ్ఱనయ్యీని అయ్యారో అనే ధ్వని వినబడీని. ఆకాశాన భుగుల్భు భుగుల్భు మనే ధ్వని వినబడీని. కేశవనామాలు వినబడీని. ఆవులు ఆకాశంజూచి అంచీని గ్రామాంతరాల పట్నాంత రాల నెత్తురువర్షం గురిచీని. పట్నాల లక్ష్మీదేవి యేడ్చీని. రామధర్మ జులు సూర్యమండలమందు పుద్భవమయ్యీని సూర్యనందిన ప్రకాశ మయ్యీని. వీరబ్రహ్మయోగి వస్తూవున్నాడని భూమి పలికీని. వేదాంతం చది వీని. దేవునిమీద ఆకాశమున వుండి అంతరగంగోదకం గురిచీని సము ద్రాలు పొంగీని, వాయిద్యాలు చప్పుళ్ళు వినబడీని. సూర్యనందిన అయిదు దినాలు వుండి భూమిమీద ప్రకాశ మయ్యీని. ఆమీదట మూడు బ్రహ్మకల్పాలు పూర్వము ధర్మముయెట్లా నడచునో ఆలీరున ముందర నడిపిస్తూ వున్నారము. నానావర్ణాదులయందున్న సజ్జనులైన వారు యెవరున్నారో వారిని సంరక్షింతుము అని అయ్యవారు ఆన తిచ్చిన వాక్యము. భూతభవిష్యద్వర్తమాన కాలానకున్న నానాదేశాల కున్న వ్రాయించినది మూడులక్షల ముప్పైరెండువేల గ్రంథము. యీ గ్రంథమంతా వ్రాయకూడదు కలగుమాత్రం వ్రాయించి మీసమీపానకు పంపించినాము. మీరు యీపత్రిక ప్రత్యేకముగా చదవించుకునేది. యీవివరము విని దేవబ్రాహ్మణ విశ్వాసం గలిగి రామధర్మజులమీద భక్తిగలిగి నడిపిస్తిరాయనా. ఆచంద్రస్థాయిగాను సుఖాన వుందురు. పదో అవతారంబు రామరామాత్మరామంబు పదకొండో అవతారంబు నేను శ్రీశైలమందు మల్లికార్జునస్వామిదేవుండు కన్ను దెరచి ప్రజా క్షయం చేసేకొఱకు సంతోషపడుతూ వుండీని. తూర్పునాటికి భైర

వునిపంపు దక్షిణరాజ్యానకు కాళిపంపు పశ్చిమరాజ్యానకు యెరుపంపు. ఉత్తరరాజ్యానకు దుర్గి పంపు తురకాణ్యదేశానికి దుర్గిపంపు కందన దోలుసీమకు యెరు పంపు. నందిమండలసామ్రాజ్యానకు నాగేంద్రుని పంపు. శరణన్నవారిని మాపేరు దలచినవారిని మరువక కాచి రక్షిస్తూ వచ్చేని. సందుసందు దేశానకు హనుమంతుడు భద్రకాళి వీరభద్రుడు మొదలైనవారి పంపులు దుర్జనులు స్వామిద్రోహులు పరస్త్రీ పరధన హింసకులు మిత్రద్రోహులు క్షుల్లకులు తుచ్ఛకులు కుహకులు విశ్వాసఘాతకులు శక్తులు తోడుబోతులు చాడీకాండ్లు దుర్మార్గులు శివద్రోహులు విష్ణుద్రోహులు సంకరజాతులు జిడ్డులు నిందకులు నాశకులు ద్రోహము చేసేవారిని సంహరింతుము. పంపుల కట్టడి చేసి నాము. ప్రథ్యాం శూద్రులు నాశనమై పొయ్యేరు. పద్మాక్షుశాపంచేత వేడిమంటల కాలి చచ్చేరు. మాతమ్ముడు భరతునికి గంటలు కట్టించి తిరి. గనుక శూద్రకులమెల్లా నిర్మూలం చేస్తిమి. మాశాపానకు దప్ప రాదు. బ్రహ్మాస్త్రము తప్పినా గాని మామాట తప్పరాదు. పంచాంగాలు మూలబడును. బ్రహ్మదేవునికి ఆకలిదప్పులు అయ్యేదివసం వచ్చినది. బ్రహ్మదేవునికి సృష్టికి పనిలేదు. నాణెము తక్కువ వాణెముగా జూచేరు. యేమి రారా పోరా అనే మాటలు రావయ్యా పోవయ్యా అనేరు. వావివర్తనములు మానేరు. మదమాత్సర్యాలు యెచ్చి కామక్రోధలోభమోహాలు వచ్చేని. తండోపతండాలైన ఘాలి చేత వానచేతను పశువులు, గొఱ్ఱెలు, అడవిజంతువులు మొదలైనవి ప్రాణికోట్లు ఆకాశంబు జూచి అరచేని మేము పోతూ వున్నాము మాకు ప్రాణాలు లేవు. బ్రతుకులు లేవు అని అరచేని. విషఘాలిచేతను మనుష్యులు మొదలైన ప్రాణికోట్లు భూమండలమందు నిర్మనుష్యలుగా పడసేరు. మామంత్రశక్తిచేత మాభక్తులైన వారికి పునరుద్ధారణచేసి బ్రతికించుకొని సంరక్షించుకునేము. కేశవుని నమ్మినవారిని నిలిపేము. కేశవకులమంతా నిర్మూలంచేసేము. మాభక్తులైన బ్రాహ్మణులు సుఖాన వుండేరు. మా పాంచాననంవారు సుఖాన వుండేరు.

క్షత్రియులు వేరేకదా ముత్తరాచువారిని నిలిపేము. కోమట్లు వేరేకదా బేరికోమట్లను నిలిపేము. శూద్రులు వేరేకదా, తెలుగుబలిజవారిని నిలిపేము. యేకులమందైనా శతాపరాధాలుచేసినాగాని మమ్మునెర నమ్మినవారిని కాచి రక్షించేము.

శ్లో॥ యామ్యా యయతిమాశ్రేష్ఠా యామ్యాయ యస్య చింతన, యామ్యాయ సుర శ్రేష్ఠా యామ్యా యామ్యమహాన్యధా॥ శ్రీమత్ప రమహంస శుకమూర్తి మనోవిలాసా అరిషడ్వర్గజయపారాయణ వరం జ్యోతిస్వరూపా వేదవేదాంత భోగభాగ్యఘనగంభీరా ఖండలాఖండ పద్మాంకుశాత్మక శ్రీకూర్మసింహాసనమహోదయ సాక్షాత్కారసజ్జన పాలకా అనవరత భూసురాశీర్వాద సంపన్నసకల సంపద సంపదశీలా వీరప్రతాపా నానావిధరాజసంహార చతుర్దశభువన లోకైకశరణ్యా భక్తవత్సల దానవకులవిచ్ఛేదన జయజయ యేకో మహాప్రసిద్ధ చాణూరమల్లకదనప్రచండ నానావర్ణ మండలీ కరగండ కాళిందికల్లోల మధుకైటభ. దుష్టనిగ్రహ శిష్టపరిపాలన. కుముజకుముదాంధకార భాస్కర నీలమేఘలావణ్య జయ జంభారి మురాంతరోత్తమ సకల కల్యాణ లక్ష్మీసమేత త్రిమూర్తిస్వరూపా త్రిగుణాత్మక అచ్యుత పర బ్రహ్మ, సాకార నిరాకార గోత్రపట్టీశ కులపావన రామధర్మజులకు ప్రతినామమైన వీరధర్మజులకు వీరాచార్యాయ. వీరగురవే నమః॥

నవమాశ్వాసము

సర్వజ్ఞుని కాలజ్ఞానము

సర్వజ్ఞుడనే ప్రమథుండు కల్యాణానకు వచ్చేటప్పుడు కల్యాణం యేలాగున వుండె నంటెను యిండ్లపాడవురత్నాలున్ను కుండలనిండా పాడిన్ని పంటలున్ను కొండలకొట్టిడి బంగారులు గలిగియుండును. బసవేశ్వరుడు ప్రభురాయలు బిజ్జలుడున్ను కల్యాణం పాలించేటప్పుడు వంద్రెండు ఆమడలపట్టణము సంపదవర్ణింపగాను యీలీరున వున్నప్పుడు బసవాది ప్రమథులున్ను ప్రభుదేవర మొదలైనవారు అనుభవమంటపములో సమయమై కూర్చున్నపుడు సర్వజ్ఞుండనే ప్రమథుడున్ను వారి ముఖాంతరాల నిలుచుండి బసువన్నతోను కాలజ్ఞానము చెప్పుచున్నాడు బసువస్వామి అశంఖాలు ప్రమథగణాధీశ్వరులారా! యీభృత్యుని విన్నపము వినరయ్యా. మొదట నన్ను కైలాసమందు పుష్పదంతుడని మన్నింతురు. యిప్పుడు యీమర్త్యమందు సర్వజ్ఞుండనే నామమిచ్చి రక్షిస్తిరి. మూలింగమందు. తోచినటువంటి భూతభవిష్యద్వర్తమానాలు తెలియజెప్పుచున్నాను. నేను స్వతంత్రుండగాను మీరు చిత్తగించేటందుకు విన్నపము చేస్తూవున్నాను. నాతోనుండి చెప్పివినేవారు పల్కేవారు మీరే శరణు శరణార్థి. మీబుద్ధి స్వామీ చెప్పదొండంగెను. బసువన్నా యిప్పటికి కలియుగం యెంతాయునంటెను చనిపోయినది రెండువేలయేండ్లు ఆయెను. యిఘను నాలుగులక్షల ముప్పైరెండువేల యేండ్లు. సందుసందుల వచ్చే ముచ్చటలున్ను సవిస్తారంగా తెలియ జెప్పుచున్నాము. మీరు విని చిత్తగించరయ్యా. యీ విక్రమనామసంవత్సరము మొదలు యిరవైనాలుగేండ్లకు కీలకనామ సంవత్సరంలోను. యీబిజ్జలరాయుని దివాణములోను బల్లిపలుకుశకునము మీలింగమందు తెలుసుకొని అందరు యెరుగంగ జగదేకమల్ల బమ్మయ్యకు ఆద్రోహం అప్పగించి సంగమేశ్వరునియందు లీనమయ్యేరు. యీవిక్రమనామ సంవత్సరం పోగాను

రాక్షసనామసంవత్సరానకు ముప్పైనాలుగుయేండ్లు ఆయ్యాని. మీరు యిషుయిరవై యేండ్లకు తిరుగా అంతాగూడా మీరు మర్త్యమందు వున్నది అరవై యేండ్లు అయ్యాని. ఆముందర వర్తమానాలు చెప్పు చున్నాను. మీరు గమనం చేయగాను వున్న గణాధీశ్వరులున్ను, చరలింగమూర్తులున్ను, చన్న బసువన్నగారున్ను మడియాలయ్య బింబిచాచయ్యానున్న మాదిగమారెయ్యానున్న మొదలైన ప్రమధు లందరినిన్ని పిలిపించుకొని మీజ్ఞానదృష్టిచూచి మాకు ముక్కంటి రూపం అయింది అని చన్నబసువయ్యాకు మడియాలయ్యాకు తెలియ జెప్పి ఆద్రోహం ఆ భక్తునకు అప్పగించి మీరందరితోను తెలియ జెప్పాటే సాక్షి అని బసవన్నగారితో విన్నపము చేసెను. ఆలాగే ఆదు లయ్యా మధువరుసగార్ని కండ్లుదీయించిన ఆ ద్రోహమునకు బిజ్జలరా యాన్న జగదేకబ్రహ్మయ్యాగారు చేసిన గణాధీశ్వరుల అనుజ్ఞ వచ్చును, అంవిని గణాధీశ్వరులు సమస్తమైనవారున్ను చన్నబసువన్నగారున్ను విచారంచేతురు. యీబిజ్జలరాయుని మేనల్లుడు, బిజ్జలునికి పట్నం గట్టి తాను ప్రధాన పట్నము గట్టుకొని, పండ్రెండుయేండ్లు రాజ్యం చేసేరు. అంత గురుచరేశ్వర్లున్ను, మఠాధికర్తలున్ను సమస్తమైన గణాధీశ్వరులున్ను, చన్నబసువన్నగారికి తెలుపుదురు. చన్నబసువన్న గారు క్రోధినామసంవత్సరం మొదలుజేసి రాక్షసనామసంవత్సరానకు పండ్రెండు యేండ్లు ఆయెను మనము పాపిబెళములోకి పొయ్యే పని వచ్చును. యీపున్నవారికి భిన్నాయము చేయమందురు. అలాగే వారికి భిన్నాయముచేసి మేము పొయ్యేమని విన్నపముచేయగాను చన్నబసువన్నగారు మాకు తన ప్రసాదము తీరదు. అదిగాక తిరిగివచ్చే టందుకు యిక్కడ వున్నదే లెస్స. మీరున్ను ప్రమదులున్ను సుఖాన పోయిరమ్మని సెలవు యిత్తురు. యిచ్చినమీదట బసువన్న మీకు మాకు యెన్నటికి దరిశనం అయ్యాని. అందుకు అనంగా చెన్నబసువన్న గారున్ను గణాధీశ్వరులున్ను యేకవాక్యముగాను మీకున్ను మాకున్ను నాలుగువేల యెనిమిదినూర్లయాభైతొమ్మది కలియుగాబ్దములు నడ

చీని అప్పటికి మీకున్ను మాకున్ను దరిశనమయ్యీ్యాని. అని శివుని ఆన నమ్మండి అని అందురు. అంతటనుంచి మేము వచ్చేటంత పర్యంతరం లోగా వచ్చేమహిమలు సర్వజ్ఞుడు చెప్పుచున్నాడు మావిన్నపము వినరయ్యా. యీబిజ్జలరాయుని వంశకుడు వీరవసంతరాయులు పుట్ట గలడు. అతడు పుట్టినవెనుక మీకు మాకు దరిశన మయ్యీ్యాని. సందే హాములేదు. అని హుళిబెళానికి గమనం చేసేరు. ఆవెనుక యిక్కడ వున్నవారు నేలమాళికలలోను మట్టుచేసుకొని వుండేరు. కొందరు శ్రీశైల గహ్వారాలలో నుందురు. ఈశిరికాయంత బల్లెలున్ను, వేప కాయంత ముంతలున్ను, దీనికి తగిన సూక్ష్మరూపాలు దాల్చుకొని వుందురు. అక్కడవున్నవారు యెన్నడు పోదురు. అంటే బిజ్జలుడు పోయిన వెనుక అల్లుడు బిజ్జలుడు సంక్రండుయేండ్లు అయినప్పిదట పోదురు. నాటికి కలియుగం యెంతాయనంటెను రెండువేల యైనవై అయ్యీ్యాని. ఆముందర చేసిన బండారమున్ను పుస్తకాలున్ను పురాణా లున్ను అన్ని నిక్షేపము చేసి యెక్కడవారు అక్కడనే యిమిడివుందురు యిందుకు సాక్షియేమంటేను పదకొండు ఆనందల క్రమాన అయిన వెనుక రెండు ఆనందలలోను రుద్రముని దేవసాంప్రదాయకులచేత మీరు చేసిన బండారం పాడువడుటయే సాక్షి. అంతట బిజ్జలుడు వీడి పోయిన తర్వాతను అంతట కల్యాణం పాయ్యీ్యాని. ఆసమయమందు బోయకంపీకుడు రాజ్యం చేసి ఐక్యమైపొయ్యీ్యాని. వాడు యేలిన తర్వాతను ఆసమయమందు రాక్షసవంశములోను వకడు శివున్నిగూర్చి అనేక ఉగ్రతపస్సుచేసును. ఆ తపస్సుకు శివుడు మెచ్చి ప్రసన్నుడౌను. ప్రసన్నుడుకాగానే దైత్యుడు స్వామీ నాకు లింగము యియ్యవలెనని అడుగును. ఆ మాటవిని శివుడు వాని భ్రమింపచేసే టందుకు సురా పానము గంజాయి త్రాగి, రారా యనెను. నీనికి లింగము యియ్యా గానె నన్ను దేభిలు వుపేక్ష చేసును. ఓరీ అలాగే యిస్తూ వున్నాను నీవు వస్త్రము దెచ్చుకోరా అని లింగము మరుపుచేసును. వానికి రాజ్యభోగము యిచ్చి పదమూడు పట్నాలు యేలుమని దీవించెను.

బయలై పోయెను అంతట సురత్రాగినవల్ల సురతానుండనే పేరుచేత పదమూడు పట్నాలు యేలును. వాడు యేలే కాలమందు యీకల్యాణములోను మేదరివాడైనవాడు బిరుదుకోట అనే నామంచేత దుర్గం గట్టి అందులో గాజు గంబాలు నిలిపి వాడు ముప్పైయేండ్లు యేలి ఐక్యమై పొయ్యాని. వాని పారంపరివారము రెండువందలయేండ్లు యేలుదురు. ఆతర్వాతను యవనులు యేలుదురు. వారిలో ఆరుగురు సత్యాన యేలుదురు. ముగ్గురు అసత్యాన యేలుదురు. వారి తెగలు అయిన వెనుక వాని లంజ అనే భోగస్త్రీ యేలీని. అక్కడనుండి లంజలు యేలుదురు. దాని కాలమందున వావివర్తనలు తప్పి జనులు నడిచేరు. యిందుకు దృష్టం మేమంటేను. యీభీమనదిలో తీర్థము ఉప్పాలగుచే సాక్షి. అందుకు గురుడు అసత్యాలు ఆగడాలు అధర్మాలు గలజనులు యేలుదురు. ఆసమయమందు ప్రౌఢదేవరాయలు యేలును. అతను కిందను పల్లెలు పట్నాలు అయ్యాని. మరిపకవికేవం కలిగీని. నూరు దొడ్డస్థలాలు అయ్యేలు తిరుగుదురు. ఆయనకు దృష్టాలు చూపుదురు. మరిన్ని ప్రభులీలలు పుట్టును. అది యాత్రై ఆరుదేశాలలోను భర్తల యిండ్ల వెలసును. అదిచూచి భవుడు భర్తుండవును అవెనుక కలి పాతబడి పొయ్యాని. మరువుచూపును. ప్రౌఢదేవరాయలు యాత్రై ఆరుయేండ్లు యేలి శ్రీశైల గోపురద్వారములు గట్టించి, అతడు మరి లింగమందు ఐక్యమయ్యాని. అప్పటికి కలియుగం లెక్కలేదు. విజయనగరానకు యెనిమిది పేర్లు చెల్లును. హంపి అనేది ౧ నాగరం౨ అనెగొంది౩ పంపాతీరం౪ విద్యానగరం౫ గజపురం౬ రాయదుర్గం౭ విజయనగరం ౮ యీ యెనిమిదిపేర్లు చెల్లి యీ మహిఅంతా కంపీరుడు అనే రాజు వక పురాణమున్ను అడుగును. రాజా యీక్షేత్రము వారణాసి కన్నాను వరిగించంత వాసి మరిన్ని యీ క్షేత్రమందు శివుడు మన్మథుని దహనంచేసినాడు. దానికి దృష్టం మన్మథకొండ అనే కొండ గలదని చెప్పును. విద్యానగరం అనేది పేరు యేలవచ్చె నంటే ఆవు రాణికుడు జెప్పును. విద్యారణ్యుండనే వడయుండు వకడుగలడు. అతడు

నిత్య కాశిలో స్నానముచేసి విశ్వనాధున్ని పూజచేసి మధ్యాహ్నంకాల మందు యీక్షేత్రానికి వచ్చును. విరూపాక్షలింగమున్ను అనేకదేవతలు పూజించి యుండును. ఆభజనకు విరూపాక్షలింగము వచ్చి వాంఛి తంబు అడుగు మనును. స్వామీ నీరూపముచేత వకపట్నము నిర్మించి విద్యానగరం అనే పేరుపెట్టి వెలయించుము యిది కృతయుగమందు యీలింగానకు హరిశ్చంద్రుడు వక మంటపము కట్టించి అనేక శివా లయములు గట్టించి వశిష్ఠుచేత యీమహిమ అంతా విని ఆదేశం విరూపాక్ష లింగానకు ధారవోసి తాను అయోధ్యకు పోయె నని చెప్పెను ఆవెనుక కంపీకుడు తాను వక మంటపము కట్టించి, అనేక శృంగారాలు చేసి కృతయుగంనాటి వారికి హరిశ్చంద్ర ప్రతిష్ఠలు సవ నందులు జేసి అవి అన్ని అనువుజేసి వారు లింగైక్య మయ్యే ముందర తను శ్రీమంతా విరూపాక్షలింగానకు ధారపోసి శిఖాసూత్రాలు ముద్రి కలు కృష్ణ భీమరధిసందు చెల్లించి అతడు హోసమ దుర్గానకు పోయి ३౬ యేండ్లు యేలి ఐక్యమై పోవును. బసువన్నా మరివక దృష్టాం జెప్పెను. మాటూరు అనే పట్నం గలదు. అక్కడికి రాతి గరిడీలు దెచ్చి విరూపాక్షలింగానకు ద్వారబంధాలు గట్టేరు నిజము తప్పరాదు. యిది ఫలంయేమంటేను అదిమొదలుజేసి రాజులకు కంటకాలుఅయ్యేని ఆసమయమందు రాయసంతతిలోను కుమారరాముడు అనే రాజు బుట్టును. అతడు విష్ణుఅంశ ౧౧ అవతారం అని పించుకొనును. ఆకోమారరామునికి భూలోకమందువున్న రాజులెల్లా అరెప్పణాలుపెట్టి కొలుస్తూ వుందురు. అతడు యేలేకాలమందు యేమిపుట్టు వంటెను రెండేసి మొనలుగల శూలాలు గుమ్మటా లెక్కింతురు. అంతట గజ పతి అనే రాజు పుట్టును కోమారరాయుని లక్షణాలు శూలాల మహిమ విని అనేక ఉగ్రుడై సవాలక్ష యేనుగులున్ను చతురంగబలా లున్ను వీటితోను వచ్చి అనేక యుద్ధం చేసి భంగపడి పోవును. కోమారరాముడు వారిని తరుముకొని పోయి వారిని హతహతంచేసి దారి దివాణంలో జొచ్చి వారి యిలువేల్పు వంచ తాండవమూర్తిని

తీసుకొనివచ్చి విజయనగరంలోను సింహాసనము మీద ప్రతిష్ఠచేసి అరవైయేండ్లు యేలి అతడు ఐక్య మాయెను. యిందుకు సాక్షి యేమంటేను. ఆపట్నాన నెత్తురుకోట ఆగడ్తనిండి యెర్రబారుటే సాక్షి. ఆతర్వాతను రాయసంతతి వారు యెవరు యేలుదు రంటెను దేవరాయలు క్రిష్ణరాయలు, చెన్నరాయలు, ముకుందరాయలు, చెన్నకేశవరాయలు, బాలసరస్వతిరాయలు, విష్ణురాయలు, మహాదేవరాయలు మొదలుచేసి యిన్నూట అరవైయేండ్లు యేలి తమతమబిరుదులు చెల్లించుకొని కృష్ణా కావేరి సందున గోపురాలున్ను మంటపాలున్ను కోనేర్లున్ను లింగప్రతిష్ఠలు నిలుపుకొని వారు లింగైక్య మయ్యే సమయమందు రాయపట్నానికి రాజులేక మూడు యేండ్లు వుండును. అంతట అల్లుని సంతతివారు రామరాజు అనేవాడు పుట్టును. అతనికి పట్నము గట్టే సమయమందు అనేకదుర్గాలు అనేక బలాలు కూడును. దుర్గాధిపతులై మల్లబడుదురు. తామే రాజులై యేలుచూ వుందురు ఆ సమయమందు రామరాజు పోంగాను చిక్కిన బలంచేత పట్టుకొని విభురాముడు అనేవాణ్ణి సహాయం చేసుకొని విజయనగరం యేలుతూ వుండేటప్పుడు చన్నబసువన్న ప్రమథుల కొరకు ముప్పైఆరు పయనాలుచేసి ఆమీదట పయనమై పూరికిపొయ్యేటప్పుడు వారి వెంటపడి పోంగాను వారిని జూచి ఓకర్ములారా! మీరు మావెంటవచ్చేటందుకు మీకు ప్రాప్తిలేదు. మీరుచేసిన ఉపకారానకు వెయ్యేండ్లు రాజ్యభోగము యిస్తిమి అని ఆశీర్వాదముచేసి వారు పయనమై పొయ్యేటప్పుడు, యీవాకిలి పావకన్నులకు కానరాకపోవు గాక యని శాపం పెట్టిపోదురు. అంతట వీరు కురుమసంతతి కృపగలవారు ఆ సంతతి నూరుయేండ్లు యేలుదురు. వారు సత్యాన యెనమన్నూరు యేండ్లు యేలుదురు. ఆమీదట యేలే లక్షణాలు వినువో బసవన్నా అని చెప్పును. వీరసంచేత నున్ను చరాచూరులచేతనున్ను కులనాశనం చేస్తూ స్త్రీలను పట్టుకుంటు బాలల జంపుకొనుచు గోవధ జేసుకుంటూ యీలాగున యేలేసమయమందు గజపుత్రులు యేగుదురు. వారు రామరాయలు యేలే లక్షణాలు విని చూడబోదురు, వారిని యెదురు

కొని తోడితెచ్చి దివాణములో సపంక్తిని భోజనాలు జేతురు. చేసే
టప్పుడు పంచతాండవమూర్తిని జూతురు. అంతట యీదేవుడు
మాయిలువేల్పు యీ మూర్తిని మాకు యివ్వమని అందురు. ఆనం
గానే మావారు మిమ్ము జయించి తెచ్చినారు మీరు మమ్ములజయించి
మీచేత నాయెనా మమ్ములగెలిచి తీసికొని పొమ్మందురు. అంతటవారు
భోజనము చాలించి పింగళస్వరాల పొగమంటలు వెళ్ళగాను కోపము
చేత వెళ్ళిపోదురు. డిల్లిదనుక తరుముకొని పోదురు. యిది తప్పరాదు.
యిందుకు గురుతు యేమంటేను యీనీమాలు నేను పలికిన వాణ్ణి
గాను ముందు ప్రభుస్వామి పలికినాడు యిందుకు గురుతు చెప్పుచు
న్నాను విను మాస్వామి యీ కల్యాణానకు తూర్పుదిక్కున అయిదు
ఆమడలో మేడిచెట్టు పనసపండు పుట్టుటే సాక్షి. రాయలు గజపతులు
కొట్లాడిపొయ్యే ముందర ఆ తర్వాతనుండి రాజులు పాటిదప్పి కొడు
కులు తండ్రిని చంపి, తండ్రి కొడుకుల చంపి, అన్న తమ్ముల చంపి,
తమ్ముడు అన్నను చంపి యీ క్రమాన ప్రజలు పాలనక్రమాలు తప్పి
చరాచూరులు బట్టి దేశాలలో లింగాలు కొట్టివేసేరు. గుడితీసి మసీ
దులు కట్టేరు. దొంగల యేలించి బందిపోట్లు కొట్టేరు. యీతీరున కలి
యుగం వుండును అటుతర్వాతను అతిశయుంగల దైవాలు అరటి
పొరలో కాయువలెనే దాగివుండురు. బూడిద గప్పినవిప్పువలె దాగి
వుందురు. అట్లావున్న సమయుమందు దుష్టం యేమంటేను వకశివ
భక్తున్ని ఏకలింగ నిష్ఠపరున్నిదెచ్చి సోమసూర్యవీధులలోను బండ
మీద పెట్టుటేసాక్షి. శివభక్తి దూషణాలకు అది మొదలు అతగాణ్ణి
కొట్టంగాను ప్రజలుచూచి చూస్తిరా శివున్ని పూజించిన ఫలము శివ
భక్తి యీపాటు ఆయెగదాయని దూషించేరు. వార్లలో గలిసి యిక
యెక్కడి శివుడు యెక్కడి బసువన్న యెక్కడ గురుచలేశ్వర్లు అని
నమ్మక యీలాగున పల్కి భ్రష్ఠులై చెడిపోదురు. వారు యమపురిపాలై
పోదురు. దాని తర్వాతను శివపురణాలు చదువగాను హాస్యం చేసే
వారు యేడు జన్మాలు పక్కరూపులై పుట్టుదురు. మరివక పురాణాల

దూషణవల్ల సూకరరూపాలు ప్రాప్తించును.అని చెప్పాటే సాక్షి.ఆవక్ర-
రూపంవాడు శివుని మీదను యేడు ఆగమాదులు చేసి పవిత్రుండాను.
ఆమీదట పాండుదుర్గానకు ప్రతికోట బుట్టును. దానివెనుక ఆడుగుద్దల
వాండ్లు పుట్టుదురు.ఆసనాన వృష్టయాలు అయ్యేరు.తర్వాతను దక్షిణ
దేశాన వున్న లింగాలు కొట్టివేసేరు.ఆముందట జనులు యేలుట చాలిన
దనుకా లింగాలు అంతరంగమందు వుండును.అదియెందుకు అంటేను
ముందర జనులు దృష్ట తనువులున్ను చండాలమున్నూ వావివరుసలు
దప్పును.అందుకు లింగమూర్తులు మనసుకు నోచును.ఖేచరాన వుండును.
అనాచారాలకు అబద్ధాలకు చాలావెరచి వుందురు.లింగమూర్తులు
ఖేచరాన వుండుటకు యేమి గురుతు అంటెను ముందర గురువులమీద
శిష్యులున్ను రాజులమీద బంట్లున్ను తిరుగబడుదురు.వీటికల్లా గురుతు
యేమంటేను మీరు కూర్చున్న అనుభవమంటపములోను తురకలుఫకీర్లు
వుండుటే సాక్షి.యిదిగాక చన్నబసువన్న వీరవసంతరాయలు వచ్చిన
దనుకా. యీభై ఆరుదేశాలలోను మహిమలు మూర్తివంతాలు
శీలాలు ఆచారాలు తత్వాలు జ్ఞానాలు ధర్మాలు షడస్థలనిర్ణయాలు
ఆత్మోపధర్మాలు అన్నిన్ని ఉళిమాళికెలో యిమిడి వుండును.ఆటు
తర్వాత కార్తీకశుధంగాళల నాడు ఆ స్తంభాన వున్న బంగారురేకులు పలు
చూకొని పోవుటే సాక్షి.యిందుకు దృష్టం యేమంటేను యీభీమనదిలో
తీర్థము వుప్పాలవుటే సాక్షి. అందుకు గురుతు అసత్యాలు ఆగడాలు
అధర్మాలు గల జనులు యేగుదురు.ఉన్నటువంటి తొమ్మిది నవనంది
ద్వారాలు కోటకు చేర్చుకునేరు. ఆముందర ప్రజలకును శుభాలు
తప్పిని.చరాచూరులు పాలు అయ్యేరు బిడ్డలు పెద్దతనాలు సాగనివ్వక
పొయ్యేరు.బాలనాయకం బహునాయకం స్త్రీనాయకం అయ్యాని.వక
జాతివారు వకజాతిలో కలిసి పొయ్యేరు. విచిత్రమతం పుట్టును.అది
యేమంటేను శరణస్థళం అనే పేరు కలిగీని. సర్వాంగప్రసాద మనే
హేళిక మంత్రం వుట్టును.దానివల్లను కృష్ణవేణి తీరమందు యర్ర
గొల్ల క్షత్రియులు యేగుదురు.వారి పతులు వీరసేవ్య రహస్యంగాను

లింగవంతులై గురుచరేశ్వరులు వైష్ణవమతంచేత వుందురు. అప్పటికి రాయపట్నము రాజులేక చెడిపోవును. చెడుగుణాలై పోవుదురు. దీనికి సాక్షులు రామరాయలుడిల్లీ రాజును కలుసుకొని వచ్చి మహాయుద్ధము చేసి అతనితలకోసికొనికాశికి వచ్చి వరగుమ్మటములో నిలిపేరు. నాటికి కలియుగము లెక్కలేదు. రణస్థలి తర్వాతను యేమిపుట్టునంటెను. అందువున్న చరమూర్తులు షడస్థలబ్రహ్మ మనుకునే వారు. ఆతోతయ్యాలు ప్రమదులున్ను మొదలైనవారు తమలోతాము కలహంబు ముట్టించుకొని చాలా బాహ్యమై తమలోతాము దూషించుకొని వచనాలు ప్రతిసీసాలు స్థలనిర్ణయాలు తమతమధర్మాలున్ను స్వరూపజ్ఞానాలున్ను అతిశాంతతత్వాలున్ను అన్నితామసులై ఆచారాలు మోచుకుంచూ తలలు పగలకొట్లాడుకుంచున్న రోషచిత్తులై గంజాయి కల్లమందు తినుకుంచూన్ను అజ్ఞానులైపోదురు. అసత్యాలున్ను అధర్మాలున్ను అనాచారాలున్ను ఆదేఆచారంగా నడతురు. గురువుల మనుకునేవారు గురుతు లెరుంగక అజ్ఞానులై బోధులు గాక తత్వరహస్యములు గానక కామక్రోధయుక్తులై వకరిఆచారాలు వకరికి అసహ్యంచుకుంటూ శిష్యుని విత్తానకు స్త్రీలకున్నూ మోహపడి భవపాశాలకు లోను అవుదురు. సద్గురువులు దబ్బర లయ్యేరు. కోటికి వకరు గలిగేరు. జ్ఞానముగల గురువులు శిష్యులు లేక పొయ్యేరు. గురువులలోను శిష్యులలోను గురుదేశి వుండని నమ్మక గురువుల లక్షణాలు మెంచుకుంటూ ప్రకృతి చట్టాలకు మిద్దెలు పట్టెమంచాలు పరువులున్న యేతురు. గురువులకు దొడ్లు కొట్టాలున్ను పిడకగూళ్ళున్ను తోటలు జూపి దొడ్లుజూపి జీతగాండ్లకు యిచ్చినట్లు భత్యాలు యిచ్చేరు. వంచన లేక పడిచే గురువులు అపూర్వ మయ్యేరు. గురువులసందు శిష్యులసందు మేర గల్పించుకునేరు. యాదాదికి వక వరహా వక మాడ వక పావలా అని మేరజేసి భవపాశాలం బొందిపోదురు. యిట్లు శిష్యులు అసంఖ్యాకులు గలరు. గురువుల లక్షణాలు దప్పి శిష్యుని అజ్ఞానతిమిరంబు బాపలేక సుజ్ఞానుల జేయలేక వృధాక్షేపం చేస్తూ, శిష్యుడు యిచ్చేముప్పా

తికలో అడ్డుగ తక్కువై తేను దూషించుకుంచూ పొయ్యే గుమవు లున్న అసంఖ్యాకులు గలరు.యీ అసత్యావకు మహాలక్ష్మి నై చక అనాచారాలు అతిహీనుల జేరును.బలవంతులు బలహీను లయ్యేరు. మాలమాదిగెలు కోయబోయలు అధికసంపన్ను లయ్యేరు.వారుగుణ వంతులై కులజనుల మని మెచ్చుకునేరు.వారిని బ్రాహ్మణులు మొద లైనవారు కొలుస్తూ వుందురు.వారికి వెరవబోదురు.అష్టాదశ వర్ణాల వారున్ను పైకమున్నచోటనే కూడుతురు వారు వీరు ఏకభోజనం చేతురు. వైరికులాలకు పోరాడుదురు.ఆసమయమందు వక చుక్కపొడచును. అనేకక్షామం తగులును.పుశువులు హాతాహత మవును.మేలులేక పోవును.అనేక ప్రజ నాశన మవును.అనేక భూమి పాడవును.లింగ శూన్యమై పోవును.వ్రతాలు మానును ఆచారహీనులై పోదురు. నిష్ఠ లున్న జపతపాలున్ను నీమాలు సహించక పోదురు.ఆసమయమందున రాయపట్నాలు నాశనమై పోవును.విరూపాక్షలింగము గుప్తమై లోనికి దిగి పోతూవుండును.ఆదేవాలయములోను అతిథులు ప్రబలమౌను. ఆ దివాణములోను పెద్దగూబలు పొర్లును.ప్రజ శూన్యమై మూగ చెవుడు అయి మొండి ముక్కిడి వాండ్లె నివాసం చేసుకొనివుందురు. రాజు సుఖం లేక పొయ్యాని.రాయభూమిఅంతాను వురిమంటలచేతను తాపాన బొంది వుందురు. ఆసమయమందు దృష్టం ఏమంటేనుయీగుళ్ళల్లో వున్న వీరన్న బయలై పోవును.అతడు స్త్రీలను వృషయించి మాయమై పోవును.యిందుకుగురుతు రామరాయుడు పోయిన వెనుక పెనుగొండ నరసరాయుడు పదమూడుయేండ్లు యేలి పడిపోవుటేసాక్షి. యిందుకు దృష్టం యేమిఅంటేను ముందర ప్రతాపరుద్రుడు ఓరుగల్లు యేలే సమ యమందు తిరుపతివెంకటేశ్వరున్ని నమ్మిన వైష్ణవుండు సేవ్యమై లింగ వంతు డవుటే సాక్షి.మరివకదృష్టం తెలగాణ్యములోను కృష్ణాగోదావరి మధ్యమందు విప్రమతములోను షణ్మతానువర్తులై శివసమ్మతస్థుడై మహాదేవనామంచేతను ప్రసిద్ధికెక్కి అనేకగుడిగోపుర సకలదాన హోమాలు ప్రతిష్ఠలుచేసి సకలశాస్త్రఆగమపురాణాలు ప్రకాశమయ్యే

టట్టుగాను ప్రసిద్ధి కెక్కించును. వారిని శివుడు కూడుకొనుటే సాక్షి. యిందుకుగురుతు గ్రామమందు పూరప్రతిమలు ఊగులాడుటే సాక్షి. యింకా దృష్టం యేమంటేను యీకల్యాణానకు వాయవ్యమూలను సముద్రతీరాన ౯౦౯ అనే భూమి కలుగును. అక్కడ రాయదుర్గం అనే దుర్గం గలుగును. ఆదుర్గంభూమిలోను ఆ రెజాతివాడు రాజు అనిపించు కొనును. వాని పారంపర్యాయము ౫౫యేండ్లు తిరిగినవెనుక సదాశివ నామంచేత బుట్టును. వాడు ప్రసిద్ధికెక్కును. వాని లయకాలానకు యేమి జేసి పోవుసంటెను రాజులకు మెచ్చికైనమై చోరకత్వముచేత అన్యరాజ కోలాహలుడై అసహాయశూరుడై అంత్యమందు యీకల్యాణానకు ఈశాన్యభాగమందు రాద్రయనే దుర్గం గలదు ఆదుర్గందనుక దండు మెత్తును మహాబలవంతులైన దొరలు సంసారుల అనేక బాధలు పెట్టును. చారాచూరులు చేసును. రామాద్రికి తూర్పుదిక్కుగాను దక్షి ణాభిముఖుండై స్వస్థానానికి విజయుండై చేరును. చేరి అయిదుయేండ్లకు మృతి నొందును. అది అయ్యేవఁందర కాశీక్షేత్రమున్ను కుంభకోణ మున్ను గోకర్ణమున్ను వీటిమహత్తులు తప్పివికంచిమహత్తులు మించి పొయ్యాని-ఆతర్వాతను పురాతనులు ఉదయ మయ్యేరు. భవులు భక్త అయ్యేరు. ఆసమయమందు యీగణంగులు ఆదుకున్నమాట సరి వచ్చిని పదమూడు ఆనందలకు వున్నవారికి దరిశన మయ్యానిఆలాగే పద మూడు ఆనందలలో వున్న మహిమలు చెప్పుచున్నాను. వివవయ్యా బసుసన్నా ప్రభురాయా కల్లలు తటపటమున్నా అనాచారమున్న చండాలమున్న ఘనమయ్యాని. పతివ్రతలుభంగపడుదురు. యిటను వ్రతాలు చెడును. వావివరుసలు జాతినీతులున్న దప్పిపోదురు. మానవులు అనాచారానికి బోదురు. సదాచారానికి చేరరు. ఆసమయమందు దృష్టం యేమంటేను యీకల్యాణానకు తొమ్మిది ఆమడలోను యిద్దరు కాయ ముతో కైలాసము పోదురు. అప్పొద్దున వువ్వులవాన కురిచిని యీ త్రిపురాంతకుని గుడిముందర కంభాన వున్న రాతితేలు బయులై పోవును. యీ రాతికోడి కూసి బయులై మాయమై పోవును. యీ చెరు

పులో నీళ్ళు ఎర్రనాను. యీ రాత్రి వంది లేచి నాలుగుదిక్కులకు పుర
కులు పెట్టును. యీగణంగులు వచ్చేముందర వన్నిలా పురి మల్లికార్జు
నుని నొసలకన్నున్న నెత్తినజడ నోటఅమృతము గురుచుటే సాక్షి.
ఆమాటలు అన్ని దేశాలవారు వినేరు. అంతట రాయకం తీరును. అతర్వా
తను రాయసింహాసనం లేచును. రాయదళం కూడి కాశీక్షేత్రానికి
పోదురు పొయ్యేటందుకు గురుతు యేమంటేను. మునుపు జెప్పిన కురుమ
వారి సంతతి దక్షిణాభిముఖులై రాజులజయించి రామేశ్వరానికి
మొగమై పోంగాను. అప్పుడు రాయదళము వారిని తరుముకొనిపోయి
అనేకయుద్ధము జేసి నర్మదలో కత్తులు కడిగి కాశికి వచ్చి రామరా
యల తలజూతురు. అతగానికి ఉత్తరక్రియ చేయుంగాను ఒక దృష్టము
జూపీని. ఆతల ఉత్తరముఖమై స్వర్గానకు విజయుడై పోవును. అంతట
రాయదళము ఒక్కరైన పడక విజయనగరానికి వచ్చి, రాజ్యము
పాలించేరు యిది అయ్యేటందుకు హస్తినాపురాన మహామారి అనే
దుర్గి పుట్టెని. అది పుట్టి రామేశ్వరముదనుకా సురసీని ప్రజలు అనేక
బాధలు పెట్టును భస్మీపటలము చేసును పురిమంటలు పుట్టించుకుంటూ
రాజ్యము చాలా చెరుచును. అది రౌద్రసత్సరములో బుట్టెని. అది బుట్టి
వింధ్యాలంకసందు ౧౨కోట్ల ప్రసుకలు బడుటే సాక్షి. ఆముందర అని
ష్టాలు చాలా కలిగీని. ఆసమయమందు విభవపంచకములోను ధూమ
కేతువు పొడిచీని అది రాజక్షయం ప్రజాక్షయం. అంతట రాజ్యాధిపతి
దక్షిణాభిముఖుడై రామేశ్వరము దిక్కు వచ్చి లయమై పొయ్యీని
నాటికి కలియుగం లెక్కలేదు. ఆసమయమందు రాయబలం విజయ
నగరం యేలుచూ వుండురు. ముందరజెప్పిన గజపతిరాయలు నాటి
తాండవమూర్తిని యివ్వక పోయినందుకు అనేక కోపముచేత ఢిల్లీ
రాజుల పొడగని వారు తాను యేకస్థులై వున్న గుర్రా సంచిని కేసు
కొని బిదురు కోటదుర్గానికి వచ్చి యీకల్యాణములోను రాజమార్గా
నకు వెళ్ళిపోయి ఆనెగొంది చేరి లక్షాతొంభై యేడు తేజీల వెంటబెట్టు
కొని వున్న తురకలెల్లా ఆడనే చేరుదురు. నాలుగు లక్షలయాభై ఆరు

తేజీలవెంట బెట్టుకొని వున్న తురకలెల్లా గూడి విజయనగరము చాలా చరాచూరల బట్టేని. నికాలు చేతురు ఆమంది తొక్కడుకు వక కోటి తుమురులై పొయ్యాని. ఆసమయమందు కూడలి సంగమేశ్వరుడు నంది నెక్కి తానేరాజై అంతరాన వుండి చుస్తూవుండీని. అంతరాయలు మూడునెలలు అఘోరయుద్ధము చేయగాను పుట్టెడు నల్లపూసలు రాలును. అంతట రాయలపుట్టుబడి అస్తమయమై పోవును యిందుకు సాక్షి యేమంటేను. అది అయ్యేముందర ధూమకేతువు బొడిచీని. వక నెలలో రెండుగ్రహణాలు వచ్చీని. అధికమాసములోను కామునిపున్నమ అయ్యాని అప్పుడు లోకానకు ప్రళయం వచ్చినట్లుగాన వుండీని యెని మిది దిక్కులకు వక్కటే మంట మండీని నిప్పులవాన కురిచీని. శ్రీశైల యాత్రలు దప్పీని ఆరదొండ గుడియంతా చుట్టుకానీని. పెద్దపులిపిల్లలు పెట్టీని. తొట్లలో ఊగీని పాతాళగంగ నీళ్ళు యిమికీని. ఆక్షేత్రాన కల్లు చేపలు అమ్మేరు. వేశ్యలగుడిసెలు యెగసీని. కాకులు మడళీని జంగమా రక్తము పడీని. ఆసమయమందు జనులమొర ఆలకించేటందుకు రాజు లేక పొయ్యాని. రాజులు ఐక్యమైనవెనుక ప్రజలు చరాచూరుకలిగి వుండీని. చాలా జనం గల వారికి యింటికి వకరు లేక పొయ్యేరు. కొఱంరోగాలు యెగసీని. వైద్యం పారక పొయ్యాని. పదిహేనుయేండ్ల వాండ్లు జారత్వం చేసేరు చతురింగబలాలు లేక పొయ్యాని. ఆసమయ మందు మాలమాదిగలు కోయబోయులు చాలావుండాలు అయి వుందురు. వారు వున్న ద్రవ్యం కూడబెట్టి లయమై పోదురు. అదిముంద రను వీరవసంతరాయలకు చేరును. ఆవీరవసంతరాయలు గాతమితీర మందున క్షత్రియవంశములోను వైష్ణవమతంలోను పుట్టును. ఆతడు పుట్టినందుకు గురుతుయే మంటేను. నొసలకన్నులు గలవారున్నూ అరి కాల కన్నులుగలవారున్నూ రెండుతలలవారున్నూ అనేకమాయలు చూపేవారు బుట్టుటే సాక్షి. మరివక దృష్టం ఆరుమతాలలోను మూడు మతాలు అయ్యాని. ఆమూడు మతాలవారున్నూ పురాతనము వచ్చే మతాలు అయ్యాని. ఆమూడు మతాలవారున్నూ పురాతనము వచ్చే

వారు తీర్థాలు అమ్ముకునేరు. జపతపయజ్ఞ ఫలాలు పీరులపాలు జేతురు. దురాన్న పాయసాన్నాలు భుజియించిఅదే ఆచారంగా నడిచేరు. యీ లాగున నడిచి యమపురి పాలగుటే సాక్షి. ఆతర్వాతను వైష్ణవమతం వారు శంకరనామముచేత బుట్టేని. ఆతడు షణ్మతానుకూలి అయ్యాని. ఆతడు ఐక్యమైనదనుకా వైష్ణవులు వకతీరుగా నడతురు అటు అవతల బహునీమాలు బహుసేవ్యాలు బహుమంత్రాలు బహు తంత్రాలు మరియు ఘృతాగ్నిగుండాలు రేషణవ్రతం మొదలుజేసి నడచి రాక్షసబాధలపాలై పోవుటే సాక్షి. యిఘ సేవ్యమతంవారు బసువన్నా గురులింగ చరేశ్వరులున్ను యేకభావనలున్ను భజనలున్ను లింగనిష్ఠలున్ను కలిగివుందురు. ఆముందర శరణస్థలం మొదలుజేసి వీర వసంతరాయలున్ను చెన్నబసువన్నగారున్ను వచ్చినదనుకా భక్తులు భక్తస్థలాలు తప్పినడచేరు. ఆమహేశ్వరులు ఆచారాలు తప్పించి కామక్రోధాలపాలు అయ్యేరు. భక్తులు చాలా కష్టపడేరు. తమస్థలాలు విడిచి సంస్థాలపాలు అయ్యేరు. మంత్రతంత్రాల జిక్కి తాము చదివే పురాణాలు వచనగ్రంథాలు కట్టిపెట్టి తమలో తాము హింసలు జేసుకొని హారగురువచనాలు ప్రమాణాలు తప్పించి బహుబహునీమాలు గురువుల ఉపదేశక్రమాలు దప్పి పూర్వపుగురువుల విడిచి మరివకగురువు భ్రమసి పొయ్యేరు. గురులింగచరేశ్వరుల కని ధర్మాలు పలికి అడిగి తెచ్చిన ధర్మం ద్రవ్యం యింటనున్నవారికిన్ని పడుచులకున్ను పెట్టేరు. ఆసమయమందు మహేశ్వరుడు భిక్ష అని వస్తేను అయ్యా అంతకు మునుపే రాకపోతివి, అని గవుయింతురు. మల్లదోలుదురు. మెవ రైన పెద్దలు అనుభవముచెప్పితేను తలవూపుచూ వినేరు. లోపల విషమగుణాలు మునిగి వుండేరు. శివఅభిమానం తప్పేరు. గురులింగ దూషణాలు వినేరు. అన్యదైవాల స్తుతులు జేతురు. తమలాంఛనాల మీద తామే ఆశపడుదురు మరివక విచిత్రం నడచేరు. తమతమ పీఠ లింగాలు తప్పించి గద్యపద్యాలున్ను పల్లకిలున్ను రథాలున్ను కల్పించి యిష్టలింగ ప్రణవమంత్రాలుతప్పి భక్తులు భవులు అయ్యేరు. స్త్రీల

లోను పురుషులలోను మరిన్ని వ్రతాలు నడిచేవారు. కామతంత్రాల పాలు అయ్యేరు. నిజపురుషుల వల్లక పొయ్యేరు ఆడంబరాలు పలికేరు. భక్తవిభేదాలు చేసేరు. భక్తమహేశ్వరుల నందరిని వకతీరున జూడక విశ్వాసదాక్షిణ్యాం భక్తి నడచెరు. వకరిక్షేమాలు వకరు జూడక పొయ్యేరు. శివఅభిమానం వచ్చునపుడు పారిపొయ్యేరు. నాటి మర్యాదలు నాటికే గాక నేడు యెట్ల చెల్లీని అని ఉదాశీన వాక్యాలు ఆడేరు. ఆసమయమందు ప్రభు స్వామి భక్తులైనవారి యిండ్లకు పోయి రూపం చూపితేను మూఢులై తెలియక పోదురు. పురాతనుల వచనాలు చదివేరు. తమ రచనలు గల్పించేరు. అంగనా సతుల మోహముచేత భక్త వంచనచేసి తామసు లయ్యేరు. కామిత ఫలాలు చెడుచుకునేరు. నప్పులుగాక కడుమూఢులై భవభవాంతరాలపాలై పొయ్యేరు. భక్తులు భవులు అయి చెడిపొయ్యేరు. నిజమైనవారు తమ మహిమలు చెడకుండా యెరుకపడకుండా బూడిదెగప్పిన నిప్పువలెనే నడగివుండేరు. ఆసమయమందు ఢిల్లీరాజు నాశనమై పొయ్యేరు. అనేక శరీరాలకు ఆపదలు వచ్చీని. ఆసమయమందు విరూపాక్షలింగానకు తల్లడ మయ్యీని. నాటికి కలియుగము యెంతాయెనంటేను ౪౭౯౪ అయ్యీని. అతర్వాతను పూర్వభాగంబున సరస్వతీతీరంబున విశ్వకర్మ జాతంబులోను వకపుణ్యుండు పుట్టీని. అతడు శివస్వరూప మయ్యీని. ధర్మంగా నడిపించీని శ్రీశైలప్రదక్షిణాలు చేసీని కల్యాణద్వారానకు వచ్చీని. అక్కడకొన్నిదినంబులు జ్ఞానాదికంబులు దెలిపీని. అక్కడ నుంచి వారణాసిక్షేత్రంబునకు వచ్చీని. నిజసేవ్యాచారంబులు అనేక బ్రాహ్మలకు జ్ఞానాతిశయం తెలిపీని తమసముదుగా వుండీని. పురాతనుల దరిసన మయ్యీని. యిందుకు సాక్షియేమంటేను ముందర రామేశ్వర క్షేత్రమందు అయిదుపురుషుల నేల. అంతా యేకమంట వలెనే అయిదుదినములు వుండుటే సాక్షి. పురాతనమతం కిరాతనమత మయ్యీని. విభూతిరుదాక్షలు అపూర్వ మయ్యీని. వైష్ణవమతం మించీని. శివభక్తులు నూటికిఒకరు వుండేరు. శ్రీశైలబిళములోను

వున్నవారు సుఖాన వుందురు. ఆతర్వాతను నిప్పులవాన కురిచీని. గుండ్లు దేలీని. బెండ్లు మునిగీని. మారిదుర్గి అష్టదిక్కులబాధ పెట్టును. అప్పుడు ఈశాన్యమందున్నవారు చేటులేక వుందురు. బలవంతులైన సంసారాలు మ్రింగును. ధూమకేతువు పొడిచీని. అదిపొడిచేముందర ధాన్యవృష్టి అయ్యీని. అదిఅనుభవించి సుఖం దప్పేరు. రోగాలు ఘన మయ్యీని కాశీక్షేత్రాన ప్రజలకు ఆపదలు వచ్చీని. యిందుకు గురుతు కలిగీని. యీకల్యాణానకు ప్రసాదగుండములోను విభూతి బండారం బైటపడును. మీరు చేసినవచనబండారం ఒకశివభక్తునిచేత ప్రకార మయ్యీని. మరి ఒకమరస్థల మహేశ్వరుడు బైటపడును. ఆసమయమందు జనులు చాలానష్ట మయ్యేరు. చచ్చినవారికి ఏడ్చేవారు లేక పొయ్యేరు. అగ్ని ఆరీని. దివ్యప్రకాశాలు లేక పొయ్యీని. విభూతి రుద్రాక్షలు పంచాక్షరిశివపూజలు మరచేరు. వీరభోజవసంతరాయలు చన్నబసువన్న వచ్చినదనుక శివభక్తి అపూర్వ మయ్యీని అంత పర్యంతరం దానధర్మాలు ఆచారక్రియలు శీలాలు నీమాలు సద్గుణాలు. అన్ని తేచరావ వుండీని. వీరవసంతరాయలు పదకొండోయేట బయట వెళ్ళును. పంచరాత్రిళ్ళు శ్రీరంగాలుజాది అనేకవైష్ణవులు కొలువంగాను త్రిపురాంతకానకు తూర్పుకడగా శ్రీశైలంమీదికి వచ్చును. వచ్చి శ్రీశైలంమీదలింగమును చూడకనే గంగలోకి దిగీని. గంగలో అనేకభక్తులున్ను ప్రమదులున్ను పురాతనులున్ను లింగవచనాలు చేసుకుంచూ సభఅయి కూర్చుండగాను వారికి శివరూపం శివపూజలు చూచి హాస్యంచేత రూపించి పలుకుదురు. యీగంగ విష్ణుపాదమందు పుట్టినది అని వైష్ణవులు అందురు అనంగానే విష్ణుపాదమందు పుట్టినందుకు యేమిగురుతు అని అడుగుదురు. వీరవసంతరాయలు వినును. విష్ణుపాదమందుపుట్టినది అని ఒకరు వేడుకొండి అనెను. అనంగానే వారు ఒక వాక్యంబులు పలుకుదురు. ఓరిద్రోహి ఈగంగను యిమక చేస్తూ వున్నాను. మీరు వైష్ణవులు నించండి అని అందురు. అనంగానే మీరు యీగంగ యిమక జేయండి. అందుకు మీరు నించకుంటే

యేమి గుర్తు చెప్పు మనేరు అదిమేము వించలేకుంటే మాయాలాంఛనాలు యీముద్రలు యీమతధర్మాలు యీవైష్ణవసంగు విడిచి మీా భక్తుడనై శివచిహ్నాలు దాల్చి లింగధారణై వుండేము. యిదే ప్రమాణం అని అందురు. అనంగానే అప్పుడు ఆళవడి వరమహేశ్వరున్ని గురిచేసి అందరు హస్తార్పితం విభూతి అతనిపాదానికి ధరింతురు. ఆతని పాదం గంగలో పెట్టింతురు. అంతలో గంగోదకం ఆతనిపాదమందు యిముకును. యిముకంగానే వైష్ణవులు తిరుగా వించలేక ముఖభంగితులై పారిపోదురు. వీరవసంతరాయలు యిన్నిపౌరుషములు యేల వలికితిరి అని అనెను. అప్పుడు వారు శరణనిరి. ఆసమయమందు సూర్యకిరణాలు పారి చంద్రగుపుడు లేచును రాకి చిప్పలతో నీళ్ళు తోడుకునేరు. అంతట వీరవసంతరాయలు భక్తమహేశ్వరులతో గూడి మల్లిఖార్జునుని దర్శనానికి వచ్చును. వచ్చి ముఖమంటపములో కూర్చిండి. వారికి శివలింగధారణ జేతురు. ఆవెనుక మహేశ్వరుని దర్శనం చేయింతురు. ఆతని భక్తికి దేవుండు మెచ్చి అయిదువేలయేండ్లు రాజ్యము స్థిరముగా యేలు మని శిరస్సున చేతులుబెట్టి రాజ్యాం పట్టముకట్టును. అంతలో చెన్నబసువన్న చేరవచ్చును. అప్పుడు ఆచారవంతులు వీరదాపోహాలు మూడుకోట్లు వత్తురు. అయిదువేలలక్షలు మూడువేల స్థలాలు బ్రాహ్మణులున్ను మాయకోలాహాలు వత్తురు. అప్పుడు వారితో కూర్చిండి వాయువ్యమూలకు వెళ్ళి విద్యానగరానకు వత్తురు. రాగానే రాయలదివాణములో సింహాసనం బయటపడును. అప్పుడు వీరవసంతరాయలు విరూపాక్షలింగానకు నమస్కారం జేసును. విరూపాక్షలింగం వచ్చి ముత్యాలవానలు చల్లించును. అయిదువేలయేండ్లు రాజ్యంయేలు మనిపట్టము గట్టును. ఆసమయమందు కవియుగము యెంతాయెనంటేను అట్టిమీాద అయ్యాని. ఆసమయమందు కూడివ మారయ్య కూతవేసును. ఆకూత విని కల్యాణములో ఉన్నవారు ఉళిబెళములో ఉన్నవారు యిఘను మనవారంతా వచ్చిరి. అని అంత వెళ్ళివత్తురు. యిందుకు గురుతు యేమిఅంటేను పదమూడు ఆనంద

లలో మల్లుదురు. యిందుకు యేమిగురుతు అనేరు. గ్రామమందు వున్న రాతిప్రతిమలు ఊగులాడుటే సాక్షి. యీత్రిపురాంతకేశ్వరుని ముందువున్న కల్లు నంది రంకెవేస్తూ నందాపురం దాక పోవుటే సాక్షి. అప్పుడు వీరవసంతరాయలు చన్నబసువన్న సకలసన్నాహాలతోను కల్యాణానకు వత్తురు అప్పుడు బిజ్జలరాయుని దివాణములోను రాయ సింహాసనం బయటపడును. మువ్వరఆరు హేమకళశాలు పెట్టి శృంగారింతురు అందులో చెన్నబసువన్నా మీరు మర్త్యానికి రాలేదు కాని అంతా విశ్వాసముతోనే వుందురు. ఓయిచెన్నబసువన్నా అప్పుడే ఖేచరాన వున్న ఆచారాలు శీలాలు నేమాలు మూర్తివంతమై నిలచును. యీభై ఆరు దేశాలలో హతశేషులై యున్నవారు రాజ్యబలం అరి అప్పనాలు బెట్టి కొలుస్తూవుందురు. చతురంగబలాలు కూడును. అన్యదైవాల శబ్దం చెవుబడకుండా కట్టు జేసును. సకలసన్నాహాలతో ఏకచక్రాధీశ్వరుడై యేలుచున్న సమయమందు శివపూజలు లింగ నిష్ఠలు గలిగివుండును. వీరభోగవసంతరాయలు దిగ్విజయంచేత సత్యముతిప్పక ధర్మము నడిపించీని. కాశీక్షేత్రములో ఉన్నమహిమలు జూపీని సత్యముతోను నదులు నిండి పారును. కంచికుంభకోణం జాతిర నడచీని. శ్రీశైలమహోత్సవాలు నడచీని. ఆసమయమందు తాను వృషభధ్వజం పట్టించుకొనును. శివ అనుభవముచేత భక్త మహేశ్వర్లకు భృత్యుడై పాలించే సమయమందు అనిష్టాలు మాయలు మర్మాలు మాత్సర్యాలు అనాచారాలు కనిష్ఠపునడకలు మాయమై పోవును. అప్పుడు సమస్తమైనజనులు ఆనందముచేత వుందురు. అన్యదైవ భజనలు లేక ఏకోత్తరీదిష్టిగాను సకలశుభాలు అనుభవింతురు. ఆనందము బొందుదురు. ౭౭౦లక్షలు ౬౬వేలు ౧౨వేల మఠస్థల బ్రహ్మలు తమతమ నెలవులలో నిలిచి తమతమ కాయికధర్మాలు నేమాలు సలుపుకుంచూ వుందురు. ప్రభుస్వామి అందరిని రక్షించీని. అప్పుడు ధ్యానపూజలున్ను జపతపాలున్ను వ్రతాలున్ను ఫలించును. యిది శివునిఆన తప్పరాదు. యీవాక్యాలు కల్లో నిజమో యెరుం

గము. అనేవారు యెవరుగలరో వారికి చంద్రసూర్యులున్నంతపరి యంతరం కారవాదినరకములు తప్పరాదు. యిదిదూషించినవారు హాస్యంచేసినవారు శతకాలాలు నరకద్వారాన పడుదురు. సమస్తమైన బాధలు వచ్చును. సందేహము లేదు. యిది సర్వజ్ఞుని వచనాలు. సర్వసమ్మతము మోక్షమార్గము అని నమ్మిన పురుషులు యిది విని కృతార్థులౌదురు. యిది శివుని గూడిన పలుకులు. యిది విని జనులు కృపచే వుంచేది.

దశమాశ్వాసము

శ్రీమంహ్మృదయాంకుర పృధివ్యాప స్తేజో వాయు రాకాశాది చరాచరభూతసృష్టినిర్మాణ సంరక్ష శిక్షదక్షుడైన సమస్తపశస్త కల్యాణభాజనులైన శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠానక్రియాతంత్ర జ్ఞాన వ్యవహారహేతుభూతాత్మకులైన సాంద్రసింధువులైన బ్రహ్మాయు నిర్మాణప్రమాణాజ్ఞులైన సమన్వింద్ర సప్తఋషి గ్రహనక్షత్ర దేవ దైత్యమానుషాది పంచభూతాత్మక విశ్వ పతిష్ఠానాచార్యులైన సకల గుణగణాలంకార లక్షణలక్షులైన మత్స్య కూర్మ వరాహ నారసింహ వామన రామ రామ రామ శ్చ బౌద్ధ కలికి కృష్ణాద్యవతారమూర్తులైన మణిగణఖచిత కూర్మసింహాసనాధిష్ఠాన ప్రాభ్యసామ్రాజ్య ధురంధరులైన అనంత లక్ష్మీతలక్షణ గుణగణశ్రేష్ఠులెన సురగరుడోరగ యక్ష రాక్షస కిన్నరకింపురుష సిద్ధవిద్యాధర మహాసేవ్యమాన పాదారవిందులైన చతుర్దశ భువనాదిప్రత్యుత్థాన నిత్యాభ్యుదయుంబై విశేషులైన చండమార్తాండ మండలనివాసులైన శుక్లబీజ జ్యోతిర్బీజ తేజోవిరాజితులైన పరబ్రహ్మమూర్తులైన నిరంతరవైకుంఠులైన నిత్యసత్యవిలాస కైలాసులైన శుభలక్ష్మీసమేతులైన సనకసనందన సనత్కుమార శుక శౌనక జనకజప్రముఖ సేవకమనోహర వింద సందోహనిష్యంద మకరంద పానాసక్త చిత్తమిళితన్మిళితంతాయమానులైన హిరణ్యాక్ష హిరణ్యకశ్యపరావణకుంభకర్ణాది దనుజభంజన చతుర్విధోపాయపరులైన అపభ్రంశాభ్రతేజోమూర్తులైన జలభ్యుదయ విజయనగర సంపూజ్యా రాజ్యాభిషేక పరబ్రహ్మనేక బ్రహ్మకల్పానుకల్ప నిరంతరానంత తపోగరిష్ఠాగరిష్ఠులైన శాశ్విత విశ్వరూపులైన రాజశ్రీ వీరధర్మరాజు లయ్యావార్ల కుమార వీరధర్మజుని చేతవ్రాయించిన నమ్మికైనిరూపం. శుక్ల సంవత్సరమునకు ప్రతినామమైన భార్గవనామసంవత్సర వైశాఖశుద్ధ 2లు సోమవారంనాడు ధనుర్లగ్నం పుష్యమీనక్షత్రములో ప్రథమపాద మందు సూర్యమండలాననుంచి అనేకదివ్యభూషణాలు ధరించుక దివ్య

రథమెక్కి సకలదేవతలు సకలమునులు రథగజతురగంబులనెక్కి కొలువగాను అప్సరస్త్రీలు ఆడగాను గంధర్వులు పాడగాను కిన్నరకింపురుష సిద్ధవిద్యాధరప్రముఖులు సేవిస్తూరాగాను వైశాఖశుద్ధ౫లు కొలువుపాకకువచ్చి అక్కడనుంచి అహోబిళానకువచ్చి సప్తమినాడు సూర్యనందికి వచ్చేను. యిందుకునమ్మిక యేమంటిరాయన మఖనక్షత్రానకు అగ్బరిగుర్రాలు తుంగభద్ర నీళ్ళుతాగినదే మొదలుగాను ప్రజాక్షయమయ్యేదే గుర్తు. కృష్ణనిర్యాణం మొదలుకొని ౪౯౯౯యేడ్లకు కలిరూపనాశన మయ్యాని. ప్రజోత్పత్తి సంవత్సర ఆశ్వయుజ బ౧౧లు నాడు కృష్ణనిర్యాణం ప్రజోత్పత్తిసంవత్సరానవనే పట్టాభిషిక్తులయ్యేము. వికారిమూడేసి విష్ణునామముసమీద వేంచేసి ఆరుమూళ్ళపద్దెనిమిది అగుమీదటను ఉద్భవ మయ్యేము అగ్బరిగుర్రాలు తుంగభద్ర నీళ్ళు తాగినదే మొదలుగాను మూడుదినాలకు వచ్చేము. మూడుదినాలు అనగా మూడుయేడ్లు. మూడునెలలకు యాతీకనయిచ్చిన నిరూపం మొదలు పూర్వమందు అయోనిసంభవులమై అత్రిమహామునుల కుమారులమైన దత్తాత్రేయులపేరుగలిగి ఆత్రేయగోత్ర ప్రసిద్ధులమై మహామునులతోడ పుణ్యప్రదేశములయందు అనేకబ్రహ్మకల్పాలు తపస్సుచేసి బనగానిపల్లెకు వచ్చి ఆయాప్రదేశంబున యాభైమూడుయేండ్లు తపస్సుచేసి అందుండి వైకుంఠానకుంబోయి లక్ష్మీదేవికి మ్రొక్కి మాధవస్వామికి సేవజేసి చతుర్విధముక్తులు గైకొని అందుండి వైకుంఠ సమీపంబున అనేకవిస్తారమైన కూర్మసింహాసనంబు గావించి అక్కడనుంచి అనేకబ్రహ్మకల్పాలు రాజ్యము చేసి ప్రథమావతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేకబ్రహ్మకల్పాలు తపస్సుజేసి రెండోఅవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేకబ్రహ్మకల్పాలు తపస్సుజేసి మూడోఅవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై నాలుగోఅవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మకల్పాలు తపస్సుచేసి అయిదోఅవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేకబ్రహ్మకల్పాలు తపస్సుజేసి ఆరోఅవ

తారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మకల్పాలు తపస్సుజేసి యేడో అవతారమున ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేకబ్రహ్మకల్పాలు తపస్సుజేసి యెనిమిదవ అవతారమున ఆనందాశ్రమమున అనేకబ్రహ్మకల్పాలు తపస్సుజేసి తొమ్మిదో అవతారమున ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేకబ్రహ్మకల్పాలు తపస్సుజేసి పదో అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేకయేండ్లు తపస్సుజేసి పదకొండో అవతారం మనుష్యావతారం బనగానిపల్లెలో యిరవై అయిదుయేండ్లు తపస్సుజేసి నాభక్తులకు భూతభవిష్యద్వర్తమానాలు తెలుపుచూ అన్నాజికి ప్రతినామమైన వెంకటాద్రికి కుమార వద్దు యిచ్చి పాణెములో వీరనారాయణదేవుని సమ్ముఖాన మమ్ము ధ్యానము చేయు మని చెప్పి మందర మేము రాజ్యము చేసిననాటికి పౌరోహితుడవు కావలసినదని ఫణిభట్లకు మేము వచ్చేపర్యంతం ఫలహారనేమంగా వుండమని చెప్పి మేము మనుష్యరూపం చాలించి దివ్యరూపంబున సూర్యమండలానికి పోతిమి. అంతట మాపేరువహించిన జితేంద్రియుండనే కుమారున్ని వెంటబెట్టుక వెంకటాద్రిసూర్యనందికి చేరెను. మాభక్తులైనవారు సమర్పించిన ఆవులను మాపేరుబెట్టి జితేంద్రియుడు పోషించుచుంటూ వుండెను. అంతట మేము కొన్ని దినములు నాదబ్రహ్మమున వైకుంఠాద్రిచేత సాంద్రసింధువనేవేదములు అరవై ఆరులక్షలతొంబై మూడువేల గ్రంథము ప్రమాదీచసంవత్సరం ఆరభ్యం మూడుయేండ్లు. తొమ్మిదినెలలు వ్రాయించితిమి. తర్వాత గోపరాజు దగ్గర వుండే కత్తి తిమ్మని మనుష్యులు కందనూరు నుంచి సూర్యనందికివచ్చి జితేంద్రియునికి చెప్పి ఆవుల చేతబట్టుక పోయిరి. ఆదోషము కత్తితిమ్మనికి గోపాలుగానికి చుట్టుకొనెను జితేంద్రియుని రక్తము భూమిమీదపడి భూమితడుపుచు తడిసినప్పుడే ఆయాధ్రపాణుల పాపాత్ములందరిని నిర్మూలం చేసేము. అని సంకల్పించితి. ఆజితేంద్రియుని నిర్వాహించలేక దుఃఖావేశముచేతను కుమారునితో కూడ చచ్చెనని చిచ్చుతగిలించుకొనెను. ఆసమయమందు మేము వచ్చి నిలిపి

వెంకటాద్రికి చెప్పి తిట్టితిమి. నీవు వైరివాడవు. యీపని చేయవద్దు నీవు కుమారుడవు. నీకు విచారమేమి మేము వచ్చేటప్పుడు మనజితేంద్రి యున్న తెలుగుబంగన్ని ఆకులు తెచ్చిన యీడిగతిమ్మణ్ణి ఆవులను మరిపూర్వమైన భక్తుల తోడక వస్తావున్నాము. నీకున్నా యీలో గానే మానవశరీరం పరిహారమయ్యేని. యీదివ్యరూపం యిచ్చిన నావెంటనే వస్తూవున్నావు యిందుకు సందేహము వద్దు. నమ్మికె యిస్తిమి. మీరువచ్చేటందుకు గురుతు యేమంటిరాయి నాపింగళ సంవత్సర పిశపిశమాసాన వచ్చేము. వచ్చి ఆనందాశ్రమములు వఖ్ణ నిమిాశిం కొంతకాలం రాజ్యపరిపాలన జేసేము. నిమిాశవ మనగా పదునాలుగు ఓంకారాలు మేము వచ్చినది మొదలు కృతయుగ ధర్మాలు నడిపేము. కవియుగాంత్యమందు గాని కలికావతారం లేదు. శృతిపురాణేతిహాసాలలోను మాయవతారమహిమ మారాకడ పూర్వ మహిమను పూర్వమైనమునులు ఆనతిచ్చినారు. అని అంటిరా యినా శాంతిపర్వమందు కడపటి మాయవతారమహిమ వ్యాసులు చెప్పినారు. విద్యారణ్యులు మాయవతారమహిమ మారాకడ విజయర్లక్షగ్రంథ మందు సంకీర్తనలోను మాయవతారమహిమ మారాకడలు నిర్ణయం చేసినారు విజయనగరమందు శాసనాలు వ్రాశివేసినారు శంకరా చార్యులవారు సరస్వతీపీఠమైన శృంగేరియందు శాసనాలు వేయించి నారు కిష్ణమాచార్యులవారు తాముజేసిన చాతుర్లక్షసంకీర్తనలోను మాయవతారమహిమ మారాకడలు నిర్ణయము చేసినారు అతడేనేను యిదిగాక సర్వమైనమతిస్థులలోను నిర్ణయము చేసినాము. సర్వదా మేము రాకపోయినట్టాయెనా. కాశిలో బ్రాహ్మణవధ బ్రహ్మహత్యలు మొదలైన మహాపాతకాలు జేసిన పాపాన బోదుము. మేము చేసిన తప్పులన్ని నిర్మాల్యమై పోయ్యేవి. ప్రతిజ్ఞ తప్పగాదు అన్ని నిదర్శ నాలు ఆనతిస్తిమి. శ్రీశైలాన పారమంటలు వెళ్ళేని. బసవేశ్వరుడు ధిమిధిమియనీ నాట్యమాడీని, యజ్ఞేంద్రునిలో ఆవును వ్రేల్చిన పాపాన బోదుము. కావేరిరంగని పాదమునే సాక్షిగాను, అని నెలతప్పిస

ఘణఘణాయని మువ్వలు మ్రోగీని. బసవేశ్వరుడు గోరిశలు విదిళించు కున్నదే గుర్తు. నాగభోగప్రతిమ మావారు వచ్చేరుఅని కిలకిల నవ్వీని. మాయింటి ప్రాకారాన ఆరెదొండచెట్లు బుట్టీని. భ్రమరదేవళంలోను వక మొసలి వచ్చి యేడు దినాలు వుండి పొయ్యీని. భ్రమరాంబ చాలువుగాను మంగళసూత్రం తెగిపడీని. భ్రమరకంట నీళ్ళు కాలీని. మల్లేశ్వరుని దేవళములో ఒక మొసలి యేడుదినాలు వుండి పొయ్యీని. సిద్ధాపురం వీరన్న కూడికంట నీళ్లుగారీని. అలింపూరుజోగులాంబ కంటను నీళ్ళుగారీని, ఆయమ్మ స్థనాల పాలు కారీని, కందనూరిగోపాలుని గుడి ముందర తింత్రిణీమాను పుట్టీని. మహానందిలో ఈశ్వరుడు వెడలించీని. రెండుపాములు దేవళములో పారేడీని. వకపాము దోడ్డది. అది శిఖ రాన మూడురోజు వుండి వచ్చీని. మహానందిలో పంచమహావాయి ద్యాలు వాయించినట్లు వుండీని. సూర్యనందీశ్వరుని గుడిముందర పన సమాను పుట్టీని. ఆచెట్టు ఆక్షణమె పువ్వులు పూసీని. కాయలు కాచీని. పండ్లు పండీని. అంతట మాయమయ్యీని. శిరివెళ్ళనర సింహుని గుడిముందర గంగరావిచెట్టు పుట్టీని. నందేలలో పదహారు కొమ్మల వెదురుగుమి పుట్టీని బహుధాన్యనామసంవత్సర వైశాఖ శుద్ధ3లు శుక్రవారమునాడు పల్లెకు తురకలు వచ్చేరు. జుర్రిగడ్డ తిరు వెంగళనాథుని గుడిముందర యేరుమందిచెట్టు పుట్టీని. బహుధాన్య సంవత్సరం బనగానిపల్లెకు నాగయ్యఅనేటి అయిదేండ్లబ్రాహ్మణు చదువకనే వేదమంత్రాలు చదివీని. బనగానిపల్లె పేటలో పులిబొచ్చీని. నల్లముఖం వానరుడు వచ్చి బనగానిపల్లెవూర వాకిటిలో యేడ్చీని. నల్లముఖంవానరులు వూరిచుట్టు తిరుగాడి పొయ్యీని అహోబిళాన దుర్నిమిత్తాలు పుట్టీని. తాటిపత్రిచింతలరాయుని యింటిని చండాల శబ్దం ఓం. అని పలికీని. తాడిపత్రిలో కాకులు గద్దలు మూకలు గట్టు కొని ఆడుతూ వచ్చీని. బనుగానిపల్లెలో మేకపోతు పాలు పితికీని. చలి మెలశీమలో కల్లుబసవన్న రంకెవేశీని. తిరువళ్ళూరు వీరరాఘవస్వామికి చెమట పుట్టీని. భద్రకాళి ఊగుతూవుండీని. కంచికామాక్షమ్మ

దేహాన చెమట పుట్టీని. ఆయమ్మ కంట నీళ్ళు గారీని. ఆయమ్మ స్తనాల పాలుగారీని అదికట్ల అణిగీని. ప్రల్లదాలు పుడిగీని. దుర్జనులు ధూళి గలసేరు. రంగాపురం నష్టమయ్యాని. యింజేటిపాడు అహోబిళం ప్రాంత్యాలయందు పట్నంకట్టే మని యెవ్వాడు తెలుస్తూ వున్నాడో వాడు నిర్వంశమై పొయ్యాని నందిమండలాన అనేకులు మడిసేరు. యమ్మనూరు జయాన వుండీని. ఆడమండల వాండ్లు జయాన వుండేరు. శాలివాహనశకం ౧౫౮౧ ధూమకేతువు బుట్టీని తోకచుట్ట బుట్టీని. కందనూరుదగ్గర జగడ మయ్యాని. రాచవీటిదగ్గర మూకలు కందనూరుదగ్గర చచ్చేరు అందరిలో రక్తప్రవాహ మయ్యాని. ఆరక్తము తుంగభద్రలో కలిశీని. అనేకులు మడసేరు. అదిమొదలు పంచాశ్రమ దేశం ప్రజలు మడిసి క్షామడాంబరాలచేతను వ్యాధులచేతను నాశనమయ్యేరు. కందనూరుగోపాలుగాడు వద్దిమడుగులో పడి చచ్చీని. రాచబిడ్డ డైనవాడు బ్రహ్మహత్యలు చేసునా ఆహత్యలు చుట్టుక గోపాలుగాడు నిర్వంశ మయ్యాని శాలివాహనశకవర్షంబులు ౧౫౫౫ అయ్యేవరకు నానాదేశాలయందు ప్రజలు కొందరు మడతురు. పాండెమల్లుగాడు సిద్ధిరాముడు రాజ్యభ్రష్టులై పొయ్యేరు. గండికోట మందుల చిత్తుల కాలిచచ్చేరు పెమ్మసానితిమ్మానాయుడు నిర్వంశ మయ్యాని. ఉదయగిరి నెల్లూరు రూపనాశన మయ్యాని గండికోటకట్టుకొని గోలకొండ కట్టుబడీని యాడాదికి ఆదవేని కట్టుకొని గడిపట్నాలు పోయిన మీదను కందనూరిపర్యంతం ఆక్బరివారు. చరాచూరులు బట్టేరు. కందనూరిదొరలు పర్వతిమల్లయ్య సంసారవాంఛలుమీద తృప్తి పురంబులు ఘనతమీరసి నాబిడ్డలు అవగా భక్తులే శ్రేష్ఠులు. మామాట అనావర్తించి మమ్మ చెరతురు. గొప్పపట్నాలు అవగా విజయపురాలు క్షయసంవత్సరాన ఆకురాలీని. ప్రభవసంవత్సరాన ఉలాకు రాలీని. విభవసంవత్సరాన వృక్షభేద మయ్యాని పంద్రెండుయేండ్లకు మాధవుడు పడీని. మాధవుపతి పణతులు ఆయుధముచేత మరణం బున్నది. అశ్వంమీద నైజాం పోయిన చలిచలమలనారసింహారెడ్డి చచ్చీని.

వానికి ముందర బ్రాహ్మణ్యా మిచ్చి మేము వచ్చేటప్పుడు తోడుక వస్తూవున్నాము స్త్రీలకన్నుల నెత్తురు బిందువులు పుట్టేని. వడగండ్ల వాన అంపవాన కురిచేని. తూర్పువాడు ధూళిగలసీని స్వరూపనాశన మయ్యేని చెరువులు కుంటలు భావులు నదులు జలాలులేక యిమికి పోయ్యేని పొగమంట వెళ్ళేని జుర్రేటినీళ్ళు యిమకరాదు. కలవ గ్రామంవారు నాడే పోడగనేరు. కలవగ్రామమనగా బనగానివల్లె. మేము వ్రాయించినలెక్కలు భద్రకాళీపురమందున్నవారి సుఖం గ్రామంవారు నాడే పోడగనేరు

ఏకాదశాశ్వాసము

శ్లో॥ వేదవద్భిరనార్యాణాం సుబ్బసూర్యమహాత్మ
జః॥ వీరభోజోద్భవం వక్ష్యే దైవజ్ఞాభీష్టసిద్ధయే॥
త దేవానంద బ్రహ్మోక్త. సిద్ధాన్తేన కరో మ్యహమ్
భానుముత్వానుసారేణ రుద్రాబ్దానం తు లక్షణమ్॥
గజవేదనవాంబోధి. కలివర్ష గతేభువిః
ప్లవంగాబ్దే భానుబింబం కంకణాకార ముచ్యతే॥

గజవల వేదాఃరనవర-అంబోధిర=రరరల వెళ్ళినమీాదట ప్లవంగ నామ సంవత్సరమందు సూర్యబింబము కంకణాకారముగా అగుపడును.

శ్లో॥ ప్లవంగే ద్విత్రి గ్రహణాః సూర్యాచంద్రమసోః క్రమాత్.
ఇమే పంచగ్రహణా శ్చ కృష్ణవేణ్యా శ్చ దక్షిణే॥

ప్లవంగసంవత్సరమున సూర్యగ్రహణాలు౨ చంద్రగ్రహణాలు౩ యీాఅయిదు కృష్ణవేణికి దక్షిణభాగమందు తెలియవచ్చును॥

శ్లో॥ యిమే సూర్యగ్రహే కించి దృశ్యాదృశ్యో భవే త్తతః
యిమే చతుస్యాగ్రహణాం కృష్ణవేణ్యాం ముదగ్దిశి॥

యీాఅయిదుగ్రహణాలు కృష్ణవేణికి ఉత్తరమందు వకసూర్య గ్రహణం దృశ్యాదృశ్యంగా అగుపడును. కడమనాలుగున్ను బాగుగా అగుపడవచ్చును.

శ్లో॥ జనానాం సర్వదేశానాం సౌంజ్ఞార్థం గురుమ
హేవయః అయ మాదిత్యమధ్యే తు పవ్యస్యం కంకణా
కృతిః॥ సేతుశేషార్ద్రయో ర్మధ్యే కాళీశ్రీరంగదేశయోః
భిన్నకంకణరూప స్యాం కుంభకోణే రవే ర్వపుః

శ్లో॥ గౌతమీానర్మదామధ్యే భిన్నకంకణ ముచ్యతి
తస్యా ఉదీచిదిగ్భాగే కాళీవింధ్యాద్రయో రపి॥

అస్మిౝ శ్రీశైలదేశే తు కంకణాకార ముచ్యతి
శేషాద్రీగాలమీమధ్యే ఉదవోదివి ద్రుశ్యతి॥

పగలు నక్షత్రములు అగుపడును. సూర్యుని యివతలగా శుక్రుడున్ను ఆశుక్రునియీవల ఆవల స్వాతిచిత్తలుండును అప్పుడు సూర్యుని నడుమ చంద్రుడు అంతా ప్రవేశించి ఉండును. మధ్యకాలానకు రవి బింబము 30లిప్తలు అనగా మరుగుమాట యీసంగతి తెలియచేస్తూ వున్నాము. సూర్యుడు ముక్కాణి బింబం వుండును. యీబింబము చుట్టువారా దిరుగును. అప్పుడు నక్షత్రఉదయం అవునని ఈశ్వరుడు పలుకుచున్నాడు

శ్లో॥ ప్లవంగే పంచగ్రహణే సూర్యా స్తువలయాకృతిః
తన్మధ్యే విష్ణురూప స్యాత్ తద్భక్తానాం ప్రియావహమ్

అయితే యీగ్రహణాలలోను సూర్య గహణం వలయాకృతిగా వుండును. ఆసూర్యబింబము నడుమ గా ॥శృతి॥పీతా భాస్వత్యణూపమా అనే విష్ణురూపం మాభక్తులైనవారికి తెలుసును.

శ్లో॥ ఏషామాపౌర్ణమధ్యే వం లోకే ఖ్యాతి గమిష్యతి.
తథా తు పుష్పవృష్టి స్యా స్వాహం తు పుణ్యజంతుషు

॥టీక॥అమావాస్యవాడు చంద్రుడు ఉదయిస్తూ వున్నాడన్న మగాగు యీమాట తెలియజేస్తూ వున్నాము. సూర్యబింబ పమాణము ౬౫౦౦ యోజనాలు. చంద్రబింబము ౪౮౦౦ యోజనాలు॥

శ్లో॥ "ఛాదయే త్యర్క ఇందు స్యాత్॥సూర్యుని ఆరాధిం
చేవాడు చంద్రుడు గనుక నున్ను। శీతాంశుబింబవల్యాం స్యాత్.

పూర్వాం బంబాధికం యథా చంద్రబింబము లిప్తలు ౯-౪౬మ సూర్యబింబము లిప్తలు. ౧౦-౪౮. మానైక్యబింబం ౧౦-౧౭॥ తచ్చరోసంభవే చ్ఛన్న విషువచ్ఛాయలచేత తీసుకరాబడ్డ ఘుటి శుద్ధవిక్షేపం తీసి వేసిన గ్రాసలిప్తలు శ్రీశైలదేశానకు శూన్యమైనది

విలి ష్ఠలుచున్న శూన్యమైనది యీరీతిన సూర్యమండలమందు చంద్రుండు అంతా ప్రవేశించి వుండును. చుట్టూవారా ఎక్కువగానున్న సూర్య బింబము వలయాకృతి అవును. నడుమవున్నటువంటి చంద్రుడు విష్ణు రూపంగా అగుపడును. యిదే అమావాస్య పూర్ణిమ అనగా సూర్య మండలమందు చంద్రుడు ఉదయించినాడని తత్వవేత్తలు పలుకబడిన మరుగుమాట యిదే అమావాస్యనాడు చంద్రోదయ మయినది. అని బ్రహ్మవేత్తలైనవారు తెలుసుకొని సంతోషపడు తున్నారు. పుణ్య పురుషులమీద పుష్పవర్షం కురియును॥ఇదం రహస్యం తద్రూపం దృష్ట్వా వీరోదయం భువి - యాఖ్యా మి త్యేవ పుణ్యాత్మా గ్నాత్రా శ్రీవీర ధర్మజా॥యీమొక్క రహస్యమైనటువంటి యీ గహణము. భూమి యందు దృష్టాంతం చూచేయెడల లోకానికి విరోధము గలిగేటట్టు పుణ్యాత్ములు వాడుకొందురు॥ వీరధర్మజు లుద్భవ మయ్యేటందుకు హేతువు. ఇతి దైవజ్ఞ విరచితే వీరధర్మజచరిత్రే ప్రథమాధ్యాయః॥

ప్లవంగాష్టకవర్షాణాం వృషాదిదశ రాశిషు
యావ చ్ఛిష్టసురాచార్యా తావ ద్రాశిత్రయం క్రమాత్॥

ప్లవంగసంవత్సరము మొదలుకొని యెనిమిదిసంవత్సరములకు వృషభరాశి మొదలు పదిరాసులదాక బృహస్పతి రాశిత్రయములుగా నడచును॥

శ్లో॥ త్రిభిస్యాద్వ్యష్టవర్షాణాం క్రమా దేకైక వత్సరే.
యావ చ్ఛిష్టసురాచార్యో తావవృషభయా
వహం॥ ఏకైకాబ్దే త్రిరాశి: స్యాత్ ప్లవంగాది యథా
క్రమాత్॥గురుకర్కటరాశ్యాది త్రివర్షే ఏకారాశినాం॥

తా॥ బృహస్పతిఅయినవాడు సంవత్సరంకి మూడురాసులు త్రొక్కుచు నడచును. కర్కాటకం మొదలుకొని వకరాసియందు సంవత్సరంప్రకారం మూడురాసులు మూడుసంవత్సరాలు వుండును. కడమ సంవత్సరములు అతిచారంగా నడచును. అట్లానడిచినందున

రాజులకు భయం కలుగును॥ఇతి దైవజ్ఞవిరచితే వీరధర్మజచరిత్రే గురుచారే ద్వితీయోధ్యాయః॥ శనిచారః॥

శ్లో॥ కీలకాబ్దే ప్రదిష్టే తు మీనరాశిం
శనైశ్చరే। మేషే సాధారణాబ్దాన్తే గ్రాంప్రమాదీచవత్సరే.
రాక్షసే యుగ్మరాశిం స్యాత్. ప్రవేశో భాస్కరాత్మజా
ఛాయాసూనుప్రవేశం స్యాత్. పింగళాబ్దే తు కర్కటే॥
ఇతి దైవజ్ఞ విరచితే వీరధర్మజచరిత్రే తృతీయో
ధ్యాయః శనిచారః॥
కన్యారాశిగతే జీవే విక్రమో వీరధర్మజ ప్రయా
ణో భవేత్ -శ్రీమార్గ. పీతాంబరధర ప్రియాః।

కన్యారాశికి బృహస్పతి వచ్చేటప్పటికి వీరధర్మజులు ప్రయాణం భవతి-అయివున్నారు.

శ్లో। తులారాశిగతే జీవే ధూమకేతూద్భవం భవేత్।
అళిస్థే తు సురాచార్యో వృష్టిస్యాత్ ఫలవృద్ధయః॥

తులారాశి బృహస్పతి ప్రవేశమైతే ధూమకేతువు పుద్భవమవుతూ వున్నది, వృశ్చికరాశి ప్రవేశమైతేను అధికవృష్టిచేత ఫలవృద్ధియగును॥

చాపస్థేతు సురాచార్యో లోకేస్మిన్ వీరధర్మజః
పుణ్యాపాలనం స్యాత్ రాక్షసం దుష్టనిగహాః॥

బృహస్పతి ధనుస్సునకు ప్రవేశమైతేను వీరధర్మజులవారు పుణ్యుల రక్షించును. దుష్టుల నిగ్రహించును॥

మృగరాశిగతే జీవే సగపత్యేపరాక్రమాత్।
పినాకి మపి సైన్యం చ శ్రీశైలస్య సమాగతాః॥

మకరరాశియందు బృహస్పతి ప్రవేశ మైతేను వీరధర్మజులవారు సకలపరాక్రమం గలిగిన సైన్యములతో పీనాకినీతీరమందు వచ్చి శ్రీశైలానకు వస్తూ వున్నారు॥ కుంభరాసిగతే జీవే. భూమిదేవ్యాం శుభావహం.

తా॥ కుంభ —సి బృహస్పతి ప్రవేశమైతేను పర్వతంమల్లికార్జున స్వామి వాక్యముచేతను ఆవీంధర్మజులు కేదారరామేశ్వరపరియంతం యేకచక్రముగా యేలును॥

శ్లో॥ ఝషవజ్యతే సుగగురౌ కీర్తిమాం రామధర్మజా
పట్టాభిషేకం కుర్వంతి పాలయం ధరణీ సురాన్

తా॥ మీనమందు బృహస్పతి ప్రవేశమైతేను కీర్తివంతులైన రామధర్మజులవారికి పట్టాభిషేకం కుర్వంతి దేవబ్రాహ్మణోత్తములు చేయుచున్నారు.

శ్లో॥ మీనరాశిగతే మందే మ్లేచ్ఛానాం నాశనం భవేత్॥
కించిత్ సౌఖ్యం తు జగతి సంయుతే క్రియభేశనా॥

తా॥ మీనరాశియందు శని ప్రవేశమైతే మ్లేచ్ఛనాశనం మేష మందు శనిప్రవేశమైతేను జగత్తునకు కొంచెము సౌఖ్యముకద్దు॥

శ్లో॥ వృషభరాశిగతే మందే ఈశాన్యే విషవాయువః॥
తైస్యాద్విపరీతజనాః యమలోకం గమిష్యతి॥

తా॥ వృషభరాశియందు శనిప్రవేశమైతేను ఈశాన్యమూల విషగాలిపుట్టి విపరీతజనుల యమలోకానికి తీసుకపోవును॥

శ్లో॥ శనౌ స్థితే జన్మరాశౌ భవేత్ భూభారనాశనం॥
ఆనందే దనుజాబ్దే తు లోకేస్మిన్ కలినాశనం॥

శనైశ్వరుడు మిథునరాశికి ప్రవేశింపగానే భూభారనాశన మగును. ఆనందరాక్షససంవత్సరంలోగా లోకమందు కలియుగధర్మం నాశనమగును॥ ఇతి దైవజ్ఞ విరచితే వీరధర్మజచరిత్రే చతుర్థోధ్యాయః॥
ఆనందాత్సరే సూతా దూతనాట్యసమాగతాః॥ వసుధాకీర్ణ కృషణై
ఖేతాశస్య తథాగతః॥

ఆనంద సంవత్సరం పుట్టగానే యమదూతలు నాట్యమాడుదురు. ఖేతాశపంపులచేత ప్రజలు నాశనమగుదురు॥

ద్వాదశాశ్వాసము

శ్రీవీరప్పయ్యగారి కాలజ్ఞానము

సంతోషంబు మరియు దండనమస్కారములు గావించి వీర గురవే మీదివ్యమంత్రోపదేశంబున కృతార్థుండ నైతి. ఇంకొక్క ఆనతి అడిగెద. నామీద కటాక్షం వుంచి ఆనతి యివ్వవలెను. కలియుగ వర్తమానంబును కలియుగమహాత్మ్యంబును కలియుగచర్యలున్ను కలియుగావస్థలున్ను బుద్ధి ప్రసాదింపవలె నని భైరవానందయోగి వినుము. నాలుగువేల అయిదునూర్ల ఎనిమిదియేండ్లు వెళ్ళినవెనుక ధర్మదేవత భూమియందు ఒకానొక పుణ్యస్థలంబుల దేశంబుల అరుగుచునుండును. పాపము నానాటికి హెచ్చి వచ్చును. అందున లేని కలహంబులు పుట్టును. అతిఆహారము అతినిద్ర పుట్టును. నిలిచినతావున నిలువక సకలవరమృగాదులు సంచరించును. శాంతులు కోపవంతులగుదురు. నీచులు అధికు లగుదురు. అధికులు ఎందుకుకొరగానివారగుదురు. బ్రాహ్మణులు తమతమ కార్యాలు విడిచి వర్ణాశ్రమతస్థులై తమతమ మతముల విడిచి నీచుల నాశ్రయించి షట్కర్మరహితులై చెడిపోదురు. రాజులు తమ రాజధర్మంబులు విడిచి నీచఉద్యోగులై నీచకార్యంబులకు జొచ్చి స్వకార్యంబులు లేక వెతావెతలై దేశానకు ఒక్కడై పోదురు. వైశ్యులు తమ కులంబులు పోగొట్టుకొని దుష్కర్ములై పోదురు. శూద్రులు అసత్యవాదులై చండాలసాంగత్యము గలిగి దరిద్రులై చెడిపోదురు. జాతిసంకరంబులై పరస్పర వైరంబులు హెచ్చి పోట్లాటలున్ను కొట్లాటలున్ను మరణకర్మ శూన్య కృత్యంబులవల్ల బహుగా చేతురు. పైర్లు స్వల్పముగానే పండును. పశువులు కొంచెముగా పాలుపితుకును. తండ్రికొడుకులు తమలోతాము కలహింతురు. గురు దేవ బ్రాహ్మణ దూషణంబులు పుట్టేని. వాని వర్తనలు తప్పి నడిచేరు. వకరిచేతిసొమ్ము వకరు తీసుకునేరు. చోరుల బాధలు హెచ్చేని. అగ్నిభయంబులు గలిగి వుండేని. అడవిమృగాలు

పల్లెలు చేరీని. యేనుగుకు పంది బుట్టీని. పందికి ఏనుగు బుట్టీని. ప్రజలు బహుగా చచ్చేరు. వాదంబులు హెచ్చీని. వేశ్యావశీకరణాంజ నాలచేత ప్రజలు భ్రమసి దురాశన ద్రవ్యనాశకులై దరిద్రులై చెడి పొయ్యేరు. గరుడ, కాక, గార్ధభ, ఘటికె, ఘట ఘూట మాయా ఇంద్రజాలంబులు పుట్టీని. శిలలు కండలు గ్రక్కీని. ఆకొండలు కాకులు, గ్రద్దలు భక్షించీని. వాటిని చూచి ప్రజలు వెఱ్ఱిబట్టి గంతులు వేసేరు. కొరువులు నోటగరుచుకొని తిరుగుదురు. బెండ్లు మునిగీని. గుండ్లు తేలీని. కొండలు మండీని, కడుపులు విరిసి చచ్చేరు. నెత్తురు గక్కుచు గుండె పడినెత్తులు పగిలిచచ్చేరు. పశువులు బహుగా గుంపులుగుంపు లుగా జచ్చీని. పట్నాలు పరనికి పరడు యేలుదురు. నీచజాతులవారు అచారవంతు లగుదురు. హెచ్చి బ్రాహ్మణనిందలు చేయుదురు. దేవ నిర్మితమైన వానలు చెడును. మన్నీలు చెడుదురు. విజయనగరం ఊర్జితమై కొన్నాళ్ళకు చెడును. కాశి నలబైదినాలు పాడైవుండీని. కురుక్షేత్రమందు గుంపులుకూడుదురు కొండవీడు విష్ణుభక్తు లేలు దురు. గోదావరి యింకి పంద్రెండుదినాలు వుండి తిరిగిప్రకాశ మౌను. కాళహస్తి ఈశ్వరుని సముఖమందు వుండే ద్వారపాలకులు పక మహూర్తంబున గంతులాడుదురు. వెంకటేశ్వరుని కుడిభుజం అదిరీని. మంగళగిరిలో మాయవాదులకు వైష్ణవులకు కలహమై రెండుతెగల వారు పడచేరు. కుక్కలు గుర్రాల జంపీని. చుక్కలు రాలీని. కార్తీక బహుళనాడు ఉత్తరపుదిక్కున నాలుగుముఖాల చుక్కలు పుట్టీని. ఆచుక్కలు యిరవైఅయిదుయేండ్లు ప్రకాశముగా వుండును. కర్నా టకం లక్ష్మి చరించీని. దేవాలయములు మ్లేచ్ఛులపా లయ్యాని. శిలా వర్షం కురిచీని. పక రోకడించక మ్లేచ్ఛులు కొంతకాలము రాజ్యంబు చేసేరు. మొరసకమ్మ రాచవారు కొంచెపడి పొయ్యేరు. మళయాళం మ్రగ్గీని. ధారణ తగిలీని. దివ్య తిరుపతుల మార్గంబులు తప్పీని. భూమి నెత్తురుచేత తడిశీని. మెముకలు కొండలపొడవున పడీని. భూతప్రేత శాచ గ్రహాలు కోలాహలాలు ఆడీని. భోయవని ప్రజలు కూశేరు.

కాకులు వికారస్వరాలుగా కూశీని. గూబలు యేడ్చీని. ఝూము ఝూముకు తప్పకుండా నక్కలు కూశీని. కొండవీటికి ఉత్తరాన రాతి గరుడగంబము మండీని అరవదొంతనాలు చెడీని. కలియుగము యేండ్లకు యుగము పోతే ఆమీదట కాశిపద్ద గంగ కానరాక పొయ్యీని. కలియుగయేండకు కంచికామాక్షమ్మ గిరగిరా చక్రాకారముగా ఝూము ఝూము తిరిగీని. బిలము కామాక్షమ్మ నెత్తురు గక్కీని. ఘాలిచేత వానచేత శ్రీశైలదక్షిణభాగాన వున్న గుండ్లు దొర్లీని నెత్తురువాన గురిచీని బండలు పగిలీని. ఆకాశాన గద్దలవలె కాకులు ఆడీని గుండ్ల చీమునెత్తురు గురిచీని. గద్దలవలె కాకులు ఆడీని అప్పుడు పుట్టిన బిడ్డలు మాట్లాడీని. ఆకాశాన ధ్వని బుట్టీని. ఆకాశాన నాలుగు చుక్కలు పుట్టి మాయ మయ్యీని. హాహాయనే ధ్వని ప్రజలు పలికేరు. ఆకాశాన అర్ధరాత్రి ఘణంఘణం రాంరాం అనే శబ్దము వినబడీని. భూమి పెరిగీని. భూమి పక్కలయ్యీని. భూమి నానావర్ణముగా కనుపించీని. ఒకని సొమ్ము ఒకనికి ఒకని ఆలు ఒకనికి మారు పొయ్యేరు. పుణ్యవాదుల ప్రభావంబు చెప్పీని. పుణ్యపురుషులు పుణ్యాత్ములు బ్రతికేరు. పుణ్యస్థలంబులు చెడీని దేవస్థళంబులు పాపాత్ములచేత నష్టమయ్యీని. నిక్షేపద్రవ్యాలు బైటపడీని వెంకటాచలమందు చండాలులు మ్లేచ్ఛులు యెక్కేరు. వెంకటేశ్వరుని మహిమ హెచ్చిపొయ్యీని. యీదివ్యస్థళంబుల అద్భుతాలు పుట్టును. తిరువళ్ళూరు వీరరాఘవస్వామికి తిరుమేన చమట బుట్టీని. కృష్ణాగోదావరిమధ్యమందు అనేకకలహంబులుచే పోట్లాడి చచ్చేరు. ఒకరి కొకరు లేక ప్రజలు అడవుల పాలయ్యేరు. శీతోష్ణోదకములు అధికముగా కలిగి వుండును. కృష్ణలో నడుమ బంగారుతేరు కనుపించును. ఆతేరుచూచిన వారు కన్నులు కానరాక పోవును. ఒకరిదుర్గం ఒకరు పాలించేరు. ఒకని నీతులు తామే చెప్పేరు శైవవైష్ణవమతాలు రెండున్నూ ప్రబలముగా నడచీని మధుర, తంజావూరు మొదలైన పట్నాలు శివభక్తు లేలుదురు. అశ్వపతి సంస్థాన మయ్యీని గజపతి ప్రబల

మయ్యాని. కొంతకాలములో నరపతి వుండును. కొన్నాళ్ళు రాజులనే పేరులేక కర్నాటకం మ్లేచ్ఛులాంతిక మౌను. దేవాలయములలో శిలలు విగ్రహాలు కళలు తప్పేని. అద్భుతమైన తేరులు విరిగి పడును. ప్రజలకు మూర్కు ముక్కెర కానరాక పొయ్యాని. కొండలమీద వుండి లక్షోపలక్షలు గుండ్లు దొర్లేని. ఆయుధాల వాడి చెడును. భ్రమర గుడిలో రెండుతలలు గల మొసలి కనుపించి భ్రమరాంబతో ఐక్య మగును. శత్రుశత్రు భవుండైన పరమహంస ఉదయగిరి శిఖరాగ్రంబు అమావాస్యనా దెక్కినం జూచి జనులు చంద్రగ్రహణంబని భ్రమసేరు. శివవైష్ణవ దేవాలయంబులలో రక్తంబులు పుట్టేని. ఆకాశంబునుండి రెండు బంగారురెక్కల పక్షులు వచ్చి పురంబున వనంబుల సంచరిస్తూ వుండగా పాపాత్ములైన జనులు పట్టేరు. చంపమని జనులు లక్షోపలక్షలు కన్నులు కానరాక చచ్చేరు. తూర్పు పరమటా దిక్కు దాక యోజనప్రమాణ మయ్యాని. మహాద్భుతము లోకవరదినట్లు కనుపించేని. కొండలు ఘటాఘటా యని ధ్వని జేసేని. మరిన్ని నానాటికి వింతలు బుట్టేని. ఓహోహో ఆనందభైరవయోగి యింకా నీవు వీరభోజుండవై జనియించుము. ఆనందజయ్యారై పుట్టెదు నేను వీరవసంతరాయ వీరభోజవసంత వీరశేఖర వీరనారాయణ వీరశంఖవీరాది వీరబ్రహ్మ మనే నామంబుల అవతరించె నని యిట్లు జననంబై వారలు భూప్రదక్షిణంబు జేసి సమస్తమైన పరమహంస లాగుకొని తమతమ ప్రభావంబులు కనుపడని మహిమచేత శక్ర ధారు పాదుకలలో ప్రకాశింపుచు కొంతకాలంబు తిరుగుచు మహావీరబ్రహ్మమనే విశేషంబున్ను సంగ్రహించి అంజనీ మహాకాళి వెనుక పరిశంభుని తాళప్రమాణంబు లోగా వేసిన నవరత్నభండారంబు గ్రహించి అక్కడ తర్లి ఉద్యానవనమందు ఉన్న దేవదేవునికి తూర్పుభాగాన యాభై బారల నిడుపున కాలభైరవుని ముందర మహాశక్తి గర్భమందు రెండులక్షలున్ను యేనూరావ జాల దుర్గముమెత్తు అది గ్రహించి అక్కడ అర్థపీఠాశక్తి నడిచెత్తిన వున్న యాపుల గ్రహించి మురయందు వీరియొక్కరి గర్భ

మందు వున్న మూత్యములు గ్రహించి కొల్లాపురము నందున్న నిక్షేపాలు కొల్లలాది రత్నద్వీపంబున వున్న రత్నంబులు పరిగ్రహించి భూమియందు వేసిన నిక్షేపాలు భక్తులకు మొగచల్లుదురు. చతురంగ బలసమేతుండనై భూప్రదక్షిణంబు సేయుచు వచ్చి కాశీజేరి విశ్వనాథున్ని సందర్శించి పంచముఖుడై విశ్వనాథునిపతనంబు చేయుచు గజపతి గర్వం బడంచి అశ్వపతిని గొట్టి మరిన్ని తక్కిన రాజుల కొట్టించి కంచిజేరి అమ్మవారిని జయించి అందుండి వెంకటాచలమునకు వచ్చి వెంకటేశ్వరు జేరి అంతట పూర్ణ సింహాసనస్థుండై శార్వరిసంవత్సరచై తెలుగంలు సుఖంబున రాజ్యంబు చేయుచుందు నని యెవ్వరైనా మా నామ భక్తులైన వారు తలతురో వారికి మోక్షంబు అయ్యాని. భక్తిపూర్వకంబుగా పూజించి పంపించన వారికి అష్టైశ్వర్యమున్ను పుత్రపౌత్ర అభివృద్ధిన్ని మోక్షంబు కలుగజేయుదుము. అది తధ్యంబు॥

సీ॥ సకలార్థపరివార జనులు సేవింపంగ
నిగమార్థములు నొప్పు నగరిలోన।
మండపత్రయముల దండ కవ్వలిచెంత।
పూర్వమ్మృద్వీధికి పొడవుగాను।
పూర్వఖండలికిని వళవైన తావున
నాలుగుత్రోవల నట్టనడుమ।
నమరుబోధానంద మండపాంతర్గత
నంతవిజయాఖ్య కల్యాణవేది

యందు వెలయ స్వస్తిసమేతుడై వేదరీతి
నమర కన్యయు పిన్ననా డట్టు మరియు
మంగళస్నానములు జేసి రంగుమీరార
పెండ్లిపీటలమీదను ప్రీతిజెలగి॥

తరోజ॥ మంగళ ద్రవ్యములు మంత్రోక్తి దనర।
మంగళంబులు పాడ మరి నంగనలును!
మంగళతూర్యముల్ మహిమ జెలంగ।
మధుపర్కనర్కములు తత్వ మ స్వాది
సంగతి యదార్థములు జాడలుగాగ
స్వస్తి శారోహాణస్థలిపీఠమునను
సంగతిస్పర్శదివాభాషికములు
పరవిగా తేగ నేత్రసమదృష్టి నహర॥

(కాలజ్ఞానములోని ఉత్తరకాండలోని భాగము)

సంపూర్ణం.

ద్విపద

కాలజ్ఞానము

ద్వి ప ద

శ్రీవీరగురుపరబ్రహ్మణే నమః

దూతల గావింప కపిలుఁ డేతెంచి
హోమంబు గావింప హోమగుండంబు
భీమ దేశంబున పెడబొబ్బ లిడుచు
జను దేర నొక నిశాచరుని బుట్టించి
మనుజుల భక్షింపు మని వాని ననుప
భాద్రపదంబున పడమటి దిశను
రౌద్ర వేగంబున రహిని వసించి
పడమటి కరుదేర ప్రజలు భీతిల్ల
వడకుచు జను దేర వరుణుండు చూచి
యువరోషమూనను నత్యుగ్రత దనర
తవిలి హోమము చేయ దనర గుండమున
ముప్పదిరెండు మోముల శక్తి బుట్టి
మది నల్గి యాశ్వీజ మాసంబునందు
చెదరక యామీనళనిస్తమంబు
వీక్షించి దేవతావిభుడు మానవుల
భక్షింపు మనిపంప పటురౌద్రలీల
మేటిజీవుల బట్టి మ్రింగ నూహింప
గాటంబుగాను యుగాంతమై తోచ
చటులమై వృశ్చిక సంక్రాంతియందు
చటుల తత్కాంచవక్షంబున చేర్చి
వరుణదేవుని జూచి వసుధేశు డనియె
గురుతుగా లింగాలకొండకు పోయి
కడమ భైరవునితో క్రమ మెల్ల దెలిపి

వనిబూని యాదానవి యనునంకాళి
శక్తి వేవేగ వశ్చిమదిశ బంప
భక్తి దప్పక స్వామి పనులు గావింపు
మని నీవుచెప్పిన యీవిధం బింత
చని వాడు కాలభైరవునితో నవుడు
గట్టిగా నెరిగించి కాదంటి వేని
మనమున వీరధర్మజు పాదమాన
నిను సంహారించెద నిజమని పలుక
వరుణదేవుం డుగ్రవాక్యంబులకును
వెరచి మీారలు సెల విచ్చిన యట్లు
గావింతు ననుటయు నంకాలశక్తి
వేవేగ దా సెల విచ్చిన నదియు
నట దక్షిణంబుల కరిగి భూసురుల
మకరకుంభంబుల మాసంబులందు
కకవికలను మహాకల్పాంత మయ్యె
పడియేడ్చు మానవుల్ భ్రమయు మానవులు
కడు నేలబడి దుమ్ము గరచు మానవులు
బెదరు మానవులు తబ్బిబ్బుమాటలను
వదరు మానవులు జీవంబులు విడిచి
తొలగు మానవులు చిత్తంబుల నొంది
వలవించు మానవుల్ పలువిధంబులను
గుండెలు వ్రక్కలై గూలు మానవులు
తడయక పెదవులు తడుపు మానవులు
మరి భక్తజనముల మందిరంబులకు
శరణార్థులగుచు వచ్చెడి మానవులును
విశ్వమంతయు మహాభీతిని బొంది
తహతహ బాటున తల్లడించుచును

ఏడి నారాయణుం డేడి రక్షకుడు
ఏడి రాజోత్తము డేడి సుమంతు
డేడి సంక్రందను డేడి గురుండు
శివు డేడి మనమొరల్ చేరి రక్షింప
ఎం దున్నవాడోకో యెవ్వరు దిక్కు
కందళితానందకరుడైన శౌరి
రామధర్మజులకు రాదయ్యె కరుణ
ధీమసంబు వరుణదేవుండు మనకు
ఇచ్చిన అభయంబు ఎక్కడ పోయె
చచ్చినమీదట సౌఖ్యంబు లేల
కుశలవత్మ్మాపాలకుడు మహాత్ముండు
విశదంబుగా మమ్ము నేలు నటంచు
ఆశతో నుంటిమి అయ్యయో నేడు
ఆశలన్నియు నిరాశలై పోయె
సురపతి మము దయజూడలే దయ్యె
మరచి యున్నాడోకో మనయువరాజు
మనధర్మజుని దయావృత్త మెం దరిగె
కారణ మేగతి కాగల దొక్కొ
అని భక్తవీరు లున్నతి భీతినొంది
ఎనయంగ చింతించుచున్న యుత్తరిని
వినరావో భక్తుల విన్నపంబులును
శక్తియుపద్రవ జాడల ప్రజలు
యుక్తిదప్పిన రీతి నున్నారు నేడు
మన సురపతియైన మర్యాద లుంట
దని మీకు దెల్పెద నవుర బాగాయె
శాశ్వతం బైనట్టి సకలకార్యములు
అశ్విని గూడి వా డన్నియు మఱచె

చండాల్చి శమనుండు సతులతో గూడి
గండెక్కియున్నాడు కనగిరీ బొమ్మ
అప్పడంబుల రీతి నారగించుటకు
ఒప్పియుండినవాడు వరుణదేవుండు
వాయుకుబేరుండు వామదేవుండు
న్యాయంబు దప్పి యున్నారు సెబాసు
ప్రభువు కార్యము తేటపడజేయు వారు
విభవత్వ మిదియని తిని నృపాలుండు
గడగడవణకి యాకపిలమునీంద్రుఁ
నడుగ పైబడి యభినుతి చేయ
కరుణించి రాజును కౌగిట జేర్చి
ఎరిగింతు రాజేంద్ర యాసురపతిని
భక్తుల రక్షింప జనువుమీ క్షణము
శక్తికాములు నడలింపగా వలెను
అనుచు రాజేంద్రుని యధిపతి బిలచి
వనువుము వరుణుని పశ్చిమంబునకు
సేనాధిపతిని దక్షిణభూమి కనువు
మానితంబుగ సుమంతుని పూర్వదిశకు
పంపుము వాయువు నుత్తరమునకు
విశదంబు సెలవిచ్చి వీడ్కొని పంపు
తీవ్రంబునను మధ్యదేశంబునకును
నీవును నేను నీకపిలుండు స్వామి
వార లందరును పోవలె నని చెప్పి
పంపిన యప్పుడు పిలిచి వారలను
కవశాంబకంబులు ఘనరథం బొసగి
చను మన్న రాజుకు సద్భక్తి మ్రొక్కి
రామధర్మ్మలం కృపారసమున జనిరి

ప్రమదంబుతో సంధిపాటిల్ల నంత
అధికమా మేషసంగతి క్లాంచపక్ష
మది ప్రమదంబుతో ననుకూలమైన
సరలి నుత్తరమున బుట్టె నాపదలు
తారలు మూడు సందర్భించె నంత
భారమై యుత్తరభాగంబునందు
ప్రకటగోదావరిపర్యంతభూమి
వికటమై విపరీతవృత్తులు పొడమి
ఒక్కొక్కతిథియందు నొక్కొక్కకోటి
నుక్కణగును తొలి యుగ్రరాక్షసులు
ఆరెండు కలియగ నన్యోన్యకలహ
క్రూరస్వభావులై కూలెడి విధము
విషవాతములచేత విపరీతగతుల
విషయవాంఛలచేత విపరీతగతుల
విషయవాంఛలచేత వెరచి యెల్లెడల
మొదటి రాక్షసు లంక మూడు దిక్కులకు
పదియారుకోట్లు ఏబదిరెండువేలు
పదిమహాఖర్వముల్ పదియుపద్మములు
మూడు అక్షౌహిణుల్ నూరు ఆరునూర్లు
లక్షయేబదిమీద భక్షింప నొక్క
ఘడియలో చూర్ణమై కడు కృష్ణదాక
మడియుచు రావేళ మాధవుం డరిగి
ఇది మంచివేళ నీవేగు మటన్న
కదియుచు బడబాగ్నికొంత పెల్లార్చి
పాంచాననోద్భూతపావకజ్వాల.
లంచితదశదిశలందున బర్వ
పృథులదంష్ట్రాభీలభీకరార్భటులు

పృథి లెల్ల గప్పిన భేద్యమై దనర
శతయోజనములు విశాలమై రుచుల
స్థితి గాంచు కడుదీర్ఘ సింహ లల్లార్చి
కణగి దిగ్గనలేచి గర్జించి మించి
కమలాకళత్ర లోకైకరక్షకుడ
తెర గేది యన నాదిదేవు డిట్లనియె
గరిగరి రాక్షసగణముల నొడసి
పురములు పల్లెలు భూరిదుర్గములు
వరుస సంకరజాతి వర్ణ సంతతుల
గోకర్ణ సంభవకుసులవయ్యాళి
లోకులు పదునాల్గు లోకంబులందు
సకలచరాచరజంతుసంతతుల
కకవికలై దుమ్ము గర్వాగ తాను
దండించి ఖండించి తల లుత్తరించి
గుండెలు పగిలించి గుడ్లను పొడిచి
చెండాడు మని నాదిశక్తికి దెలిపి
పుండరీకాక్షు డప్పుడు ఇట్టు లనియె
బలవడి జీవుల భక్షించు నెడను
తలవక మద్భక్తతతుల నొక్కరిని
నైనభక్షించిన నపుడె నీతలలు
మానుగా ఖండించు మాకుమారుండు
గాన రాజేంద్రుని గని వంపు వడసి
పూని యొక్కడికైన పొమ్ము నిక్కంబు
రాజును మఱి యువరాజును గాంచి
మాయజవార్తలు మావారితోడ
తెల్పు వై శాఖంబు తెగిపోక మున్నె
మలయుచునై యష్టమంత్రుల గాంచి

తొలుత నీవార్తలు తోడ్తోప చెప్పి
మావారు చెప్పిన మర్యాదచొప్ప
త్రోప దప్పక పెడదోయి రాక్షసుల
సకలజీవుల నొక్క జాములోపలను
వికలంబుగా నీవు విరిచి భక్షింపు
ఏజాతివారైన నెవరైన గాని
ఏజాడ వారైన నేర్పడ జూచి
భక్తసంతతి పరంపరల బోనిమ్ము
భక్తులు గానట్టి పలుగాకి జనులు
వసియింప వలదింక వైలంబ పొమ్ము
కాంచీపురము దాక గైకొను సెలవు
పొమ్మని విష్ణువు భువనరక్షకుడు
తుమ్మరపురివీరదుర్గి కిట్లనియె
నీవు నీసేనతో యావేళ గదిలి
యావారణాసిపర్యంతభూములను
కదుపడి వేగ దిగంబరత్వమున
దడయక భువి నెల్ల స్థలములు వెదకి
బదరికాశ్రమభూమి పరికించి యవల
యుదధిపర్యంతంబు నున్న జీవులను
గడియకు పదికోట్లు కబళించి పేర్చి
గడియగడియకు నట్లు గావింపు పొమ్ము
పగల యూతడవవేల పదవద తూర్పు
చెగదొంద నెల్లూరు భేదింపవలయు
భాద్రపదంబున భద్ర నీవింక
రౌద్ర మేర్పడగ శ్రీరంగపట్నమ్ము
సప్తఘటంబుల సప్తదేశముల
ప్రాంతము కాదేలబందురు దాక

అటుమీద దేశంబు లరసి పోనీక
కటిలులఖండించి కొండలపొడవు
గన మొండెములు తోళ్లు గావింపు మనియె
నంతసంవత్సరం బరిగిన లక్ష్మి
కాంతుండు నూహించి గరిమతో నపుడు
వరకుమారుని జూచి వైకుంఠుడనియె
పలుసంధి శంకింప వలవదు మనము
జయముచేకూడ నాశ్చర్యంబు గాదు
కేశవస్వామితో క్రియ లెరిగించి
భాసిల్లు నీప్రియభార్యల మనిచి
రాజన్యపుత్రమిత్రాదులతోడ
రాజితంబుగ, యువరాజు మెప్పించి
పొలుచు దత్తాత్రేయ మునివద్ద కరిగి
కపిలమహాముని గాంచి వశిష్ఠ
విపులవిశ్వామిత్రవిభునితో నచట
భోరున వదికోట్ల మునులతో గూడి
హోమంబు గావింప హోమకుండమున
కామేశ్వరియు బుట్టు గగనంబు నిండ
పెళపెళనార్చుచు భేతాళసమితి
కదయంగ నుదయించు కపిలుని వలన
సెలవు గైకొని పంపు శక్తియోగమున
తలవ ఘోటకపర్వతంబుల దాక
నొకనాటిరాత్రి పత్యుంగ్రంబుగాగ
ఖలులను భక్షింపు గాసి బొందెదరు
భక్తగణంబుల పటుధర్మపరుల
బలభద్రుడనువాని బాడబపురికి
నంపు మువ్వారసేను డనువాని పిలిచి

పంపుమీ లంకలోన సమీపమునకు
అపరోక్షుండు చన నట తూర్పుదిశకు
కోపించి దైత్యుండు కల్వు డనువాడు
పదికోట్ల భటులతో వచ్చి క్రోధమున
కదనంబునకు నగ్నికణములు దొరగ
సేనాధిపతిదెస చెచ్చెరజూచి
సేనల నడిపించి చెలగి ముంగలను
అదుష్టదైత్యుల నందఱ బట్టి
నొక్కని పోనీక నుగ్రరాక్షసుల
చెక్కుచెక్కున దున్మి చెలగి కల్వుండు
తలచూప వెరచి యుద్ధతి పారిపోయె
మహిమీద నాషాఢమాస మేతేర
బహుజీవకోటికి బాధ మెండాయె
పిడుగు లద్భుతశక్తి పృథివిపై దొరగ
జడుల చందమున రాజన్యులు గదిసి
కలహించి యన్యోన్యకదనరంగమున
పొలసిరి వకము నిర్మూలనం బయ్యె
వసుధపై నెత్తురు వర్షముల్ కురియు
కసిబిసిగా ప్రజల్ గాసి చెందంగ
అంతకు నంతకు మిక్కుటం బయ్యె
వావివరుసలు దప్పి వాదముల్ బలిసి
పిలిపించు భక్తుల ప్రేమ బుట్టించి
జలజలోచను సన్నిధి కరుగవలయు
వలవ దాలస్యంబు వలదు నిక్కంబు
ఇలమీద శుభముహూర్తము రేపు గలదు
జనపతి యంత వైశాఖమాసమున
చనె సైన్యములతోడ శౌరి సన్నిధికి

చని యువరాజుతో సకలమంత్రులతో
తనరంగ సాష్టాంగ దండప్రణామ
మొనరించి సద్భక్తి మొగి సన్నుతింప
వనజలోచను డంత మనుమయత్వష్ట
శిల్పిదైవజ్ఞులు చేరి సేవింప
వేడ్కతో మునివరుల్ విబుధులు నడువ
పనిబూని చతురంగబలములు గొలువ
ఘనపర్వతములు వక్కజముగా దిగ్గ
దుందుభికాహళతూర్యనాదములు
అందంద మ్రోయ రయంబున గదలి
అక్కడక్కడ భక్తు లరుదెంచి మ్రొక్క
గ్రక్కున వారల కరుణించి దివ్య
దినకరశతకోటిదేదీప్యమాన
ఘనఘోటకము నెక్కి ఖడ్గంబు బూని
వీరధర్మజు డంత వేంచేయ నపుడు
శౌరి కుమారుండు సన్నిధి చేరి
కొమరొప్ప ముత్యాలగొడు గొప్ప బట్టి
ప్రమదంబుతో యువరాజు చామరము
వీవ దేవేంద్రుండు విమలగాంగేయ
తీవి రత్నము సురటియు బట్టి నడువ
నవలుండు పాదుక లందంద నీయ
దినకరసుతు డంత దివ్యాంబరములు
గొనితేర నందంద కోణపు డతుల
పాదుకల్ రయముగా బట్టియు నడువ
ననిలుండు పార్శ్వంబు నందంద చదువ
ప్రతిలేని భక్తితో వరుణు డత్తఱిని
నడుపంబు బట్టి మన్నన మీరి నడువ

పంపరివేళల పవనుండు గొలువ
చను దేర ధనదుండు చండకోదండ
మును దాల్చి ముందర మును మిడి నడువ
ఘనగదాదండ మక్కజముగ దాల్చి
వెనుక నీశానుండు వేడ్కతో నడువ
ముంగల నిరుపార్శ్వముల వెన్క తగిలి
సంగతితో భక్తజనములు నడువ
కపిలు డాదిగ మునిగణము లందండ
విపులభక్తిని నంత వేదముల్ చదువ
మనుమయాదులు కాలమర్మసంగతులు
గణుతింప నాళీకగర్భు డవ్వేళ
బహుశాస్త్రపద్ధతుల్ పలుమారు దలచ
నెమ్మిపై నెక్క సేనానియు రాగ
అతులమా ప్రీతి విద్యాధరాదులును
వాద్యసంగీతంబు లింపుగా పాడ
తడయ కరుంధతీ తరలాక్షు లంత
నలరెడు మంగళహారతు లీయ
వందిబృందంబు కైవారంబు సేయ
సందడి జడియగా స్వామి హెచ్చరిక
యనుచు కటుకులు నడువ నవనీశసుతులు
ఘనవృషసేనుండు కలుషభంజనుడు
చెలగి సాందీపుండు చిత్రాంగదుండు
బలభద్రు డాదిగా పార్థివోత్తములు
దగ నాయుధమ్ములు దాల్చి ముదమొప్ప
మొనసియు యువరాజు ముందర నడువ
కదిసి పర్జన్యుండు కార్తికేయుండు
సులభుండు రంభుండు సోమశేఖరుడు

ప్రబల సైన్యముతోడ పార్శ్వభాగముల
పదునాల్గువేలు నిర్భరవృత్తి నడువ
మాధవుం డరుదెంచి మహానందిచేరి
సాధుజనరక్షణోత్సాహియై మెఱసి
సిరిదేవిశిఖరంబు చెచ్చెర నెక్కి
యరుదెంచ హరియంచు నతివ లెల్లరును
మహిమాస్పదుండగు మాధవు గొలువ
సహజభక్తిని నమస్కారంబు చేసి
విందుగావింప గోవిందు డావేళ
కందర్పవైరిని కరుణ మన్నించి
వెడలి మార్గంబున విముఖు గావించి
ఫణిఘోటకము మారుపడి తటాయించి
కరవాలధారను ఖండించివైచి
ధరణి గంపింప దుస్తరమార్గములను
సాధించి శక్తిజీవపమెల్ల మాన్పి
వాదభేదుల ద్రుంచి వడిగ మణ్మాతుల
రావించి యటువిచారించి కొందఱని
కొందఱి నొప్పించి కొందఱి నొంచి
కొందఱి కొరడాల కొట్టి హుంకించి
కొందఱి దూషించి కొందఱి మోది
కొందఱి గుండెలు గుభ్ళుమోయించి
చిందరవందర చేసి సాధించి
అందఱి దవభక్తు లగునట్లు చేసి
నందేల కరుదెంచి నడురాత్రియందు
తడయక దైత్యుల తాళ్ళప్డు తెంచి
వడివడి నామార్గవర్ణ సంకరము
చెడిపోవుచున్నట్టి చెనటుల బట్టి

వడిగ ఘట్టలు చీల్చి వైరముల్ బాపి
శిరువెళ్ళ కానాల సీమలయందు
పరిపరివిధముల భక్తుల గాంచి
కడుగుర్గముల తాను కైకొని కదలి
యుడుగక వెడలి యహోబిళంబునకు
చనుదెంచి నరహరిస్వామిని గాంచి
పనిబూని యాకర్ణపాళెంబు కరిగి
మయునిచే పూజ లిమ్మశి గాంచి మించి
నయము మెప్ప నట దినత్రయము మున్న వెనుక
కపిలమునీంద్రు నాకర్షించి యున్న
విపులమున్నల్లికి వేంచేసి కదలి
కలహచూతకపురము కైకొని కదలి
చండిదిర్లకు చేరి సర్వేశ్వరుండు
అందు భక్తులతోడ నరసి మన్నించి
ఘనపడించినగరంబు గాంచి సరింబాక
యను నగరంబును నరసి భక్తులను
వీక్షించి యాకృష్ణవేణి దర్శించి
అక్షీణభటుల బిలాయుతశక్తి
మఱలించి కలధనంబుల నన్ని కడల
భేదించి వెడలంగ కుళలపవిభుని
వశము గావించి సద్భక్తుల కిమ్మ
శ్రీలం వెలయు నట్లు జేసె తత్సుతుడు
నెమలిగూడెమునకు నృపు డేగుదెంచి
రమణి దోడ్తోడ్కొనివచ్చి రహి పరోక్షునకు
వరములు గావించి వైళంబ కదలి
నరులెన్న భూసురనగరంబునకును
నరుదెంచి మృగశిరయును తలోదరిని

అందున్న దనవుడు ఈశ్వరు డనియె
అందఱకును మాద్రియం దున్నవారు
కేశవస్వామి సంకేతంబుతోడ
నందుండి మాధవుం డరిగి సలలిత
కపిలునిస్థానంబు గాంచి వెలయుంగ
వారాత్రి వేడ్క నిద్రించి మఱునాడు
పాళెంబు మగుడపేక్షించి యామీద
గిరిధరుండును పుష్పగిరి చేరె నంత
శ్రీరమాధీశు డాశ్రితవత్సలుండు
కారణకార్యసంకల్ప మూహించి
సకలదిక్పతులును సన్మునీశ్వరులు
సకలభక్తజనాళి సందడి గొల్వ
మనుమయత్వష్ట్రాదిమంత్రపుంగవులు
ననుమతి భావికార్యము విచారించి
తన తనూభవుని అద్భుతభుజాబలుని
గని కుశలవులను గావించు క్రమము
నూటొక్క భావలక్షణములు దెలిసి
మంగళస్నానసమగ్రానురాగ
సంగతి దీక్షాది చక్షణంబులకు
సమయి మేర్పడ బొందు శ్రావణశుద్ధ
షష్ఠీతిథిం భృగువాసరంబునను
మంచి దటంచును మయూ డెతిగించె
పంచమితిథిని దిక్పతుల భార్యలును
సుతబాంధుహితజనస్తోమంబుతోడ
మతిమంతులైనట్టి మంత్రులతోడ
ప్రకటితభూషణాంబరములతోడ
సకలవైభవముం జనుదేర వలయు

రప్పింపు మనవుడు రాజనందనుడు
నప్పుడు నాసుమంత్రావనీనాథు
కనుగొని సెలవిచ్చి కమలోదరుండు
మనమున నూహించి మన పరోక్షుండు
ఘను డతండిట కార్యఘటనగావించు
ఘనభుజాబలుడు సంక్రందనుం డతుల
తేజంబుచే మహాదేవసన్నిభుడు
రాజసింహుడు నృపరాజభూషణుడు
వాలాయముగ దైత్యవర్గంబునకును
కాలమృత్యువునైన కాలభైరవుడు
కపిలమహాముని కరుణ గైకొన్న
విపులమానసుడు వివేకభూషణుడు
నీ వెఱుగవు వాని నిజమహత్త్వంబు
దేవదేవుడు విష్ణుదేవు డెఱుంగు
ఏనెఱుంగుదు కొంత వినుపింతు వినుము
వానిజన్మస్థితి వాడు పూర్వమున
మూడుమూర్తుల తపంబునను మెప్పించి
వాడు గైకొనె దివ్యవరములు మున్ను
కాలకంఠుని నైన కమలాక్షు నైన
కాశికాధవునైన నాగేంద్రు నైన
ప్రమథుల నైనదిక్పాలుర నైన
సమయోచితంబుగ సాధింపగలడు
కడుభక్తి నాకాశగంగలో మునిగి
తడయక స్నానకృత్యము లెల్ల దీర్చి
చనుదెంచి కాంచనశైలాగ్ర మెక్కి
చలనంబు మాని నిశ్చలచిత్తు డగుచు
మారాకు ఎక్కించి మఱి రేచకంబు

పూరకకుంభకస్మరణ గావించి
పోడ విజృంభించియు నడినాళరంధ్ర
వివరంబు చెలగించి విడువక నిక్క
కుడియెడమలను మూర్కొని తటాయించి
హరిగూర్చి తపము గావింప లోకములు
గడగడవడకె దేవతలు భీతిల్లి
హరితోడ నెఱిగింప నత డేగుదెంచి
పరికించి శతదివ్యవత్సరంబులకు
నీయుగ్రతపమున నేను మెచ్చితిని
ధీయుక్తి వేడుము దివ్యవరంబు
అనిన కేశవు భవత్కరు డావేళ
జను లెన్న దేవరసన్నిధియందు
సకలకారణ ప్రయోజనముల యందు
నకలంకపతియగు నట్లుగా నాకు
వర మిమ్ము వేరొక్క వర మొల్ల ననిన
పరిపూర్ణకృపచేత వర మిచ్చె తొల్లి
అదికారణంబున నవనిపై వీడు
విదితంబుగా నివ్వు డుదయించె నంచు
ఉల్లంబురంజిల్ల నుత్సవవేళ
తల్లి మైనట్టి సీతాదేవి నాకు
వినిపించుటయు జేసి వీనిజన్మంబు
కనుగొంటి నయ్యా అఖండవిక్రముడు
నీమది మర్త్యుగా నిర్ణయింపకుము
స్వామికార్యము వీడు సాధింపగలడు
అది యీపరోక్షుని అవతారమహిమ
విని సుమంతుడు రాజవిభునకు మ్రొక్కి
యాపరోక్షుని చేరి యాలింగనమున

దీవించి ఇది దేవతాకార్య మిపుడు
గావింపు తపసులకైన దుస్తరము
అని తోడుకొని వచ్చి యధిపతియెదుట
నునిచిన కుశలవు యుత్సవ మంది
బంగరు పచ్చల పాలకి రొయిపగి
బంగారుభూషణాంబరము లొసంగి
అనఘాత్మచెన్నమాం బాదిగా గలుగు
వనితలతో నీవు వైళంబు రమ్మ
పొమ్మన కుశలవభూపాలునకును
సమ్మతితో నమస్కారంబు సలిపి
తత్వైభవంబున దనయింటి కేగి
యతివల కవ్విధం బంతయు దెలిపి
సతులతో హితులతో చనుదెంచె నంత
కపిలమునందున గని యువరాజు
తపసుల భక్తసంతతుల రావించి
వేవేగ తోడ్తోడ విబుధుల బిలిచి
కలయుంగ నాల్గుయుగంబులనుండి
యున్నట్టివారల నావర వేర్వేర
తరుణుల పుత్రమిత్రాదిసంతతుల
పదికోట్ల దేవతాభటులను బిలిచి
తడ వాలసించిన దండింతు ననుచు
వడరి పరోక్షుండు వలువతో పలికె
ధర వియత్తలరసాతలముల కరిగి
వటు పరోక్షుని సెల వంతయు చెప్పి
నీపుత్రపౌత్రుల నీబంధుజనుల
నీపత్నులం గూడి నీవు రమ్మనుచు
గదిమి తిట్టుచు పేర్చి గర్జించి పిలువ

పదపదం డని మహాభక్తుల కదలు
సకలలోకనివాససంఘంబు లపుడు
అకలంకభక్తితో నధికోత్సవములు
ఎన్నాళ్ళ కిచ్చె మాకీహము వరమ్మ
కన్నులపండువుగా జూతు మనుచు
వీరధర్మజుని భూవిభుని నందనుని
వీరధర్మజు నాగవిభుడు వరోత్తు
వీరుల జూచి సందేహింప వలదు
అన వల్లె యని వాడు హరి యాజ్ఞ వడసి
మాన్యుల రావించి మునుల రావించి
కపిలమునీంద్రుని గని కేలు మొగిచి
తపము ఫలించె నాలస్య మింకేల
అని పల్క శిష్యుని బుద్ధికి మెచ్చి
శతయోజనముల విశాలమైనట్టి
తతమౌ త్రికోణంపు కుండాంతరమున
ననలం బ్రతిష్ఠించి అమ్మౌని వరులు
హోమరార నయ్యగ్నికుండమధ్యమున
నలనొప్ప నాహుతుల్ వహ్ని కర్పింప
చెలరేగి దహనుండు చిటపటార్భటుల
వరతర బ్రహ్మాండభాండముల్ పగుల
పెటపెట మని గిరుల్ బెగ్గిలి నిగుడ
భుగభుగమంటలు భూనభోంతరము
వితతమై నతి మంటవితతి చిట్టెగసి
కడువడి సత్యలోకంబును గడచి
తుదితుదినుండ వీధులు సాగిసాగి
కడువడి దగ నాలుకలు కోసికోసి
అమ్మయి మంటలు నఖిలలోకములు

భయపడ నొప్పార పటుజవోన్నతుల
ఘోటకారూఢుడై గోవిందు డపుడు
గాటంపుఖడ్గ మగ్రంబుగా బూని
పరిపూర్ణకృపతోడ భక్తజనాళి
జయజయశబ్దముల్ సజ్జనుల్ పలుక
రయమునతనకొమరుల కిట్టు లనియె
మంగళస్నానముల్ మరి చేయవలయు
సంగతుల్ దొరసి నిశ్చలవృత్తి బూని
కావింపు మనవుడు కరము లు మొగిచి
శతమఖు డనలుండు శమనుండు నిరృతి
ప్రతిలేని యావరుణుడు పవనుండు
యక్షాధిపతియు నీశానుండు వారి
సతులతో హితులతో చటులమంత్రులతో
సేనాధిపతులతో చయ్యన వచ్చి
పదియారుకోటుల పదిరెండు వేలు
వదలక రాజుతో వహ్నిలో పడరి
ఆనలుడు బ్రహ్మండ మంది మండగను
కుశలవపతిగని వహ్ని యుజడిసి
హరికుమారుడు వీడు అలవిగా దనుచు
గరిమ కృశానుండు కడుచల్ల నయ్యె
జలధిలోపల నీడు చందంబు తోచె
సలలితకుశలవపద్మావల్లభుండు
సకలమంత్రంబులు శౌరిసత్కృతను
అకలంకముగ పదియారుఘడియలను
ఆకుండమధ్యంబునందుండ వారు
బాగొప్ప వీక్షించి పద్మలోచనుడు
వలనొప్ప నీతి దివ్యజ్ఞానదృష్టి

కులశీలదాక్షిణ్యగుణవరూధర్మ
ములు నీతిమార్గముల్ మూడుమూర్తులకు
నలవిగానట్టి మహామహత్త్వములు
శతసహస్రములు లక్షలు కోటివేలు
ప్రతిలేనిఖర్వముల్ పద్మపద్మములు
మదనసౌందర్యమున మానినీమణులు
సదమలపతిభక్తినత్యోన్నతులను
పరిపూర్ణసత్కళాభావుల జేసి
జలజాక్షు డరుదెంచె సత్కుమారకుని
ఆలింగనముచేసి యాసుమంతాది
శీలవంతుల కటాక్షించి వేవేగ
నందలి దోడ్కొని హరిసంతసమున
నందడింపుచు దన సతులునుదాను
చనుదెంచి రచ్చటి సన్నుతుల్ మెచ్చి



శ్రీవీరధర్మజస్వామి విజయంబు
మహిమభారతి చెప్పెద భవిష్యంబు
విన్నవించెద నేను విశదంబుగాను
చెన్నొంద వినరయ్య చెవులపండువుగ
కమలాలయం బెడలి కమలనాభుండు
రమణీయమణి గూడి రామధర్మజులు
కదలివచ్చెడు జూడ కలికిరూపమున
ముదమందుచుండును మూడులోకములు
నలువంకరథములు నాలుగుకోట్లు
పదునెనిమిదికోట్లభటవీరవరులు
పదములు పాడుచు పద్మినీస్త్రీలు
ముప్పదిమూకోట్లు మూకలతోను
వీరగురుడు వచ్చి యానందముగను
ముత్యాలఛత్రముల్ ముందర గొలువ
సత్యాత్ము లదిచూచి సంభ్రమందెదరు
భేరి వేయించేరు భీకరముగాను
ధారుణిలో ప్రజ తల్ల డిల్లగను
భానునందికి వచ్చు భక్తవత్సలుడు
భానుమండలపతి పాలించు జగము
అటమున్న వీరభోజాదినాయకులు
కృతయుగధర్మంబు భారంబుబూని
అమలనాగస్థలమందున దివ్య
యోగమార్గంబున యోగీంద్రు లెల్ల
నొసగుచు దివ్యాస్త్రయాధంబు లంది
వసతిగా పదునాల్గు వర్షంబు లచట
చనిన పిమ్మట నాదికర్తని పంపు
శాసనంబున నరుల్ చింతనచేయు

కాలజ్ఞ లోనరించు గతి కానలేక
మూలంబు తెలియక మూర్ఖులైనగులు
గురుధర్మములు లేక కుటిలమానవులు
తిరుగుచుందురు, దివ్య దేశంబులన్ని
చెడిపోవువారల చేపట్ట లేక
గడచిపోవుదు గనుమానంబులేక
మారివంపున కొంతమంది మడియుదురు
పాతికపాలు భూప్రజ సత్యజనులు
నియతిజ్ఞు లెల్లరు నిలిచియుండెదరు
తామసం బెడలించి తగ దినకరుడు
క్రమమున నుదయించు గతి వీరభోజ
డమిత తేదంబున నానందమునను
ప్రమదంబుతో రాజ్యభారంబు బూని
కృతయుగ ధర్మాలు కవులెల్ల మెచ్చ
శతహిశసంఖ్యావర్షాలు పాలించు

శ్రీవీరబ్రహ్మగురుబ్రహ్మణేనమః

బ్రహ్మార్పణమస్తు

కాలజ్ఞాన సౌజన్య పత్రికలు

కా ల జ్ఞా న ము

1వ సౌజన్య పత్రిక

(శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిసంసార గృహమందు పుట్టపై పీఠములో పరీధావి సంవత్సర (1912) కార్తిక బ౧౩లు శుక్రవారం రోజు పూజారి రామయ్యగారు పూజ చేయుచుండగా వారికి కన్పించిన కాలజ్ఞాన తాళపత్రము).

ఈ పత్రిక రక్తాక్షీనామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ ౧౦లు నాడు ఉత్పత్తి అయినది. కనుక బదరికాశ్రమమందున్న మహాఋషులు, యోగులు, మునులు, మహాపురుషులు వీరయోగి, రామయోగి, నాగయ్య శివచిదంబరస్వామి మొదలైన ఘనులు ఆనతి యిచ్చినారు. కనుక మహానంది శ్రీశైలపర్వతము మీద తపస్సుచేసి ముప్పదిమూడు కోట్ల దేవతలచేతను, మహామునుల తోడను వరము తీసుకొని సిద్ధప్ప అక్క-నాగమ్మ. కనకదుర్గాంబ వీరు మొదలైనవారు ఆశ్వయుజ శుద్ధ ౧౦లు దశమినాడు నందికొండకు ప్రవేశించినారు ఇక కొంతకాలము నకు భూమి పరిపాలన చేయపత్తురు. అని ముగ్గురు మూర్తులకు (త్రిమూర్తులు) శెలవు ఇచ్చినారు. ఇక తడవులేదు. త్వరగా వచ్చేరు. గనుక యీ వృత్తాంతము వ్రాయవలసి వచ్చెను. ఇంకా వెనుక మంచి కవివెలం వ్రాయించి పంపిస్తూయున్నాము. ఓయీ! మానవులారా మీరు పాపకార్యములకు జడియకుండా వున్నారు. ఇంకా వకచిత్రము పుట్టెని. క్రోధినామ సంవత్సరము మొదలుకొని ఉత్పాతాలు పుట్టేని. ఢిల్లీ వారు తరలి ఆనెగొందికి చేర వచ్చెదరు ఎరవారిని ఏనుగులచేత త్రొక్కించును. తొమ్మిదిమూరల ఆజానుబాహులు వచ్చేరు. అందరిని పట్టి కోసేరు. ఆకాశమందు వాక్కు వాక్కుమని శబ్దముపుట్టేని. ఆకాశమందు నాల్గుచుక్కలు ఎర్రగాను ఎద్దు ప్రకాశముగా వకటి వెళ్ళివచ్చిన అవి చూచినవారు వెతపడచచ్చేరు. దక్షిణమందు వక వింతపుట్టేని. పడమట మార్గమందు ఉత్పాతము పుట్టేని. ఢిల్లీవారు

తరలి ఆనెగొందికి చేరవచ్చేదరు. అదివరనుండి ఉరుములు, పిడుగులు, పడును. తూర్పు మార్గమున ఉత్పాతమైన శక్తితల ధూళియై పోయ్యాని. యావ్వనమైన వృక్షం వచ్చేవనిపించి వింత వింతలు చూపేని. ముగ్గురుమూర్తులు వచ్చేరు. మూలబ్రహ్మాం పలికేని ఎనిమిది మూలల శక్తివచ్చేని. పాపాత్ములపట్టి కట్టికోసేరు. అగ్నిలో వేదం పుట్టేని అగ్నిలో లేచినవారు వచ్చేరు. వీరబ్రహ్మాం అప్పుడువచ్చేని. కులగోత్రాలు లేవని వేదశాస్త్రములు వచ్చేని. షణ్మతాల నామంకల వారు ప్రతిష్ఠకువచ్చేరు శాపం విముక్తి అయ్యాని. పంచబ్రాహ్మణులు వచ్చేరు. వీరబ్రహ్మాం నిలిచి చేరుదురు. నగరపాటికి ఉత్తర భాగమందు ఏకఋషి పుట్టేని. ఆయనతో కూడ అనేకఋషులు పుట్టెదరు. ఆకాలమందు దినారాత్రిళ్ళు లేకుండును అక్కడపుట్టె ఉత్పాతములు లెక్కలేదు. దక్షిణమందు మెరసేని. ఉత్తరమందు ఉరిమేని. పిడుగులు పడును అష్టదిక్పాలకులు అల్లకల్లోలమై దేశములు తల్లడిల్లి రాజులు రాజ్యములు విడచి ప్రజలు పరభూమలకు చేరుదురు. తల్లి ముఖము బిడ్డ, బిడ్డ మొఖము తల్లి చూడక నష్టమైపోదురు. ఈశాన్య దిక్కునుండి పిశాలి వచ్చేని. విప్రులు మూర్ఛలు పొయ్యేరు వింత వింతలు పుట్టేని. అప్పుడు శివుని కంట మిణుగులు రాలును. పార్వతి నయనాల నీళ్ళు కారేని శ్రీశైల శిఖరమందు నిప్పులు ధ్వనిరాగా విని ఆకాశమంతయు వాక్కు మనే ధ్వని పుట్టేని. వీరభోగవసంతరాయులని దినంపిలుస్తూ వచ్చేని. పల్లెలపట్నాల రక్తవర్షం కురిసేని. వీరభోగ వసంతరాయులు భూలోకానికి వచ్చే కాలమందు పుట్టె కార్యాలు, అమావాస్యనాడు చంద్రోదయ మయ్యాని. పుష్పముల వాన కురిచేని. అనిచెప్పి స్త్రీలు పడులలో జోలలు పాడెదరు. భూమి నిరామయంగా వుండే కాలమందు తండ్రి బిడ్డలకు అన్న చెల్లెండ్లకు అత్తల్లుండ్రకు స్మశానమందు లగ్నం నిశ్చయం చేసినారు. ముండమోపులు ముత్తయిదువులయ్యేరు. ఇందుకు సందేహము లేదు. దక్షిణ మార్గంనుంచి వక వైష్ణవుడు పుట్టి వచ్చును. జనుల సంహరించును. పాశాంకుశాలు

వచ్చును. గంగోదకం కురియును. అయిద్దాయివారి ప్రమాణం గెలిచేని. అయిదుయేండ్ల నాగయ్యా వేదము చదివీని. రాజులతో వియ్యమందేరు. పెండ్లి కొడుకును చేరవచ్చేరు. విజయ నగరం విస్తరించేని. బనగానిపల్లె మహాపట్టణ మయ్యేను. ఈ ప్రకారం కాబోవు చున్నది. గనుక యీ యోగం విచారించి వ్రాయవలసి వచ్చును. ఇంకా వకనాడు ఆకాలశక్తి పుట్టును. భూమి మీద నడుచును. మట్టి మిద్దెలు కలిగినవారు మారణమై పొయ్యేరు. ప్రజలు కూర్చున్నవారు కూర్చున్నట్లు పడుకొన్నవారు పడుకొన్నట్లు మాట్లాడేవారు మాట్లాడుతునే ముఖాన నోటిలో పుండ్లుపుట్టి చచ్చేరు. ఈలాగున నష్టమైపోదురు. ప్రజలు ఆకురాలినట్లు రాలుదురు. భూమిమీద నున్న నిర్జనుల ధనం శ్రీశైల పర్వతముమీద చేరును. నరులలో వైరము మీద తర్కము నడును. పంచముఖ బ్రహ్మ అప్పుడు వచ్చును. వారితో సంభాషించును. తిరుగా రాయలు సింహాసనం చేరబోయేరు. ముగ్గురు నరులకు గండకత్తెర ప్రమాణం చేయవలసి వచ్చును. పదివేల పదముగ్గురు పరబ్రహ్మ వంశమందు ఏక అవుపాసనతో పట్టుబడుదురు. వీరభోగవసంత రాయలు ఆహోబిళమునందు ఉత్పత్తి అయ్యేని. పుణ్యపురుషులు హెచ్చరికపడి దాని తెలుసుకొని మార్గంబుపట్టుకొని ఆజాతకానికి చేరవచ్చేది. కాలము సంఖ్య ఇంకామీకు తెలియదు. చూచినవారు చూచినట్లు విన్నవారు విన్నట్లు స్త్రీలు బాలురతో లేచివచ్చేది. రాక గర్వాంధకారులై వుంటే వికారస్వరూపమైన శక్తి వచ్చును. అందరిని దువ్వాలు చేయును. తరిమి తరిమి కొట్టును. కొట్టి కొట్టి కోయును. అగ్నిస్నానం చేయించును అంభోయని అరపించును. కేని బాధలు పెట్టును. ప్రయాస చేసును. యమబాధలు వచ్చును. ఏటిలో బడద్రోయును. నిఖరము వెళ్ళదీయును. పంచశక్తులు వచ్చును. అన్నాళించి ప్రమింగును. నల్ల గాలి వచ్చును. ఆమీదట బొబ్బలు పుట్టును. అష్టాదశ వర్ణాలవారు వకచోట నీళ్ళు త్రాగుదురు. నాల్గుజాతులవారు వకజాతియై యుందురు. యీలాగున కాబోవుచున్నది. యోగం తెలుసుకునే

వారు తెలుసుకొని హెచ్చరిక పడి వస్తూవుండేది వచ్చినవారికి యమ బాధలు తప్పును. పుణ్యపురుషులై గురుచెంత చేరుదురు. వారికి యమ బాధలు వుండవు. పాపాత్ములకు చింతలు పుట్టును. పుణ్యాత్ములకు భక్తి పుట్టును. దోషులకు అపోహాలు తోచును. అమ్మలక్కలకు అంతవింతలై వుందురు ఇందుకు సందేహము లేదు. ఆ వీరభోగవసంత రాయులు వుండే క్రమము చెప్పేము. సువర్ణచ్ఛాయ బోలినవారు. విభూతి తిలకము ధరించినవారు. యోగదండము పట్టినవారు కాని వస్త్రాలు ధరించినవారు. వజ్రాల పాదుకలు తొడిగినవారు. మూల బ్రహ్మం అతడు పుణ్యపురుషుడు నూటాఎనిమిది సంవత్సరములు రాజ్య పరిపాలన చేయును. వారిసాంప్రదాయకము వారు వెయ్యేండ్లు ఏలుదురు. ఇందుకుసందేహము లేదు. పూర్వము నడచిన యోగఫలము సమసిపోయి నకార్యాలు చెప్పేము అప్పుడుపరబ్రహ్మ వంశము ప్రఖ్యాతి చెయ్యవలెనని ఆదికాలమందు కాశీలో ఉత్పత్తి అయివచ్చిన భూమిలో వున్న వంశమువారిని ప్రఖ్యాతి చెయ్యవలెనని బెంగళూరు అయ్య అనే మహాత్ముడు శాపం యిచ్చె గనుక ఇంతమటుకు జరిగెను. ఆ పుణ్యపురుషుడు నూటాతొమ్మిదియేండ్లు మూడు దినములున్న అఘోరమైన తపస్సుచేసి శాపం విముక్తి చేసుకొని సమస్తము పంచ ముఖ బ్రహ్మమె భూమి పరిపాలన చేయువస్తూ వున్నాడు. ఇందుకు సందేహంలేదు. యీ మహాత్యము ఎవ్వరైనను హాస్యము చేసినవారికి వచ్చేకీడు చెప్పేము. వంక శిఖలవారు వచ్చేరు. వచ్చినవారు చూతురు, పట్టిపట్టి కోసేరు. అట్టిహాస్యము చేసేరు. వీరగురుని ప్రార్థన చేసేరు వీరబ్రహ్మము అప్పుడు వచ్చును మూర్ఖుల ముక్కు కోసేరు. ముప్పు తిప్పలు పెట్టేరు. గట్టిగామానవులు మ్రగ్గేరు. కోళ్ళు, నక్క వచ్చేని. వచ్చి మానవుల మ్రొక్కిని బండిమీద కోడి వచ్చేని. దానిరెక్క విసరుకు లక్ష చచ్చేరు. దానికూతకు కులక్షయమై మానవులు గట్టిగా మ్రగ్గేరు ఇందుకు సందేహము లేదు. ఇకనైన జ్ఞానము తెలుసుకొని కనుగొని యుండేది. ఈమహాత్యం అయిన క్షత్రిక బ్రహ్మ క్షత్రియ,

వైశ్య, శూద్రాదులు మొదలైన వారు ఈ పత్రిక చూచిన తక్షణ మందు కన్నుల కద్దుకొని ధూప, దీప నైవేద్యాదులనుంచి వడపప్పు పానకము చేయించేది. పంచ వాయిద్యాలతో కూడ నాలుగువీధులు ఊరేగింపు చేయించేది. బదులు పత్రికలు వ్రాసివుంచుకొని అవల గ్రామాదులకు పంపించేది. శుక్రవారంనాడు సముద్ర స్నానంచేసి ఆసముద్రతీర మందు మహాశక్తి దేహమున్నది. ఆశక్తిదర్శనం చేసుకొని తిరుగా వచ్చి వక విభూతిపండు వక కళికము పెట్టి హోమగుండం త్రొవ్వుకొని యీ పత్రికలగుండా పూజలు చేస్తూవున్నారు. త్రికాలముల యందును అందరు పూజలు చేస్తూవుండేది. ఎవ్వరు పూజలు చేస్తారో వారిని రక్షింతును. చేయనివారు అక్క-ధర్మము చేయనివారు. దానధర్మాలు చేయనివారిని అక్క-నాగమ్మ విచారించును. ధర్మం చేసినవారు వక రిని దూషించనివారు వకరి సొమ్ముకు ఆశపడనివారు పుణ్యపురుషులై వుందురు. ఇందుకు సందేహము లేదు. భగవంతుని ధ్యానసంపన్నులై వుండేది.

సమాప్తము

2వ సౌజన్య పత్రిక

(శ్రీ ప్లవనామ సంవత్సర (1961) చైత్ర శుద్ధ౾లు సౌమ్యవారం పగలు 8 గం॥ లకు కందిమల్లాయపల్లె శ్రీవిరాట్ పోతులూరు వీర బ్రహ్మేంద్ర స్వాములవారి జీవసమాధి ఉత్తర భాగమున స్వామివారి పాదుకా సన్నిధానమున మఠాధిపతులు శ్రీ శ్రీనివాస స్వాములవారికి లభింపబడిన తాళపత్రము.)

ముందు ఒకనాడు దేవలోకమందు ముప్పదిమూడుకోట్ల దేవత లున్ను, నలువది తొమ్మిదివేల మునులున్ను, గరుడ, గంధర్వ, సిద్ధ, విద్యాధరులున్ను, సత్యగాగ, వీరభద్రస్వామిన్ని, ద్వాదశాదిత్యులున్ను వీరు మొదలగువారిని పిలువనంపించి దేవేంద్రుడు ఆజ్ఞాపించిన వైనం యేమంటే.

ఓ దేవతలారా! ముందు భూలోకములో పాపము మూడు పాళ్ళున్ను, పుణ్యము ఒకపాలున్ను నడుస్తూవున్నది. దుష్టులధికమై ధన మదాంధముచేతనున్ను గర్వాభిమానులై పెద్దతనం తెలియక నీతిదప్పి దుర్నీతులై వావివర్తనలు లేక గర్వించి యున్నందుకు ఇందుకు యోచన ఏమిచేస్తూవున్నారని అడుగగా ఇంద్రునితో సురులు విన్నవించిన వైనం ఏమంటే ఓ దేవేంద్రా! నీకు తెలియని యోచన మాకు ఏమి తెలి యును. కనుక అయితే మాకు తోచినంతమాత్రం విన్నవం చేస్తూ వున్నాము. దయచేసి వినరయ్యా! కలియుగంలో ఇదివరకు ఎక్కువ పాపం లేదు. ఇప్పుడు దుష్టులు అధికమైనందున వాండ్లను శిక్షించను ఒక పుణ్య పురుషున్ని పుట్టించకుంటే భూమి నిలువనేరదని దేవతలందరు చెప్పగా విని దేవేంద్రుడు సమ్మతించి దేవతలను వెంటబెట్టుకొని వైకుంఠమునకు పోయి శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారికి సాష్టాంగ నమస్కారములు చేసి స్వామీ! పరశురామా! ఆదిమధ్యాంత రహితా! అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా! భూమిలో దుష్టులధికమై నందున

చిన్నతనం పెద్దతనం తెలియక నీతిదప్పి దుర్నీతులై శ్వేతముఖుల రాజ్యం అయిపోయినందున భూలోకం నిలువనేరదు. పైగా కలియుగ ప్రమాణము 4లక్షల 32వేలు కనుక ఇదివరకు చెల్లుపోయినది 4వేల 992 ఆయెను. ఇంతలోగా పాపము మూడుపాళ్ళున్ను పుణ్యము ఒక పాలున్ను అయినది. కాబట్టి భూదేవి ఓర్వలేక దేవతలందరూ చెప్పగా విని శ్రీమన్నారాయణమూర్తి చెప్పినవైనం ఏమంటేః నేను బూలోకమున కాశ్మీరదేశం ఏలే జయసింగు మహారాజుకున్ను, అతని భార్య తిలకాంబ అను మహాపతివ్రతకున్ను పుత్రుడనై జన్మించి దుష్టులందరిని పరిహారం చేస్తూవున్నాను. మీరందరు మాకు జయప్రదం కోరండి. ఇదిగాక సాంబశివుడు చిదంబర దీక్షితులవారున్ను రామయోగి అయ్యావారున్నైన్ను అవతరించినారని చెప్పగా విని సాదృశ్యంగా దుష్ట నిగ్రహ శిష్ట పరిపాలన చేసే నిమిత్తం కనకదుర్గాంబను పుట్టించి వారివారికి వినిపించి తమ నిజస్థానములకు పొమ్మని, తాను కాశ్మీరదేశం ఏలే జయసింగు మహారాజుకు అతని భార్య తిలకమాంబ అనే మహాపతివ్రతకున్ను పుత్రుడనై జన్మించెదను. అప్పుడు నవగ్రహములు శుభస్థానమందు వుందురు. వారి శరీరం పులకించి మూర్తినుంతుడాయెను. కాళయుక్తి నామ సంవత్సరము మకరరాశి యందు ఈశాన్య దేశానకు గౌతమీ తీరమందు కేదారిక వనములో వక ఉత్పత్తి బెళము ఆయెను. అబిళములో యీ బాలుండు దిగిఅక్కడవున్న మహాత్ములనందరిని దరిశనం చేస్తూ నిలబడివుండగా మహాత్ములు కనులు దెరచి చూచి ఈ బాలుండు ఎవరోయని యోగదృష్టితో నిదానించి చూచి ఆదినారాయణమూర్తి ఈప్రకారం అవతరించినారని తెలిసి సంతోషాంతరంగులై వారిని పూజించి ఓయీ! రాచకుమారుడవు నీవు ఈభూలోకము ఏలేకొరకు నారాయణాంశముచేత కాశ్మీరదేశం ఏలే జయసింగు రాజుకున్ను అతని భార్య తిలకమాంబ అను మహాపతివ్రతకున్ను, పుత్రుడై జన్మించి ఏనూరుకోట్ల భూమండలం ఏలే ఏకఛత్రాధిపతివై యేలబోతూ వున్నావు. నీనామధేయం ఏమంటే వీరభోగవసంతరాయలు అని చెప్ప

గావిని ఓ మునులారా? నామీద కటాక్షించి సకలవిద్యలు చెప్పన్నారు భావలు ధనుర్వేదాది విద్యలు నేర్పమని అడుగగా ఆమునులు సంతోషించి సకలవిద్యలు నేర్పిస్తూవుండిరి. అంతట కొండిరాయనిలో రామనగరమందు మునుగోటి అగ్రహారములో రామయోగి పుట్టి పెరుగుతూ వుండెను. ఒకనాడు రామయోగి అయ్యావారి సముఖానకు వచ్చి (చిదంబర దీక్షితులు) పూజించి నమస్కారము చేయగా ఓయీ చిదంబర దీక్షితులవారు ఈభూమి సరిపాలనము చేసే నిమిత్తార్థమై అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండైన శ్రీమన్నారాయణమూర్తి కాశ్మీర దేశం ఏలే జయసింగు రాజున్ను. అతని భార్య తిలకమాంబఅను మహా పతివ్రతకును పుత్రుడై జన్మించి ఈశాన్య దేశమున సకలవిద్యలు నేరుస్తూవున్నాడని నాతో నారదమహాముని చెప్పినాడు గనుక మన మందరమున్ను అవ్వారి సముఖానకుపోయి అక్కడున్న దివ్యతేజోమంతుడైన బాలుని జూచి వస్తామని వారిద్దరు బదరికాశ్రమమునకు బోయి అక్కడవున్న దివ్యతేజోవంతుడైన బాలుని జూచిరి. ఈబాలుడు భూమండలము ఏలేకొరకు వీరభోగవసంతరాయులున్ను, రామయోగి అయ్యావార్లున్ను, చిదంబర దీక్షితులవారున్ను మీరు ముగ్వురు మూడు రూపంబులును అవతరించినారు. చైత్రశుద్ధ సోమవారంనాడు రాత్రి నేను లేచివస్తూనాన్నను. నేను లేచివచ్చేవరకు పాపాత్ములందరు నష్టమై పోదురు. శ్రేష్టులు మాదరికనం చేసుకొని సుఖంగా వుందురు. పాపాత్ములు ఏలాగు నష్టమైపోదురంటే అన్యోన్య కలహములచేత నశింతురు. కొండల శిఖరముల మీద మంటలు కనిపించును. ఇదిగాక వక ఉత్పాతమైన కనకదుర్గాంబను పుట్టించి దానిచేత కొందరు నశింతురు. గుళ్ళల్లో వున్న దేవతల కనుల్లో ముత్సవము లధికమౌను. గ్రామాదుల మీద నాట్యమాడుదురు. ఆలాటి వేళల్లో పాపిష్టుల మనస్సు చంచల మగును. మల్లికార్జునస్వామి జనులతో దుష్టాంతరముగ మాట్లాడును. అట్లా కొందరు నశింతురు. వీరభోగవసంతరాయులు భూమి పాలించవస్తాడని జనులు వాడుకొందురు. వడగండ్ల వానలు

అధికమై కురుచును అందువల్ల కొందరు పళింతురు కాంచీపురి కామాక్షమ్మ దక్షిణరాజ్యం జనుల నష్టం చేయును. కర్నాటకదేశానికి కాళికా దేవిన్ని తురకాణ్యానకు దుర్గిన్ని, అరవదేశమునకు వీరభద్రుడు, నందిరాజ్యమునకు నాగేంద్రుడు, బాలుర మొదలుకొని వృద్ధులవరకు పాపాత్ములను నష్టం చేయును. అర్ధరాత్రివేళ కాకులు కూయును. వింతలు అధికమవును. దుష్టుల నోళ్ళలో ముల్లేలు (పురుగులు) పడిచత్తురు. పగలు ఆకాశాన చుక్కలు కన్పించును. నాల్గు దిక్కులున్న ఆకాశాన అంధకారమై ధ్వని వినబడును. అందున కొందరు పళింతురు పక్కలు, పమిడికంటెలు రాత్రి పగళ్ళు కూయును. నీళ్ళలో జలజంతువులు అన్నియును భూలోకానికి వచ్చి చస్తిమని కూయును అందున కొందరు పళింతురు. శ్రీశైలమునకు ఒక మొసలి వచ్చి భ్రమరాంబ గుడిలో మేకకూత కూసి మరుగై పోవును. అందున కొందరు పళింతురు. శత్రువులు బెబ్బులులై ప్రజల కరచి చంపును. కుమారస్వామి గుడితలుపులు తీసినా రాకుండా మూసుకొనివుండును. వినగాలిచేత కొందరు పళింతురు. సూర్యమండలము నుండి ధణ ధణమని భూమిలో పడును. మల్లికార్జునస్వామి కన్నులలో నిప్పులు రాలును. బసవేశ్వరుడు గడ గడ వణకును. ఆకాశాన దేవతలు పలుకులు పలుకుదురు. వారి వారి వాక్కుల శబ్దము పుట్టును. అందున కొందరు పళింతురు. కొక్కరాయులు ఏలూరు అరణ్యములో నష్టమై పోవును. తిరుపతి వెంకటాచలపతిగుళ్ళో మేకులు జారబడుదురు. కపిధ్వజంలో ఝూంకారనాదము పుట్టును. జగమంతయూ వణకును. గరుడధ్వజం విరిగి నలుదిక్కులకు పడును. తిరుపళ్ళూరు వీరరాఘవస్వామికి చమటలు పట్టును. జగమంతయూ నష్టమై పోవును. లక్ష్మీదేవి కన్నులలో నీరు కమ్మును. వినాయకుని మంత్రం ఊర ఊర చదువుదురు. నీళ్ళలో స్త్రీలు జోలలు పాడుదురు. కనుల్లో రక్తము కారును. దండిస్థలాలన్ని తురకల పాలై పోవును. పెద్దపెద్ద తురకలంతా పెద్దపెద్ద గోరీలు కట్టుదురు. సమస్త జనులంతా వీరబ్రహ్మము

గారి చరిత్రములో తగులుదురు. అమవాస్యనాడు చంద్రుడు బుట్టును. ఆకాశము ఎర్రపడును. అష్టాది గోకర్ణంబులు ఆజ్వరించును. పట్నా లలో గ్రామాలలో వనములలో రక్తవర్షము కురియును. పట్నాలలో లక్ష్మీదేవి దుఃఖించును. వీరభోగవసంతరాయులు వస్తున్నాడని భూదేవత పలుకును. సముద్రాలు ఉప్పొంగును. వెనుక ముందర ఏ ప్రకారం ధర్మాలు నడిచెనో ఆ ప్రకారం ధర్మాలు నిండానడుచును. సకల వర్ణములవారు సంతుష్టులై వుందురు. ఈబాలుండు ఇక్కడికి వచ్చి ఆరునెలలు ఆయెను. ఇక్కడ మూడునెలలువుండి కేదారి ఉప దేశించి సాంబశివుని గూర్చి రెండునెలలు తపస్సుచేసి ఆతనిచేత మూడు వరములు తీసుకొని ఇంద్రకీలాద్రికి పోయి మహాత్ముల దరిశనం చేసు కొని శ్రీశైలమునకు వచ్చి మల్లికార్జునస్వామిని సేవించి కార్తవీర్యుని చేతికంకణము తీసుకొని బెజవాడకు చేరి అక్కడవున్న మహాత్ముల దరి శనం చేసుకొని గంగాతీరమందు చేరి తమ వంశకర్తలైన ధర్మరాజాదుల ముద్రికలు గైకొని తొంబై అయిదు సంవత్సరములు రాజ్యపరిపాలన చేసుకొని ఏకఛత్రాధిపతియై రాజ్యము యేలును. భూలోకం పరిపాలన చేసేటందుకు వస్తాడు. ముందు దుష్టులు నష్టమై పోదురు. మిగిలిన పుణ్యపురుషులు ధర్మము నడుపుకుంటూ సుఖంగా వుందురు. అటు తర్వాత నెలకు మూడు వర్షములు కురియును. పైర్లు పంటలు అభి వృద్ధిగా వుండును ధర్మము నిండుకొని సుఖంగా నడుచును. నాల్గు జాతులవారు లెస్సగా వుందురు. సకల భోగభాగ్యులై సుఖంగా వుందురు. ఈరాజయోగ్య పత్రికను భూమిమీద ఎవరు ప్రబలం చేస్తూ వున్నారో వారు సౌభాగ్యములు కలిగి వర్ధిల్లుదురు. ఈపత్రికను ఎవరు వ్రాయుక పాలుమాలి గర్వించిన సకల పాపంబులు సిద్ధించును. ఈపత్రి ఎవరు(కోడిగం) హాస్యం చేస్తూవున్నారో, వారినోట్లో వజ్రదాంఢి పురు గులు పడును. ఓయీ చిదంబరదీక్షితులవారు రామయోగి అయ్యా వార్లున్ను మేము చెప్పినమాటలు తెలుసుకునేది. ఎంచగల మహిమ లన్ని చూస్తిరిగదా! ఈ భూలోకములో వున్న ప్రజలంతా విన్నారు

గదా. ఈ పత్రికను ఎవరు ఆక్షేపణ చేస్తూవున్నారో వారిని కనక దుర్గాంబ ఖండించును. శక్తులకు ఆహుతి ఇచ్చును. భూమండలము మీదికి వ్రాసి పంపించినామని బ్రహ్మంగారు ఆజ్ఞాపించినారు. కనుక మహాఋషులున్ను, మహాపురుషులున్ను ఆజ్ఞాపించి నందువల్ల మేము భూలోకములో వున్న పుణ్యపురుషులైన వారికి తెలియజేసేకొరకు యీ సౌజన్యపత్రిక వ్రాసిపంపించినాము. మీరంతా జ్ఞానమువహించి నాథ భక్తులై యుండవలసినది. ఈ పత్రికను శ్వేతముఖులు చూచి మమ్ములను పట్టుకరమ్మని మావద్దకు వారి దూతులను పంపించినారు. గనుక వారి దూతలు మావద్దకువచ్చి మమ్ములను పిలువగానే మేం యోగదృష్టితో నిదానించి చూచి శ్వేతముఖులు బలిష్ఠులై యున్నారు. కనుక వారితో చెప్పరాదు. వారివద్దకు పోతిమి. వారు మమ్ములను చూచి మీరు మాకు ఎట్లు వ్రాసిపంపించినారు. అయితే భూలోకానకు దైవము ఎవరని అడుగగా యిపుడు సాంబశివుడు ప్రత్యక్షమై చెప్పి నారు. మీకున్న దైవమేకదా! మేము దైవమే యని చెప్పినాము. గనుక బ్రహ్మముగారైతే మేము వక విధము చేస్తూయున్నాము. దానికి నిలువమని అడిగిరి. ఆ ప్రకారమే చేయుమంటిమి. మామీద జోడుఫిరంగిగుండ్లు కాల్పించినారు. రెండు ఫిరంగిగుండ్లు మా హస్తా లలో పూలచెండ్లయి తాకెను. అది చూచి శ్వేతముఖులు భయపడి పారిపోయిరి. ఆ సమయమందున మహాఋషులున్ను, మహాసిద్ధులున్ను, దేవతలందరు వచ్చి ఓదంబరులు భగవద్భక్తుడని తెలియక శ్వేత ముఖులు వింతచేసినారు. అయితే ఇప్పుడు వారికి కైలాసము ఇప్పించ మని అడుగగా ఇట్టిదుర్బుద్ధులు పుట్టించినందున వారికిహతమయ్యే కొరకు కాబట్టి యీావర్తమానం యావత్తు భగవద్భక్తులైన వారికి పుణ్య పురుషులైనవారికి తెలియవ్రాసినాము. సిద్ధార్ది నామ సంవ త్సర ఆషాఢ శుద్ధ సప్తమి శుక్రవారం నాడు శివ పత్రిక ఉత్పత్తి ఆయెను. ఈ పత్రికను పుణ్యపురుషులైన వారు చూచుకొనేది. పోతు లూరు వీరబ్రహ్మాన్ని నాలుగు వీధులు ఊరేగింపు చేసి జ్ఞానమార్గంగా

వున్న కోర్కెలు ఇవ్వనామెను. ఈపత్రికను హాస్యం చేసినవారిని కనక దుర్గాంబ దండించును. నేనున్నూ ఆదేశానికి రెండవనెలలో వస్తు న్నాను. ఈప్రకారం ఎవరుపూజలు చేస్తూవున్నారో వారికిపుష్ప మిచ్చిన జోడు పుష్పము లవును. వారి ఇంటిలో రెండువింతలు అగు పడును. ఈపత్రికను వ్రాయక పాలుమాలిచదువక ఊరికెయున్న కనక దుర్గాంబ దండించును. గ్రామ గ్రామమునకు యీ పత్రిక వ్రాసుకొని పూజలు చేయవలసినది. నామీద భక్తిగలిగి యుండవలసినది. ఏమో వ్రాసినారని మీరు మరచి యుండవద్దు. ఈపత్రికను తీసుకొని వచ్చిన భక్తులను గ్రామములోనికి పిలుచుకొనిపోయి ఆభక్తునకు భత్యముఇచ్చి మఠానికి దక్షిణయిచ్చి పై గ్రామములకు మేళతాళములతో ఊరేగింపు చేస్తూ మోతాదులనిచ్చి పంపవలసినది. ఈ ప్రకారం యోగులున్ను మహాపురుషులున్ను బ్రహ్మముగారున్ను సాంబమూర్తిగారున్ను ఆజ్ఞా పించినారు జగత్తుమీదికి వ్రాసిపంపించినాము. ఈ పత్రికను పూజ చేసినవారికి ఆయురారోగ్యైశ్వర్య వస్తువాహనములు కలిగి యుందురు. చిదంబర దీక్షితులున్ను, రామయోగి అయ్యవార్లున్ను బ్రహ్మము గారున్ను వ్రాయించిన కాలజ్ఞాన పత్రిక.

జీవైక్య బోధ

కాలజ్ఞానము

శ్రీ గోవిందమాంబా సహిత శ్రీవీరబ్రహ్మణేనమః

జీవైక్య బోధ

పరమందు శివం, శివమందు శక్తి, శక్తియందు నాదం, నాదమందు బిందువు, బిందువందు సదాశివం, సదాశివమందు మహేశ్వరుడు, మహేశ్వరునియందు రుద్రుడు, రుద్రునియందు విష్ణువు, విష్ణునియందు బ్రహ్మ, బ్రహ్మయందు ఆత్మ, ఆత్మయందు ఆకాశము, ఆకాశముయందు వాయువు, వాయువుయందు అగ్ని, అగ్నియందు ఉదకము ఉదకమువందు పృథివి, పృథివియందు ఓషధులు, ఓషధుల వలన అన్నము, అన్నము వలన నర, మృగ, పక్షి, స్థావర జంగమాదు లుద్భవించును. యుద్భవించిన క్రమమునసే ఐక్యమగును. మనుష్యుడు తన అంగుళమున 96 అంగుళముల పొడవు, 7 జానెల ప్రమాణము, నాలుగుజానెల వలయము, 33 కోట్ల రోమనాళములు, 83 మూళ్ళపేగులు, 62 సంధులు, 90 పెద్ద యెముకలు, 8 ఫలములయెత్తు గుండెలు, 4 ఫలముల రుధిరము, 260 ఫలముల మాంసము శోలెడు పైత్యము, అరసోలెడు శ్లేష్మము, అర సోలెడు శుక్లం, యిన్నిటితో కూడుకొనియున్నది యీశరీరము యివి యున్ని జాతి భేదాలు. యిన్నిటికి జీవుడు సాక్షియై యున్నాడు. గనుక యిన్నిటికిన్ని కాంతిగలిగి మనుష్య ఆకారమాయెను. జీవునికి బ్రహ్మ సాక్షియై యున్నాడు. గనుక సకల భూతాంతర్యామియై యున్నాడు పరమాత్మ. యీశరీరమున 96 తత్వాలు గలవు, వాటివివరము వాకిళ్లు 9, శ్రోత్రాదులు 5, వాగ్వాదులు 5, వచనాలు 5, అంతఃకరణాలు 5, పృథివి సంబంధాలు 5, ఉదకసంబంధాలు 5, అగ్ని సంబంధాలు 5, వాయుసంబంధాలు 5, ఆకాశ సంబంధాలు 5, వాయువులు 10, నాళ్లు 10, ధాతువులు 7, రాగాదులు 8, ఆధారాలు 6, ఉదకసంబంధాలు 8, గుణాలు 3, అవస్థలు 5, మండలాలు గుణములు అవస్థలు గాక తత్వాలు 96, యీతత్వాలకు రూపనామ క్రియల వివరం

ద్వారాలు 9, వివరం: చెవుల ద్వారాలు 2, కన్నుల ద్వారాలు 2, మలమూత్ర ద్వారాలు 2, ముక్కు ద్వారాలు 2, నోటి ద్వారము 1, 10 యవద్వారము బ్రహ్మరంధ్రము. ఆద్వారము గోప్యముగా నుండును. అది ముందర వివరించ బోతున్నాము.

శ్రోత్రాదులు ఐదు అనగా జ్ఞానేంద్రియ పంచకము. జ్ఞానేంద్రియములు అనగా: చెవులు, చర్మము, నాలుక, ముక్కు, కన్నులు.

వీటికి విషయాలు అనగా ఆధ్యాత్మ అధిభూత అధిదైవతాల వివరం.

చెవులు. అధ్యాత్మ వినవచ్చేది అధిభూతం. శబ్దరూపమైన వాయువుతో కూడిన ఆకాశము అధిదైవతం.

చర్మము: ఆధ్యాత్మ చర్మమునకుసోకిన స్పర్శ అధిభూతం. యీవస్తువు నన్నుసోకెనని తెల్పే వాయువు అధిదైవతం.

కన్నులు: అధ్యాత్మ కానవచ్చే వస్తువు అదిభూతం. కనుపింపచేయు సూర్యుడు అధి దైవతం.

నాలుక: అధ్యాత్మ మధురుచులను తెలిసికొనుట అధిభూతం. రుచులను తెలియుచేయు వరుణుడు అధి దైవతం.

ముక్కు: అధ్యాత్మ. సుగంధదుర్గంధాలు అధిభూతం, సుగంధ దుర్గంధాలు తెలియుచేయు భూమి అధి దైవతం. ఇవి జ్ఞానేంద్రియ పంచకము.

కర్మేంద్రియాల వివరము.

వాగ్వాదులు 5. అనగా నోరు, చేతులు, పాదములు, గుదం, శిశ్నం.

కర్మేంద్రియాలకు ఆధాత్మాదుల వివరం.

పాదాలు: అధ్యాత్మ. నడచేది అధిభూతం. విష్ణువు అధిదైవతం.

గుదస్థానం: అధ్యాత్మ. మలవిసర్జనం అధిభూతం. అధిదైవతం మృత్యువు.

శిశ్నం: అధ్యాత్మ. సంగమాదులవలన గలిగిన ఆనందం అధిభూతం. ప్రజాపతి అనే బ్రహ్మ అధిదైవతం.

నోరు: అధ్యాత్మ. నోట పలుకబడిన శబ్దం అధిభూతం అగ్నిహోత్రుడు అధి దైవతం.

చేతులు: అధ్యాత్మ. చేతులుచేసే పనులు అధిభూతం ఇంద్రుడు అధి దైవతం. యివి కర్మేంద్రియ పంచకము.

— అంతఃకరణ చతుష్టయాల వివరం —

మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము యీనాలుగే శరీరాన యుండేది. గనుక అంతఃకరణాలని పేరువచ్చెను.

బొడ్డుదగ్గర బుద్ధి వుండును. హృదయమందు మనస్సు ఉండును. పరమందు చిత్తముండును. నేను యందు అహంకారముండును.

.... వీటికి అధ్యాత్మాదుల వివరము ....

మనస్సు: అధ్యాత్మ. యేదైన ఒక వస్తువును చూచి ఆ వస్తువు యీవస్తువని సంశయించేది అధభూతం. చంద్రుడు అధి దైవతం.

బుద్ధి: అధ్యాత్మ. మునుపు సంశయించిన వస్తువును నిశ్చయించుట అధిభూతం. పరబ్రహ్మ అధి దైవతం.

చిత్తం: అధ్యాత్మ. అనేకముగా చింతచేయునది అధిభూతం. బ్రహ్మ అధి దైవతం.

అహంకారం: అహం అనే రెండక్షరములు అధ్యాత్మ సకల కార్యాలు నావలన అయిన పనునది అధిభూతం. రుద్రుడు అధిదైవతం.

జ్ఞాతృత్వమనగా: యిప్పుడు చెప్పిన సకలేంద్రియాల ప్రపంచాల కున్న తనయుక్తిచేత వాటికి శాంతి గల్పించి ఇంద్రియాలచేత పుణ్య పాపాలు చేయిస్తూ ఆత్మను ఒక కర్మముగూడ అంటకుండా సాక్షి

మాత్రమై ఉపాధివశాన జీవుడనే పేరుగలిగిన పరబ్రహ్మమై జ్ఞాతృత్వమై యుండును. యీ ఉపాధిగలిగిన పురుషునికి తాత్పర్యమేమియంటే, నానా విధచేష్టలు గలిగిన శరీరానికి జీవుడు పరిష్ఠమాయెనుగనుక శరీరానికి జీవునికి ఏకత్వము గనబడిన శరీరమేజీవుడని భ్రాంతి గలిగెను. ఆ భ్రాంతివలన జన్మాలుయెత్తి సుఖ దుఃఖాలు అనుభవించవలయును. ఈశరీరము నేనుగదాయని తనకు సాక్షియైయుండే పరబ్రహ్మను కన వలయునని సత్పురుషుడు కారణగురుసేవజేస్తే క్షణములో యిదిగోనని పరబ్రహ్మ దర్శనంజేస్తే జనన మరణాదులులేక విష్ణులోకమందు బ్రహ్మ సౌఖ్యమును అనుభవింతురు.

బ్రహ్మస్వరూపమైన జీవునికి అత్యంత మలినమైన శరీరానకు ఏకత్వం యేలాగంటే వివరిస్తూ యున్నాము. జీవుడు దేహవాసనతో గూడుకొని అహంకారాన్ని బొందెను. అహంకారమై జడమైయున్న బుద్ధికూడెను. ఆబుద్ధి సకలవస్తువులను కోరుతూయుండెను. మనస్సుతో కూడను మనస్సు సకల భ్రాంతి బొందును. యివియున్ని ఏకమై చిత్తమును బొందును. ఆ చిత్తము అనేక చిత్తరూపమై జీవునకు జనన మరణాదులు గల్పించెను. శరీరానకు నానావిధ చేష్టలని చెప్పితిమిగదా, ఆచేష్టల వివరము విచారిస్తూ యున్నాము.

చెవులకు విషయము శబ్దము. ఆకాశముతో కూడుకొని సకల ధ్వనులు వినును.

చర్మానకు విషయము: స్పర్శ వాయువుతోకూడుకొన్న స్పర్శ భేదాలు తెలుసును.

కన్నులకు విషయము రూపం. అగ్నితో కూడుకొని సకల రూప భేదాలెల్ల తెలుసును.

జిహ్మేంద్రియానకు విషయం రసం. ఉదక సంబంధాన షడ్రుచులు తెలుసును.

దానం చేతులయందు, అగ్నియందు అణగును. ఇదియే ఉత్పత్తి స్థితిలయ హేతువు.

ఇపుడు చెప్పిన అధ్యాత్మ అధిభూత అధిదైవతాలే. మనుజునికి తావత్రయాన యీవిషయాలయందు వైరాగ్యం కలిగితే మోక్షము నకు హేతువు. విషయాలయందు ఆసక్తుడాయెనా సంసార బద్ధుడౌను.

ఇందుకు ప్రమాణం:- శ్లో॥ మోక్షో విషయ వైరాగ్యం బద్ధో విషయ కోరికః। ఏతావదేవవిజ్ఞానం యథేచ్ఛసి తథాకురు॥ అనే న్యాయం ఉన్నదికనుక విషయాదులందు వైరాగ్య ముంచవలయును.

ఇంకా పంచవింశతి॥- ఎముకలు, నరాలు, మాంసము, చర్మము. వెంట్రుకలు, యీఐదు పృథివి సంబంధము.

నెత్తురు మూత్రం శుక్లం, శ్లేష్మం, మేధస్సు యీ ౫ ఉదక సంబంధాలు.

ఆకలి, దప్పి, నిద్ర, ఆలస్యము, సంగమం ఇవి అగ్ని సంబంధాలు.

చలన, గమన, ప్రసారణ, ఆకుంచన, ఆకర్షణాలు ఇవి అగ్ని సంబంధాలు.

కామ, క్రోధ, లోభ, మోహ, మదములు ఇవి ఆకాశ సంబంధాలు ఈశరీరాలు పంచభూతాల మయంగనుక అంగాఅంగాలు విభేధాలు వేరే విభజిస్తూ యున్నాము. అదియేలాగంటే జ్ఞాన, ప్రాణ వాయువు, చెవులు, శబ్దము, నోరు ఇవి యాకాశమందు పుట్టునవి.

మనస్సు, వ్యానవాయువు. చర్మం, స్పర్శ, కాళ్లు, ఇవి వాయువునందు పుట్టునవి.

బుద్ధి. ఉదానవాయువు, కన్నులు, రూపాలు, చేతులు ఇవి అగ్నియందు పుట్టునవి.

చిత్తం, సమానవాయువు, నానారసం, గుదస్థానం ఇవి నీళ్ళయందుఃబుట్టునవి.

ముక్కుకు విషయం వాసన. భూమి సంబంధాన సుగంధ దురంధాలు తెలుసును. ఇవి జ్ఞానేంద్రియ పంచకం.

కర్మేంద్రియాలకు వివరము

నోటికి విషయం వచనము. ఆకాశముతో గూడుకొని సకల వలుకులు వలుకును.

కాళ్ళకు విషయం నడిచేది వాయువుతో కూడుకొని సంచారము చేయును.

చేతులకు విషయం దానం. అగ్నితో కూడుకొని యిచ్చుట పుచ్చుకొనుట చేయును.

పాయువు విషయం మలవిసర్జనం. ఉదక సంబంధాన మూత్రపురీషాదుల విడుచును.

శిశ్నమునకు విషయం సంగం. భూమిసంబంధాన ఆనందించును. ఇవి కర్మేంద్రియ చేష్టలు.

అంతఃకరణాదుల వివరం.

మనస్సు సంశయించును. బుద్ధి నిశ్చయముచేయును. చిత్తము చింతచేయును. అహంకారము నేననును. ఇవియన్నియు యెక్కడ పుట్టునో అక్కడనే అణగును.

ఇదియేలాగంటే:- శబ్దం ఆకాశసంబంధమైన చెవులయందు అణగును. స్పర్శ వాయుసంబంధమైన చర్మమందు అణగును.

రూపం అగ్నిసంబంధమైన కనులయందు అణగును.

రసం ఉదకసంబంధమైన జిహ్వాయందు అణగును.

గంధం పృధివిసంబంధమైన ఘ్రాణమందు అణగును.

విసర్జనము గుదస్థానమందు అణగును.

ఆనందము పృధివియందు, శిశ్నమందు అణగును.

గమనం పాదములయందు, వాయువునందు అణగును.

అహంకారము, అపానవాయువు, ముక్కు, గంధము భూమి యందు బుట్టునవి.

పంచభూతాలకు వర్ణాలు, అధిపతులు, స్థలాలు
వివరిస్తూ యున్నారము.

భూమికి పసుపువర్ణము. సదాశివుండు అధిదైవతము.
పాదాలు మొదలు పిక్కలుదాకా పృథివి స్థానం.

ఉదకానికి తెలుపువర్ణము. విష్ణు వధిదేవత. పిక్కలు మొదలు తొడల పర్యంతం. ఉదకస్థానం.

అగ్ని నలుపువర్ణం. రుద్రు డధిదేవత. తొడలు మొదలు ఉదర పర్యంతరం అగ్నిస్థానం.

వాయువు ధూమ్రవర్ణం, రుద్రుడధిదేవత, ఉదరం మొదలు కన్నుల పర్యంతరం వాయుస్థానం.

ఆకాశమునకు ఇంద్రనీలవర్ణం. బ్రహ్మ అధిదేవత, కంఠం మొదలు ముఖపర్యంతరం ఆకాశస్థానం.

పృథివికి శబ్ద, స్పర్శ, రూప, రస గంధము, 5 గుణములు ఉదకమునకు శబ్ద, స్పర్శ, రూప, రసమను 4 గుణకములు, అగ్నికి శబ్ద, స్పర్శ, రూపమను 3 గుణములు. వాయువునకు శబ్ద, స్పర్శమను 2 గుణములు. ఆకాశమునకు శబ్దమను ఒకగుణం. ఇవి పంచభూతముల యొక్క తన్మాత్రలు

భూమికి లకారము మాతృక ఆదిశక్తి. వాయువునకు యకారము మాతృక క్రియాశక్తి. ఉదకమునకు వకారము మాతృక జ్ఞానశక్తి. అగ్నికి రకారము మాతృక ఇచ్ఛాశక్తి. ఆకాశమునకు అకారము మాతృక పరాశక్తి. ఇవి పంచభూతముల యందాశ్రయించియుండే శక్తులు మాతృకలనగా బీజములు. వాటియందాత్మ యుండేది. అపర బ్రహ్మమును కనుగొను విధము వివరిస్తూ యున్నాము.

ఆధారములు 6 అనగా షట్చక్రాలు వాటివివరం - నామరూప క్రమాలు వివరిస్తూయున్నాము. ఆధార, స్వాధిష్ట, మణిపూరక, అనాహత, విశుద్ధ ఆజ్ఞ, ఇవి ఆరుచక్రాలు కాలియెముకలు 2 కుదురు యెముకలు 2 కూడినదిక్కు శిశ్నముండును. శిశ్నమునకు గుదస్థానము నకునడుమ నలుచదరముగనుండును. అక్కడ ఆధారచక్ర ముండును. వానికి నాలుగు రేకులు వాటిమీదయుండే అక్షరములు వ, శ, ష, స, యీ చక్రం పసుపువర్ణం భూముద్ర గణపతి అధిదేవత. ఆచక్రానికి రెండంగుళములమీద స్వాధిష్ఠాన చక్రముండును. దానికి ఆరురేకులు; వాటిమీదయుండు అక్షరములు బ, భ, మ, య, ర, ల, వర్ణం తెలుపు బ్రహ్మ అధిదేవత. ఉదకచక్రం పద్మముద్ర దానికిమీద ఎనిమిది అంగుళముల దూరమున మణిపూరకచక్రముండును. అది క్రోడిగ్రుడ్డు వలె యుండును. దానిమీద 72 వేల నాడులు పారియుండును. ఆనాడులకు వేరుగా చక్రముండును. రేకులు 10. వాటిమీదయుండే అక్షరములు డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, కాంతి రక్తవర్ణం. విష్ణువధి దేవత. పీఠముద్ర అగ్నిచక్ర. అందుపైన 10 అంగుళములమీద అనాహత చక్రముండును. అది యే హృదయ కమలము. రేకులు 12. వాటిమీదయుండు అక్షరములు క, ఖ. గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ, ఇవియుండును రక్తవర్ణం లింగముద్ర వాయుచక్రం. శివుడధిదేవత. దానిమీద 12 అంగుళాలపై విశుద్ధచక్రముండును. గొంతు దగ్గరయుండును. దానికి 16 రేకులు. వాటిమీద యుండు అక్షరములు. అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ,ఋ. ౠ,ఌ. ౡ,ఏ,ఐ.ఓ,ఔ,అం,అః, ఈ 16 అక్షరములు వర్ణం జ్యోతివర్ణం. జీవుడధిదేవత.

మత్స్యముద్ర ఆకాశచక్రం. దానికి 10 అంగుళాలమీద ఆగ్నేయ చక్రముండును. స్థానం భ్రూయుగంబనగా కనుబొమల నడుమ రెండు రేకులుండును. వాటిమీద హం, క్షం, అను రెండక్షరములు వర్ణం బంగారుఛాయ, ప్రకాశముద్ర పరమాత్మ అధిదేవత, ఇది మనోచక్రం.

దానిమీద కపాల పర్యంతరం సహస్రార చక్రముండును. దానికి వెయ్యి రేకులుండును. దానిమీద అక్షరములు అ, వ, ర, వ,లు వర్గాలుగా యుండును. అదేమేరు శిఖరం. ఆకాశముద్రి అధిదేవత గురుడు

మండలాల మూడింటికి వివరము:— అగ్నిమండలం, సూర్య మండలం, చంద్రిమండలం - భూమిన్ని ఉదకంగూడిన తావున నలు చదరముగా యుండును. దానిమీద త్రికోణా కారంబుగా యుండును. నాలుగుదళాల పద్మము అందు పంచాక్షరీ యుండును. ఓం, హ్రీం, హ్రాం, సం, యిది అగ్నిమండలం.

సూర్యమండలం వివరం— యెనిమిది దళాల పద్మముగా యుండును. అరటిమొగ్గవలె అధోముఖముగా యుండును. అదళాలమీద అక్షరాలు య,ర,ల,వ,శ,ష,స,హ, వర్ణం బంగారువర్ణం. దానినడుమ మనోన్మణియను శక్తి వాసమైయుండును. యిది సూర్యమండలం.

చంద్రిమండల వివరము:— రవి చంద్రాదిత్యుల కాంతిగలిగి శిరస్సు నడుమనుండును అది అమృతకళ అగ్నిమండలముమీద సంత తోద్ధారగా అమృతము వర్షిస్తూ యుం యుండును. ఆకమలముమీద పరాశక్తి వాసమైయుండును. ఇవి మండలత్రియము.

యిక నాడులవివరం:— ఈశరీరమందు 72 వేల నాడులుగలవు. వీటిలో పరిశుద్ధమైననాడులు 10. ఆపదింటికి వివరము. ఇడా, పింగళ, గాంధారి, హస్తి, జిహ్వా, అలంబ, పుష, కుహురు, దేవదత్త, దనంజయ, సుషుమ్న యను పదింటిలో ప్రిసిద్ధమైనవి మూడునాడులు. వాటివివరం: ఇడ, పింగళ, సుషుమ్న, ఈమూడింటిలో ప్రిసిద్ధమైనది సుషుమ్ననాడి ఈనాడులు శరీరమందుండే విధము: యేలననగా ముందు చెప్పిన సప్త కమలాలు గుదస్థానమందుండి కపాలముదనుక వీణాదండమువలె ఒక దానికొకటి దొంతరలుగా యుండును. వీణాదండమువలె వెన్నెముక నడుమ రంధ్రముండును. ఆవెన్నెముక గుదస్థానం మొదలు కపాల పర్యం తరం వీణ సారకాయ దొంతరవలె షట్కమలాలుండును. ఆవెన్నెముక

రంధ్రమందు నడుమ యుక్కుతంతివలె సుషుమ్న నాడియుండును. ఆ నాడి గుదస్థానము మొదలు కపాలము వరకుండును. సుషుమ్నానాడికి కుడిదిక్కున పింగళానాడియుండును. యీపింగళానాడి మూలాధారము నుంచి కపాల పర్యంతరం వచ్చితాకి అక్కడయుండే అగ్నిమండలం వ్యాపించి అక్కనుండి తిరిగి కుడిముక్కుగుండా వెళ్లును. సుషుమ్నానాడి కెడమదిక్కున ఇడానాడియుండును. అది మూలాధారము మొదలు కపాల పర్యంతరం వచ్చితాకి ఆక్కడయుండే చంద్రమండలం వ్యాపించి అక్కడనుండి తిరిగి యెడమ ముక్కుగుండా యూపిరి వెళ్లిపోవును. (యిక్కడ యోగమార్గము విచారించవలసినది) గనుక విచారించు చున్నాము. మానువు సుషుమ్ననాడి మూలాధారమునుంచి కపాల పర్యంతరం యున్నదని చెప్పితిమిగదా— అందులకు ప్రమాణం యోగ శాస్త్రం చెప్పెను. శ్లో॥ గుదపృష్ఠ స్వభాగ స్తి వీణాదణ్డస్య దేహభృత్ దీర్ఘాస్తిమూర్ధ్ని పర్యంతం బ్రహ్మదండేతి కథ్యతే॥

మంత్రశాస్త్రముయొక్క లక్షణం శ్లో॥ మూలాదిబ్రహ్మరంధ్రాంతం ప్రవాళరాగ రమణీయం. దండకాదికారణా ఖండన ముజ్వలంతి। సకల దురిత తిమిర నిరసన పటీయ సముద్యోతి మయీమూల విద్యార్థ ధ్యాత్వా॥

తా॥ వచ్చి పగడపుతీగవలె బంగారుకాచిన తీగవలె కోటి సూర్యప్రకాశంగా వెలుగుతూయుండును. యిదియే బ్రహ్మనాడి

మూలవిద్య:— సకల లోకాలకు ఆధారము త్రిమూర్తిస్వరూపము. ఈసుషుమ్నానాడి సూర్యమండలందాకా వచ్చి ఆక్కడ నిలచి యుండును. ఈనాడికొసన సూక్ష్మమైన యొక రంధ్రముండును. అదియే దశమరంధ్రం.

బ్రహ్మరంధ్ర లక్షణం:— శ్లో॥ తస్యతేసుషిరం సూక్ష్మం బ్రహ్మరంధ్రేతిశూరిభిః॥ ఈబ్రహ్మరంధ్రమందు బ్రహ్మాండమంతా వ్యాపించియుండును. అని సకలవేదము లుద్ఘోషించుచున్నవిగదా!

వాటిని వివరిస్తూయున్నాము. సూర్యుడు, చంద్రుడు, అగ్నిహోత్రుడు, పరమేశ్వరుడు, పంచమహాభూతాలు, చతుర్దశభువనాలు, కాశి మొదలైన పుణ్యక్షేత్రాలు, సప్త సముద్రములు, గంగా మొదలైన సకలనదులు, సప్తద్వీపాలు, చతుర్వేదాలు, మీమాంసాది శాస్త్రాలు, చతుష్షష్ఠికళలు, పంచాశద్వర్ణాలు, షోడశస్వరాలు, గాయత్రి మొదలైన సప్తకోటిమంత్రాలు. అష్టాదశ పురాణాలు, రజస్సత్వతమో గుణాలు, మూలప్రకృతి చతుర్వింశతితత్త్వాలు, దశప్రాణవాయువులు, జీవుడు ఈచెప్పినవన్నియును సుషుమ్నానాడి యగ్రరంధ్ర మందుండును. ఇందుకు సందేహములేదు. ఇదియేకుండలి, ఆశక్తి సర్వతోముఖముగా యుండును, ఇందుకుప్రమాణం శ్లో॥ తస్య మధ్యగతాసూర్యం సోమాగ్ని పరమేశ్వరా। భూతాలోకాది సత్క్షేత్రం. సముద్రా పర్వతా శిఖాదీపాశ్చ నిమ్నగా వేదాశాస్త్రవిద్యా కళాశ్చరాః। సర్వామంత్ర పురాణాని గుణాశ్చోదిత సర్వదః॥

బీజం బీజాత్మకం తేజం క్షేత్రజ్ఞే ప్రాణవాయవః।
సుషుమ్నాంతర్గతం విశ్వం. తస్మిన్సర్వం ప్రతిష్ఠితమ్॥

ఈబ్రహ్మరంధ్రముండే స్థలము మహా గోప్యముగనుక వివరిస్తూయున్నాము.

ఈచంద్రుడు, గంగానది, ఇడ, ఈమూడు యెడమ ముక్కున నడిచే యూపిరిపేళ్ళు.

సూర్యుడు, యమున, పింగళ, ఈమూడు కుడిముక్కున నడిచే యూపిరిపేళ్ళు,

అగ్ని, సరస్వతి, సుషుమ్న ఈమూడు బ్రహ్మనాడికి పేర్లు. ఈమూడునాడులు నాసాగ్రమున నుండును. చెవుల ద్వారాలు రెండు, ముక్కుద్వారాలు రెండు, నోటిద్వార మొకటి ఇవి యొకతావుననే కలసికొనును. ఇటువంటిదిగనుక సకలశాస్త్రాలయందును కుండలీస్థానము

ద్వాదశాంతం చతుష్టకం త్రికూటం ముక్తిద్వారం, నాదుబిందు కళా వాసం అట్టి బ్రహ్మరంధ్రమందు మండలత్రయంకో ల్హాటమండలం ద్వాద శచక్రమందుండే హంసరూపమైన పరమాత్మ యున్నాడు గనుక హంస స్థలమనిన్ని, శృంగాటకమనిన్ని. సకలవేదాలు చెప్పబడుచున్నవి. ఇన్ని పేరులు గలిగిన నాసాగ్రమందు కనుబొమలనుంచి బ్రహ్మరంధ్ర పర్యంతం యుండును. హంసరూపం పరమాత్మయుండును. హంస యనగా తన్నునమ్మిన వారి సంసారమును హరించి మోక్షమిచ్చునది గాన హంసయని పేరు. ఈరెండు పరమాత్మయుండే స్థలాలు. యేవంటే మునుపుచెప్పిన సుషుమ్నానాడి సరే, బొడ్డుదగ్గర అరటి మొగ్గగా కమలమధోముఖముగా యుండును. కమలమందు జ్యోతి రూపముగా యుండును. హృదయకమలమందు సూర్యరూపంగా యుండును. భ్రూయుగమధ్యమందు రెండుదళాల కమలముండును. హంసరూపంగా యుండును. శిరస్సున వెయ్యిరేకులుగల కమల ముండును ఆకమలమందు బ్రహ్మరూపంగా యుండును. ఇందుకు ప్రమాణము శ్లో॥ నాభి కమల మధ్యే జ్యోతిరానందరూపం। హృదయ కమలమధ్యే సూర్యబింబానరూపం। భ్రూయుగ కమలమధ్యే హంస మార్గానురూపం। దళశతిమధ్యే బ్రహ్మమార్గానురూపం సకలమిద సూక్ష్మరూపాం పాతుమాం నారసింహం॥ ఈబ్రహ్మస్వరూపము యిటు వంటి నారాయణ స్వరూపం ధ్యానంచేసి దర్శనమై సంసార సముద్రముదాటి ముక్తుడయ్యేవిధము.

పదునాలుగు లోకములలోగూడ శ్రీమన్నారాయణునిచేత వివ రింపబడినది యోగీశ్వరులకు పరబ్రహ్మను దర్శనము చేసేనిమిత్తమై నాలుగు యుగాలు, నాలుగు యోగములు, నాలుగు ముద్రలు యేర్ప రచినారు. వాటివివరం: షణ్ముఖి, ధ్యానముద్ర, శాంభవీముద్ర, రాధా ముద్ర యివి నాలుగు ముద్రలు. యిక యోగాలు:— మంత్ర యోగము, లయయోగము, హఠయోగము, రాజయోగము. వీటికి

సాధన క్రమము:— పాపపుంజములో గూడిన మనుష్యుడు కించిత్ జ్ఞానముగలిగి శుచియైన స్థలమందు పద్మాసనం వేసుకొని కూర్చుండి దృష్టుల అనగా చూపులు రెండు నాసికాగ్రము నందునిలిపి కన్నులు మూసి తనకభీష్టమగు దేవతను ధ్యానము చేయుచు గాయత్రి మొద లైన మహామంత్రము జపముచేసి బ్రహ్మార్పణము చేసేది. యిట్లు యుండేది మంత్రయోగం యిదే ధ్యానముద్ర. యీమంత్రయోగి మిగి లిన యోగులకన్న అధముడు. యిక లయయోగము దిగువ నాసి కాగ్రము చూస్తూ పైనయుండేది సాధించేది. పైనయుండే నాసికాగ్ర ముచూస్తూ దిగువయుండేది సాధించేది. తర్జని రెండువ్రేళ్ళచేత రెండు చెవులరంధ్రాలు లెస్సగామూస్తే అచట మహాధ్వని వినబడును. ఆధ్వని వినంగా వినంగా 1 చిరిగజ్జలనాదం 2 గొప్పగజ్జలనాదం 3 గంటానాదం 4 శంఖానాదం 5 వీణానాదం 6 తాళనాదం 7 వేణునాదం 8 మృదంగ నాదం 9 భేరినాదం 10 మేఘనాదం ఇవి దశవిధనాదములు. ఇందులో 9 నాదాలుత్యజించి 10 మేఘనాధ మభ్యసించి వినంగా మనస్సు అచట లీనమగును. ఇదియేమోక్షమునకు హేతువు. యీనాదమే ప్రణవ నాదము.

ఓం అకార ఉకార మకారంబులుంగూడి ప్రణవరూపమై అనా హత చక్రమందుపుట్టి యచటనుండి ప్రజ్వలించి కపాలమందు మహా ధ్వనియై మ్రోస్తూయుండును; చెవులు మూసికొంటే ప్రత్యక్షం అంద రికి సరేకదా ఇందులకు ప్రమాణం శ్లో॥ అనాహతస్య శబ్దస్య తస్యశబ్ద స్యయోధ్వనిః ధ్వనిరంతర్గతజ్యోతి జ్యోతిరంతర్గతంమనః॥తస్మిన్నోనిలయం యాతి తద్విష్ణోః పరమంపదం॥

యిదే రాధాయంత్రం ఇదియేలయయోగము. యెడమకాలి మెడిమెల రెండు పిఱ్ఱెల నడుమగాయుంచి కుడికాలిమెడిమె బొడ్డుదగ్గ రగాయుంచి గడ్డము రొమ్ముమీదయుంచి బొటనవ్రేళ్ళతో రెండుచెవు లనుమూసి అనామికలు రెండువ్రేళ్ళతో రెండుముక్కులనుమూసి

మధ్యముతో రెండుకన్నులుమూసి వాయువును రేచక పూరక కుంభ కాలచేత సాధించి మూలబంధోధ్యాన జాలాంధ్రంబులనే మూడు గ్రంధులు భేదించి షట్కమలాలుశోధించి వాయువును సుషుమ్నా నాడిగుండా సహస్రార పర్యంతరం తెచ్చియుంచి అక్కడయుండే జ్యోతిస్వరూపమునందు జీవుని పొందించేది. యిదే హఠయోగము. షణ్ముఖి కేవలం కుంభకం యిదే సిద్ధాసనం. యీయోగి రాజయోగి కంటే మధ్యముడు. కడమవారికంటే యుత్తముడు. యిక రాజ యోగము సకలమైన యోగాలకు రాజుగా అయినదిగనుక రాజయోగ మని పేరుగలిగెను. ఈయోగానికి యేడు పర్యాయ నామములు గలవు. ఉన్మని, మనోన్మని, జాడ్యోన్మని, అజాడ్యోన్మని, దీనికి లక్షణం శ్లో॥ జ్ఞానివశ్యతు దుష్కృతు నిర్మలం గగనోపమం। యత్రయత్ర మనో యాంతి తత్రతః పరమంపదం॥ అని శ్రీభగవద్వాక్యం. ఈశ్లోకము భగ వద్గీతలోనిది. అతిగోప్యమయిన సకలశాస్త్ర సారమయినదిగనుక పరమ గురు కృపా కటాక్షమువలన తోచినంత వివరిస్తూ యున్నాము.

యేలాగంటే మనిషి మంచి స్వాతికుడైతే వేదశాస్త్రములు చదివి గురుసేవ జేసినవలన జ్ఞానముగలవాడయిన వాడు జ్ఞాని యనిపించు కొనును. అటువంటిజ్ఞాని దుశ్చేష్ట=తనయొక్క దుశ్చేష్టలనే మనస్సును నిర్మలంగా కడిగివేసి, గగనోపం=ఆకాశముతో సరియైన రూపం గలిగి పరమాత్మను పశ్యతి=చూస్తూయుండును.

శ్లో॥ యత్రయత్ర మనోయాతి తత్రతత్ర పరంపదం యెక్కడ మనస్సుపొందునో అచ్చటచ్చట యీపరమపదం కనబడును ఇది ఆత్మ దర్శనం గలవారికి యదార్థమైతోచును యీప్రకారము పెరుగులో వెన్నయున్నట్లు వున్నాడు గనుక పెరుగు మర్ధించక వెన్న కనబడనట్లు గురుకటాక్షం గలవారు గురువాజ్ఞ నేకవ్యముచేత పిండాండం శోధించిన వారికి బ్రహ్మాండం సరికదే. పిండాండమందుండే పరబ్రహ్మ కను బడును. గనుక యోగనిద్ర, జాడ్యనిద్ర, అజాడ్యనిద్రయని రాజయో

గానికి మూడువిధాలయి యుండును అవియేవంటే సాంఖ్య, తారకం, అమనస్కం, ఇందులో తారకయోగం పూర్వ యోగం అమనస్కమవరయోగంయివి పూర్వాపరాలు అనిపేర్లు, తారక అమనస్కాలలో కించిద్భేదముగాని విశేషభేదంలేదు. అది వివరిస్తూ యున్నారము,

ఈయోగం సాధించేక్రమము ఈశరీరమందు మునుపుజెప్పిన పంచవింశతి తత్వాలు లెస్సగా సాధించి యేర్పరచి యీతత్వాలకన్నిటికిన్ని ప్రధానతత్వమయిన పరబ్రహ్మమయిన శ్రీమన్నారాయణుని యందు భక్తికలిగి యుండేది. యేదికద్దో అదే సాంఖ్యమనిపించును. ఇది శ్రీమద్భాగవతా కార్లకు ముఖ్యయిష్టము. యిక తారకయోగం:- శరీరమందు పరమాత్ముడు లోపల వెలుపల అంతట యున్నాడని సకలమయిన స్మృతులు చెప్పుచున్నవి.

శ్లో॥ అంతర్బహిశ్చ - తత్సర్వం వ్యాప్యనారాయణ స్థిత॥ అని శృతివాక్య మున్నదిగనుక ఆనారాయణ స్వరూపాన్ని తెలియ సాధకమయినది తారక అమనస్కములు గనుక తెలియ వివరిస్తూయున్నాము.

(మంచి) శుచియైన స్థలమునందు గూర్చుండి ఆచార కట్టుకట్టుకొని రెండుకన్నుల దృష్టిచేత వెలుపలినాసి కాగ్రమందు కనుబొమల నడుమగానుంచి దినక్రమేణ చూడగాచూడగా చంద్రమండలం ఇంద్రధనుస్సు మాణిక్యదీపాలం, అగ్నిమిణుగురులు ధూమకింజరులు, యింకా విచిత్రాలుగా కనబడును. యివియన్ని ఆత్మప్రియతత్వాలు అవిఅన్ని మరుగైపోయి చూచేకొలది వెన్నెలగవడును ఆవెన్నెలలో చిన్మయరూప మగుపడును. అదియే పరబ్రహ్మరూపమని సకలశృతి స్మృతిపురాణాలు చెప్పుచున్నవి యిదే తారకయోగం.

యిక రాజయోగం వివరించుచున్నాము.

రాజయోగముచేత పరమాత్మరూపము చూచేటందుకు హేతువైనది. శాంభవీముద్ర పార్వతీదేవికి ప్రియమయినది గనుక శాంభవీ

ముద్రియని పేరు ఈశాంభవీముద్రచే తధ్యానం చేయగా చేయగా పుట్టిన చిదగ్నిచేత పురుషుడు అనేకకోట్ల జన్మాలయందు త్రికరణములచేత జేసిన బ్రహ్మహత్య సురాపానాదులు మొదలైన మహాపాతకములు అనేక సముద్రాలను బడబాగ్నివలె దహిస్తూయున్నది. గనుక శాంభవీ ముద్రి అన్నిముద్రిలకంటె ప్రసిద్ధమాయెను. ఇందుకు ప్రమాణం శ్లో॥ బ్రహ్మహత్యా సహస్రాణి వీరహత్యాశతానిచ। ఏకేనధ్యానయోగేన దహాత్యగ్ని ర్వేంధనం॥ అనిశాస్త్రమువున్నది గనుక శాంభవీముద్రి అవస్యమభ్యసించవలసనది. యీశాంభవీముద్రలో చూచేచూపులు మూడువిధాలయి యుండును అదియెట్లాగంటే అమావాస్యదృష్టి పాడ్యమిదృష్టి పున్నమదృష్టి యని మూడువిధాలు.

అమావాస్యదృష్టి లక్షణం:— కనురెప్పలురెండు కదియమూసి నాసికాగ్రాన్ని చూస్తూ లోదృష్టి మనస్సునవుంచి చూచే లక్షణం పేరు అమావాస్యదృష్టి, యిదిఅధమము

మూడుపాళ్లు వెలుపలి నాసికాగ్రమునందు దృష్టిపెట్టుకొని రెప్ప పాటులేకుండా చూచే లక్ష్యంపేరు పాడ్యమిదృష్టి యిది తారకయోగా నికి అనుకూలము. యిదిమధ్యమం.

పున్నమిదృష్టి వివరము.— శుచియైన స్థలమునందు కృష్ణాజిన మయిన దర్భాసనమయిన పరచుకొని కూర్చుండి ఆచారకట్టు కట్టుకొని గురువును స్మరిస్తూ ముఖరి కొంచెముగావంచి నల్లగుడ్డును కనుపడ కుండా పైరెప్పలో మరుగుపరచి అడుగురెప్పలోయుండె తెల్లగుడ్డు మాత్రము వెలుపల కనుపించునట్లుగావుంచి స్థిరమయిన మనస్సుగల వాడై యీప్రకారావ దినదినముము చూడగా (మునుపుచెప్పిన తారక చిన్హాలు అగుపడును) ఘూపము రెండుఘూములు దృష్టి నిలిచేటట్టు చేయగా గాడాంధకారమయిన చీకటి కనుబడును.

ఆచీకటిలో చూడగా మునుపుజెప్పిన తారక చిన్హాలుఅగుపడును. అవిఅన్ని నిలిచి మంచిపున్నమ వెన్నెల కనుబడును. మరిచూడగా ఆపండు

వెన్నెలలోగా సకలలోకేశ్వరుండైన నారాయణుండైన పరమాత్మ పరబ్రహ్మ కోటిసూర్యప్రకాశంగా అభిన్నవలయాకృతియై కాలుమూల ద్వాదశాంతరముల నడుమ అగుపడును. అది దర్శనమయిన పురుషుడు పరబ్రహ్మమును బొందును.

కాలుమూల ద్వాదశాంతముల నడుమ ననగా=కాలుమూలల నగా దవుడల మూలము. అనగా కన్నులక్రింద బొడుసు యెముకలు ద్వాదశాంతము లనగా కనుబొమలకు పైన నాలుగంగుళాలకు పైన యుండేది. ద్వాదశాంతమూ యీనడుమనే పరమాత్మ కనబడేది. ఇదివె పున్నమదృష్టి, శాంభవీముద్ర, ఖేచరీముద్ర, అర్ధావలోకనము, ఇదియే రాజయోగము. ఖేచరియనగా ఆకాశము ఆకాశమందు చరింపబడ్డది గనుక ఖేచరిముద్రయని పేరుగలిగెను. ఆకాశమనగా యీఆకాశము గాదు. పరమాత్మ స్వరూపమయిన దహరాకాశము అదియే నాసికాగ్రానికి పేరు. లక్ష్యం శ్లో॥ జలికో స్తి స్త్రీతం నిత్యం, నాసాగ్రే చవ్యవస్థితం। నిష్కలంకం నిజానీయం షడూర్మిరహితం శివమ్। (బలవంతముగా బలముగా యుంటుంది) ఈరాజయోగమే బ్రహ్మ, విష్ణు, రుద్రులు, మొదలైనవారి జీవనము. యిటువంటి రాజయోగి యెచట యున్న పరబ్రహ్మ స్వరూపుడేకాని సామాన్యపు యోగీశ్వరుడు గాడని తెలియవలెను. యీఅర్ధావలోకానికన్న యెక్కువయిన యోగాలు లేవు. ఇందుకు లక్షణం శ్లో॥ అర్ధోద్ఘాటితలోచనో స్థిరమనో నాసాగ్రేదం తీక్షణం। చంద్రార్కా నలలీనతా ముపనయన్నిష్యంద భావా తతే। జ్యోతిరూప విశేష బాహ్యరహితం దేదీవ్యమానం సదా తత్వం తత్వరమస్తి జీవచపలం కింవాచ మంత్రాధికం॥ యీశ్లోకము శుకులు చేసిన యోగావళిలోనిది శుకవాక్యం. యీఅర్ధమే శృతిస్మృతి ఇతిహాస పురాణ ఆగమాదులయందు పలుకబడుచున్నది. యిదియే సకలమర్మమున్ను. యిది తెలియక యెన్ని వేదాలుచదివిన యెన్ని శాస్త్రాలు చదివిన యెన్నియోగాలు ప్రయాసపడ్డ షట్కర్మపరులయిన యెంత సాహిత్యపరులైన నిష్ఫలంగాని ఫలములేదు.

శ్లో॥ చతుర్వేద ధరోవిప్రః సూక్ష్మబ్రహ్మనవిద్యతే
వేదభారే భరాక్రాన్తం సద్రై బ్రాహ్మణ గార్ధమ్॥ శ్రీమతే
గురవేనమః॥

సకలమయిన చదువులు పుస్తకములు చదివి ఆరహస్యమును గుర్తెరుగక యేలాగంటే గాడిద గంధపుచెక్కలుమోసి పరిమళము గుర్తెరుగనట్లు అని తెలిసేది ఇపుడు పున్నమ దష్టిచేత పరంజ్యోతి గన బడుచున్నదని చెప్పితిమిగదా! యీ రాజయోగముచే సాధించే సత్పురుషులకు 5 సంవత్సరములకు నిర్మల దర్శనుడగునుగాని యీలోగాకాదు. త్వరగా అగుపడచునేది యేలాగంటే బహుదిక్కుల విచారించి కార్యగురువు కాకుండా కారణగురువును కనుగొని త్రికారణ వంచన లేకుండా నాలుగువిధాల శుశ్రూషచేస్తే వారికి కటాక్షమువచ్చి కాన రాని పరమాత్మను రాజయోగాను భవముచేత యీరక్షణములో కన బరచును. అనేక కాలం ప్రయాసపడితేగాని కనబడని పరమాత్మ యీర్ధ క్షణం కనబడును అంటే సమ్మతి. శ్లో॥ ప్రాప్తేజ్ఞానేన విజ్ఞానం జ్ఞేయాతే హృది సంస్థితే। లబ్ధశాంతి ఫలేదేహి నయోగోనచధారిణః॥

యీశ్లోక తాత్పర్యమేమని తెలిసేది. గురుసేవజేసిన వారికి యోగం అక్కరలేదు. ధారణ అక్కరలేదు. అనుట భగవద్గీత శ్లో॥ షడంగా ననువైనబుద్ధం అష్టాంగ యోగాననువైన బుద్ధంమనోవినాశం ననువైనబుద్ధం స్వయంచతత్త్వం స్వయమేనబుద్ధం॥ అనగా యేమంటే షడంగయోగాలు అష్టాంగయోగాలు తెలియలేదు. మనస్సునకు శంక లేదు. పరతత్త్వమయిన పరమాత్మ కానబడెననుట. యీశ్లోకమునకు అధర్వణవేదములోని సిద్ధాంత గీతలో నిది సద్గురుడు ఆత్మోపదేశము చేసేటప్పుడు చెవులదగ్గరయుండే రెండుజ్యోతులు కానవచ్చును. అదియే మోక్షహేతువని తెలియవలెను. మనుష్యునకు అవసానకాలము సమీపమయిన పక్షమందు శరీరములోయుండు జీవుడు వెళ్ళిపోవువిధము వివరించుచున్నాము:- అహింసారూపకమయిన బ్రహ్మయజ్ఞము మొదలు

షట్కర్మలు చేసి బ్రహ్మార్పణం జేసిన మహాపుణ్య పురుషులకు కుడిదిక్కున నుండి పింగళానాడిమార్గాన బ్రహ్మలోకము జేరి బ్రహ్మతో కూడి ముక్తు డవునని యనుట. యిదియే దేవమార్గం. యింకా క్రమముక్తిమార్గము అర్చిరాది మార్గాలని కూడ గలవు, యీమార్గాన పోయ్యేదినాలు యేవి యంటే ఉత్తరాయణం శుక్లపక్షం పగలు పున్నమ మొదలయిన దినములు పునరావృత్తిమార్గము ధూమమార్గము పితుర్యానము యీ మార్గాన పొయ్యేదినములు యేవంటే దక్షిణాయనము కృష్ణపక్షము, దశమి, అమావాస్య మొదలైన దివసములు. యిది సద్యోముక్తి మార్గము.

శ్రీమన్నారాయణుని సగుణ నిర్గుణాలు సదాభక్తి జేసినందున ఆయన యనుగ్రహముచేత సుషుమ్నానాడిగుండా బ్రహ్మరంధ్రం చించుకొని. యజరా మరణరూపమైన బ్రహ్మపదము బొందును. ఇందుకు సందేహము లేదు.

శ్లో॥ అంత్యకాలేచ మామేవస్మరన్ ముక్త్వాకళేబరమ్।
యః ప్రయాతి స్వమద్భావం యాతినాస్త్యత్రసంశయః॥

భగవద్గీత 7 అ। 5 శ్లో॥ యని భగవద్వాక్యం గనుక యీ బ్రహ్మాండ మందెంత యున్నదో అంతపిండాండమందున్నది. అని వేదములయందు చెప్పబడి యున్నదిగదా! అది వివరిస్తూ యున్నాము. శ్లో॥ చంద్రంవినా చంద్రకళాసుపూర్ణం సూర్యంవినా సూర్యమహత్ప్రకాశం తేజోవినా తేజపరస్వరూపం నేత్రంవినాదర్శితపద్మ సంస్థితమ్। యని సిద్ధాంతగీతల్లో యున్నది గదా! చంద్రునివలె యుండును చంద్రుడుగాడు సూర్యునివలె నుండును సూర్యుడుగాడు మహాతేజోరూపముగా యుండును. తేజస్సుగాదు. యీకన్నులుగాకనే పరమాత్మ గానవచ్చును. యిది పురుషోత్తముని స్వరూపము యీపురుషోత్తమునిచే కల్పితమయిన బ్రహ్మాండ పిండాండలకు యభేదము యేలాగంటే నాసాగ్ర దేశానకు పూర్వదిక్కు యింద్రలోక ముండును. కనులయందు తేజోలోక

ముండును. కుడిచెవి యమనగరం. వీపున వరుణ నగరం కంఠమందు వాయునగరం యెడమచెవి వామభాగమున కుబేరనగరం యెడమకన్ను శివలోకం శిరస్సు బ్రిహ్మలోకం అడుగులు శేషులు శివుడు కాలాగ్ని రుద్రుడు యుండును. అరికాళ్లు అతలం, పిక్కలు రసాతలం, మోకాళ్లు మహాతలం, తొడలు తలాతలం, కటిపాతాళలోకం, యిది నడుముదాక సప్తపాతాళ లోకాలనిపించుకొనును. యీనడుము దగ్గరనే ఆధారచక్రి ముండును. ఆచక్రముమీద ఆదిశేషుడు పడగయుంచితోక సహస్రార పర్యంతరంయుంచి బ్రహ్మరంధ్ర మందుంచుకొని పాతాళలోకాలకు దొరమైయుండును. అఘోరమయిన నరకమనిపించుకొనును ఆపడిగ అధోకుండలి అతడే జీవుడని పేరుగలిగి పాతాళలోకమెల్ల వ్యాపించి యుండును సూర్యుడు మొదలుకొని ధృవమండల పర్యంతరం స్వర్లోకం వాటివివరం బొడ్డుదగ్గర భూలోకం, కుక్షి భువర్లోకం, హృదయం సువర్లోకం, రొమ్ము మహార్లోకం, కంఠమందు జనర్లోకం, కనుబొమలసందు తపోలోకం, శిరస్సు బ్రిహ్మలోకం, యీప్రికారము బ్రహ్మండమంతా పిండాండమందున్నది. యిందులకు లక్షణము. శ్లో॥ దివం బ్రిహ్మండ నిలయం అస్మిన్ దేహే ప్రితిష్ఠితః। బ్రిహ్మండవావృతం దేహం మంద మధ్య ప్రితిష్ఠితమ్॥ అని సిద్ధాంతి గీతానుభవము. మును జెప్పిన పదినాడులలో పింగళ, సుషుమ్నలవివరం చెప్పితిమిగదా. కడమ యేడునాడుల వివరం అస్తి, జిహ్వకలు రెండున్ను కన్నులయందుండును. అలంబ, పుష యీరెండును చెవులలో నుండును. క్రుకురు, దేవదత్త యీరెండున్ను నాభిస్థాన మందుండును. యిడ, నాగ యిది మలమూత్రద్వారాల నందునయుండును. దశవాయువుల వివరం ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయ, వీటిలో ప్రాణవాయువులు అయిదు. వాయువులుగాక యింకా పదివాయువులు గలవు. అవియేవంటే వ్రజుడు, ముఖ్యుడు, అంతర్యామి, ప్రిపంచికుడు, యీవాయువులు నడిచేక్రిమం. ప్రాణవాయువులు ౭౨000 నాడులు చుట్టుకొని మూలాధారమందు ఓం అనివెళ్లి నాభిచక్రమందు హాంఅని

తాకి సంఅనిఇడ, పింగళగుండాకపావానకుచుట్టిఅక్కడనుంచినాసికమున పండ్రెండు అంగుళములువెళ్లి 4 అంగుళాల ప్రిమాణం వాయువులయ ము 8 అంగుళాల ప్రిమాణాంలోనికి పోవును. కనుబొమలనడుమలయ మగును. యీప్రికారం ౬౦ ఘడియలకు ౨౧౬౦౦ శ్వాసలు నడచును. యిందులో ౭౨౦౦ శ్వాసలు లయములవును ౧౪౪౦౦ శ్వాసలు నడ చును యీ ప్రకారం మనిషి మొదలు ప్రాణులకు ఆయుర్దాయంక్షీ ణించును; అపానవాయువు గుదస్థానమందుండి మలమూత్రిము విసర్జిం చును. వ్యానవాయువు చర్మమందుండి స్పర్శభేదము తెలుస్తు కలలు విండించును. ఉదానవాయువు ఉదరాగ్నిరేపి భుజించిన అన్నోదకాలు పచనముచేసి నాడులకన్నిటికి పంచిపెట్టి అన్నిటిని పోషించును. సమాన వాయువు అన్నిటిని సమానముగా నడిపించును. ప్రాణవాయువు కర్మ వాయువుల వివరం నాగవాయువు దుఃఖించేది: తుమ్మేది, కన్నులు తెరి చేది, ఎక్కిళ్లు వచ్చేది, వాకరించేది. కూర్మవాయువు. ముఖము విక సించేది, కన్నులుమూసేది గగుర్పాటుకలిగించేది. ఆవలింతలువచ్చేది, కృకరవాయువు. హాస్యముచేసేది. దేవదత్తవాయువు పరుగు బారేది తిరిగేది, యుద్ధముచేసేది. ధనంజయువాయువు శరీరాన్నివిడిచి ప్రాణము పోయిన తాను మూడుదినములుండి శరీరం వ్యాపించి దేహము చెడిన తర్వాత తానుపోవును, ౨ వజ్రుడనేవాయువు కాళ్లమెముకలు రెండు, కుదురు మెముకలు రెండు, వున్నతాదులు నిలిచి శరీరానికి వాతము, దగ్గు, శరీరము చిక్కిపొయ్యేదిన్ని చేయును. ఇంకా నానావాధ్యులు కలుగచేసును. ముఖ్యుడనే వాయువు చేతుల మెముకలు రెండూ కుడిన తావున నిలిచి భుజము యందుండి శరీరానయుండే తత్వాలనెల్ల ఒక వంకకు తెచ్చును. అంతర్యామి వాయువు పురుషునకు సోపేమణమై నిలిచి ప్రాణవాయువును ప్రేరేపణచేసును. ప్రపంచవాయువు శరీరానకు అచ్చుచీల బిగించినటులుండును. శరీరము చెడితే తానుచెడును. ధాతువు లేడింటికి వివరం; రసము, రుధిరము, మాంసము, మేధస్సు, అస్తి, మాస్తిమక్కము, శుక్లము.

పంచకోశాల వివరము:— అన్నమయ. ప్రాణమయ, మనోమయ విజ్ఞానమయ, ఆనందమయ.

వీటివివరము:— అన్నమయమనగా సప్తధాతుమయమైన స్థూలశరీరమందుండు అన్నరసముతోకూడి జీవుడాయెను గనుక అన్నమయకోశము పంచప్రాణాలు కర్మేంద్రియాలతో కూడినందున ప్రాణమయకోశం పంచప్రాణాలను కర్మేంద్రియాలను వేరుచేయగా మనోమయకోశముఆమనస్సు జ్ఞానేంద్రియాలతో కూడుకొనగా విజ్ఞానమయకోశం జీవుడు సుషుమ్నయందు అవిద్యతో లీనమవుతున్నాడు గనుక అవిద్య ఆనందమయకోశము. ఈపంచకోశాలు ఆత్మను తెలియకుండా పొరవలె కప్పుకొనియుండును. యిది కోశాలవివరం.

యిక దశావస్థల వివరం దశావస్థలనగా జాగ్రత, స్వప్న, సుషుప్తి, తుర్య, తుర్యాతీతం, జాగ్రతలో జాగ్రత, జాగ్రతలో స్వప్నము, జాగ్రతలో సుషుప్తి ఈప్రకారము స్వప్న సుషుప్తులకు కాగా తొమ్మిది తుర్యం పదియవది తుర్యాతీతం అతీతం వీటికి వివరం:- జీవుడు భ్రూమధ్యమందునిలిచి శబ్ద, స్పర్శ, రూప, రస గంధాదులు అయిదు వచన, దాన, గమన, విసర్జన, ఆనందాలుఐదు. మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు, ఈపదునాలుగు తనసమీపమున సేవకులు సేవలుచేయగా పరమాత్మ అనుగ్రహమున జీవుడు సుఖదుఃఖాలను చూస్తూ రాజుగా వుండగా జాగ్రదవస్థ అనిపించుకొనును.

స్వప్నమనగా అంతఃకరణాలు నాలుగు తీసుకొని కడమ పదిన్ని మధ్యమందునిలిపి జీవుడు ఆనాలుగింటితో కంఠస్థానమందువుంచి మనోబుద్ధులు రెండు తీసుకొనిజీవుడు వేరేయొకస్థలముచేరి కార్యమగుచుండగా సుషుప్తి తప్పించుకొనును ఆరెండింటిలో మనస్సు అక్కడవుంచి బుద్ధితోగూడా జీవుడు మరియొక తావునకు పోయినపుడు తుర్యమనిపించుకొనును.

అప్పుడు శ్వాసలు త్వరగావచ్చును. కనుక తుర్యమనబడును. తుర్యాతీతమనంగా ఆబుద్ధి అక్కడవుండి జీవుడుతాను ఒక అజ్ఞానమందు బడి తన్నుతాను మరచి పైన పాటుబాటినను తెలికయుండేది. తుర్యాతీతము ఇదిగాక మధ్యావస్థలని కలవు వాటికిన్ని జాగత్స్వప్న సుషుప్తులు గలవు. యేలాగంటె మునుపు ఒకరిని గుర్తెరిగియుంటే వాడు కొన్నిదినములకువచ్చి నన్ను గురుతెరుగవా యనియుంటే యెరుగుదు నన్నది తుర్యావస్థ. ఇతడెవరోయని సందేహముచేత తెలియంది సుషుప్త్యావస్థ. కొంతసేపటికి వలాని పేరు ఆనాటి వ్యాపారాలు చెప్పునది జాగ్రదవస్థ, జాగ్రతలో జాగ్రతనంగా అంతఃకరణాలుర యింద్రియాలు అనుభవిస్తు అన్నికూడవుండి జ్ఞానపరిపూర్ణుడై యుండేది యేదో అది జాగ్రతలోని జాగ్రత జాగ్రతలో స్వప్నమనగా మునుపు ఒకరికి ఒక మాట చెప్పివుండి వాడు అడగిన మరచి తిరుగా అవువనేది. స్వప్నావస్థ మరచిపోయి నేను గుర్తెరుగ ననేది జాగ్రతలో సుషుప్త్యావస్థ ఉచ్ఛ్వాసలు అదనముగా వెళ్ళేది. జాగ్రతలో తుర్యావస్థ సకల తలంపులు అణగి బ్రహ్మమయియుండేదిన్ని. కన్నులు తేలవేసి తూగు వచ్చేదిన్ని జాగ్రితలో తుర్యాతీతం యీఅవస్థ లన్నిటికిని జాగ్రతలో స్థానాలేవంటేవాటి వివరం భ్రూమధ్యమందు జాగ్రత దానికి రెండంగుళాలమీద సుషుప్తి దానికి రెండంగుళాలమీద తుర్యం యిదియేమేళగా అవస్థ యనిపించుకొనును. యిదిగాక కేవలావస్థ, సకలావస్థ, శుద్ధావస్థ యని మూడు విధాలు, యిందులో కేవలావస్థ మూలాధారానబడి సర్వాంగములను తెలియక అణవమలమనేది కప్పుకొని యుండేది. అంతః కరణాలను ప్రాపుగాచూచేది సిద్ధావస్థ.

ఓమ్‌తత్ సత్

సంపూర్ణం.

పరమహంస
కాళికాంబ పద్యరత్నములు

కా ల జ్ఞా న ము

పరమహంస కాళికాంబ పద్యరత్నములు

o — o

శ్రీకరముగ శివ కవులకు
ప్రాకటముగ భక్తులకును భావజ్ఞులకున్
లోకములలోన వెల్గుని
రాకారమునకు శరణు జాయర సిద్ధా.

క. శ్రీగురునకు పరశివునకు
బాగుగ సద్భక్తియోగ భావజ్ఞులకున్
యోగ తపో నిష్ఠులకును
రాగద్వేషులకు శరణు జాయర సిద్ధా

క॥ పండిత కవులకు నెల్లను
దండబొనరింతు తత్త్వపదార్థము భువిలో
ఖండా ఖండ మయుండై
నిండియు వెలుగైనవాడు నేర్పరి సిద్ధా.

క. కవితా కన్యక నెవ్వడు
కవిస్తుతియనుగురులగన్న కవితా నానా
కని విని గానని వారలు
కవులే కవి నేర్పులెల్ల కాళికె సిద్ధా.

క. కవియెంత ఘనుడైనను
మయబ్రహ్మను గెలువరాదు మాయల కవులే
కవియనగా నెటువంటిది
రవరవమన నెనిమిదింట యుప్పక సిద్ధా.

గీ. పట్టులేనికవిత భజియింపరాదయా
పట్టుదివ్యగురుని పదము కవిత
పదముకవిత బ్రహ్మ భావనగదవయా
గుట్టుదెలియు యోగ గుణము సిద్ధా.

గీ. నేర్పుకవులం తాము నెరయోధులనుటను
జ్ఞానకవులబట్టి కెర్లదిప్పి
నేర్పుజ్ఞానకవుల త్రాసున దూచరా
ఓర్పుగలిగి మోక్ష త్రోవసిద్ధా.

క. కవిహృదయము గనరాదయ
మయుబ్రహ్మ సహస్రనామ మాయలవాడే
ఎవరెవరి హృదయ పీఠము
కవికన్య మహామ్మాయి కాళిర సిద్ధా.

క. కవియనగా నెటువంటిది
కవిమయుమనె యడవిపక్షి గని తిరుగవలెన్
కవియనె చిలమును గనుగొని
కవియాకలి బాయుజేయు కవియగు సిద్ధా.

గీ. కవితనిబద్ధికి కన్నులసాక్షిగా
వాక్కుని బద్ధికి వోరులుసాక్షి
తాను నిబద్ధికి దైవముసాక్షియా
తను నిబద్ధికి ధరణి సాక్షి సిద్ధా.

క. దబ్బర కవులకు నెల్లను
గొబ్బున యమధర్మరాజు దెబ్బలు నిజమో
యబ్బరపు కవులవారే
మబ్బునబడినారుగనక మాయర సిద్ధా.

గీ. కవుల కెల్లను శిష్య గణమందు) నాపేరు
రవ్వకవుల పాద రేణువగుచు
కవులుయందరుగలరొ గట్టిశిష్యుండామె
కవుల కెల్ల కవిని గాంచు సిద్దా. 12

క. కవులకు యీవులు యిన్చుట
నయమే యీ సభలకెల్ల సన్నెన్నరహో
రసకవులకు రభసకవులకు
సరిగా యీవిచ్చివంపు జాణర సిద్దా. 13

క. కవిసూత్రము రెండు విధములు
తరియించెడు కవితయొకటి ధన్యులు వొకటో
ధన్యులగు కవుల చాటున
వన్యుడ నే నున్నవాడ వరయర సిద్దా. 14

గీ. ధన్యులైన కవులు యన్యాయన్యాయము
లన్ని యొక్కటి అని యార్భటించి
కన్న మేశినదొంగ కళేబరము రీతిరా
గాంచ గుట్టురట్టు ఘనత సిద్దా. 15

గీ. కన్నమేసినదొంగ క్రయముయెట్లున్నను
కొన్నిచిక్కనేని కొన్నిలేవు
యన్నిచిక్కనేని యాత్మచల్లారునో
యున్నవానిమనసు నెరుగు సిద్దా. 16

క. చందము చదివిన కవునకు
నిండెలులే వంతె కాని బందిలుగలవో
కొందరు యీపులు నిత్తురు
కొందరు యీవియ్యకుంటె బహందెలు సిద్దా. 17

గీ. విషము లమృతవాక్కు లివిగదాచందము
యమృతవాక్కు హరుడు కాళివిషము
విషము లమృతవాక్కు లీకుండు వొప్పడో
దోషములను దొలగ ద్రోచి సిద్ధా. 18

గీ. కవితకెల్ల సమ్మృతి గణములుపడవలె
విషవాక్కు కవితకు వ్యసనమెపుడు
వ్యసనమైన కవిత రశికులు మెత్తురా
వసయూలేని రుచుల పగిది సిద్ధా.

గీ. సకలాగమములందు సాక్షిమాళ్ళై కాని
మానవుడు దేవుడని మహిని గనరు
రాళ్లు దేవతలైతే రావలదా పోవలదో
గుళ్లు తిరుగనేమి గురుతు సిద్ధా.

క. శృతివాక్యము వినిచూడడొ
పతితము యేజాతిదైన సద్గురుసేవన్
పఠియించు బ్రాహ్మణోత్తమ
వటువృతము బ్రహ్మమంద్రు వారికె సిద్ధా.

క. గురుభావ మెఱుగకుండిన
గురువును తా నేమియెరుగు గురిలేకున్నన్
గురువుల మర్మము దెలియరు
గురువుల గుణనిర్గుణములు గోప్యము సిద్ధా.

క. శ్రీ గురుపదముల పట్టియు
బాగుగ త్రివిధప్రసాద భక్తుడైతే
యోగంబు జేయనేటికి
యోగులలో నుండనతడు యోగ్యుడు సిద్ధా.

గీ. గురుడు గురుడుయనగ గురిమెఱుక గురుతెఱుగు
గురుదృష్టి గురుతెరుగు గురుడు గురుడు
నాయంతగురుడై తె నన్నుగననేర్చును
నేతన్నుగనగనేర్తు నేర్పు సిద్ధా.

గీ. గురుడు గురునిపూజ గురుడు శిష్యునిపూజ
శిష్య గురువులయొక్క శివపునిపూజ
శివునిపూజించుటె శిష్యగురులెందరో
నిత్యముక్తిపరుల నేర్పు సిద్ధా.

గీ. గురునిమీదమనసు కూడి గట్టిగవుంచె
శత్రువులెందైన చనకగలర
శత్రువుల శిఖబట్టి చెండగురున్నాడు
భయములేలనోరుల భ్రమలు సిద్ధా.

గీ. అంతరధ్యాన్నమున అమనస్కుడై యుంచె
చింత గురునిమీద చిక్కియుంచె
పంతమా శిష్యునితో భంగమైపొయ్యేరు
భావమెఱుగలేని భ్రమలు సిద్ధా

క. జలనిధులీదగ వచ్చును
కులగిరులను నెగురువైచి గొబ్బునచేతన్
నిలువంగవచ్చు తనలో
కలనైననూ తన్ను దెలియ కఠినముసిద్ధా.

క. వేదంబులు శాస్త్రంబులు
వాదంబుల కొరకె చదివి వస్తువుగనిరా
యేదారి తెలియ లేకను
వాదములకు దిరుగు వొట్టి వధములు సిద్ధా.

క. పలుకు పలుకడ పలుకై
పలుకులలో నుండువాడు బ్రహ్మము తానై
వెలుగుచు వెలుగుల వెలుగై
వెలుగులలో నుండువాడు వెలుగై సిద్ధా

క. సంసారము నందుండియు
సంసారము మిథ్యజేసి సర్వము తానై
సంసార మందునిలిచి
సంసారే రాజయోగి సత్యము సిద్ధా.

క. తల్లియు కూతురు చెల్లెలు
యిల్లాలైయున్న భావ మెరుగక తిరిగే
వెల్లులకు మోక్షమార్గము
కొల్లలుగా నెట్లుదొరుకు కోర్కెలు సిద్ధా.

క. పెండ్లియగు పెండ్లి కూతురు
పెండ్లామని భ్రాంతిజెంది బిడ్డలగనుచున్
పెండ్లియగు విధము తెలియక
పెండ్లామని బలుకటేమి ప్రేమయొ సిద్ధా.

క. ఆకలి చంపియు కొందరు
నాకులు తిన్నందుచేత నడివిలో తిరిగే
మేకల కెల్లను మోక్షము
రాకేలను పోయెనయ్యా రయమున సిద్ధా.

క. ఎన్నగ నెముకలు వాతము
కన్నుల పుసినీరుబుగ్గ కాయము వినుమీ
చన్నులు మాంసపు ముద్దలు
పున్న మదృష్టించువాడు పురుషుడు సిద్ధా.

క. దర్భాసనాలు వేసుక
దుర్భాషల నొకరి నెపుడు దూషించెదుయా
నిర్భాగ్యు లేమిగాంతురు
దౌర్భాగ్యులు యెంచిచూడ ధరణిలో సిద్దా.

క, సన్యాసులమని కొందరు
కన్యలతో భ్రాంతినొంది కామాంధకులై
యన్యాయ వృత్తినొందిరి
సన్యాసులకేల ముక్తి సాధన సిద్దా.

క. సన్యాసమైన నొక్కటె
కన్యలతోనున్న నొకటె కనుపాపలలో
వెన్నెల జూచినవారలు
తన్నెరుగుమరయ్య యోగ ధన్యులుసిద్దా.

క. మనుజు లిది తెలియనేరక
మునులైనను తెలియలేరు ముక్తిపదంబుల్
ఘనులైన రాజయోగులు
తనలో తన్నెరుగువారు ధ్యనులు సిద్దా.

క. ఇలకళి వహ్నిజ్వాలలు
గనగాతను మధ్యమందు కనకాంగియుతా
గనిపించు సుగతినచ్చట
వనరుహ మధ్యమున హేమ వర్ణము సిద్దా.

క. ఖేచరియొక్కటి సత్యము
లోచనముల దృష్టినిలిపి లోజూచినదా
తోచునువింతలు భువిలో
నాచారము గలదుముద్ర లైదుర సిద్దా.

క. గుండ్లను ద్రిప్పితె పువ్వుల
చెండ్లను చుక్కలును శశియు చిత్కళలనగా
కండ్లకు నడుమను నావల
గుండ్లనుదాటినను ముక్తి కుదురగు సిద్ధా.

క. భూచరి భ్రూమధ్యంబున
ఖేచరి షణ్ముఖియు రాధ కేవలభక్తిన్
శోధింపగ శాంభవిపై
జూచితి నెనింకనొక్క చోద్యముసిద్ధా.

క. నాతియు తుదనొక నాతియు
నాతికి తుదనొక్క గోతి నయముగు భాతిన్
నాతికి గోతికి నావల
జ్యోతికిపై నుండు శివుని జూడర సిద్ధా.

క. నీవారశూకవర్తకు
భావంబున సూత్మరూపు బ్రహ్మముతానై
గావించి విశ్వమంతయు
స్థావరజంగంబులన్న తానగుసిద్ధా.

క. శ్వేతపు వర్ణములోపల
పీతకవర్ణంబు లనియు భేదించినవి
ఖ్యాగస్థిరమై నెప్పుడు
భాతిగ పైనుండునలదు బ్రహ్మముసిద్ధా.

క. సాయం ప్రాతఃకాలము
ఛాయాపురుషుండు నొసగు పద్ధతియందున్
కాయమునీడను జూతురు
మాయనుచును తెలియలేదు మనుజులుసిద్ధా.

క. తానెవ్వరు నేనెవ్వరు
తానే నేనాయె పంచ తత్వములందున్
తానను చు జీవకళలను
తానే తానాయె బ్రహ్మ తత్వముసిద్ధా.

క. నేజచ్చిన తాజచ్చును
తాజచ్చిన వెనుక పంచ తత్వములొకటౌ
తాజగతి భావమంతయు
తాచిత్తము నిలచియుండు ధన్యుడుసిద్ధా.

క. త్రిపుటస్థానమునందున
కపటంబులుమాని ముక్తి కాంతకు ప్రియుడై
వుపరతి సమరతి తెలిసియు
నిపుణత్వము తోడగూడు నేర్పరి సిద్ధా.

క. సోమప్రథమో యనుచును
యీమంత్రముచేత కన్య నీక్షించివయా
సోమునకును ధర్మసతియగు
భామామణి తనకునెట్లు భార్యగు సిద్ధా.

క. గంధర్వుడు రెండవదిన
మందు నపేక్షించి తాను మరులుకొవంగ
ముందైన భర్త చంద్రుడు
పందడి నెడబాయడేమి చోద్యముసిద్ధా.

క. మూడవదినమం దగ్నికి
చేడియెసతి యాయెననుచు చేపట్టియు దా
గూడెమును పెండ్లికొడుకని
చూడ నరుల కిదియు బ్రహ్మ సూత్రముసిద్ధా.

క. ఈసూత్రము తెలియక మరి
యేశాస్త్రము చదివియైన యెరుగరు తమలో
వాసుండై యున్న జగ
ద్భాసుని గనరైరి మాయ పాలై సిద్ధా.

క. అంతా బ్రహ్మమయంబని
సంతసమున దిరుగువారు సర్వజ్ఞులు శ్రీ
కాంతుని కృపచే వారికి
చింతలు లేవయ్యా యోగ సిద్ధులు సిద్ధా.

o — o

శ్రీ వీరబ్రహ్మణే నమః

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి

పరమహంస కాళికాంబ పద్యరత్నములు

శ్రీశైల శిఖరదర్శన
శ్రీశైలము తానుబోయి దెచ్చెను ఫలమున్
శ్రీశైలము యీశైలము
శ్రీశైల మవశ్యకరము సిద్ధము కాళీ.

క. శిఖరముగానక ప్రకృతి
శిఖరములను గాంచనేల శిఖరమునిదియే
శిఖరము శిఖరములోపల
నకళంకుడు శివుడువెలుంగు నరయుగ కాళీ.

క. శిఖరము పలుకను కులుకను
శిఖరము ముద్దులను గులుగు జీవబ్రహ్మం
శిఖరము నియ్యది శిఖరము
శిఖరములో నున్నవాడు శివుడగు కాళీ.

గీ. శివుడు దిక్కనియున్న స్త్రీ పురుషులేకాక
కాదు దిక్కనియున్న ఘనులకేల
వొక్కడే దిక్కని వైకుంఠవాసులో
కాళికాంబ హంస కాళికాంబ

గీ. శివుడు దిక్కని యట్టె తిరుగుచునుండంగ
ధవుడు కాయుడు గురుడు దండిగురుడు
చుండునెత్తిన పేను వుండిన చందమో
కాళికాంబ హంస కాళికాంబ.

గీ. ఆత్మజ్యోతినిజూచి యారగించగవలెను
ప్రాణలింగముజూచి బ్రతుకవలెను
బయలు జ్యోతినిజూచి ప్రకృతి గనవలె
కాళికాంబ హంస కాళికాంబ.

గీ. నారాయణధ్యాన్న మూనుట యుత్తమం
నారాయణధ్యాన్న పానమైతె
సాలోక్య సామీప్య సారువ్యముల గెలుచు
కాళికాంబ హంస కాళికాంబ.

గీ. నవరత్న కిరీట నాలుక బిరెత్తి
నారాయణధ్యాన్న మందవలయు
నమలికుచి గన్నపుడె నారాయణునిగనె ॥కాళి॥

గీ॥ నోటి నాలుకసందు రోకలియున్నట్లు
రామభజనసేయు రాదు నోరు
పాపికర్మినోట పట్టదో రామక్రియ ॥కాళి॥

క. ఒకరోకటిపై నాలుక
ప్రకటీతమగ భజనశాయ పైరోకలియా
రెండ్రోకండ్లను చీకటి
దిందొండగ పిండిగొట్టి దెరగవె కాళి.

క. ఓకపదవి వృధివిగుణమగు
పై పెద వాకాళ గుణము బ్రహ్మాండంబై
పెదవులు రెంటికి మధ్యను
గనుగొను పదునాల్గు భువన భరణవి కాళీ.

గీ॥ నోరు భరణియాయె లోపల లోకంబు
ఉన్న దివ్యస్థలము తెలియనాయె
తిరిగి తెలియలేరు దివ్యస్థలంబిది ॥కాళి॥

గీ. వాక్కు బ్రహ్మంబని వర్ణింపనేరరో
చూపు నీశుండని చూడలేరు
కోర్కె విష్ణుడౌట కొనసాగనివ్వడో ॥కాళి॥

గీ. బ్రహ్మమనగ వేరె పరదేశమున లేదు
బ్రహ్మమనగజూడు బట్టబయలు
తనకుతాన బ్రహ్మ తారకమౌనయా ॥కాళి॥

గీ. తనకుతానె బ్రహ్మ తారకమెట్లౌను
తొలుత నోముఫలము తెలిసియుండు
అనుకూలసతివలె యామహాబ్రహ్మమో ॥కాళి॥

గీ. అన్యాయమేమనుట యడిగేరుయన్నలు
పిన్నవారలకెల్ల పేరులేదు
బ్రహగన్నవారి భ్రమలు యిట్లౌటనో ॥కాళి॥

క. పదియింటనున్న బ్రహ్మము
పొదలో నాల్గింటనున్న పోబడిగనుడీ
ముడిబొమ్మ సందుజూడుడు
కడలను వెలుగొందు కళయు గాంచగకాళీ.

గీ. పరమేశ్వరధ్యాన్న పఠన శాయగవలెను
కఠినచిత్తునికైన శఠునకైన
పాటకోగులకునైన మహాత్ములస్మరణయే ॥కాళి॥

కాలజ్ఞానము

గీ. దేదీప్యమాను గురుడు దేహమందుండంగ
దాహశోకరంబు దగ్ధమాయె
నిద్రమోహములకు నిలిచి గురుడున్నాడు ॥కా॥

గీ. వినవమ్మ యొకవార్త వినఘోరమాయెకు
కనవమ్మ సద్గురుని కాంతులేక
మనవమ్మ యాత్మలో మహిమ బ్రహ్మంబని ॥కా॥

గీ. గురుధనము గుడారు గూర్చివేసితెగాని
యుగరు గంధము వాయు వలదినటుల
మనసునకెన్నియో మాయలు చెప్పునూ ॥కా॥

గీ. పేరుమనసుమాయె పెనుబాముసమమాను
పెద్దబ్రహ్మము పేర బిలువనాయె
మనసువాయువౌట మరియాద తెలియరో ॥కా॥

గీ. గురుని బుద్ధియందు గూర్చివేసినయట్లు
పటువిడుపులేక పట్టవలెను
పట్టుమద్ధారు పట్టుగాబట్టుడి ॥కా॥

గీ. పట్టుబట్టినేని పట్టువదలగరాదు
పట్టువదలనేని పదవిలేదు
పట్టివిడుచుటకన్న ప్రాణమిడుచుటమేలు ॥కా॥

గీ. గురుసూత్రమేమైతె కక్కులు గరచునా
గుణము లేకున్నను కక్కగరచు
కక్కకున్న గుణము గురునికి లేదయా ।కా।

గీ. గురుడు గురుని గుణము తక్క కుక్క గుణము
యీరెండువోర్కలైతె చక్కనౌను
చక్కనై నగుణము మెక్కవగదయా ।కాళి।

గీ. చట్టమురికితొత్తు దైవాన్నిగనలేక
చుట్టుకోటబెట్టి చూడనియుడో
కోటగమ్యము తెలిసి బూటకమిడవలె ॥కాళి॥

గీ. చట్టము రోతదా స్వామిలేదనియేర
పట్టిమాటలనిట్లు వదరనేల
దిట్టమైనాగురుడు దేదీప్యమైనాడు ॥కాళి॥

గీ. కృతత్రేత ద్వాపర కలియుగంబులవాడు
యెన్నదగినరాజు లెవరుగలరు
సద్గురుని నమ్మిన సత్తుభరతుండయా ॥కాళి॥

గీ. రాజువివేకియై రాజసంబుననున్న
యోగభావనతెలుప బోదుగాని
ప్రకృతిదొరలైతె పరబ్రహ్మతరమటో ॥కాళి॥

గీ. రాజచిహ్నములమీకు లాభంబులౌగాని
యోగచిహ్నము మీకు ఘనతగాదు
రాజచిహ్నములమీకు రాగొట్టు పోగొట్టు ॥కాళి॥

గీ. రాజచిన్నకు భరత రాజంతవాడైతె
రాగొట్టు పోగొట్టు రాకనిలచు
రాజయోగమార్గ రాజు భరతుండయా ॥కాళి॥

గీ. యతులైన మునులైన నెవ్వారైననునేమి
సోమయాజులైన దొడ్డఘనులు
వనితలడ్డమైన వచ్చు తల్లనవలె ॥కాళి॥

గీ. అనకున్న యేమిటి అడిగేరు పెద్దలు
రంకు నెత్తిగొట్టి రాలవేసు
వేసి వెతలగలిపి యేభ్యంబు జేసునో ॥కాళి॥

గీ॥ పెద్దలకెల్లను బుద్ధిక్రమం బిది
చిన్నవారలకెల్ల పేరులేదు
చిన్న పెద్దల క్రమము పేరుయెట్లుండవలె ॥కాళి॥

గీ॥ మోహపాశంబులు మొదటనే పెనుబాము
క్రియలు వద్దుపరచ క్రిందివేరు
అందమైనజ్యోతి అరడౌట గదవయా ॥కాళి॥

గీ. పాతికెకు గొన్నట్టి భక్తిము క్తులుయేమి
పాతికెకు గొన్నట్టి వలువలంజ
లంజపక్కన బండె నాలుగు పాతికల్ ॥కాళి॥

గీ. నాలుగుపాతికె ల్నాణ్యంబు చెడిపోయె
పాతికెలో గూడ బ్రష్టుపాయె
బ్రష్టులై బ్రాహ్మణ్య ఫలమంత బోయెనో ॥కాళి॥

గీ కాయమనెటివిల్లు కదలకుండగబట్టి
బుద్ధియనెడి నారి పొరలకుండ
మనసనెటి యంబుతో మరిగురిచేయరా ॥కాళి॥

గీ. మనసుకు బుద్ధికి మరసీల గొన్నట్లు
గురువిధ్యానముసేయ కూడదాయె
ఎరుకన సుత్తెచే నెగురగొట్టితె పలుకు ॥కాళీ॥

గీ॥ అజ్ఞానపుసీల యాదిమహాబలిమియా
సుత్తెచే బాగుగా చెండవలయు
సీలతెగిపోయిన శిస్తుగాబలుకునో ॥కాళీ॥

గీ. కల్లగురుడు గట్టు కల్లకర్మంబులు
మధ్యగురుడుగట్టు మంత్రములను
వుత్తముండు గట్టు వుర్వ్యపై పాలించ ॥కాళీ॥

గీ. పైన తరువగాను ప్రకృతియానెయొడు
చీకటంతవిచ్చి తేటనిలిచె
తరువతరువగాను తరువపమృతమాయె ॥కాళీ॥

గీ. ప్రకృతి విడగొట్టి పట్టివిరచి తెకాని
వికృతియానగుణము విరుగబోదు
ప్రకృతిపుటముంచి వికృతిగవవలె ॥కాళీ॥

గీ. మేళమువాయించి మెఱుపులు గనెనయా
మేళజతలు పది మెరుపువొకటి
పదికన్న మిక్కిలి బ్రహ్మంబు లేదయా ॥కాళీ॥

గీ. మాయగుంపుజేసి మరితెరసాటునై
వున్నవానికడను వున్నవాని
కన్నవారి మోక్షు ఘనులైరి గదరయా ॥కాళీ॥

గీ. నిన్నుజూచెదనంటె గన్నుదాగనలేదు
తన్నుజూచెదనంటె నిన్ను గనదు
నిన్నుగన్నయప్పుడె మున్ను వెనుకటివన్ని
చిన్నభిన్నములాయె చెలగి ॥కాళీ॥

గీ. మాయలంజొక్కటి మర్మంబుగనియదు
ప్రత్యక్షలంజొకటి పక్కనుండి
యిద్దరిలంజల యిల్లది చెడిపోయె ।కాళీ।

గీ. ఇద్దరి వంటక విహరించి తిరుగాడు
వాడు ఎంతవాడు వసుధలోన
సర్వసిద్ధుడౌను సర్వంబుతానౌను ।కాళీ।

గీ. బుద్ధిపురుషుండాయె పొలపార మోహంబు
బలుబంజిలగుచును ప్రాణములకు
యొందజిహ్మవంటి యుపకారిగావలయు ।కాళీ।

గీ. మంచికన్నలైతె మాయజూచినయపుడె
చెలనమేలబుట్టు చెడ్డకన్న
మంచికన్నలైతె మలనంబులేదయా ।కాళీ।

గీ. యెట్లునిస్సారమొ యేమొకో యీమహిమ
శివునిమాయాయేమొ తెలియరాదు
యన్నిబ్రహ్మపురుషులు కనుగొనిరిగదవయా ।కాళీ।

గీ. యెన్నిలెక్కలుజేసి యేమికనగలవారు
పన్ని యన్నిటికంటె ప్రబలువారు
ప్రబలుట విడిగాను పన్నిదమొవ్వరు ।కాళీ।

గీ. వొక్క తెరలెక్కను మరుగుబెట్టుట చెప్పె
వొకటి స్థిరముజేసి రెండుబెట్టి
మూటిచే భాగించ మునిగియా లెక్కంత ॥కా॥

గీ. అయినలెక్కనంత వావలబెట్టుడు
రెండు స్థిరముజేయు మూడుబెట్టి
అయిదింటభాగించ యంతయొకటాయెను ॥కా॥

గీ. లెక్కవొకటినిలచి రేచించ పూరించ
రానుపోను విశ్వ రాముడాయె
వొకటిమైన లెక్క వర్ణించశక్యమా ॥కా॥

గీ. వొక్కటొక్కటి తెర పెక్కుండ్రుగలవయా
ఒక్కమనసులోటి నిక్కకుండ
త్రొక్కవట్టేసరికి చిక్కును పదవయా ॥కా॥

గీ. కరణమున్ను వాయుకర్త
కలదిరావనా తనకుయాడు కట్టెదు కట్టున్
కట్టెడువను తెవ కెప్పుడు
కట్టెడువను సృష్టికర్త ఘనుడగు ॥కా॥

క. ఎప్పుడు సద్గురు యోచన
తప్పక సిద్ధించుటప్పు టప్పటికి తెరల్
గొబ్బున యుద్ధము వచ్చును
తప్పలుగద కల్యమాంస కాయము ॥కా॥

గీ. విజ్ఞానమనగురుడు యింటనేయున్నాడు
సుజ్ఞానివైతేను చూడనేర్చు
యజ్ఞానివైతేను యంధుడై పోవును ॥కా॥

గీ॥ తనకుధర్మము దెలుప తనవెంటగురుడుండ
కల్లగురులపైన కాంతియేల
కల్లసత్యంబుల కెల్లగురుడున్నాడు ॥కాళి॥

గీ. అడవిలోపలగురుడు యాతపరిక
యాడవినతికెనమన్న యానందమైనాడు
పరికిగచ్చపొదలు బలిసియున్నావయా ॥కాళి॥

గీ. గుడ్డివానిపైన కుంటివాడున్నాడు
దొడ్డవారికెల్ల తొ్రవజూప
కుంటివానిగుణము గురితెరిగ్గి బతుకరో ॥కాళి॥

గీ. జీవిలేకనుపైన చెరియించుచుండును
జీవిలేకను నీట దిరుగుచుండు
జీవి చతుర్భూత సమ్మేళమానారో ॥కాళి॥

గీ. తొ్రరిగుడిశెలోన జ్యోతియుండినరీతి
వెరిగుడిశెలోన ప్రభలనూయె
వెరివగులు గనుక యోచనగనలేరు ॥కాళి॥

గీ. గవాక్షిలోజ్యోతి కాంతివొచ్చినరీతి
యాత్మలోపలమోక్ష మరయువలయు
నాత్మగవాక్షి కవి యెన్నిమాతలో ॥కాళి॥

గీ. మంగళితవాస్తుడై మాతలుగడెకీసి
ముక్తిపదంబును మట్టవలయు
కావలిమార్గముకడకు తోలిగితెదొరకు ॥కాళి॥

కాళికాంబ పద్యరత్నములు

గీ దయచేసి మాగ్గురు తల్లి తేయంగుళం
ఆత్మలోపల మోక్ష మంటుకొనుచు
వారివాహనములోను వైకుంఠమెచ్చును ॥కాళి॥

గీ ఘన వైఢూర్యవాహనము గలిగివున్నదగనుక
కావలిమాగ్గురు కడకు తొలగి
వైకుంఠమిదోయని వొప్పగింతురుగదా ॥కాళి॥

గీ ద్వారముకావలి దొడ్డవారలుగనుక
వాకిటికావలి వారివాహకము
నెవరెవరికిని తెరిగి తెరువులిడురుగదా ॥కాళి॥

గీ. వింతచింతఅంత సంతగాయగజూడు
సంతకాయవొక్క సగముజూడు
సగముసంతగాయ సర్వంబుయనిజూడు ॥కాళి॥

గీ. విషసూ వమునుబట్టి విదళించిగొట్టగ
విషముయెవ్వరికైన విదలగొట్టు
విషముగొట్టినమహా వింతలుబుట్టును ॥కాళి॥

గీ. తనవిషము తాను విరువక
మానువెవ్వరునైన దీని మూలముగనిరే
తనవిషము తాను విరుచుట
పనిగని చిన్నమహమ్మాయి వంపుకవీర.

గీ. అందరిని తల్లిగా యాత్మలో దలచిన
సందేహమనె తెగులు చచ్చిపోవు
తెగులు చచ్చినవెనుక దేవుడు తానౌను ॥కాళి॥

కాలజ్ఞానము

ఆ. తనతల్లినిజముని తప్పకజూచిన
తనకుతాను బ్రహ్మ తారకంబు
బ్రహ్మసూత్రం బిది పరబ్రహ్మ మడియాను ॥కా॥

ఆ. తరుచుమాటలేల తత్తుల్యమేకానే
యిరుగు పొరుగుమాట వివరమేల
పరమయోగియైతె పలుపమాటలుయేల ॥కా॥

ఆ. పరమయోగియైతె బ్రహ్మంబు బ్రహ్మంబు
పలువయోగియైతె పలువ పలువ
పరశివుడైతేను భావన భావన ॥కా॥

ఆ. భావనభావన పరశివసూత్రము
గోవుకు భావన కొట్టుకిట్టు
భావములోజూచి బ్రహ్మంబుచూడరా ॥కా॥

ఆ. బ్రహ్మంబు యీదుట పరులకు దుర్లభం
బ్రహ్మ బు నీదెకి పరమయోగి
బ్రహ్మతెప్పచేసి ప్రకృతి యీదరా ॥కా॥

ఆ. తెప్పసూత్రముదెలిసి తేలి యీదగవలెను
యీతసూత్రముదెలిసి యీదవలెను
లోకుపాడవుదెలిసి లోకంబు కనవలె ॥కా॥

ఆ. ఆత్మసముద్రంబు నడియీదరాదయా
బయటిసముద్రంబు దారయీది
లోసముద్రంబులో కాలయముడున్నాడు ॥కా॥

గీ. కాలయమునికిబొమ్మ కట్టితేనేగాని
కాలయముడులోలి తోలకొట్టు
కాలయముని గళము ఖండించునో కాళి ।కాళి।

గీ. పంచశతకోటి బ్రహ్మాండంబులుండంగ
యంచలరముగాదు యెవరికైన
కొంచెమాయిశక్తి కోటలో శివుడుండు ।కాళి।

గీ. అందరిలో శివుడు యానందమైనాడు
కొందరిలోవుండి వుండకట్లు
గాంచవీరిద్దరి కర్మబంధ మదేమొ ।కాళి।

గీ. ఏనూరుకోట్లకు యోచనలెదుండు
యోచనలో దృష్టి వెలుగుచుండు
సృష్టిజాణట్టిలో జిక్కి యున్నాడయా ।కాళి।

గీ. కన్నులకుబహుతెరలు కడకుదొలగితెగదా
జ్ఞానమనెడిజ్యోతి కానవచ్చు
కన్నులకు బహుమాయ గప్పిమబ్బువేసె ।కాళి।

గీ. అప్పటికి ఓబుట్టి వదిచెప్పనేపద్దు
తిరిగి మల్లివస్తె తెలియవలద
యది తెలిసినవాడె యానందబ్రహ్మంబు ।కాళి।

గీ. బ్రదాయుధములందు బలిమి గురువకుగద్దు
భద్రమైభావమా లీలమైతె
భద్రంబ్నిరాకార బ్రహ్మమంటెతెగదా ।కాళి।

గీ. రాత్రిపగలునాల్గు పడవులందగవచ్చు
గురుశిష్యభావన గురుతుయుంటే
గుణమువంకబోతె గుడ్డెద్దు చందమా । కాళి।

గీ అజ్ఞానసుజ్ఞానమది భంగగముజేసి
యెడమ కుడినివేయ నేర్పుగురుడు
యాత్మబొంగరమట్లు యాడించనేర్పునో । కాళి।

గీ. వేషముసన్యాసి యాచనప్రకృతి
పూజచేయుటయేమి పుణ్యమబ్బె
ప్రకృతిదీసినా ఫలమబ్బెగదవయా । కాళి।

గీ ప్రకృతిగురుపూజ పట్టునేరాదయా
ప్రకృతిమింగిన గురుని పాదపూజ
పాదపూజ బ్రహ్మ భావనగదవయా । కాళి।

గీ ప్రకృకాంతదీసి వట్టి ముల్లెగకట్టి
పెట్టెలోపలవేయు పెద్దలరుదు
వుత్తమైనా పెద్ద లుచితంబుగనలేరు
వేమనంతపెద్ద వెలకు । కాళి:

గీ. కూటికొరకు వగులు గుండించి చత్తురు
కూటికొరకు జగము కెదురుపడును
కూడులేకయున్న గురుడు శిష్యుడులేడు : కాళి।

గీ మనసులోసూక్ష్మవు మలినంబు బుట్టినా
మనసులోని ప్రభువు మాయకాదు
యజ్ఞానివాద్బునని యటుబడి వుడుకునో । కాళి।

గీ. మనసు నిర్మలమైన మనసుతా గనుగొన్న
మనసులోనాయున్న మాయగన్న
మనసుపరంజ్యోతి మనసె పరశివుడయా ॥కాళి॥

గీ. మనసుకు గురునకు మహావైరవర్గంబు
యానోకాదో పెద్ద లడిగి కనుడి
నేర్పుపెద్దలైతె నెఱుగుదు రీతిగ
వేమనంతిపెద్ద వెతకు ॥కాళి॥

గీ. వైరివానికైన వెయ్యివరువులనేల
వెతకవచ్చు మనసు నెవడు నిలుపు
మనసు నిలకడజేయు మాయబోగొట్టదా ॥కాళి॥

గీ. మనిసుకన్న వేరె మహిమంబు లేదయా
మనసుకొక్కటి గురి మాయకాదు
మాయకోవలోన మర్మంబు గనవయా ॥కాళి॥

గీ. మానసము శుద్ధైతె మరిదండమేటి॥
మానసము శుద్ధైతె మంచిదనుట
మంచిచెడ్డలకెల్ల మానసంబేకదా ॥కాళి॥

గీ మానసము దొడ్డది మరియెవ్వారికైన
సుఖదుఃఖములకును సూత్రధారి
సూత్రమర్మము దెలియు సుఖదుఃఖములులేవు ॥కాళి॥

గీ. మనసు భంగముకాయ మరిమూడుగలవయా
చూపు మనసు కోర్కె చుట్టి పట్టి
మట్టుజేసితె ధ్యాన మరియాదగానుండు ॥కాళీ॥

గీ. ఆమాటికిని పైపై మున్నారుకోట్లకు
శత్రుపంపులుగలవు చెరచనెపుడు
వదిగో పంపువొచ్చె వరసి ఖండించరో ।కాళీ।

గీ. భావభావమునందు పంపు చప్పునవచ్చు
పంపు తెగవేసిన భావమమరు
భావమనగ బ్రహ్మ తేదమాగదవయా ।కాళీ।

గీ. పంపు చొరుపకుండ పరిహరించును యోగి
కొంపచెరుపకుండ నుండు భోగి
రంకుసున్నయైతె రఘురాముడున్నాడు ।కాళీ।

గీ. ఎరుకనై నవంపు నేర్పున మెడబట్టి
కోడిపోలేరుకు గొట్టినటుల
గురిని బలాదూరు కొట్టు బ్రహ్మజ్ఞాని ।కాళీ।

గీ. హాత్, ఛీ, యనివంపు వనగవేసును భోగి
చిచ్చి ఛీ యనియొద్ద చేరకుండ
మీసము రొయిడవేసి మీటకొట్టును యోగి ।కాళీ।

గీ. చిచ్చిఛీయంటేను చిత్తుదేవతయగును
చాచ్చాచోయంటేను చొచ్చులోక
గృహములో వలబోవ ఖండలిపై కెగసి ।కాళీ।

గీ. చిత్తుదేవతనెట్లు ఛీయనినేర్చును
దివ్యాంజనము చేత జిక్కవలదు
చిక్కినవారికే చిన్నలకునేలవయా ।కాళీ।

గీ. జిహ్వాపృథివిగుణము చిక్కు తెలియఁగనియదు
పృథివి కెంతపూరి పుట్టుచుండు
పూరిపుట్టినవిధ బుద్ధులు బుట్టునో । కాళి।

గీ. జీవుడుకంసాల చిక్కుదెలియఁగరాదు
భావమైతెపర బ్రహ్మమతడు
వానికి పేరేమి వాడెవరశివుడయా । కాళి।

గీ. ఆటువంటి శివునకు అందరు సునుపూజ
గాలికిపర్వతం గదలినటుల
కదలకుండగబట్టి కాలమేయఁగవలెను । కాళి।

గీ. హరహరాశివపూజ నారగించెటివేళ
వజ్ఞానిదేహంబు వదిగొనివచ్చు
పొమ్మననేర్పరిగి బోగొట్టగదవయా । కాళి।

గీ. ఈదివ్యమందిరం బిందెవ్వరొత్తురు
ప్రభువుయెఱుకవాండ్లు తత్వగాండ్లు
శివునిముట్టకుండ చిందొండగొట్టిరో । కాళి।

గీ. గాయిత్రిమంత్రంబు గళమందు నెప్పుడు
ఘూర్ణిల్లగా సూత్ర గొడువయేల
సూత్రధారులు ముక్తి చూపరుగదవయా । కాళి।

గీ. గుదస్థానమున నధో కుండలియుండంగ
యజ్ఞసూత్రధార మేయనేల
వేసి యూర్థ్వముఖము రేచించవలెవయా । కాళి।

గీ. రెంటిలోనాపొంలి రేదించవలెనయా
రేదించి పూరించి లేపవలెను
లేపి సద్గురువద రేణువు గనిరయా ॥కాళీ॥

గీ. ఉశ్వాస విశ్వాస మీశ్వరుడు వాయువు
తక్కతసుకులుగాదు తాను బ్రహ్మ
ముసుకులోనాశివుడు పొసగియున్నాడయా ।కాళీ।

గీ. పాగాలు చొక్కాలు పైవచ్చడంబులు
మెక్కవై నాసొమ్ము లెందుకొరకు
చక్కదనంబొక్కటి సంతోషకరమొకటి
చావుయొక్కటి సమత జెంద ॥కాళీ॥

గీ. యెర్రబట్టలుగట్టి తొర్రిమాటలనాడ
పరియోగి గాని వదవిగాదు
యెర్ర పచ్చ తెలుపు మలినంబు నొక్కటే ।కాళీ।

గీ. భూతిపూసినేని పుట్టు కుదురగవలయు
మట్టుచేసినభూతి మహాత్మ్మయిభూతి
భూతిభూసినేని పుట్టుగిట్టులులేవు ॥కాళీ॥

గీ. వట్టివర్ధనలు బాగుగా ధరియించి
పాపజాతి మనసు పట్టలేరు
మనసుపట్టిపట్టు మహిమాగన్గొనుమయా ॥కాళీ॥

గీ. పరమభాష్యకారి భక్తులకు భువిలోన
పరమార్ధముగ నీవి నివ్వవలెను
యీవివిదయస్థంభ మిచట నిహాపరములు ।కాళీ।

గీ. పరమభాగ్యకారి భక్తుడైతే భువిలో
హరహర శివపూజ లరిదు నేర్పు
ముక్తికర్తయైతె మోక్షంబునిచ్చునో ॥కాళి॥

గీ. సప్తకోటిమంత్ర సాధకులెవరయా
సప్తకోటిమంత్ర జాడలెరుగ
సప్తకోటిమంత్ర జాడలొక్కటెనయా ।కాళి।

గీ. కడుపు హోమగుండ క్రమమాట దెలియరో
క్రమముదెలయకున్న కష్టమౌను
కడుపునోవఘనుడు కార్చిచ్చు గదవయా ॥కాళి॥

గీ. కార్చిచ్చునకుభక్తి క్రమములో వేయుము
క్రమముతప్పనేని కళలు లేవు
కళలు యీశుండౌట కార్చిచ్చునకుభక్తి ।కాళి।

గీ. చిచ్చుకు భక్తిపడు శిమలో బెట్టిన
నచ్చునొచ్చునని సాధకుండు
హెచ్చైన కొలువున పుత్సాహపరుడౌట ॥కాళి॥

గీ. హోమగుండమూపైన వొట్టిమంత్రస్వరణ
పూజచేయుటయేమి పుణ్యమబ్బె
తమహోమగుండంబు తాపు తెలుసుటగాక ।కాళి।

గీ. అష్టమూలవున్న ఆగుండమేకాని
యిష్టమైనగుండ మెరుగలేరు
కష్టమైన యిష్ట కార్చిచ్చుగనవలె ॥కాళి॥

గీ. చిచ్చువగూర్చివ యూకలి
చచ్చునో నొచ్చునో జీవ జాడలుజూడన్
వొచ్చునో పోవునో మెలకువ
దెచ్చునో జీవకళలు హెచ్చునో ।కాళీ।

గీ. కర్కోటకుడుయూనె కార్చిచ్చు పామొకటి
నిక్కనీయదు బుద్ధి నిలువకుంటె
చక్కనిబుద్ధైతె సాయుజ్యమిచ్చునో ॥కాళీ॥

గీ. గుండలో త్రైతేను కుములుక కుములుక
దండియేడ్పులనేడ్చు మొందుగాను
చెండాలి మొదటనే చేయిచ్చి తెలుపమన ।కాళీ।

గీ. రంకులాడిబొంకు రాదెల్పెకఖ్యమా
కుంకముండై తేను కూడితెలుపు
కుంకరంకులాడి కూర్చెను శివుడయా ॥కాళీ॥

గీ. పతివ్రతయుండును పరమరహస్యంబు
బండమొండుండును ప్రౌఢిగాను
బండమొండివారి పతివ్రతయుందురో ।కాళీ।

గీ. పరమ పతీవ్రతకు పతిరంకు వేసినా
గుండలో త్రుగాదు కుమలియేడ్వ
పరమపతీవ్రత పరశివునంటును ॥కాళీ॥

గీ. ఎంద్రైనవాక్కులే నేద్రైనవాక్కులే
బుద్ధిగలిగియుండ బద్ధుడేహి
తరిమిపోదవవచ్చు కాడితెంపులమారి ।కాళీ।

గీ. అర్చకుడుద్వారంబు నందునేయున్నాడు
దేవునిగానక దేవులాడి
వొదిగి వొదిగివాడు వాగునబడిచచ్చె ॥కాళి॥

గీ. అర్చకుడై తేను నావార నీవార
శేవించి నొదగక జూడనేర్చు
దేవతార్చకుడై తె దేవుని కనుగొను ।కాళి।

గీ. ఏవేళ కెట్లగునో యముడు ధర్మజుడెరుగు
యేవేళ కెట్లగుట నెవరికెరుక
సర్వాంతర్యామి స్వామికి తెలుసును ॥కాళి॥

గీ. ఆశపాశములనెటి కూపము దొడుగక
కాశిపోయెదనన్న కలదెముక్తి
ముక్తిబహుదవ్వని మొఱలిడగావినరో ।కాళి।

గీ. కూపములోపల కూరయేసినరీతి
గాలించి బియ్యము కడిగినటుల
చాకిచీర మురికి చంపినరీతయా ॥కాళి॥

గీ. కూపములో మురికి గూర్చితీర్థముదెచ్చి
కడిగి కడిగివడిచి కాలవైచి
యుత్తమతీర్థంబు యొప్పబడుటేముక్తి ।కాళి।

గీ. ఉత్తమతీర్థంబు వొడలందెయున్నది
మధ్యమతీర్థంబు మనసునందు
వుత్తమధ్యమతీర్థ మొద్దనేయున్నది ॥కాళి॥

గీ. తీర్థయాత్రలకెల్ల దేవుడొక్కఁడెగదా
ఉత్తమతీర్థంబు యొద్దగలదు
దివ్యతీర్థంబిదిగో దేహమందున్నది ॥కాళి॥

గీ. సకలయాత్రలెల్ల తనలోనెయుండగ
యాత్రదిరుగువారు వెఱ్ఱివారు
యాత్రకాత్మయెసాక్షి యందు శివకాళయా ॥కాళి॥

గీ. పదియునై దామడ పర్వతంబున్నదని
పరుగుపరుగునబోవు పలువయోగి
యోగినిజమైతె యొద్దపర్వతముంది ॥కాళి॥

గీ. ఐదుగాండ్లారధము యధికుండు యొక్కఁడు
నైదుకోటలసందు నడుమయుండు
బండివిఱిగిపోయె పరమేశుడున్నాడు ॥కాళి॥

గీ. బండి పరమేశుడు పట్టియుండేనెలవు
కొండెగాండ్రనుబట్టి కొట్టవలద
పరమేశుతోడుతో బండిపరమునిజేరు ॥కాళి॥

గీ. పట్నమైతే నొకటి పల్లెలు పండ్రెండు
కొల్లగాండ్రుధనము గొట్టువారు
కొట్టితిట్టేవారు గుట్టుతోమట్టాను ॥కాళి॥

గీ. సంసారమునహింస చాలయున్నదిగనక
బంగారమనెహింస భ్రమలపడిరి
హింసకేసెదన్న యికముక్తిలేదయా ॥కాళి॥

గీ. మాయసంసారమన మమతదీసెదనన్న
కామక్రోధాదులు ఘనతకెక్క
ఘనతకెక్కినవారు ఘనులైరికొందరు ॥ కాళి॥

గీ. గండభేరండముల్ ఘనమైనమృగముల
గద్దలుమెగదన్న కాలమొచ్చె
తన్నువచ్చునుగాని తనుతాను జచ్చును ॥ కాళి॥

క. ప్రత్యేకబ్రహ్మమనగా
మిత్రులు శత్రువులు పాత్రు ల్మిగిలినవారల్
ప్రత్యక్షము ననగదవయా
మిత్రుడు యానెత్తిమీద మీటును ॥ కాళి॥

క. మిత్రత్వమున జ్ఞానము
శతృత్వము నల్పబుద్ధి కాయంగానే
ప్రత్యక్ష నరకమాయను
మత్సరమును జేయకుంటె గురుడే ॥ కాళి॥

గీ. ములుకోలుకట్టెకు పొల్లుప్రాణంబయా
కడమప్రాణులకెల్ల కత్తిమొనయు
గంటముచేదారకె కరణాలప్రాణము ॥ కాళి॥

గీ. కరణమొక్కడువిను కనువిశ్వమెల్లను
కానలేడు వాడు కడనుప్రాసు
కడనుప్రాసినవ్రాత కనుగొని బతుకడా ॥ కాళి॥

గీ. పంచభూతవికార భ్రాంతులబోకుడు
పొంచి పొంచి పంచభూతములను
వంచించకను వాటి పొంచముక్రియలేదు ॥ కాళి॥

గీ. పంచభూతవికార భ్రాంతినుంచితెప్రబలి
పంచభూతవికార భ్రష్టులైరి
పంచభూతవికార భ్రమలె బ్రహ్మాంబయా ॥కాళి॥

క. కన్నులుబోయిన నరునకు
కన్నులుగల నరుడె గురుడు క్రమములోనరుడా
కన్నులు వున్నదినంబులు
కన్నుల క్షేమంబులబ్బ కాంతులు ॥కాళి॥

క. కన్నులు కన్నులజూచును
కన్నుల నొక కన్నుజూచు కడపటికన్నున్
కన్నుల వన్నెలు చిన్నెలు
కన్నులనే బ్రహ్మపదవి గాంచవె ॥కాళి॥

క. కన్నులు మూసిన జపమును
కన్నుల కానంగలేరు కానని జపమో
కన్నులు తెరవక తిరిగిన
కన్నుల యాకాశదృష్టి కనుగొను ॥కాళి॥

క. తెల్లని వల్లనిలోపల
చల్లనిగుయదున్నదివ్య పరసిజమిదిగో
వల్లనినీలమె యంజన
కొల్లలుగా విశ్వమంత గురిగనె ॥కాళి॥

గీ. వింటిరే ఘనులార యింటిలోపలనొకడు
సొంపెనుండాకొడుకు దోషకారి
కాముడనెటివాడు కడతేరనివ్వడో ॥కాళి॥

గీ. వానికినికనొకడ వచ్చెనా సైదోడు
క్రోధమ నెడివాడు కొంటెకుక్క
కుక్కకుబుద్ధల్లు కొట్టితేవచ్చునా ॥కాళి॥

గీ. ఇద్దరికినిజోడు యికనొక్కడున్నాడు
లోభిముండాకొడుకు లోకమునను
వీరిముగ్గురునడత తెరుగుదురిలలోన ॥కాళి॥

గీ. ముగ్గురుయేకమై మొరపెట్టుకున్నారు
మోహమనెటివాడు మొదటిప్రభువు
కొల్లబొయ్యేవూరు కొట్టుకోమన్నాడు ॥కాళి॥

గీ. వూరుకొల్లబొయ్యె పువము చెప్పుమటన్న
మదము నేనుగయని మాపటీడు
హుంకరించి ధర్మ మటుతుర్ల గొట్టునో ॥కాళి॥

గీ. తుర్లగొట్టినవాడు తులవతుల వేకదా
తుర్లగొట్టినవాని తోడుయొకడు
మాశ్చర్యమనెముచ్చు మాయనాయకుడుండు ॥కాళి॥

గీ. ఆత్మనారాయణు లార్గురు రాజులు
కామ క్రోధ లోభ మోహ మదము
మాత్సర్యమనియెటి మహారాజలున్నారు ॥కాళి॥

గీ. యెరుగనివారలు యెరుగరుగదవయా
యెరిగియున్నవారు యెఱుకవారు
యెరిగి మార్గమరసి రెంటటివారలో ॥కాళి॥

గీ. ఓరోరిచూడర వైకుంఠశిఖరమున
ముగ్గురీతగాండ్లు మూటనిలిచి
వొచ్చినవారిని వంగగొట్టున్నారు ।కా॥

గీ. అయ్యారెూ యికనెట్లు అంతటంతటగూడి
మెల్ల మెల్ల నుకుదురు మేల్మిజేసి
తిన్నగా ముగ్గురిని దిగనీడ్చురాయోగి ।కా॥

గీ. ముగ్గురి హుకుమైతె మూలలింగానకు
యభిషేకములుశాయ నందమాను
వారిహుకము లేక వొప్పునేశివపూజ ।కా॥

గీ. మాఘపుష్యంబుల మంచినీళ్ళలోపొగ
నెందుండివచ్చునో నెఱిగనుడి
మంటిలోపలపొగ మహిమే మొగవరయా ।కా॥

గీ. అగ్నినీరువాయు వాకాశసారముల్
పృథివిఱిగలుగగా బుట్టెపొగయు
పొగయుమంటలు బహు భూగర్భమునగలవు ।కా॥

గీ. అగ్నిజలస్థంభ మదిమూకు తెలుసును
జలస్థలంభ మెవ్వడు శాయగలడు
అగ్నిజలస్థంభ నానందగురుడయా ॥కా॥

గీ. విశ్వదోషాలన్ని విప్రులపాలాయె
విశ్వమునడపింప విశ్వకర్మ
విశ్వగురుడునెవడొ వివరించిచూడుడు ।కా॥

గీ. విశ్వకర్మను నేను విప్రులు మీరయా
రొప్పి మొక్కవనుట రోతగాద
ఎక్కువ తక్కువ కేమధర్మమున్నాదు ॥ కాళి॥

గీ. యముడు ధర్మరాజు నెలవు జెప్పమటంచె
తమలోనె యున్నంత సత్తు జెప్పి
సత్తు ధర్మరాజు చిత్తు యమధర్ముడో ॥ కాళి॥

గీ. ఈశుని జూచేరు యిదిని బద్దవలేరు
వాసిలేని దేవా మొంకబోమె
మోసపోయి నరులు మూర్ఖులునైరయా ॥ కాళి॥

గీ. స్త్రీలచిన్నజూచి చిత్తంబుపార్లినా
కత్తిగట్టినవాడు భక్తవరుడు
ఉత్తమపురుషులు కత్తిగట్టుదురయా ॥ కాళి॥

క. చక్కని వనితల దగ్గర
ఎక్కువగా మహమ్మాయి వేడుకనుండున్
చక్కని మొక్కను దప్పితె
నక్కడనే మహమ్మాయి యణచుర ॥ కాళి॥

గీ. చక్కనియమ్మవారు సకలవిశ్వంబంత
మోక్షమమ్మవారు ముక్తికాంత
పుట్టించ గిట్టించ భూదేవతే సాక్షి ॥ కాళి॥

గీ. ఇందుకు సాక్షేమి విపరీతకాలము
జీవకోటులచావు జెప్పనేల
చావుపుట్టుకకెల్ల సాక్షి భూదేవత ॥ కాళి॥

గీ. నాకుదిక్కెవ్వరు నళినాళమందున్న
వేగుచుక్కవంటి వెలుగుదిక్కు
వెలుగుకన్నాదిక్కు వెదకినలేదయా ॥కా॥

గీ. జ్ఞానిగాక రంకు గెలువనేరడుగదా
గానలేనివాడు తానెపోయి
రంకులాడిగాని రావుజ్ఞానెరుగడో ॥కా॥

గీ. అజ్ఞానిగాకనే యధికుండునెట్లాయె
మగ్నత్వమును తరచి మరలుకొనెను
మరలుకొని సుజ్ఞాన మహిమలుగనెనయా ॥కా॥

గీ. సద్బ్రాహ్మడై తేను సత్తుచిత్తెరుగును
సద్బ్రాహ్మణక్రియ తరచవలెను
తరువలేడుగనుక తానెట్లుబ్రాహ్మడో ॥కా॥

గీ. వెనుకముందెరుగని దేమిబ్రాహ్మణ్యంబు
మున్న గురుతెరుగని ముచ్చుగాక
స్పష్టమైనగురి చోటును గనవలె ॥కా॥

గీ. బ్రాహ్మణ శూద్రుల పేరుజెప్పగలేరు
పేరుదెలియకున్న బ్రాహ్మణుండె
పెదవులాడించితే బ్రాహ్మణుండెట్లాను ॥కా॥

గీ. సకలజీవులాత్మ సరసుండు బ్రహ్మంబు
సకల జీవులలోన సఖుడు గురుడు
సకలాత్మరక్షక సంపూర్ణబ్రహ్మంబు ॥కా॥

గీ. జీవినిమర్ధించి జీవికివేసినా
జీవదోషంబులు చిక్కఁబడును
జీవహింసచేత చిక్కునా మోక్షంబు ॥కా॥

గీ. విడువముడువగలిగి విభవంబుబహుగలిగి
నివావరాదులుగలిగి విద్యగలిగి
యౌనో కాదోయన్న హరిదాసుడేలవ్వా ।కా॥

గీ. వచ్చేది బిత్తల పోయేది బిత్తల
తెరబిత్తలాటని తెలియలేరు
యున్నదినమునలోన యువకారిగావలయు ।కా॥

గీ. వాదభేదములేక వొక్కడేనాయని
బలికేరు జనులంత బ్రహ్మంబుసాక్షి
శత్రు మిత్రులలోన శివుడొక్కడేకదా ।కా॥

గీ. శత్రుం డెవడయా మిత్రుండెవడయా
పాత్రుడు నెవడయా పైకిజూడ
నేర్పుగలిగెనేని నరుగు బ్రహ్మంబొకడు ॥కా॥

గీ. మేకలు మూకగా ఆకుమేసెటికావు
తోకచాలుపిల్ల మేకవచ్చు
నాలియభక్తుండు హరియురువుశేరుగా

గీ వొళ్లెల్ల చెడగాల్చు కల్లగురుడేకాని
యుల్లములో కుల్లు నెల్లగాల్చి
కొల్లలాడుముక్తి చల్లనిగురుడయా ।కా॥

గీ. పైముద్రలైతేను భగముమీదను లేడ
ముద్రలపై నింత మురిపెమేల
బుద్ధిభద్రంబైతె ముద్రల ఖర్మేల ।కాశీ।

గీ. రావణబ్రహ్మకు రాముడు సరిగాడు
రావణబ్రహ్మకు రంకువొచ్చె
సీతను చెరగొన్న చేటు నింతకు దెచ్చె ।కాశీ।

గీ. అంటముట్టనిదోష మింత చేటాయెనే
యంటితె యాదోష మెంతవచ్చు
బహుకర్మయోనుల బలిమి పిండంబాను ।కాశీ।

గీ. నోటిదంతలీట రోతయింద్రియమాయె
నోటిదంత దురద రోత రోత
నోటిదురదనుబట్టి నోటనే నమలవతె ।కాశీ।

గీ. నోటనమలేనేర్పు నోముఫలమే లేదు
నమల నేర్పు లేదు నయము లేదు
నేర్పుగలిగినవరులు నెరజాణలైరయా ।కాశీ।

గీ. ఆకాశమేపైన అంతసూన్యంబని
వలికేరు నరులెల్ల బ్రహ్మంబెసాక్షి
పిండాండ బ్రహ్మాండ పృధివి యాకాశమో ।కాశీ।

గీ. పృధివి యావస్తేజో వాయురాకాశాలు
పుట్టిన దేహంబు పొలుపు గనుని
నయిదుగురు తెరుగడు మాయుడు బ్రహ్మంబయా ।కాశీ।

గీ. పృధివియావ స్తేజో వాయురాకాశాలు
నేమయివొచ్చెనో యెఱుగలేక
నిస్సారముగవొచ్చి నిండెనుగదవయా ।కాళి।

గీ. ముచ్చటగనుబుద్ధి మొత్తితేనకాని
స్వాళ్ళమైనాచోటు గానలేరు
పిచ్చికుక్కగనుక వేటాడబోవునూ ।కాళి।

గీ. బుద్ధియేమిశేసె బుగ్గగదిలొచ్చుట
మకారమన బిరట మర్లగొట్టు
బిరటయేమిశేసె పిలపిలవచ్చినా ।కాళి।

గీ. పిళపిళవచ్చుట పలువకు లోనాయె
నిలునిలుమని బిరట నిండగొట్టు
మకారమన బిరట మర్లగొట్టితెరాడు ।కాళి।

గీ. సుఖదుఃఖమిరువురు ముకుళితశిష్యులై
పకపక నవ్వుకుంట ప్రభువువెంట
నొకనెల నొకఘడియ నోగురుడ సెలవిమ్ము ।కాళీ।

గీ. సెలవెల్లునిత్తును దేవుడునైనాడు
సుజ్ఞానక్రియతోన జూచెనన్న
అజ్ఞాని వెంటనె అటుబడ వెకర్మి ।కాళీ।

గీ. ఆకాశవీధిన నటుడుయున్నాడని
ఘనులువిచారించి గానలేక
బంగారుమిచ్చినా బాగుగా పోసిరి ।కాళీ।

గీ. సోపానములుయెక్కి శోధించి గురిగని
శివుడుయున్న మరుగు చిక్కనసుచు
బంగారువాలవేసి పట్టిరిఘనులయా ।కాళీ।

గీ. నద్భూతమనెచావ నమ్మినట్లనెయుండి
దొమ్మరిఁఘువేసి తొలగిపోవు
వేటకాడై తేను వెళ్ళిపోనివ్వడు ।కాళీ।

గీ. ఉదకముత్రాగెటి వుపాయమెరిగినా
అప్పువృధివి తేజ మన్ని తెలిసె
మంచినీళ్ళుత్రాగ మహిములుగనలేరు ।కాళీ।

గీ. ప్రకృతి ముఖమందు బలిమి వుక్కుజీర
తొడిగివేసినవాడు దొడ్డఘనుడు
గర్భములోతొడిగి కడవేసినాడయా ।కాళీ।

గీ. మాయసంసారమనె మర్మమెవ్వడుగనరు
మరులుచేతనెపార్లి మహిమజూపె
కాయములోనున్న మాయయిదిగనరయా ।కాళీ.

గీ. ఇన్ని తెరువులునేమి యీశునిగానక
కర్మమేశివుడమి గానవలద
మన్నుతినెడితేలు మరియాద తెలుసునా ।కాళీ।

గీ. నామబిందువునందు నటియించు విశ్వంబు
బిందుబీజమునందు పొరలె వృధివి
పొర తెరెంటిలోన పొబడిగనవయా ।కాళీ।

గీ. తనువు తంబురకాయ తంత్రులెవాయువు
తులువలుస్మృతిచేయ తెలియలేరు
ప్రణవమువాయించి బ్రంహాంబుగనిరయా ।కాళీ।

గీ. ఆలు మగనినడల బాపిన గురుడితడ
నయ్యలార వీని నాణ్యమెరుగ
గురుడు మొదటిసాదు కులమెల్లకొనసాదు ।కాళీ।

గీ. కాళికాళియని కలవర వడనేల
కాళిజగన్మాయ కన్నుమాయ
కాళి పాంచాలియై కళలతోగూడరా ।కాళీ।

గీ. కాళికాళియని కలవరవడనేల
కాళిగాకజన్మ కాయమగున
కాళిచెంతనున్న కష్టంబులేలరా ।కాళీ।

గీ. నాసికాగ్రమునందు నాణ్యమైనాకత్తి
యాసవీసములేక చేసెనేని
కోసురాసంకటము బూచుల సంఘముల్ ।కాళీ।

గీ. పొండమోవులకైన చండాలికైనను
మొగ్గలేకదండ మేయవలయు
మొగ్గుసిగ్గులేక పెరుగవలెమర్మంబు ।కాళీ।

గీ. రాళ్యాదిగాక్రియలు రాకల్లు పోకల్లు
నిందాస్తుతులులేవు నిలువురాల్లు
అష్టమాతములకన్న నధికుండువిశ్వావతి ।కాళీ।

గీ. ఆదిశిష్యవధ్యము హంకారమదిఏమి
లేదులేదు గురుడా లేతముదురు
పుష్పమువాసన పోబడియున్నదో ।కాళీ।

గీ. మంత్ర యంత్ర తంత్ర మహిమలుతానైన
గురుడె యాయుధంబు గురువులకును
గురుడెయాయుధంబు గురుశిష్యగురుతయా ।కాళీ।

గీ. చదువ చదువబుట్టు చదువున రుచిబుట్టు
చదువ చదువ నొక్క తలపుబుట్టు
తలపుబుట్టినచదువు చదువుతానేనయా ।కాళీ।

గీ. అన్నియేకంబైన నన్యాయమేమాయె
కన్న విన్నవారు కపరేఘనులు
విన్నమొన్నటివారు కన్యాయంబెల్లాను ।కాళీ।

క. నావధ్యము నాకు బాణ్యాము
నాపధ్యము నాకు వప్పు వందగముక్యం
నాపధ్యము స్థిరతరమా
నాపధ్యము నాల్గు యుగములందున ।కాళీ।

సమాప్తము

కాలజ్ఞాన గోవింద వాక్యములు

కాలజ్ఞానము

"కా ల జ్ఞా న"

గోవింద వాక్యములు

గోవిందుడనగాను భావించిచూచితె ఆనందబ్రహ్మామందాడగను। యేమందునేనింక చాముండిమందర ఆనందమున సిందాడితిరా శివగోవిందగోవింద। హరిగోవింద గోవింద। 1

మేషరాశిలో శనిప్రవేశ మయితేను మేలుకొందరికి అయ్యేనిమా। దోషకారులెల్ల ధూళయ్యి పొయ్యేరు ధూమకేతువు యింట బుట్టేనిమా। హరి ॥గో॥ 2

యిమ్మహిలో బహుధాన్య వత్సరమందనేక వుత్పాతములు గల్గినిమా। యమ్మెకభర్మలాకు చింతాలుబుట్టేని దుర్మదించిని నరులు నమసేరుమా హరి ॥గో॥ 3

కల్లలాడేవార్ని క్రూరగాని గలాలో మల్లించి పొర్లించి కూల్చేసుమా। తొల్లి చండిక దేవి శనివద్ద చేరింది కల్ల యుగమున వింత గల్గినిమా హరి ॥గో॥ 4

ముదుపు వెంకటప్ప వుత్సాహమయ్యేనీ ముదుపూలు తిరుమలకు నడచేనుమా। కడపవద్దయున్న కామలాపురములో కప్ప కోడికూత కూసేనిమా హరి ॥గో॥ 5

జాతిజాతికి చాలవైరముల్ గల్గిని జనయోగము తల్లడిల్లీనిమా। పెన్న యొడ్డునయుండే చెన్నూరు గ్రామము వరదలపాలయి పొయ్యేసుమా హరి ॥గో॥ 6

ఈశాన్యమునసుండి విషగాలివచ్చియు విపరీత నరులంత జచ్చేరుమా। కపట కిరాతుల ఖండించివేయును కలికావతారుడు వచ్చీనిమా హరి ॥గో॥ 7

పాగశాబోతులంత భవిష్యమంతాయు బూటకమని పల్కు చుండేరుమా। కాగల కార్యముల్ కనురెప్పపాటులో జాగులేక జరిగేనుమా హరి ॥గో॥ 8

భారతభూమిని పరిపాలనజేయు పరదేశవాసులు వచ్చేరుమా। ఆరువత్సరంబులు యేకరీతిగ అంబయొక్కతె అవని నేలూనుమా హరి ॥గో॥ 9

విశ్వంబులో విశ్వనాథావధూతయను విశ్వబ్రాహ్మణుడొకడు బుట్టేనుమా। విశ్వంబులో తాను శాశ్వితంబుగ నుండె విశ్వనాథుడవని బల్కూనుమా హరి ॥గో॥ 10

భూతకాలంబున రేపల్లెమూలను యీతచెట్టుకు పూజల్ జేసేరుమా। ధాత పార్థివ మధ్య దేశాధిపతులెల్ల పాతకంబగు యుద్ధములు జేతురుమా హరి ॥గో। 11

పుల్లిగడ్డలాకు వుపదేశంబిచ్చేటి కల్లగురువులు కలిలోనుండేరుమా। కల్లగురువులనెల్ల గాలతన్నును యముడు కల్లలేని నరుల కరుణించుమా హరి ॥గో॥ 12

అయిదువేలనాల్గు సంవత్సరంబునాను అవనీంద్రుడు అస్తమించెనుమా। అయిదువేల ముప్పదారింటిమీదట అమితముగ యుద్ధములు జరుగునుమా హరి ॥గో॥ 1902 సం। 13

బాగుగా ఆనంద వత్సరంబునాను నాగుమల్లె వసియించేనుమా। నాగుమల్లెరీతి నరులంతజచ్చేటి రోగంబుముందింక వచ్చునుమా ॥హరి॥ 14

బహుధాన్య విక్రమ వత్సరంబులలోన, బహుగ యుద్ధమూలు జరిగేనుమా। రాహుకేతులవలె రారాజులిద్దరు, రణరంగమునకు కాలుదువ్వేరుమా ॥హరి॥ 15

అయిదు వేలమీద వన్ని రాజ్యములలో, అమితకష్టము లనుభ వించేనుమా। భావ యువలమధ్య వరరాష్ట్రములలోను, బహుప్రళ యములుగల్గి యుండూనుమా హారి ॥గో॥ 16

ఉత్తరదేశమున వైశ్యకులమందు ఉత్తమగంధాకదుబుట్టేనిమా హత్తుగవన్నియూ దేశములవారంత సత్తుగ పూజలు జేసేరుమా హారి ॥గో॥ 17

లోకమంతయును యేకంబుగాజేసి, యేకుపట్టెడువాడు వచ్చేనిమా। ప్రాకటంబుగాను లోకంబులోతాను, మేకై నిలిచి జనుల మేలెంచునుమా ॥హారి॥ 18

కోయరాజ్యంబంత గొడవలపాలవును, కోయనాయకు డతికోపంబుతో, కువలయపతికి బలుకష్టములుగల్గించి, అవనిలో వద్రుశ్యుడయ్యానిమా హారి ॥గో॥ 19

అయిదు వేలమీద బహుధాన్యలోవల, అన్నిజాతము లొకట్టయ్యానిమా। అవనిలోగల బీద ధనవంతులొకటిగ అన్యోన్యయోగము కూడ వచ్చేనిమా హారి ॥గో॥ 20

వల్నాటిసీమకు కాటసారొకడొచ్చి, వల్నాటిద్రవ్యము దోచేనుగా, వల్నాటినరులంత వచ్చియాకంతము మేకలరీతిగా మేసేరుగా హారి ॥గో॥ 21

అయిదువేల వదురెంటిలోన నొకట్టు, అవనీంద్రుడు దివికేగూనుగా। వయిదపేటలోని సాహెబులందరు, సమరంబు నందున సమసేరుమా హారి ॥గో॥ (1910) 22

అద్దంకి సీమలో బీదయాదవునింట బుద్ధుడంతటివాడు బుట్టేనుమా। యిద్దర జనులకనేక భవిష్యత్తులు అయిదేండ్ల ప్రాయమున దెల్పూనుగా హారి ॥గో॥ 23

దాసులు యోగులు ధరలోన దాగేరు, మోసదాసులు యోగుల్ మించేరుమా, మీసాము లేనోడి దేశానికొచ్చీని మహికొండలకు జండా లేసీనిమా హరి ॥గో॥ 24

మానవసీమకు మారెమ్మవచ్చీని, మనుజుల తర్వాత మ్రింగీనిమీ, కోనసీమలోన కలతాలుబుట్టీని, సుఖసన్నిలోగాల సమసేరుమా హరి ॥గో॥ 25

కర్నాటకభూములకు కాళీవంపూతురక, వాణిసీమకు దుర్గి వచ్చీనిమా। మొగపరాజ్యానికి భద్రకాళీవంపు, ధరభద్రదేశానికొచ్చీనిమా హరి ॥గో॥ 26

అక్కదేశానికి అర్కసోములవంపు, అష్టదిక్కులాకు వచ్చీనిమా, పెక్కులు బల్కోటి సామారజనులాను, అక్కచ్చి వంపొచ్చి అణచీనిమా హరి ॥గో॥ 27

వీరభద్రునివంపు వచ్చీనిమాలలకు, భైరవూనివంపూవచ్చీనిమా, ఉరగేంద్రునివంపు మహానందికొచ్చీనీ, కర్నూలుకు నందివంపొచ్చీనిమా హరి ॥గో॥ 28

ఆనందాబ్దమాలు అంత్యామునందున అంకాకూనిదాత లొచ్చేరుమా। పీనుగపెంటాలు పృథివి మీదయ్యాని, భేదివాంతులయ్యి చచ్చేరుమా హరి ॥గో॥ 29

ధనుజనామ సంవత్సరమందునా, వాంతిభేదులచేత వాలేరుమా హూణముఖులవంశమున కొంతపొయ్యేని, కానిజాగనిభూమి గొలచేరుమా హరి ॥గో॥ 30

ప్రభవ పార్థివమధ్య వరదేశములన్ని బలుప్రళయములచేత నిండీనిమా, ప్రభువీరవసంతరాయా లొచ్చెడిలోగ ప్రళయములన్నియు పండీనిమా హరి ॥గో॥

తల్లాలు బిడ్డలు తగవులాలునడచీని, తల్లాడించే దినములొచ్చీనిమా। కల్లగాదీమాట యొల్లాముసాక్షిగా, గద్దాన్నొడిసి కాలిదన్నీనిమా। హరి ॥గో॥

బ్రాహ్మణులకు పీటలు మాలలకు మంచాలు మహిలో వేసే దినము లొచ్చీనిమా। మధుర తంజావూరు మరిహరణ మయ్యాని, మహానంది శిఖరము విరిగీనిమా హరి ॥గో॥

హంపి విరూపాక్షి రెండూళ్ళ నడుమాను, అగ్నివర్షాములు గురిసీనిమా। పెంపుతో పదునాల్గు గ్రామాలుండీని భూమివణకి గ్రామాల దరీనిమా హరి ॥గో॥

నాల్గువేల యెనమన్నూట ముప్పదియేండ్లు కలియుగాబ్దమూలు జరిగీనిమా। కలియందు శ్వేతముఖులు దొరలయ్యేరు మెలకువతో రాజ్యమేలేరుమా హరి ॥గో॥

శ్వేతముఖూలుధూమశకటముల్ కల్పించి భూతలమున నినుప కమ్మీలపై। సూత్రమెరిగిన పశ్చిమోత్తరా దిశలందు ఘాత్రముగా నడిపించేరుమా హరి ॥గో॥

హరి లోహ తామ్ర దారుశకటములపైని, అన్నిజాతులొకటై అందులోను। స్వకులాచారముల్ దప్పి వకరిపైన, ఒకరు పైబడి పూళ్ళుదరికేరుమా హరి ॥గో॥

తూర్పు పశ్చిమములు దుంజాలచేతను, ధూమశకటంబులు తిరిగీనిమా। తూర్పుసీమంతాను శ్రీరంగేశ్వరుల సేవించాను వారు వచ్చేరుమా హరి ॥గో॥

అయిదువేల ముప్పదెనిమిదింటిలో రాజు అవనివదలి దివికేగూనిమా। ఆయురారోగ్య ఐశ్వర్యంబులు క్షీణయోగము జనుల కొచ్చీనిమా హరి ॥గో॥ 1976 సం॥

మబ్బుమాయలబడి దబ్బరలాడేరు, మబ్బునదతలు బహునద చేరుమా। గొబ్బునవారెల్ల నాశనమయ్యేరు, గుణవంతులీ భువిలో నిల చేరుమా హరి ॥గో॥

యేనూరుకోట్ల భూమండాలములోను, పొట్టుబోయి గట్టినిల చీనిమా। యేడూళ్ళకొకవూరు యేకాంతమయ్యాని, యేకాంగురు అరుదయ్యేరుమా హరి ॥గో॥

ముండమోపులెల్ల ముత్తైదులయ్యాని, ముందొచ్చె గతిమీకు దెలిసీనిమా। బండాటలాలేటి పాపిష్టినరులంత వందాకురీతిగా రాలేరుమా హరి ॥గో॥

కుంభకోణమందు గోవధజేసేరు కొల్లాపురము కొల్లబుచ్చేరుమా। కుంభాపు చెరువులో కలహొన్నబూసీని కందుకూర్లో చెరలు బెట్టేరుమా హరి ॥గో॥

శంకరాచార్య శ్రీవ్యాసుల వాక్యాలు శాశ్వితంబుగ నడువ బోయీనిమా। శంకరుని సన్నిధిన విద్యారణ్యులవారి శాసనము సత్యము అయ్యానిమా హరి ॥గో॥

ఆదవేణిలోను కప్ప కోడికూత అందారువినగను, అరచీనిమా। మేదినీమీదను శాదివత్తిలోను, మేక మనిషిరూప మయ్యానిమా। హరి ॥గో॥

మైసూరుయందుండి మారెమ్మవచ్చుని మాయవాదుల బహు మ్రింగీనిమా। దాసవర్యులాకు శావత్రయము లేక, గాసి లేక గురుని గొల్చేరుమా హరి ॥గో॥

వానివరుసలేక పొయ్యేరు జగములో, వసుధలో వంటాలు మె డీనిమా। శ్రీయతిసీ మతము సమకూడివచ్చినీ, సత్యవాదులు కొందరుండేరుమా హరి ॥గో॥

కందుకూరులోని స్త్రీ పురుషుడయ్యీని, కలికోడి కర్యాల కూసినిమా। సందేహము లేదు సామగానము చెవుల సకలమైనవారు వినేరుమా హరి ॥గో॥

రుద్రాసీమలోయుండే రోధానమనుజులు రూపహీనులయ్యి పొయ్యేరుమా। రుద్రూడు కరుణాసముద్రూడు శ్రీ వీరభద్రూడు భక్తుల బ్రోచేనుమా హరి ॥గో॥

భువిలోన మానవులు దుష్కర్ములై రాని దివిజేంద్రుడు బ్రహ్మ మునులూనుమా। శ్రీవైకుంఠము కేగి శ్రీనివాసుల గనియా విష్ణుమూర్తిని పొగడేరుమా హరి ॥గో॥

స్వామికలియుగమందు నీచులు ప్రజలయ్యి, సాధులబాధలోన క్చేరుమా। యేమందుమన్యాయ కార్పణ్యములచేత కర్కోటకులయ్యి యున్నారుమా హరి ॥గో॥

మాలమాదిగలు భూపాలులగుటచే, నీలవర్ణనీతుల్ నీతులయ్యి। మేలుకీడై కారకమ్యానము లేకను, మత్తులై చరి యించుచున్నారుమా హరి ॥గో॥

మ్లేచ్ఛానీచులను నిర్వంశము చేయా, పుట్టించవలె పుణ్యపురుష వాకని। పుట్టించకున్నాను భూలోకమునందు పుట్టుమీరీ మాలలయ్యే రుమా హరి ॥గో॥

ఆవాక్యములు ఆదిభూతు డాలకించి దివిజేంద్రులను జూచి యిట్లనియే। ఓ వివరించి వీరవసంతుడనై బుట్టి కావరాత్ములనెల్ల ఖండింతుననే హరి ॥గో॥

మీరు మీ నిజస్థానంబుల చేరండి కొరత లేదిక జానుండనగ వారు। బిరజాని స్వస్థానంబుల చేరండి, హరిహరా బ్రహ్మలు జనిరీ త్రిమూర్తులు ॥హరి॥

జనియించు విధమూలు జెప్పశక్యముగాదుగనుక గురుకృపవల్ల దెలిసీనిమా। వనుపాడిపల్కెద పరమాత్మ లీలాలు, పంచసహస్రాణిపై దెల్పేనుమా హరి ॥గో॥

యామనాలోకచుక్క చొప్పునను నాల్గుయామాల చుక్కాలు బుట్టీనిమా। ఉమ్మహిలోనుండే పుణ్యులను రక్షించి శ్రీమాన్ వీర యోగి బుట్టీనిమా హరి ॥గో॥

కేదారీశ్వరునికీర్తి విఖ్యాతమైనా, శిరణామునిమీదట అయ్యానిమా। నాదాంతర్యామి శ్రీనారాయణస్వామి నాడె అవతరించి వచ్చేనిమా హరి ॥గో॥

విదర్భ దేశాధిపతి వెంకటాద్రి శ్రీవీరయోగివెంట వచ్చీనిమా। భూదేవి పల్కినీ భూరాజుపుట్టుకా భూములంతా స్వస్థమయ్యానిమా హరి ॥గో॥

విశ్వావసులోన ముద్భావమయ్యాని కాళకులములోను బుట్టీనిమా। పాళుసంవత్సరం ప్రాకృగమయ్యాని, పశ్చిమ దిశలందు ప్రబలీనిమా హరి ॥గో॥

మామ మాయయని బిల్చాను యిల్లుడు, మారేడు బుర్రలలో యుండీనిమా। మామపేరు మార్గశిర శుద్ధచతుర్దశీ మంగళవారమని పాడేరుమా హరి ॥గో॥

వాసుదేవుడు బుట్టి వర్ధిల్లుచుండియా, వసుధభారము మాన్ప వచ్చీనిమా। కాశ్మీరస్థలమూల హరియు జన్మించియు కదలక ఆర్నెల్లు నిలిచీనిమా। హరి ॥గో॥

లోగాను మాగినీ లోకాలోకములెల్ల కాలజ్ఞానము చూడా తెలిసీనిమా। వాక్కువదై వాము శేదన్న వారెల్ల ఆకురాలినట్లు రాలేరుమా హరి ॥గో॥

ప్రత్యక్షమైనాదిగాదట కొన్ని వత్సరాల్ సత్యంబుగా ప్రకాశించే రుమా। కూత కయ్యానినోరు కూసేరు జనులెల్ల కుంపాటి బెట్టినట్లయ్యా నిమా హరి ॥గో॥

ఆళ్మారిమునులెల్ల వచ్చి కంకణముసు అమరులందరు వచ్చి కట్టేరుమా। ఆలర్వాలను భక్తులందారు కానుకల్, అటివిగాని ముడుపు లిచ్చేరుమా హరి ॥గో॥

ధనసుమీద గురుడు ప్రావేశమయితేను, ధనువుచేతను హరుడు బుట్టినిమా మనసిజహారణుడు పాశుపతాస్త్రము, మన వీరయోగికి యిచ్చేనిమా హరి ॥గో॥

యెనిమిది ముద్దాలు తొమ్మిది కాకాలు, యునికితో దిరుగు సుదర్శనంబు। కత్తిబట్టేవాడు వేరావసంతూడు ఖర్మాల చండాడ వచ్చినిమా హరి ॥గో॥

కుంభమందూగురుడు ప్రావేశమయితేను, కుంభినికదురూగ యుండీనిమా। కంభునను మతి చేత శంఖుచక్రాధరుడు శాంభవీవట్నాన్ని యేలేనిమా హరి ॥గో॥

బిరుదైన పెనుగొండమీదాను ముందార, భేరిధ్వానివినా వచ్చి నిమా। కరమూలు వదహారు గల్గిని కామినీ గండికోటమీద తిరిగేనిమా హరి ॥గో॥

పాంచాలకులములో ప్రఖ్యాతమయ్యాని పార్వతీనేత్రములోడు తనూ పాశుపతాస్త్రము చేతబట్టుకొని, పర్వతాము మేరు శేరేరుమా హరి ॥గో॥

ఉత్తరదేశమున సత్తుగ ప్రజలంత కత్తులాతో వేటలాడేరుమా। ఉత్తమాటలుగావు నదీనదములు పొంగి, వూళ్ళని కొట్టుకపోయేనిమా హరి ॥గో॥

భాగవతములోను శుకయోగి బల్కిన భావికాలము దృష్ట మయ్యీనిమా। మాఘ బహుళయందు మావారువచ్చేరు మహిమీద సంభ్రమములయ్యీనిమా హరి ॥గో॥

కన్యరాశిని శని ప్రవేశమయితేను, కమలనాభుడు వయన మయ్యీనిమా। సన్నజాజులవాన సాయంత్రమునందు శతమన్యుడు గూరిపించేనుమా హరి ॥గో॥

వినుకొండ దుర్గమ్మ వీధివచ్చిచేరి వీధులవెంబడి తిరిగినిమా కనకాగిరివద్ద కలహంబులయ్యీని, కాంభోజదేవియు పుట్టేనిమా హరి ॥గో॥

హేమాద్రిరజితాద్రి తర్కవాదమువల్ల రామధర్మాజులు వచ్చే రుమా। హేమాద్రిహేమీలు గొలిచేరుముందార హేమపీటముమీద చేరేరుమా హరి ॥గో॥

ప్రేమతో వీరావసంతూని వెంబడి పెద్దలెల్లతర్లివచ్చేరుమా। సోమసిద్ధాంతము సొంపుగా నడచీని, శుభాశుభంబులు అయ్యీనిమా హరి ॥గో॥

కుండాలికయనూడు ఘోటకమునెక్కి శ్రీకూర్మగిరికేగ వచ్చీ నిమా। కొండయ్యదాసుని శీఘ్రముగను బంపి పెండ్లికొడుకును బిల్వ వంపేరుమా హరి ॥గో॥

కూర్మాగింవద్ద గుడార్లువేయించి వీరుని పెండ్లచటచేసేరుమా। కూర్మాగిరి వేగ గంధర్వులు వచ్చి, నిర్మలగానము చేసేరుమా హరి ॥గో॥

కేశవుని పెండ్లి కీర్తిగచేసేరు, ముత్యాల తలంబ్రాలు పోసే రుమా। కేశవుని వశము దేశాన్నిచేసి, దేశాలవారికి వ్రాసేరుమా హరి ॥గో॥

....ఈశ్వర వత్సరము మాఘశుద్ధదశమి, రోహిణీ ఇందు వారంబునా। సర్వేశ్వరుని వశము దేశాలు చేసేరు, దేశాలవారికి వ్రాసేరుమా హరి ॥గో॥

కాలము వచ్చినదనుక ఈమాటలు, కల్లలానిజములు గూసేరుమా। కాలము మొదలు అపాధానికొచ్చినీ, కల్లాలెల్ల నిజము లయ్యానిమా హరి ॥గో॥

మకరాకుంభమూలు మాసాలలోపల, ప్రకటన ప్రకాశమయ్యానిమా। ప్రకటము చేసియు పలుమారు దెలిపినా, ప్రజలు ప్రారబ్ధము తెలియరుమా హరి ॥గో॥

ఉత్తరాది జనులు దక్షిణాభిముఖులయ్యి, ఉత్తరాయనమందు వచ్చేరుమా। కత్తి కత్తివరచి ఘనయుద్ధ మయ్యాని కలిభూదేవియును వణికీనిమా హరి ॥గో॥

ఉదయాగిరి తుదను మర్రిచెట్టుక్రింద, సుద తేదు నిలువులతో బుట్టీనిమా। సాధుజనుల జూచి జాడగా జొయ్యాని భేదజనులబట్టి మ్రింగీనిమా హరి ॥గో॥

హంపీ విరూపాక్షి రెండూళ్ళనడుమాను, అగ్నివర్షామూలు గురిసీనిమా। పెంపుతో పదునాల్గు గ్రామాలు మండీని భూమి వణికి గ్రామాలదరీనిమా హరి ॥గో॥

హంపీ విరూపాక్షి రెండూళ్ళనడుమాను, అరచి జనవడు రంకె వేసీనిమా। విరూపాక్షివద్ద వీరంగవాద్యము, మారెమ్మగుళ్లోను మ్రోగినిమా హరి ॥గో॥

శత్రు సంహారుల వెంటబెట్టుకొని, శేషాద్రివాసుడు వచ్చీనిమా। గురుదైవము రెండు యెరుగని వారిని గ్రుచ్చి యీటెయొనల గ్రుచ్చేరుమా హరి ॥గో॥

మూడుకోట్ల ముత్తైదుల కావము, ముందారపరిహార మయ్యేనిమా। మూడుకోట్లముత్తైదులు పురుషూలు, ముకుందుని వెంట వచ్చేరుమా। హరి ॥గో॥

రేవతి కన్యకా వెంట మూడుకోట్ల, దేవకన్యలు వేగవచ్చేరుమా। రావించిభక్తుల రామధర్మజస్వామి రక్షించి అభయాము లిచ్చీనిమా। హరి ॥గో॥

హంపిలో యుండేటి హనుమంతరాయుడు అరచి వీధులకేక వేసీనిమా। ఆకేక లగ్గట్టె మహానందిమూలంతా, ఆకురాలినట్లు రాలేరుమా హరి ॥గో॥

ఓరుగంటిలోను ప్రతాపరుద్రుడు, వీరుడై బహుకేక వేసీనిమా। ఆరాడిలగినట్టే ఆపార్శ్వ నరులెల్ల ఆకురాలినరీతి రాలేరుమా హరి ॥గో॥

ఆకాశవీధినా రాకాసివంపూలు, కేక వేయుచును దుమికేరుమా, చీకాకు పడినటుల జడమతుల్ జచ్చేరు, శమనూని దూతలు వచ్చేరుమా హరి ॥గో॥

శ్రీరంగపట్నాము చెన్నపట్నమునుండి, శీఘ్రముగా బ్రాహ్మలొచ్చేరుమా, వీరావసంతుని ప్రకాశవింతాలు, వెంకటాద్రివారితో బల్కేరుమా హరి ॥గో॥

పప్పూవారికి తిప్పాలువచ్చీని, నిప్పూలవర్షాము గురిసీనిమా, తప్పులు చేసినవారికి తలద్రుంచి వేసేరు ధర్మాత్ములను రక్షించేరుమా హరి ॥గో॥

శ్రీరామ ధర్మజులు సృష్టిభారముదాల్చ, శృంగారమూరులై వచ్చేరుమా। ఘోరదురితము లణగి గుంభినీమీదను, పుష్పవర్షమూలు గురిసీనిమా హరి ॥గో॥

అరదాలు జెల్లులు పులితోలు గొడుగూలు, ధరియించి ముందార నడచేరుమా, మెరయుచు వీరవసంతుడై వచ్చిని మొత్తించి ఖర్మాల మొరపెట్టగా హరి ॥గో॥

అల్లూడు పేరయితే ఆది కేశవ్వూడు, అవనిగర్భమందు వుండీనిమా, కల్లాయూగము పళుసంవత్సరమందు, ఘనుడు బయలుదేరి వచ్చీనిమా హరి ॥గో॥

నాలుగువేల తొంభై నూటడెబ్బదితొమ్మిది వత్సారములందు దెలిసీనిమా, వెల్లుచు భర్గూని వత్సదమందునా వీరయోగిచంద్రు డొచ్చీనిమా హరి గో॥

కల్లాయూగము అయిదువేలేండ్లలోవల కలికిరూపుకు తర్లీ వచ్చీనిమా ఎల్లలోకమూలు యేలుచు చతుర్యుగములో సద్ధర్మములు సలిపేరుమా హరి గో॥

తోకచుక్కలుబుట్టు దానివృత్తాంతము, తూర్పుతల వళ్ళాపు దిక్కందునా, తోకాయ శిరస్సు బండికల్లంతాటి, చుక్కా వెడల్పులో వుండీనిమా హరి గో॥

యిరవై బార్ల పొడవులోక ఉరీతిన వరుల కండ్లకు గానుపించీనిమా, విరివిగా ముప్పైమూడు రోజులుండీని, యెరుగాని చోద్యాలు యెరిగేరుమా హరి గో॥

గగనమందున నాల్గుచుక్కాలు యెదురూగ ప్రకాశ తారాలు బుట్టీనిమా, ప్రకాశచుక్కాలు జూచిన ప్రాణాలు దిదులొందదరివడి చచ్చేరుమా హరి గో॥

శ్రీశైలనాధుండు సాక్షాత్కారముగాను, దాస జనులతో మాటలాడీనిమా శ్రీశూడు వీరావసంతు డొచ్చూచ్చనని, యాశిత కరుణ వల్కీనిమా హరి గో॥

మకరాము వకటి శ్రీశైలానికొచ్చియు, మకరమెన్మిది దినమూ లుండీనిమా, తెగువాతో భ్రమరాంబ గుడిలో మేకపాతు లీరుగూసి మాయమయ్యానిమా హరి గో॥

శ్రీనగమల్లిఖార్జుని పీపూనందు పొగలూను మంటాలు యెగిరినిమా, ధ్వనిబుట్టి గురుమూర్తి వింతాలు యేడూళ్ళకునువచ్చి నాట్యములాడీనిమా హరి గో॥

మల్లిఖార్జునిగుడి శిఖరానినిప్పాలు, జల్లుజల్లున అగ్నిరాలీనుమా, కల్లగాదు శక్తిబెబ్బులివలెవాచ, యొల్లాము పుప్పాంగి అరిచీనిమా హరి గో।

గరుడాధ్వజంమీద ఒక ప్రతిమా గూర్చుండి, పరిభాషలు బలికీనిమా, గిరిజా గుడిముందార నందీశ్వరుడు తోక బిరబిర విదళించి ఎగిరీనిమా హరి గో॥

నాడు తోయుగాలి వాక్యాలన్నియురూఢై నగరముమీద మరి నిలిచీనిమా, మృడేశుని నౌనల కంటానమిణుగర్లు, విడబాడి వింతాగ ప్రాకీనిమా హరి గో॥

యాదగిరియేటి జలచరములన్ని, బాగుగా భువిపల్కు పల్కీనిమా భోగి వీరయోగి వస్తాడనేవార్త, భువిలో జంతువులెల్ల పొగడినిమా హరి గో॥

కుమారస్వాముల గుడివాకిలి యేడుదినములు మూసుకనుండేనుమా, అమరులందరువచ్చి అవాకిలిదీసి, యేడు దినములు నచట నుండేరుమా హరి గో॥

యువవత్సరమందు శ్రావణమాసమున యామ్యాదిశలలో వింతల్ బుట్టేనిమా, యినుపదారియందు నిప్పుఘోటకమూలు బోవ ఫిరంగులారంభించేరుమా హరి గో॥

గండినుండిపూరు పాకాలుబొయ్యాని గూడూరు మీదిగా యేగినిమా। మొదూగజని ఆంగలో ట్రాటుబొయ్యి యందుండి దక్షిణ దిశకు గీచీనిమా హరి గో॥

ఆనెల ఆదివారము తిరువర్వ్యాలి ఆమహాలింగేశునివద్దకు వాడూక చొప్పున సాయంసమయమందు అనేకులు వచ్చేరుమా హరి గో॥

ఆడవారు మగవారు బాలులచ్చట అద్రివదిగట్టూన దిగేరుమా। కూడుగుడిచి వస్త్రధారణ మొనరించి వేడుకార్థములతో వుండేరుమా। హరి గో॥

సంతోషములతోడ నాటలూడుచును। పాటలందరు బాడుచుండేరుమా। కొందారు కాలక్షేపం చేయుచుండగా, మరి కొందరు కోళ్ళ గోసేరుమా హరి గో॥

మేకాలు కోళ్లు ఆర్యూనరువరకు నచట కేకలు వేయుచు నుండేరుమా। తెగువతో వాటిని జంపి వాళ్ళందారు కేక వేయుచు కిలారించేరుమా హరి గో॥

అచ్చటకొందరు యాత్రికులంతా, ప్రదక్షిణంబు నాచరించేరుమా, ప్రచురామంగా కొందరానేక విధమూల భక్తారాధనములు చేసేరుమా, హరి గో॥

సమయాముునకు తగిన సేవాలుచేసేరు, ధుముకులాడుచు కొందరుండేరుమా, సుమారు సాయంత్రం అయిదుఘంటలాకు సుజనూలు గాన మొనరించేరుమా హరి గో॥

ఆసామయముసందు దిగులువడునట్లు అపార వర్షము గురిసీనిమా, ఆ జన సముదాయం నిలిచినతావున అపుడు తొలగకుండా నిలిచేరుమా హరి గో॥

పదినిమిషంబులుకాక అడుగుయుండి నేల, గున్నాగిరి కొండ నదియందునా, నూతన ప్రవాహ మకస్మాత్తుగాను నిమ్మళముమయి వేగ వచ్చెనిమా హరి గో॥

నిండు మిక్కిలి యూరువడితో దనచటికి నపారమైనగంగ మెగ సినుమా మెండుగ జనులాను జేర్చి వారుకొన్ని, కొండాచరియలో కొంచ బొయ్యేరుమా హరి గో॥

ప్రవాహ మధికాముగాకమునుపే జనులు అవలిదరికేగ జూచేరుమా, బోవదలచిన సంగు జనేకులను గులుబాడ, బోలేకుండినిమా, హరి గో॥

నిబిడాముగానుండి నందరావలకు, పోలేక జనులంత భ్రమసేరుమా, గూబగూబమని గంగ పెరిగేటప్పుడు జనులు కల్వారపడి భయ మొందేరుమా హరి గో॥

జనకులాధర్తలా భార్యతల్లిదండ్రుల, కుమారులను రోసి కుందేరుమా, అనుమానమున తప్పించుకొను తమకూను సాధ్యమై నట్టుల కోరేరుమా, హరి గో॥

జల ప్రవాహ మెదిరింపామరీ యెవరివల్లగాదు మునుల కయ్యేనిమా, బలుప్రవాహముయొక్క వేగముచేతను ప్రజలు దొర్లుచు పారి పొయ్యేరుమా హరి గో॥

వారువారు అట్టిబాధయనుభవించు, వారేగదా ! అది తెలియరుమా, నగలోకరింటికి వరరు కనబడకుండా, నపుడు చీకటియును గమ్మెనిమా హరి గో॥

చీకాటికమ్మిన అరగంటసేపుకో, అకస్మాత్తుగ జలమూ లింకినిమా: ఒకగంట సేపైనతో డ్రోమునుపటివలె, పట్టినేలగాను వుండినిమా హరి గో॥

నదిలో కొట్టుకొని పోయినా వారలు లక్షలపై లెక్క యుండినిమా, అదిగాక చెట్లవేళ్ళను పొదలందు ప్రేతామూలాలు బాహు యుండినిమా హరి గో॥

యేరుదీసినవెనుక అక్కడక్కడజూచి, శవాలనుమరి మోతే రుమా లోతైన ఆయేటి పోదుగూన యుండేటి, చెరువులో శవాలు తేలినిమా హరి గో॥

కొన్ని పీనుగలు రాళ్ళసందువనున్నవన్ని మెత్తిబైట బూడ్చే రుమా, విన్నవారు దుష్టవర్తనులే భువిలో యున్న వారెల్లరు అణగే రుమా హరి గో॥

భువిలో దక్షిన అమెరికా దేశమందునా భూకంపం బహుగాను బుట్టినిమా, అదిరిన యానగరంబందు సర్వాత్ములు, బెదరియు నాశన మయ్యేరుమా హరి గో॥

అందులోను అయిదు కుటుంబాలవారు, అచటాను తప్పియు బతికేరుమా, సందియానాశరము హ్వాములైరి సోమనగరగిరిన అగ్ని పెరిగేనుమా హరి గో॥

కకుతిల్లానగరము కారాము ఆవలోక, మగ్నివల్లను భస్మమ య్యానిమా, సెగనివ్వాల్ పడి నగరం కారాము తోడేను నగరాలు, నాశనమయ్యానిమా హరి గో॥

మేలోరు నగరామునందు, కావరివంశములో నొక బాలుడు బుట్టినిమా, తోలువన్నె ముఖము తెలుపునలుపు ఛాయకల బిడ్డడచ టాను పెరిగినిమా హరి గో॥

ఒకపార్శ్వము తెల్పు వకపార్శ్వమునల్పు సగి మొంట్రుకలు తెల్పు యుండినిమా సగముకురులునలుపై కరిగిపోసిన ప్రతిమాలాగను కండ్లు తెలుపై యుండినిమా హరి గో॥

సూఖశరీర మధిక బలశాలిగాగుండు, వివేకశాలిగ యుండేనిమా, ప్రకటాముగను అమెరికాదేశమునందు, ప్రజలుంచుకొని పాలించేరుమా హరి గో॥.

పదమూడేండ్లవయసు బాలుడైనప్పుడు, జాతివాండ్లు వాని జూచేరుమా, వెధవలందరువట్టి మాటలందురు కొండారది నిజమని పల్కుచుండేరుమా హరి గో॥

కాశీగంగాల్ పెరిగి మరాటీలోకపాలు, గ్రామాలు కొట్టూక పొయ్యానిమా, కాశీలో ఆర్వేలజనులు ప్రావాహములో జిక్కియు నాశనమయ్యానిమా హరి గో॥

అలహాబాదు యేరు ప్రవాహముచేత, అచట పదివేలికవై నాల్గి ఢ్లును, కూలి విన్నూటడెబ్బైవేల ప్రజలుకూలి, హాని పొందేరుమా హరి గో॥

కాలభైరవుూడు ఉత్తరాది ప్రజల, కాలదొక్కి నేలరాచీనిమా కాలికీడుచేత దక్షిణాది ప్రజలు, కాలీపంపుల నష్టమయ్యేరుమా హరి గో॥

వికారి మూడేసి విష్ణునామముమీక,వీరావసంతూడు వచ్చీనిమా, వికారి మూడారు వెళ్ళితేను భువికి, వీరావసంతూడు వచ్చీనిమా హరి గో॥

మందారుధరుడైన సుందారాంగుని మహిమ మహిమీద యెవరూను యెరుగారుమా, సందేహము లేదు సామగాన ప్రియుడు, సాధూలరక్షింప వచీనిమా హరి గో॥

కంచికామాక్షికి వుగ్రాముగల్గిని మించి దక్షిణ సీమకేగినిమా, వంచానగల్గిన వసుధీశశిశువులా, పొంచి కిలారించి కూల్చినిమా హరి గో॥

రుద్రుడూ కాలాగ్ని రౌద్రుడు శ్రీవీరభద్రుడూనీ భువిమీద గోలిచేరుమా, క్రోధుడై క్షుద్రుల రుద్రాభూమికంపి ముద్రాభ్యాసుల విడిపించీనిమా హరి గో॥

గుగ్గిళ్ళరాయుడు వచ్చిని వగతూల, గుండెలన్నియు అదర, చెండె నిమా, దగ్గర చూపులు చూచేటివారెల్ల తగ్ధ పటలామయ్యి పోయ్యె రుమా, హరి గో॥

గొప్పసుడిగాలి ఒక్కా దేశమునందు గొప్ప నదిమధ్యా బుట్టేనిమా, గాలి గొట్టినందువల్లాను వంద్రెండు గ్రామాల వెయ్యిండ్లు, కూలీనిమా, హరి గో॥

ఆనదిలోయుండు గొప్పవడవలు, వదునెనిమిది బోరగిలి పడె నుమా. యునికితో గాలి వేగానికి కావడవా పైకి నెగిరి భూమి కొచ్చి నిమా, హరి గో॥

అరవై మూరల దూరమ్మైనా ఒకగట్టున, ఆవడవచేరి అల్లాడీనిమా, వురివుల్తా గామము నుండేటి గృహములు, బరసర్వం నాశన మయ్యా నిమా, హరి గో॥

సుడిగాలి ఒకగడ్డనెత్తి మ్రాకుపై బడ, ధరకు ముప్పై అడుగు లింకేనిమా, వడిగాలి విడిచిపెట్టి యీా చెరువు చేసిన విదబాడి బహు గాలి యిపరేసుమా, హరి గో॥

ఆగాలివిసరిన బానిప్రమాణము, ఒకక్రోసు ప్రామాణముండి నిమా, లోకాములో కలకత్తా దేశమునందు, భూకంపము అచట బుట్టి నిమా హరి గో॥

భాద్రపద మాసములో మందావారమున భువి, యిన్నాట యీాభై అడుగూలుమా, భూకంపముమూవు నాల్గోజామునకుగల్గి, విధ మూన నాల్గూళ్ళుఅదరీనిమా, హరి గో॥

కలకత్తా కాళీ పేటపురుధాహింసాగర్లో, వాయువ్యమూల దుఃఖించేరుసుమా, చెలరేగి ఆగ్నేయముఖముగా పొయ్యాని కలివరులకు గాన వచ్చేనిసుమా, హరి గో॥

శివనాగమ్మకు చిన్నమనుమడు బుట్టియు, సీమకు దిక్కయ్యి వచ్చేనిసుమా, అవనిలో దైవము లేదన్నవారెల్ల, ఆకురాలినట్లు రాలే రుసుమా, హరి గో॥

నక్కలు పూరూర్ల దినమందునగూసేని, కుక్కమూతిన తోక బుట్టేనిసుమా, ముక్కలుగోసేటివారు రాజ్యజనులు మక్కపురికివారు పొయ్యేరుసుమా, హరి గో॥

మద్యపానము జేసి మహిమీద కొందరు గుద్దులాటుకు వచ్చే రుసుమా, గద్దెసుద్దులు జెప్పి కాలామగడిపేరు విద్యాలతో విర్రవీగే రుసుమా హరి గో॥

బ్రాహ్మణకులములో బల్కేదివిని బ్రహ్మబోధ బొందినవార్ల బ్రోచేరుసుమా, జైమిని బ్రాహ్మల కాల్చి గోతులు వేసి, బహుళకమ్మ రదుసులో ముంచేరుసుమా హరి గో॥

సంగీతలోలుడు సనకాదివంద్యాడు, సాకేతపురి వెడలి వచ్చే నిసుమా. బంగారుజల్తారు బాసినా కోకాలు, భక్తకోటికెల్ల యిచ్చే రుసుమా, హరి గో॥

చండతేజుడు భానుమండలాననుండి, సిద్ధాలు జూడగ వచ్చే రుసుమా కొండాలపొడుగున పీనుగల్ తేచేరు మారాలార్భటాలు జేసే రుసుమా హరి గో॥

అందెలు చలుచర్ల కాలమృత్యువుచేత, అఘోర యుద్ధాము లయ్యానిసుమా, ఇందుముఖులు పూరువిడిచేరు ఇరువూరు యిచ్చావిహా రులై తిరిగేరుసుమా హరి గో॥

బ్రహ్మవేత్తలాను వెంటబెట్టుకొని, బ్రహ్మత్రముబూని వచ్చేరుమా, బ్రాహ్మలు దేశాలు బుడబుడా మాడ్చేరు బ్రాహ్మణుల ముద్ధరించేరుమా హరి గో॥

కోటకొండాలోను కొంగమాట్లాడీని, కోడుమూరు గుద్దలించేరుమా, తాడిపర్తిలోను ద్రవ్యాము దీసేరు ధర్మదేవత ధరను నిల్చినిమా హరి గో॥

కొత్తపేటపైన పురములోనూ వక్క, కోతివచ్చి మాటాడీనిమా, ఎత్తైపురముగట్టు మొక్క ఆకోతపుడు. ఏడుదివములు మాటలాడీనిమా హరి గో॥

రాయదుర్గమూన రాయచిలుక వచ్చి, రామధర్మరాజువార్త బల్కినిమా, పాయగట్టు గొల్ల పశువులా పెద్దదు ఏండ్ల బాలకు బిడ్డ బుట్టీనిమా హరి గో॥

నిలాజరిగివవారు దివ్యభూషణాలు, నీరజాక్షునకు యిచ్చేరుమా, మేలైన చంగల్వ కోటనుండువారు, మేలైన నగలు నర్పించేరుమా, హరి గో॥

గాయత్రి పురవాసుల్ రామజనకునాకు, జానకల్ బహుమాన మిచ్చేరుమా, మాయవిరహితునాకు ద్వారకపురివారు మాణిక్య హారము లిచ్చేరుమా హరి గో॥

నారాయణస్వామి బృందావనమునకు, ఆస్వామిబృగు వెంబడొచ్చేరుమా, ధారళముగాను దేవాతలందారు, దేవాది సుతుపూజ జేసేరుమా హరి గో॥

అలంపూరిలోను పుత్పాతం బుట్టీని, అంబజోగులాంబ ఆవలించేనిమా, వెలకాలవడియున్న భూదేవి లేచీని, కులుకు కుచముల పాలు గురిసీనిమా హరి గో॥

ఐదుమారుతముల్ ఏడహోరాత్రుళ్ళు, ఏమారక యిసురుచుండీనిమా, కంచికొండా అలంపూరు మొదలైన యేడూర్ల విపరీతాలు బుట్టేనిమా హరి గో॥

కంచిలోను మరి వుత్పాతులుబుట్టి గరుడధ్వజము కదలాడీనిమా పంచముఖ ప్రభువారు సత్యాము విడిచి, పరంజ్యోతి ధ్యానం చేసేరుమా హరి గో॥

ఢిల్లీవారు తర్లి దక్షిణమొచ్చేరు యుల్లమెల్ల తల్లాడిల్లీనిమా, నెల్లూరుసీమంత నిర్మూలమయ్యాని గుగ్గళ్ళు దుగ్గాని కమ్మ్యానిమా హరి గో॥

తిరుపతి వెంకాటేశ్వరుని గుడిలో మ్లేచ్ఛులు అద్భుతంబుగ ఆడిపాడేరుమా। గరుడాధ్వజం నానాదిక్కులకు యేగి చోద్యముగ ఆడుచుండీనిమా హరి గో॥

కోమాటివారెల్ల కులభ్రష్టులయ్యేరు గొప్ప పట్నాలు కొల్ల బొయ్యీనిమా, క్షేమాము లేకను పాంచాలకు బుధులు పామరులయి వూర్లు తిరిగేరుమా హరి గో॥

దొడ్డయిన తిరుమాల దోపిళ్లు బొయ్యాని వుండేదేశము వలన బొయ్యీనిమా, శ్రద్ధాసేయని ముండామోపుల నెల్లానుబట్టి మునిమడుగులో దోచీనిమా హరి గో॥

కురుకొండాలోయున్నా హనుమంతరాయుడు కోపముతోడాను పెరిగీనిమా, ధరణికి నాలుగు యాటియాకుల పోడవు నరులకంటికి గానుపించీనిమా హరి గో॥

అలాగే చిరంజీవి చలచెరచెంతాను, ఆంజనేయుడు గానుపించీనిమా, వాలాలాడుచుముక్కంటిలోపలాను, వింతాలతో తర్లివచ్చీనిమా, హరి గో॥

కాశిలోను గంగాస్నానముచేసేరు, కాశ్యాకాశ్యాములెల్ల గల్గి నిమా, నాసికాగ్రమందు చూచేటివారికి, వ్యాసూలు దరికాన మయ్యానిమా, హరి గో।

గంగాధరుని దర్శనానికి వచ్చేరు గంగాయమునలు యుప్పొంగి నిమా, తుంగభద్రాతీరమున త్రిమూర్తులుగూడి, శృంగారముగ సంభాషించేరుమా, హరి గో।

ఓరుగంటిలోను ద్రవ్యాముదీసేరు విశ్వనాధునిపూజించేరుమా, వారణాశిలోను విశ్వనాధునిపూజ, వారిజనాభుడూ చేసినిమా, హరి గో।

అగరానికొచ్చిని అగుమీరుబూచిని, ఆకాశము యంత్రనయ్యానిమా, రారానగరివారు రమ్యంబుగను మేలు. రాజ్యము వారికి యిచ్చేరుమా హరి గో।

అగరాములో మూడు శంఖాలద్రవ్యాము, అర్థితోడదీసి యిచ్చే రుమా, సాగరశయనూను సరసిజముఖగూడి, సంతోషములోడా వుండేరుమా హరి గో।

కటకాములో బహుద్రివ్యామున్నదిదాని, కమలనాభుడు దియ్యించినిమా, ప్రకటాముచేసియూ ఆరాజ్యమున ద్రవ్యంధర్తులాచేత దీయించినిమా హరి గో।

ఉంగాలించి పాలగుండాములోపల, చెన్నబసవడు వేగాబుట్టి నిమా, గంగాయమునలు యుప్పొంగిని వెనుకను, గంగాపుత్రునివద కొచ్చేరుమా హరి గో॥

సుబ్బరాయునివద్ద శుభవార్త బలికేరు, ముబ్బుమాయలన్ని మద సినిమా, దబ్బర వారిని తలదునిమివేసేరు. ధర్మాత్ముల రక్షించేరుమా, హరి గో॥

కేశవుని స్మరణ చేసినవారెల్ల। వసుధలోపల నిల్చి యుండేరుమా, పాశుపతాస్త్రము చేతబట్టుకొని, భానుమండలవతి వచ్చీనిమా హరి గో।

వనితాలు పురుషాలు వహ్నిలోయుండేరు, వసుధాపై కను వృష్టి గురిసీనిమా, సనకసానందాన సనత్కుమారులు, సర్వోత్తములు వెంబడొచ్చేరుమా హరి గో॥

వటువేషధారుడై వారిజనాభుడు, వచ్చి చెలంచర్లా వచ్చీనిమా, ఆటుమీద అపూర్వ ప్రజలెల్లచూడంగ, అదనే అదృశ్యులయ్యేరుమా హరి గో।

పద్మసంభావుడు బల్కిన భవిష్యము, పద్మపురాణములో యుండీనిమా పద్మనాభునితావు పద్మసంభవువల్ల, పద్మనాభుని మహిమలుండీనిమా హరి గో।

నారాయణాస్త్రము నారీమోక్షించీని, నలువంక గుణద్వాని జేసినిమా, క్రూరాత్ముయినవారి కులమెల్ల సణచీని గో బ్రాహ్మణులను కరుణించీసిమా హరి గో।

మధురమీనాక్షమ్మ మాట్లాడుచుండీని, మహినియద్భుతాలు బుట్టేనమా మధుసూధనస్వామి మహిమచేత భువిలో మాయవాదు లణగి పొయ్యేరుమా హరి గో।

కొల్లాపురమువద్ద కోడుమూరు ధనము, కోట్లుడెబ్భైరెండు దీసేరమా, కల్లమాటలుగావు పాండురాజుచేత, కనకమంతా బుచ్చుకొనియేరుమా హరి గో।

శాటల మల్లికార్జునస్వామి సనిధిలో, బంగారువరిగేలు బోసేరుమా. అడనుండి బెల్లకొండాకువచ్చియు అరవై కోట్ల ద్రవ్యం దీసేరుమా హరి గో।

అంగజహరుడై సమల్లికార్జునుండూ, అప్పుడూ తాను పూజ్లాడీనిమా, గంగా యమున సరస్వతులు మూడుపొంగి శృంగారముగ సంతోషించేరుమా హరి గో॥

అంబా భ్రమరాంబ ఆకాలిదీరగ ఆవులు పాలరాగించీనిమా' అంబారవాలుజూచి ఆవులు అరచీని ఆకాశమున బుగులు బుట్టీనిమా హరి గో॥

చంద్రాయణము మరివచ్చినతర్వాత చంద్రగుప్తహరి వచ్చీనిమా, ఇంద్రుడు శ్రీహరినిజూడాను వచ్చెని యిష్టార్థము కొంచ బొయ్యీనిమా హరి గో॥

ఆనందగురుపచట ద్రవ్యాముదీవించి అన్నదానములు జెయ్యించేరుమా, ఆనందములచేత రాచయ్యదగ్గర అర్థమంతా దియ్యించేరుమా హరి గో॥

అదరించాల ఆదికేశవులు, ఆ ద్రవ్యమంత దియ్యించీనిమా, పాతాళగంగలో నీళ్ళింకిపొయ్యేని, భూతాలంబున మంట లెగిసీనిమా హరి గో॥

చంద్రాగుప్తరాజు శాపవిముక్తుడై జయహరునిజూచి తాజాగి డీనిమా, యింద్రాది సురులాడు వందానములుజేసి యిందిరేశునికృప బొందీనిమా హరి గో॥

గోల్కొండ మీదాను బంగారు కోమలి కొండెక్కి కూతలు బెట్టీనిమా! మాలబోయలుగూడి ముష్టియుద్ధముచేత మహానంది సంపూన మడసేరుమా హరి గో॥

చేరి కేశవులా బ్రోచే నిమిత్తమై, చేతంచర్లకు వారువచ్చేరుమా, చేరుల బోవాను ప్రేమాగలిగిట్టే ఏరావసంతూడు వచ్చీనిమా హరి గో॥

బండిఆత్మకూరు ధన్యాకుయినమీద కొండకూర్వన కాడు బుట్టేనిమా, దండామన్న వార్ని దయతోను స్త్రీలనుమండాలపతి గార వించేనుమా హరి గో॥

గోల్కొండవద్దాను గోవిందపురములో, గోగర్భమున వరుడు బుట్టేనిమా, గోవులన్నిగూడి కలిభారమంటాని గొల్ల వాండ్లకు శివాలెక్క నిమా హరి గో॥

గంగాలోతిస్తులు గయలోను పిండాలు సాంగముగా దెచ్చిపెట్టె రుమా, శృంగేరిలో యున్న శ్రీభారతీశేది శ్రీహరి వెంబడి వచ్చేనిమా హరి గో॥

భారతకథలో మార్కండేయుడు మున్ను భవిష్యము బల్కియుం డినిమా, మారాజనకుండాది మండాలపతియు మాపాలి భాగ్యముయి వచ్చేనిమా హరి గో॥

గోదావరీ తీరవాసులా బిలిపించి గోదానములు బహు యిచ్చె రుమా, ఆదరించి బ్రహ్మలకు యనేక అగ్రహారముల్ అర్థియిచ్చేరుమా హరి గో॥

నన్నవీరగాల్ వాయిద్యంబులతోను సర్వేశ్వరుడు తర్లివచ్చె నిమా సన్నుతుల్ జేసేరు సకలమయినవారు సాష్టాంగ దండముల్ బెట్టేరుమా హరి గో॥

ఆకాసవీధినా రాకాసివంపులు కేకాలువేయుచు వచ్చేరుమా, చీకాకువరచూచు ద్రావిడులందారు లోకేశ్వరుడు వచ్చి బుట్టేనిమా, హరి గో॥

బిజనూరుకోటలో ద్రవ్యాము దీసేరు, బెజవాడకు గొంచ బొయ్యేరుమా, బినూనసీమంత బ్రాహ్మణులకిచ్చేరు బెజవాడ అర్థితో యిచ్చేరుమా హరి గో॥

ఆనందగురువుల వెంటబెట్టుకొని అహోబిలముచేర వచ్చేరు మా ఆనందగురువుల అనుమతిచేతాను అన్నసత్రములచట గట్టేరుమా హరి గో॥

సేనాధిపతియైన గుత్తికేశవులాను, సేవకుని బిలువనంపేరుమా, శ్రీనారసింహులు కొలువుకు రమ్మని శీఘ్రముగ పిలువ నంపేరుమా హరి గో॥

బాగలపల్లిలో ద్రవ్యము దీసేరు, జాతిపెయ్యలతో చండాడేరుమా, సాగరశయనుడు సప్తద్వీపంబులు, సర్వోత్తముడు వచ్చి యేలినిమా హరి గో॥

రాచూరువద్దనున్న రాజూలువుర్లేరు, రాజనసేవాండ్లు రాలేరుమా, యాచాకవృత్తిలో ఆనెగొందివారు అతిథివేషములు బాయ్యేరుమా హరి గో॥

ఆదవేణిలోను ఆశ్చర్యధ్వనిబుట్టే, అగలకుతలాము అయ్యానిమా, వాదాములో వగళ్ళు గట్టేమీాదట, వడంబిగా వురిగట్టుకొని యేలేమా హరి గో॥

ఆదవేణినుండి తరలివచ్చివదండు, అలగొండ తూర్పున మడిసీనిమా, ఆదవేణిసీమచట పేటయ్యాని, ఆలాగెకందనూరు అయ్యానిమా హరి గో॥

గుఱ్రాల జంపిన ఖర్మాలు, దప్పావు, గురికి దృష్టాంతరమయ్యానిమా, పెంవులేకుండాను కందునూరుసీమ యేహ్యాతత్వములయ్యి బాయ్యానిమా హరి గో॥

కందనూరులోను యేడేనుగులధ్వని, గలిగిబల్ గలిబిలి అయ్యానిమా, కందెనాలువేసి ఆత్మకూరికివచ్చి కందనూరు సీమగట్టేరుమా హరి గో॥

ఆనందగురువులు వారి కలికిరాములు. భానునందికి జేర వచ్చినిమా, ఆనందములచేత ఆదికేశవులాను, ఆశీర్వాదాములు జేసేరుమా హరి గో॥

నందానందనుడైన నారాయణస్వామి, నందిమండలానికొచ్చునుమా, నందేల బ్రాహ్మణుల మేరావిచారించి, నందాపురంబవుడు గట్టేరుమా హరి గో॥

....నందపల్లెలోను బసవన్న కడుపులో, నరులపేరట కమ్మలుండినిమా, ముందాటికమ్మలోను వార్తలువిని, మూర్ఛబొయ్యా నరులు మడసేరుమా హరి గో

నందేల అంతాను సుఖమునావుండిని, నాట్యాముతోడుతా వచ్చేరుమా, కందనూరు యేటివరద బాలుజేసి, కాలువదక్షిణ మొచ్చినిమా హరి గో॥

కానిశిలాలయందు పింజారికులమందు, గలిగాబరలేక యుండినిమా, కోయలసీమంత గొడవలపాలవును, వినుకొండ యేరాకొల్ల బొయ్యానిమా హరి గో॥

రామ ధర్మజస్వామి లంజపోటూరిలో రామయ్యాను పిలువనంపేరుమా, ప్రేమతో భద్రాది రామాంజంగారిని, బిలుపించి బహుప్రీతి జేసేరుమా హరి గో॥

వీరనారసింహం వీరావసంతూలు, విశ్వావసు కాను పాలించేరుమా, ఘోరదృష్టెరుగని దుర్మార్గులను పొంచి, దురాత్ములను శిక్షించేరుమా హరి గో॥

పాంచాలకులములో భక్తులు బహుమంది, పేరుగ వెంబడి వచ్చిరిమా, కాంచీ అహోబిలామందుండు వారికి కాంచనమిచ్చి రక్షించేరుమా హరి గో॥

కేతపాథ్యారిలో కూతాలు బుట్టిని, పాతకోట పట్నమయ్యానిమా, ఆత్మకూరివారు అడవిపాలయ్యేరు, మోతుకూరివారు మడసేరుమా హరి గో।

అతాయిబావుల పక్షివాహనూని అధికారంపు తూని కిచ్చేరుమా, శిక్షించుమని శత్రుసంహారమెల్లాను, సేనాధిపతితోను దెల్పినిమా హరి గో।

పచ్చాల పల్లకిలోపలగూర్చుండి, పద్మనాభుడు తల్లి వచ్చినిమా, ముచ్చాటలాడుచు ముత్యాఁడోలిలో, లచ్చుమ్మ గూర్చుండి వచ్చినిమా హరి గో॥

గ్రామాలు పల్లెలు పట్నాలన్నియు గ్రిహ, పిశాచేలను పాడై బోయ్యానిమా, కామాను క్రోధాము బహుళ మందమయ్యాని కాసు కొరకు కలహమయ్యానిమా హరి గో॥

బలమూలుయింకిని జగమూలువణికిని, జనులుకొందరు నష్టమయ్యేరుమా, ఆలవిగాని దండు అర్థముకొరకయ్యి, ఆనెగొందిచేర వచ్చేరుమా హరి గో।

ఆవరికొండ యందూన అర్థముకొరకై, ఆనెగొంది కొండకొచ్చేరుమా, ముసల్మానులు కొందారు మృతియయ్యేరు మొదటివాణ్ణి విరగ గొట్టేరుమా హరి గో।

ఆర్ఘాటు వారెల్ల అవనిలో మడసేరు అరాణిఅధ్యాన్నమయ్యానిమా, అరవ మెలమల్లెల అడవిపాలయ్యేరు ఆలాగే కన్నాడు అయ్యానిమా హరి గో॥

యేనుగ తలకాయవాని కర్ణామూన యగ్నిపొగ సెగమంటల్ వెడలినిమా, గానుగకులమెల్ల కరిగిబోకనిల్చి కన్నాడి కులం నష్టమయ్యానిమా హరి గో॥

వాలిభండారాము సెలవు శ్రీ ఘుమూగ, వారిజనాభుడూ యిచ్చీ నిమా, ఆలించి వాక్యాలు ఆదికేశవులు ఆ ద్రవ్యమంత దీలుంచీనిమా హారి గో॥

మున్నూరువారెల్ల ముదమూతో నుండేరు, మొగలాయి దొర తనము లణగీనిమా, పెన్నయొడ్డునయుండె చెన్నూరు గ్రామము, పెను గొండసీమకు జేరేనుమా హారి గో॥

పర్వతములో యున్న నాలజ్యోతి ప్రతిమ, పకపకనగుచు మాట్లా డీనిమా, గర్వాంధులానెల్లా ఖండించివేయును కలికావతారుడు వచ్చీ నిమా హారి గో॥

కంచి గరుడ స్తంభం ఘట్లానబెరిగీని, కలిన మింట హేతువు బుట్టీనిమా, కందుకూరికి వీరావసంతు డొచ్చీని, కంపెనీవారెల్ల గూలే రుమా హారి గో॥

తిరుపతికి దూర్పు చవుదుదిన్నెలలోను, ఆరునిలువుల గంగ పెరి గీనిమా, మేరజనులనుజూచి రక్షించబొయ్యీని, మేరదప్పినవార్ల మ్రింగీనిమా హారి గో॥

రాజవీడు కుత్తరాబొంది దిన్నెలలో, రావణయుద్ధము లయ్యీ నిమా, కంచకామాక్షమ్మ కన్నూలం దుదకాలు, కుంభాభిషేకముగా గురిసీనిమా హారి గో॥

పన్నెండు పుట్లంతగాజులువగిలీని, మొలపొడుగురక్తము బారీ నిమా, పృధివిలో దైవాము లేదన్న వారెల్లా పడ్లపొట్లువలె రాలే రుమా హారి గో॥

నీలాగంగావడ్డు బొయ్యీని నిమిషాన, నిర్జరులు తల్లడించే రుమా, పాలేటిపడ్డూనబంగారు స్తంభాము, భగవదాజ్ఞతోను నిలి చేరుమా హారి గో॥

బంగారుపువ్వుల పాగాజుట్టుకొని, వసువువస్త్రములు దొడి గేరుమా, మంగాళగిరిజాను మండాలవాసుడు, మహిమీద ప్రకాశ మయ్యేనిమా హరి గో।

మూలమృగౌతులో మూనాళ్ళుపూగిరి, మునిమడుగుదోసిళ్ళు జామ్యానిమా, పాలరాయిపద్ద వనతూలబట్టేను, పానుగంటి కొంచ జాద్యేరుమా హరి గో॥

పానెమలో వాణికేశ్వరుని సన్నిధిలో, వీణానాదం వినవడి నిమా, వాణిజావ్నవిదయచేపాణికేశ్వరూడు, వాసుదేవుని కొల్వుజేసి నిమా హరి గో।

తేలుమీదాగురుడు ప్రావేశమయితేను, దేశాలన్నియు వారు గట్టేరుమా, వాలాయమూగాను వర్షాలు గురిసీని, వసుధలో పంటాలు పంనిడీమా హరి గో॥

ఛప్పన్న దేశాల ప్రజలాకు దేల్పారు, శుద్ధవిదియనెలవు యిచ్చే రుమా, అప్పాకు అథవాలు యమలోకమంజేరి అంతకూనిచేత మెచ్చే రుమా హరి గో॥

భర్గూని వత్సరమున, భాద్రపదమున, భక్తకోటుల బిలువనంపే రుమా, దుర్గాదేవతులాని తోరణాల్ దట్టేరు దుర్జనులను తరిమి వేసే రుమా హరి గో।

నాగాముపన్నాళి గట్టిపమీదట, సాగనూరు గట్టుకొని యేలే రుమా, పగరాలవారెల్ల! నాశనమయ్యేరు నాడేమగమూలు అయ్యా నిమా హరి గో।

సిద్ధాపురము ముందు ప్రసిద్ధికొచ్చేని, సిద్ధాలు ఆచ్చట గూడే రుమా, సిద్ధేశ్వరునిపూజ సిద్ధాలు చేసేరు, సిద్ధాము యీమాట జరిగీ నిమా హరి గో॥

సిద్ధాపట్నాని శ్రీరామధర్మజులు, సేనాలతో గూడి వచ్చేరుమా, సిద్ధాంతశిరోమణియైన గురుస్వామి, సిద్ధాంతము నిత్యమయ్యానిమా హరి గో॥

దండూరు మొనగాడు ధవళ శంఖుచక్రి, ధరుడు ధరతాపాము మాన్పినిమా, మండాలవంద్యాడు మహిత ప్రకాశుడు కుండాలిశయనూడు వచ్చినిమా హరి గో॥

ముండ్లపాటివద్ద మునులెల్లా గూడేరు, పెండ్లికొడుకు అచ్చటకొచ్చినిమా, గుండెల్ల దెలిని బెండ్లెల్లా మునిగిని కుంభిణిభారాము లణగినిమా హరి గో॥

హంసరూపము చేత హరి సంచరించీని, సంశయాములెల్ల సమసీనిమా, కంసమర్ధనూడు కమలాలయము వెడలి, కలిదోషము లణచి వేసీనిమా హరి గో॥

సూర్యనందివద్ద శోభనమయ్యాని సుజనులందారచట కొచ్చేరుమా, కార్యాకారణాలు ఘడియలోనయ్యాని కలిదోషము లణగి పొయ్యానిమా హరి గో॥

ధేనువకొండను చాలా దవ్యమున్నది, పెంపొచేత ధనము దీసేరుమా, దానవాహరణూడు ఆమదనగరములో ధనములంత దీయించేరుమా హరి గో॥

నాగన్నాయని యేటి ఐదేండ్లబాలుడు, నాలుగువేదాల జదివీనిమా, బాగైన బనగానిపల్లెలోను వాడు భాగ్యముతో వాలలాడీనిమా హరి గో॥

పాపాలమనుకోని గీపాలమనుకోని వేషాలుబట్టుక తిరిగేరుమా, వేషాలు బుట్టిన కాపుదెయ్యమని పాపాలబహునిబాధ పెట్టేరుమా హరి గో॥

చిత్రకటకంలో విచిత్రాలుబుట్టిం క్షత్రియులనేవార్లు సమసే రుమా, మిత్రిద్రోహులంత మీనాంతమునందు, మేదినిలో నష్టమయ్యేరుమా హరి గో॥

బేరిగోమల్లెల్ల జయమూవప్పుడేరు పెద్దాలుగొందారు యుండే రుమా, ధరణిమీద ధర్మాత్ముల గుర్తెరిగి దయతోను చాలరక్షించే రుమా హరి గో॥

గోమాటిరంగాని రక్షించేరు చాల కోరిన కోర్కలు యిచ్చే రుమా, కదమగోమట్లాను ధూళిగ జేసేను, కొంచమైనా నిలువనియ్యా రుమా హరి గో॥

భారతూని శాపాము చేతాను, శూద్రూల భాగ్యదేవత తొలగి పొయ్యేనిమా నిరతాము హరిగురుని నమ్మిన శూద్రూలు నిలచేరుమా తక్కిన శూద్రూలు నీల్గేరుమా హరి గో॥

గురులింగ జంగాలు గురుతుదెలియలేక గుడ్డికుక్కలవలె మొరి గేరుమా, మొరిగీ మొరిగివారు వాదూకురాకుండె వరగబెట్టి వారిని తరిగేరుమా హరి గో॥

సీలావంతులబట్టి సిగలెల్లా ముడివేసి చింతాకొమ్మల కేలదీసే రుమా, శీలాముబుట్టిన తావుదెల్పమని చింత మొల్లల పాలు జేసేరుమా హరి గో॥

దాసూలమనుకొని గీసూలమనుకోని దండములు బెట్టుతు తిరిగే రుమా, దండములుబుట్టిన తావుదెల్పమని దాసూల బహుబాధ బెట్టే రుమా హరి గో॥

నీమమూదప్పిన నామధారులెల్ల నీళ్ళకన్నను పలుచనయ్యే రుమా, పామజవగదూడు వచ్చేటప్పుడు సందూగొందులయందు దూరే రుమా హరి గో॥

యెల్లమ్మకంచూను మల్లమ్మకంచూను కల్లుకూంపము బెట్టి గుడిసేరుమా, కల్లాదేవతలాను గొలిచేటివారెల్ల నిల్వ పేరు లేక బోయ్యానిమా హరి గో॥

ఘనమైనవజ్రాలు యాగంటికొండన గాడికంచుకములో దెచ్చేరుమా, దినకరతేజూను వజ్రాలుదీయించి దేవబ్రాహ్మణుల కిచ్చినిమా హరి గో॥

ముత్యాలూరివద్ద కూర్చుండి ముహూర్తు మూర్తుల ముచ్చాటలాడేనుమా, గుత్తిదుర్గముజేరి గురుపూజకాలాన కోటి ద్రవ్యము వారు యిచ్చేరుమా హరి గో॥

గురిగాను మూన్నాళ్ళు గురాల్రముకొండలో కొమారు జోగూలు బాలేరుమా, ధరణిలో కందర్పకొండా గుహాలోను తరుణు అందరు దాగియుండేరుమా హరి గో॥

కమ్మనవసులెల్ల ఘనీయులో అయ్యాని నమ్మిన్న హరియపుడొచ్చినిమా, కుమ్మాటి కీమాటనమ్మిన్నవారికి మూకుందుడూ భాగ్యమిచ్చినిమా హరి గో॥

వేదాద్రినుండాను కోవెలకుంటాను వీరవసంతూండు వచ్చినిమా, ఆది కేశవునితాయిత అందారు అప్పుడు ముంజేత గట్టేరుమా హరి గో।

నెల్లూరుసీమంత నిర్మూలమయ్యాని నిడుగుర్లు నిర్గూళి అయ్యానిమా, కొల్లూరినదిపెరిగి బారులయ్యాని ముల్లాసాహెబులు మునిగేరుమా హరి గో।

శతయపరాధములు చేసినవారైన, శరణన్నవారిని రక్షించేరుమా, పతితపావనుడు భానుమండలపతి భక్తుల రక్షించ వచ్చినిమా హరి గో॥

పాపవిధూరుడు భవరోగవైద్యుడు, తాపత్రయహరుడు వీడుం దుమా పాపఖన్మలకున్న శాపాలబోగొట్టి శరణుజొచ్చిన చింతల్ దీర్చేరుమా హరి గో॥

వేదాంతవేద్యుని వద్దాకువచ్చేరు ఆదిదేవుని కొల్వుజేచేరుమా, నాదబిందుకళల నవనీతచోరుడు సాధూల రక్షించి చుండీనిమా హరి గో॥

రామేశ్వరమందు రణరంగమయ్యాని రాష్ట్రాధిపతులెల్ల రాలేరుమా, కామాక్షమ్మనల్లీ కన్యాలు దొరచియు కరుణించి భక్తాల గాచీనిమా హరి గో॥

ఘోటకముఖులెల్ల నాశనమయ్యేరు కుంజర్లు నిర్లేశులయ్యేరుమా, ఆడామండలంవారు అర్థితోనుండేరు, అరవనీమెల్లరసి బొయ్యానిమా హరి గో॥

ద్రావిడ దేశాము దగ్ధమయ్యానమీద ద్రవ్యముండేదంతా దీసేరుమా, భావాజగురుమూర్తి యానేక ద్రవ్యాలు భారీపట్నాలలో దీసేరుమా హరి గో॥

నీతివంతులు తర్లివచ్చినీమీదట అద్భుతముగ జగడాలయ్యానిమా, నాతిసంగముసుండే గద్దాలు ఆడీని నాణ్యమైనదొరలు వచ్చేరుమా హరి గో॥

మకరమందున గురుడు ప్రావేశమయితేను మతములన్నియా గతములయ్యానిమా। ప్రకటాముచేతాను పెన్నదాటి దండు పెండ్లికొడుకు వేగవచ్చినిమా హరి గో॥

పర్వతేంద్రమున పుత్రాతాలుబుట్టు పార్వతీ వరునవ్వు నవ్వీనిమా, పర్వాళ్ళ యాజమాన కృష్ణపక్షమందు పంచాంగము లేక బొయ్యానిమా హరి గో॥

కాలపరివర్త్యాము జనులాకలముందార కార్తీకమాసములో కలిగీనిమా, బాలచంద్రునికాంతి కానబోయ్యాని భానుకాంతులణగి పొయ్యానిమా హారి గో॥

శేషాద్రివరసన్న గారీనిముందార శీఘ్రముగ బిలువపంపేరుమా, శేషాద్రివరసయ్య అచటజేరకమునుపే జగమంతా చీకాటి జెందీనిమా హారి గో॥

బావూలలోపల కూశాలుబుట్టీని పట్నాలలో లక్ష్మి యేడ్చీ నిమా, కావరించిన నరుల ఖండించీవేసేను కర్మాంష్టుల గారవించే రుమా హారి గో॥

వారాధులింకీని వసుధపాడయ్యాని తారాలు భువిమీద రాలీ నిమా, వీరాధివీరూల వెంటబెట్టుకొని వీరావసంతూడు వచ్చీనిమా హారి గో॥

మార్గశిరశుద్ధ నవమి మొదలుకొని భువిలో బహువింతాలు ప్రబలీనిమా, మార్గశిరశుద్ధ పౌర్ణమిలోపల మగువభారము లణగి పొయ్యేనిమా హారి గో॥

పారామునదప్పి నిస్సారాములయ్యాని వారావారముల్ వింత బుట్టీనిమా, వీరవసంతూని విజయాములయ్యాని విరివీగజనుల్ విస్త రిల్లీనిమా హారి గో॥

భానుబింబమందు విష్ణురూపముజూచి భక్తూలు సంతోషులయ్యే రుమా, పూని పౌర్ణమినాడు అమావాస్య అయ్యాని పూలవర్షాములు గురిసీనిమా హారి గో॥

భువిలో చతుర్దశ భువనాముమున్నియు, భోగేంద్రదళయునూపు మేలీనిమా, సావధానముగాచు సామ అధర్వణము, సాంగమై ముందర నడచీనిమా హారి గో॥

సాంధ్రి సింధువేద మార్గానుచొవ్వాన సకలమైనవారు నడచేరుమా, చంద్రసూర్యులకు గ్రహపీడాలు లేక, వెలువాడుమున్న అప్పుడుండేరుమా హరి గో॥

పాణిము ముష్టి చెప్పయ్యాకయిచ్చీని, పగటి చుక్కలగానుపించీనిమా, వాణిజీవుని సృష్టి వ్యర్థమై పోయ్యాని వాసుదేవుని సృష్టి పెరిజలీనిమా హరి గో॥

మొండమోపులు కన్యవడచూలు అయ్యేరు మొదమూలో ముందార నడచీనిమా, మెండా వెన్నెల రెండు నేకమై నడచీని, పుండరీకాక్షుని బాగడేరుమా హరి గో॥

నెల్లూరుసీమంతి నేల్బదరమయ్యాని నెలకుమూడ్వర్షాలు గురిసీనిమా, మల్లూరునది పెరిగి గాజులయ్యాని, మాగ్గాపురవువారు మునిగేరుమా హరి గో॥

నెలకు మూడువర్షాలు గురిసీనమీాదట, నియమంబులో నరులు నడచేరుమా, ఇలలోన ధర్మాము విస్తారమయ్యాని యిందిరేశుని యాజ్ఞ నడచీనిమా హరి గో॥

ఆదవేణీవద్ద ఆశ్వమేధంబులు, ఆర్యేలార్యూర్లును జేసేరుమా, బాదాముపళ్ళను జంకాపురమంతెంత బంగారు గోడలు బెరికేరుమా హరి గో॥

ఆనంద మానంద మవనిలోపలయున్న. అర్థమంతయు దీయించేరుమా, మేదినిలోయుండు భూసురుల రప్పించి, భూరిదక్షిణదానమిచ్చేరుమా హరి గో॥

ధనమూలు దీయించి ధర్మములు చేయించి, ధర్మరాజులు భూమి ఏలీనిమా, దానధర్మము లేక దాచీనధనమంత దండిగ భక్తుల కిచ్చీనిమా హరి గో॥

ఆవంక గురులాడు కనకాభిషేకాలు, అర్థితో ధర్మజుడు జేసీనిమా, ఆనందముల చేత హరికలికి రాములకు, ఆలాగ సంతోష పెట్టేరుమా హరి గో॥

భానుమండలపతి పాలించి జగమూలు, భాగ్యముభక్తుల కిచ్చీనిమా, భేరికోమట్లంత జయమూన వుండేను, పెద్దాలు కొండారు యుండేరుమా హరి గో॥

పరశురాముల శాపం పరిహారమయ్యీని, భాగ్యాము బ్రాహ్మణుల కిచ్చీనిమా తనువైన వజ్రాల నగలు ధరించూరా తరుణులందరనుభవించేరుమా హరి గో।

పండ్రెండు రాసూలలోపల నుందార, పద్మనాభుడు అయిదు నడిపీనిమా, సుందూరపద్దాను సుడిగాలిచేతాను, సుడిశాడి వెధవాలు జచ్చేరుమా హరి గో।

యేడాది మాసార్థమయ్యీనమీాదట, యేడ్వారాలొక వారమయ్యీనిమా, రేండేడుపదునాల్గు భువనాములన్నియు, యేకచక్రముగాను యేలినియా హరి గో।

అరువది సంవత్సరంబులోపల, అర్థితోడనాల్గు వడచీనిమా, వరమేష్టివేదంబు వనిలేకబొయ్యీని భానుసిద్ధాంతాము ప్రబలీనిమా హరి గో।

ఫణిభట్లు గారికి పౌరోహితమిచ్చి, బహుమానములు నెల్ల నిచ్చేరుమా, ఫణిరాజు బాగడాగ త్రిశూల ధమరాము భగవంతుడూ బట్టి వచ్చీనిమా హరి గో।

విశ్వకర్మ నిర్మాణముచేతాను, విజయనగరం విస్తరిల్లీనిమా, విశ్వావ్యాపకుల్యాలు వీరవసంతూలు, విజయనగరమందు వుండీనిమా హరి గో।

మీనమందుగురుడు ప్రావేశమయితేను, భానుతేజుడు పట్నమెక్కీనిమా, భానుమండలపతి పాలించీ జనమూలు భాగ్యాము భర్తూలు కిచ్చీనిమా హరి గో।

వేల్పూరు పింగళాభట్టుగారిని, వేడుకతో బిల్వాంపేరుమా, వేల్పూలుబొగడాగ కూర్మాపింహాసనము, వీరవసంతూడు యెక్కీనిమా, హరి గో।

పింగళాబ్దమూల అంగాజజనకూడు, మంగళస్నానము జేసీనిమా, బంగారుపూవుల రంగాణిపూజించి, పట్టాభిషేకములయ్యీనిమా, హరి గో।

పట్టాభద్రూడైన నారాయణమూర్తి, భానుమండలం వెడలి వచ్చీనిమా, కిట్టుకొట్టలేకదివెల్లయేలీని, దేవబ్రాహ్మల రక్షించేరుమా హరి గో।

ఉదయగిరిమీద సంజీవియున్నాది ఉత్సాహముతోడ తెచ్చే రుమా, బదరికాశ్రమమందు వుండేటి సిద్ధాలు భగవద్దర్శనానికొచ్చేరుమా హరి గో॥

యేనూరుకోట్ల బ్రహ్మాండాలమంతాయు యేకచక్రముగా యేలేసిమా, భానుమండలమందు ఉద్భవమయ్యాని. భానునంది ప్రకాశించీనిమా హరి గో॥

శ్రీదేవి సతతాము రామధర్మజస్వామి సేవాలుపూజాలు జేసే రుమా, భూదేవి యిప్పాడు పుండరీకాక్షుని, పొగడూము పుష్పాంగి యుండీనిమా హరి గో॥

యిందిరావతిమంత్ర మహిమప్రకాశమై యీరేడులోకా లల్లా డేనిమా, ఇందువారము శుద్ధత్రయోదశిదివస మిష్టమంత్రము జపము బుట్టీనిమా హరి గో॥

హంబీజ దేవతా మంత్రాముజపియించి ఆయుర్వృద్ధి గలి గుండీనిమా,హం బీజదేవత నారాధించినవార్కి అష్టఐశ్వర్యరాసులును గలి గీనిమా హరి గో॥

మంత్రదేవత సంతోషమువల్లను మహిమీద చోద్యాలు బుట్టీనిమా, మధ్యాన్న కామేశ్వరు మాధవాంగజాని మనసు సంతో షముజేసీనిమా హరి గో॥

నాదబిందూకళలు నడిమింటయున్నాది ఆదిదేవుడు అందు యుండీనిమా, ఆదికేశవులాకు అభయామిలివ్వాను, ఆనందగురుపుత్రు వొచ్చీనిమా హరి గో॥

ముక్తికాంత జనులు ముద్దుబెట్టుమనుచు ముందార కావిచ్చి నిలిచీనిమా, ముక్తికాంతతోను ముచ్చాటలాడుచు ముకుందుడూ ముందరుండీనిమా హరి గో॥

నూటయెనిమిది దివ్య తిరుపతులందూన మేటివేల్పుల పూజ నడచీనిమా, గోత్రబ్రాహ్మణులాకు నిత్యాన్నదానము, కోరినట్టూగ బెట్టించురుమా హరి గో॥

తిరువెంగళస్వాన తిరణాలసాగీనిమా తేరుముచ్చటగాను జేసే రుమా, విరివిగ యాగంటిలోను యీశ్వరపూజ నరహరి బాగచేయిం చేరుమా హరి గో॥

అంగాజనులకైన అతిలక్ష్మిగూడి ఆనందస్వాములు వచ్చేనిమా, అంగాజనకూడు ఆనంతములచేత అంజనాద్రికొచ్చి చేరేనుమా హరి గో॥

సేనాధిపతియైన శేషనస్వామిని సేవానుబిల్వనంపేనుమా, శ్రీనివాసులాకు దివ్యాభరణాములు, శీఘ్రముగాబెట్టి వంపేనుమా హరి గో॥

పాండురంగస్వామి ప్రాకారగోపురము, పసిడిసీరు బోయించీనిమా, చండాలతీరూడు భుజగేంద్రశయనూడు భూమిపుత్రుడు బుయ్యాంచేనుమా హరి గో॥

రామధర్మజస్వామి రాజీవముఖికూడి రాజ్యమెల్లా యేల వచ్చినిమా, రామజజనకుడవుడు కావేటిరంగనికి, కనకాభిషేకము చేసినిమా హరి గో॥

భానుమండలపతి పాలించి జగమూలు, భక్తులపాలింప వచ్చినిమా, భానుకూర్కంటయ్య జర్రికొండగిరికి బంగారు సీరు పూయించీనిమా హరి గో॥

మశయాలంలో వజులమందపాలుడొకడు మర్కటమై మాటలాడీనిమా, వాలుడు మర్కంటి జర్రికొండాగిరికి, బంగారు సీరు పూయించీనిమా హరి గో॥

విరూపాక్షిలోయుండే దుర్గమాట్లాడిని, వీరధర్మజనార్త పెళ్లినిమా, తిరువళ్ళూరి వీరరాఘవస్వామికి, తిరుకల్యాణము చేయించునుమా హరి గో॥

వీరనారాయణపురము చక్కగకట్టి, వెంకటాద్రి వశము చేసేనుమా, ధారూణి దేవూళ దయలోడ పాలించ ధర్మరాజు పట్టమయ్యానిమా హరి గో॥

కడగండ్లువచ్చిని జనులాకుముందర, వడగండ్లువర్షముల్ గురిసీనిమా, వడగండ్లుదగ్గర అలంపూరువద్దను, వడి రాచకార్యములయ్యానిమా హరి గో॥

o — o

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	6	అచ్చటి	అచ్చట
3	23	కాశి	కాశి
,,	24	అరవ	అరవ
4	13	రచ్యకొట్టము	రచ్చకొట్టము
,,	20	ఆదీని	ఆదని
,,	24	మ్లేచ్ఛులు	మ్లేచ్ఛులు
,,	25	ఆదీని	ఆదని
5	6	భోజ	భోగ
,,	21	౧౦వ	౧౦
6	8	విచితాత్మ	విచిత్రాత్మ
,,	14	పీశక్తుంద	పీఠశక్తుంద
,,	15	పుష	పురుష
,,	21	ప్రతాలి	ప్రతాప
,,	24	పవిత్రాంగ	పవిత్రాంగ
7	7	విగ్రహానుగ్రహ	విగ్రహానుగ్రహ
,,	20	పకాశ	ప్రకాశ
,,	21	పవేశ	ప్రవేశ
10	21	శక్తిం	శక్తిః
,,	1	నేత్రత్రయు	నేత్రత్రయాయ
,,	4	వీరవిభూసు	వీరభయాది
11	8	స్వాహ	స్వాహా
,,	14	ంన్ను	నన్ను
,,	20	ఆనందాస్రమా	ఆనందాశ్రమా
,,	25	త్రయాయి	త్రయి
12	10	బ్రాహ్మణే	బ్రహ్మణే
13	23	చకధరాత్మ	చక్రధరాత్మ
15	4	పకృతి	ప్రకృతి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
,,	9	ముందలెల్ల	మందలెల్ల
,,	20	వెంకృతార్థు	కృతార్థు
,,	21	దేవదెవోత్తమ	దేవదేవోత్తమ
16	16	కవికి	కలికి
17	8	ఉచ్చైశ్రవము	ఉచ్చైశ్రవము
21	2	పబల	ప్రబల
22	1	యెన్నరికి	యెన్నలికి
24	13	క॥	చ॥
25	8	పదోన్నిత	పదోన్నత
26	5	మన్నాథ	మన్నాథః
27	1	రాజేశ్రీ	రాజశ్రీ
27	11	రాజేశ్రీ	రాజశ్రీ
28	8	చకమున్న	చక్రమున్న
,,	26	సాంద్రసింధు	సాంద్రసింధు
32	1	చతుర్థశ	చతుర్దశ
,,	16	సర్వేః	సర్వేశ
33	12	కారాఖుదుల్లి	కారాకుదుల్లి
34	12	విశృత	విశ్రుత
36	24	పుతువి	పుత్రువి
37	19	మూదేసి	మూదేసి
39	5	దమేవే	వేదమే
40	13	దతుర్థశ	చతుర్దశ
43	5	సగాయుత్యా	సగాయత్ర్యాః
45	18	దిశృత	విశ్రుత
46	2	శాధ్వలంకార	శాద్యలంకార
47	19	కరోమ	కరోమి
48	1	దతుర్ధశ	చతుర్దశ
,,	16	సిర్థ్యర్థే	సిద్ద్యర్థే
50	6	ఢమఉకము	ఢమరుకము

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
51	4	నాట్యభూషతా	నాట్యభూషితా
,,	12	అశ్యని	అశ్వని
54	15	ఉచ్చైశవం	ఉచ్చైశ్శ్రవం
,,	27	యీాయన్	యీాయన
59	18	ప్రభువనున్న	ప్రభువులున్న
61	6	కౄారులు	క్రూరులు
,,	20	యాగండికొండ	యాగంటికొండ
62	3	బ్రహ్మణార్క	బ్రహ్మార్క
69	19	లోవిది	లోవివి
70	1	భూలాకాలు	భూలోకాలు
,,	8	వున్నమ	పున్నమ
,,	12	వున్నమ	పున్నమ
72	3	దోలసీమకు	వోలసీమకు
78	2	క్షేతానికి	క్షేత్రానికి
79	10	లింగైక్వ	లింగైక్య
83	24	యూదానికి	యూదాదికి
83	21	యేగి	యేవి
88	11	చెడుచు	చెరుచు
90	15	రాజ్యాం	రాజ్యం
93	3	శ్రౌతస్మార్త	శ్రౌతస్మార్త
94	17	బినుగానిపల్లె	బనగానిపల్లె
95	10	సమ్ముఖాన	సమ్ముఖావ
96	12	శృతి	శ్రుతి
,,	19	కిష్ణమాచార్యుల	కృష్ణమాచార్యుల
101	2	ద్రుక్కృతి	దృక్కృతే
103	13	శృతి	శ్రుతి
,,	13	తుహారాశి	తులారాశి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
104	17	స్తితేజాగ్మ	స్థితేయుగ్మ
105	10	కోపవంతులు	కోపవ ంతులు
106	5	అ కొంతలు	అ కందలు
,,	27	శాచ	పిశాచ